ఇల్బరి కుటుంబానికి చెందిన ఇతడు కుతుబుద్దీన్ ఐబక్ యొక్క బానిసగా వుండెను. గ్వాలియర్ పరిపాలకునిగా వుండిన ఇతను ఐబక్ ఉత్తరాధికారి అయ్యాడు.

ఇల్తుమష్ సుల్తాను కావడాన్ని సహించని ఘజనిరాజు తాజుద్దీన్ ఇల్డోజ్ మరియు సింధురాజు నాజరుద్దీన్కబాఛ ఇతనికి వ్యతిరేకంగా తిరగబడ్డారు. ఇల్తుమష్ వీరిని ఓడించి తన స్థానాన్ని భద్రపరచుకున్న తరువాత రణథంబోర్, మాండోర్, గ్వాలియర్, భిల్సా, అజ్మీర్ బనారస్, కనోజ్లను వశపరచుకున్నాడు. భారత దేశం పై మొట్ట మొదటి సారిగా మంగోళులు, చెంగీస్ ఖాన్ నేతృత్వంలోదాడి చేశాడు. ఇల్తుమష్ వారిని విజయవంతంగా తరిమివేశాడు. ఈ సాధనల వలన భాగ్దాద్ ఖలీఫ్ ఇల్తుమష్కు అధికార పత్రం ఇచ్చాడు.

ఇల్తుమష్ రాజ్యాన్ని అనేక భాగాలుగా విభజించి పరిపాలనా నిర్వహణ కొరకు వాటాదారులను నియమించాడు. పరిపాలనలో సలహాలు ఇవ్వడానికి 40 మంది సర్దారుల కూటమి ఏర్పాటు చేశాడు ప్రధానమంత్రి, న్యాయమూర్తులు సుల్తానుకు సలహాలు ఇచ్చేవారు. ఇల్తుమష్ బంగారు, వెండి నాణ్యాలను చలామణిలోనికి తెచ్చాడు. ఇతను కుతుబుద్దీన్ కాలంలో ప్రారంభించిన కుతుబ్మినార్ను పూర్తి చేశాడు.

NOT TO BE REPUBLISHED @KTBS

**రజియాసుల్తానా :**

ఇల్తుమష్ కుమారుడు రుక్నుద్దీన్ ఫిరోజ్ అసమర్థుడు అయినందువలన అతని కుమార్తె రజియా బేగం అధికారానికి వచ్చింది. ఢిల్లీ సింహాసనాన్ని అధిష్ఠించిన ప్రథమ మహిళ అయిన ఈమె సుల్తానా అనే బిరుదును పొంది పురుష వేషంతో యుద్ధంలో పాల్గొనేది. సింధ్ నుండి బెంగాల్ వరకు సామ్రాజ్యాన్ని విస్తరించి అధికారాన్ని స్థాపించింది. ఆమె అధికారాన్ని సహించ లేని ప్రాంతాధికారులు తిరుగు బాటు చేసి ఈమెను హత్య చేశారు.

**ఘియాస్-ఉద్-దీన్ బాల్బన్**

ఢిల్లీలో ఇల్తుమష్కు బానిస అయిన బాల్బన్ తన విధేయత, జ్ఞానం మరియు సద్గుణాలతో తుర్కి బానిస కూటమిలో సభ్యుడయ్యాడు రజియా సుల్తాన్ ఆస్థానంలో ఇతడు అమీర్-ఇ-శికార్ అనే పదవికి నియమించబడ్డాడు.

తుర్కి వ్యతిరేకులను పరిపాలన సరిగా చేయనివారిని ఇతను నియంత్రించాడు. మంగోళుల దాడిని ఎదుర్కొని రాజ్యంలో శాంతి మరియు సువ్యవస్థను కాపాడాడు. ఆస్థానంలో సం ప్రదాయాలు, మర్యాదలు అమలు పరచాడు. పర్షియన్ శైలిలో వున్న ఆడంబరమైన వేషభూషణను ధరించేవాడు తనకు తాను దేవుని ప్రతినిధి అని చెప్పుకొని నిరంకుశ ప్రభుత్వాన్ని స్థాపించాడు. అనుభవం మరియు విశ్వాసంగల సైన్యాధికారి నేతృత్వంలో సైన్యాన్ని పునర్ వ్యవస్థీకరించాడు.

జాగీర్ (బహుమతి)గా పొందిన భూమికి పన్ను కట్టని కుటుంబాల నుంచి భూమిని వాపసు తీసుకొన్నాడు. మంగోళులదాడిని అరికట్టడానికి వాయువ్య సరిహద్దు భాగంలో కోటలను నిర్మించాడు సమర్థవంతమైన పరిపాలకుడైన బాల్బన్ తరువాతి సుల్తాన్ కైకుబాద్ అతను వజీర్ చేత చంపబడ్డాడు. దీనితో బానిస వంశం పరిపాలన అంతమైంది.

**ఖిల్జీ వంశం : (1290–1320)**

ఖిల్జీ వంశాన్ని జలాలుద్దీన్ స్థాపించాడు. ఇతను మృదుస్వభావి. క్షమించే స్వభావాన్ని కలిగి వుండేవాడు. దీని వలన సర్దారులు బలవంతులై కుట్రలు చేశారు. తరువాత ఇతనిని అల్లావుద్దీన్ చంపి ఢిల్లీ సుల్తాను అయ్యాడు.

**అల్లావుద్దీన్ ఖిల్జి :**

ఇతను బాల్యంలో జలాలుద్దీన్ ఆశ్రయంలో పెరిగి పెద్దవాడయ్యాడు. శూరుడు, యోధుడైన ఇతను గవర్నర్‌గా మరియు దండనాయకుడిగా సేవలందించాడు. దండనాయకుడిగా మాళ్వా, భిల్సా, దేవగిరి లపై దాడి చేసి అపార సంపదను దోచుకున్నాడు. తన మార్గ దర్శకుడు, పోషకుడు అయిన జలాలుద్దీన్‌ను చంపాడు. ఈ విధంగా అల్లావుద్దీన్ ఢిల్లీ సుల్తాను అయ్యాడు.

అల్లావుద్దీన్ మంగోలుల దాడిని అరికట్టడమే కాకుండా ఉత్తర దక్షిణ భారత దేశ రాజులను ఓడించి అపారమైన ధన సంపదను లూటీ చేశాడు గుజరాత్‌లోని వాఘేలా వంశ రాజులను, రాజపుత్ర రాజు ఇమ్మడి కర్ణదేవ, రణథంబోరకు చెందిన హమ్మీర దేవ, చిత్తోరకు చెందిన రాజు భీమసింగ్‌ను ఓడించాడు. ఇవేకాక మాళ్వ, జలోర్, బుండి, మాండోర్ మరియు టోంక్‌లను గెలుచుకున్నాడు.

> **మీకిది తెలిసుండనీ :**
>
> **దో – అబ్**
>
> రెండు నదుల మధ్య ప్రదేశాన్ని దో–అబ్ అంటారు.

ఇతని దండనాయకుడు మాలిక్ కఫూర్ దక్షిణ భారతదేశం పై దండయాత్ర చేసి అపారమైన హింసలు, సంపదలు, లూటి, హత్యలు మరియు దోపిడీలు చేశాడు. దేవగిరి, వరంగల్, ద్వార సముద్రం మరియు మధురై లపై దాడి చేసి వాటి నాశనానికి కారణమయ్యాడు. అయితే గెలిచిన రాజ్యాలను తన రాజ్యంలో విలీనం చేయకుండా కేవలం సంపదను మాత్రమే దోచుకున్నాడు. అతని మూడవ కుమారుడు కుతుబుద్దీన్ ముబారక్ నాలుగు సంవత్సారాలు పరిపాలించిన తరువాత ఖుస్రు అనే, సైనికుడిచే హత్యచేయబడ్డాడు. అనంతరం ఘాజి మాలిక్ (ఘియాసుద్దీన్ తుఘలక్) ఖుస్రును చంపి తుగ్లక్ వంశాన్ని స్థాపించాడు.

**పరిపాలనా సంస్కరణలు :** అల్లావుద్దీన్ ఖిల్జీ పరిపాలనలో అనేక సంస్కరణలను చేశాడు. మతపరమైన దాతృత్వం (ధార్మిక దత్తి) ఇనామ్ భూమి మరియు సహాయ ధనాన్ని రద్దు చేశాడు.

దక్షత కలిగిన గూఢాచార వ్యవస్థను నిర్మాణం చేశాడు. మధ్యపానం, మాదక ద్రవ్యాల అమ్మకం, గకవాతు ఆటలను నిషేధించాడు. సర్దారుల కూటమి, సార్వజనికులతో స్నేహమేకలు మరియు కులాంతర వివాహాలను నిషేదించాడు. ప్రజల నుంచి పెద్దమొత్తంలో పన్ను వసూలు చేయడానికి ఆదేశించాడు.

**సైనిక సంస్కరణలు :** సైనికులను నియమించడం, శిక్షణ, ఆయుధాలు, గుర్రాలు మరియు నగదురూపంలో జీతాలివ్వడం వంటి బాధ్యతను సైనిక మంత్రికి అప్పగించాడు. ప్రతి యొక్క సైనికుడు మరియు గుర్రాలను గురించిన దాఖలాలు (నమోదు) ఉండేది. గుర్రాలకు ముద్రలు వేసే పద్ధతిని జారికి తెచ్చాడు. చుట్టు కోటలను నిర్మించాడు.

**వాణిజ్య సంస్కరణలు:** జీవనాధార వస్తువులైన ధాన్యం, తినుబండారాలు, నూనె, చక్కెర, ఉప్పు, బట్టలు మొదలైన వస్తువులు స్వల్ప ప్రమాణ లాభంపై ధరను నిర్ణయించాడు. వ్యాపారస్థులు నిర్ణయించిన ధరకు వస్తువులను అమ్మేటట్లు ఆదేశించాడు. వ్యాపార సంస్థలను నియంత్రించడానికి 'సహనా-ఇ-మండి' అనే ఉన్నతాధికారిని నియమించాడు.

© KTBS NOT TO BE REPUBLISHED

**తుగ్లక్ వంశం (1320 – 1399)**

తుగ్లక్ వంశాన్ని ఘియాసుద్దీన్ స్థాపించాడు. ఈ వంశంలో మహమ్మద్ బీన్ తుగ్లక్ మరియు ఫిరోజ్ తుగ్లక్ ప్రముఖులు ఘియాసుద్దీన్ కొన్ని ఉదార పరిపాలనా నీతి ద్వారా ఢిల్లీలో శాంతి మరియు సువ్యవస్థను స్థాపించాడు. మంగోలుల దాడిని అరికట్టడానికి సరిహద్దు భాగాలను భద్రపరచుకున్నాడు. రైతులకు కాలువలు నిర్మించి భూమిపన్ను తగ్గించాడు. గుర్రాలు మరియు పదాతిదళం ద్వారా తపాల వ్యవస్థ ప్రారంభించాడు. ఢిల్లి సమీపంలో తుఘలకాబాద్ అనుకోటను కట్టించాడు. వరంగల్, మధురైలను వశపరచుకొని గుజరాత్ మరియు బెంగాల్‌లలో సువ్యవస్థను స్థాపించాడు.

**మహమ్మద్ బిన్ తుగ్లక్ :**

మహమ్మద్ బిన్ తుగ్లక్ పర్షియా మరియు అరబిక్ బాషలలో పాండిత్యాన్ని సంపాదించాడు. అపార జ్ఞానం, కలిగియున్నప్పు తన వ్యక్తిత్వంలో అనేక దోషాలుండేవి. మహమ్మద్ బిన్ తుగ్లక్‌లో వ్యావహారిక జ్ఞానం, అవగాహన, సహనం, మానసిక సమతోలనం, దూరదృష్టి, వాస్తవిక నిర్ణయాలు తీసుకొనెడి శక్తి లేదు.

**పరిపాలనా సంస్కరణలు :**

**రెవెన్యూ సంస్కరణలు :** తన సామ్రాజ్య పై భూమిపై పన్నుకు సంబంధించిన భూమి వివరాలతో కూడిన అధికార దాఖలా పుస్తకాన్ని తయారు చేశాడు. వ్యవసాయ సంస్థను స్థాపించాడు. వ్యవసాయాని కిలోబడని భూమిని సాగులోనికి తెచ్చాడు. రైతులకు ఆర్థిక సహాయంచేశాడు. దో-ఆబ్ ప్రదేశాలలో భూమిశిస్తును పెంచాడు.

**రాజధానిని మార్చడం:** మహమ్మద్ బిన్ తుగ్లక్ తన రాజధానిని ఢిల్లీనుంచి మధ్య భారతదేశం లోవున్న దేవగిరికి మార్చాడు దాని విశాలమైన సామ్రాజ్య నిర్వహణ మరియు మంగోలుల దాడి

నుండి రక్షించడం దాని ప్రధాన ఉద్దేశం. ప్రణాళిక ఉత్తమంగా ఉన్ననూ రాజధానిని మార్చేటప్పుడు సరైన ఏర్పాట్లు చేయలేదు. దీనివలన అనేక మంది ప్రజలు కష్టాలను అనుభవించారు.

**సాంకేతిక నాణ్య ప్రయోగం :** మహమ్మద్ బిన్ తుగ్లక్ నాణ్యం విలువను తన కాలపు బంగారు మరియు వెండి నాణెముల విలువకు సరిపోయేటట్లు చేశాడు. 'దీ నార్' అనే బంగారు మరియు 'అదలి' అనేవెండి నాణ్యాలను చెలామణిలోకి తెచ్చాడు.

న్యాణ్యాలను ముద్రించే అధికారం ప్రభుత్వానికి మాత్రమే వుండలేదు. అందువల్ల ప్రజలంతా వీటిని ముద్రెంచడం వలన అవ్యవస్థ ప్రారంభ మయింది. అధిక ఖర్చుతో కూడిన పరిపాలనాత్మక ప్రయోగాలు, భీకర కరువులు, రాజధానిని మార్చడం, మరల స్థలాంతరీకరించడం వలన రాజ్య ఖజానా పూర్తిగా ఖాళీ అయింది.

**దఖ్ఖన్ నీతి:** మహమ్మద్ బిన్ తుగ్లక్ దఖ్ఖన్‌లో తను గెలిచిన ప్రదేశాల్లో తన పరిపాలన సాగించాడు. కాకతీయుల రాజధాని వరంగల్‌ను వశపరచుకొని, హోయ్సలుల రాజధాని ద్వార సముద్రంను ధ్వంసం చేశాడు. దక్షిణ భారత దేశంలోవున్న మధురైని గెలుచుకొని దీనిని పరిపాలించడానికి జలాలుద్దీన్ హసన్‌షాను గవర్నర్‌గా నియమించాడు. ఈ విధంగా భారతదేశంలో విశాల సామ్రాజ్యాన్ని స్థాపించిన ఢిల్లీ సుల్తానులలో మహమ్మద్ బిన్ తుగ్లక్ మొదటివాడయ్యాడు.

మహమ్మద్ బిన్ తుగ్లక్ పెద్ద సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. అయితే ఏ దండయాత్రలు చేయకుండా సమయం మరియు ధనాన్ని ఖర్చు చేయడంవలన రాజ్య ఖజానాకు అపార నష్టాన్ని కలుగజేసాడు. ఇతని చివరి 11 సంవత్సరాల పరిపాలనలో దక్షిణ భారత దేశంలో 27 సార్లు తిరుగుబాట్లు జరిగి విజయనగరం మరియు బహమనిరాజ్యాల అవతరణకు కారణమయ్యాడు.

మహమ్మద్ బిన్ తుగ్లక్ తరువాత వచ్చిన ఫిరోజ్ షా తుగ్లక్ కాలంలో అనేక ప్రజాహిత పనులు అమలులోనికి వచ్చాయి. ప్రజలకు సహాయ చేయు ఉద్దేశ్యంలో తక్కావి పన్నును రద్దుచేశాడు. మహమ్మద్ బిన్ తుగ్లక్ దాడికిలోనైన ప్రజలకు పరిహార ధనాన్ని ఇచ్చాడు. సుమారు 20 పన్నులను రద్దు చేశాడు.

నగరాలు, మసీదులు మదరసాలు, ఆనకట్టలు, కాలువలను నిర్మించాడు. ఇతడు కట్టించిన ప్రముఖ నగరమైన జాన్‌పూర్, ఫతేబాద్, హిస్సార్, ఫిరోజ్‌పూర్ , ఫిరోజాబాద్ మరియు జానపూర్ ఆకాలంనాటి ప్రసిద్ధ విద్యా కేంద్రాలుగా వుండేవి. యాత్రికుల సౌకర్యాలకోసం ధర్మశాలను స్థాపించాడు.

**సయ్యద్ వంశం (1414-1451)**

ముల్తాన్ గవర్నర్‌గారైన ఖిజర్‌ఖాన్ సయ్యద్ ఢిల్లీని వశపరచుకొని దో ఆబ్, బియాన్ మరియు గ్యాలియర్‌లలో అధికారాన్ని స్థాపించి తిరుగుబాటుదారులను అణచివేసి శాంతి సువ్యవస్థ మరియు భద్రతను కల్పించాడు మహమ్మద్ షా, అల్లా-ఉద్-దీన్ మరియు ఆలం షా ఈ వంశం ప్రముఖ సుల్తానులు. ఆలం షాను బహులోల్ లోధి ఓడించి సయ్యద్ వంశ పరిపాలనను అంతమొందించాడు.

©KTBS NOT TO BE REPUBLISHED

**లోది వంశం (1451-1526)**

ఇది ఢిల్లీని పరిపాలించిన చివరి సుల్తానువంశం. బహులోల్‌లోది, సికందర్ లోది మరియు ఇబ్రహింలోఢి ఈ వంశం సుల్తానులు సికిందర్ లొఢి బీహారు, బెంగాల్, ధోల్‌పూర్ మరియు చాందేరి ప్రదేశాలను వశపరచుకొన్నాడు. ఢిల్లీలో - శాంతిని నెలకొల్పడానికి చర్యలను తీసుకొన్నాడు.

అతని ఉత్తరాధికారి అయిన ఇబ్రహీంలోది : అసమర్ధుడయ్యాడు. భారత దేశంపై దాడి చేయమని ఇతని గవర్నర్ ఆలంఖాన్ మరియు దౌలత్‌ఖాన్ ఆఫ్ఘనులను ఆహ్వానించాడు. ఆవిధంగా బాబరు భారతదేశంపై దాడి చేసి సా.శ. 1526 లో పాణిపట్ యుద్ధంలో ఇబ్రహిం లోదిని ఓడించి యుఘలుల పరిపాలను ప్రారంభించారు.

**ఢిల్లీ సుల్తానుల సేవలు :**

**పరిపాలనా పద్ధతి :** ఢిల్లీ సుల్తానులు నిరంకుశ రాజులుగా వుండిననూ ఉలీమాలు సుల్తానుల పరిపాలన ఖురాన్‌లోవుండే చట్టాల ప్రకారం జరిగేది. సర్దారులు, అమీరులు, మరియు ప్రధాన సైన్యాధికారి మరియు ప్రధాన న్యాయమూర్తి పరిపాలనలో తమ ప్రభావాన్ని చూపేవారు. కేంద్ర ప్రభుత్వంలో పరిపాలనను నిర్వహించడానికి సైన్యసంస్థ, విదేశాంగవంస్థ పత్ర వ్యవహార సంస్థ, దాన, ధర్మ మరియు దాతృత్వ సంస్థలు ఉండి. పర్యవేక్షణకు ఉన్నప్పటికి వీటి విచారణకు మంత్రులు మరియు అధికారులు ఉండేవారు. రాజ్యాన్ని అనేక ప్రాంతాలుగాను విభజించారు. పరిపాలనకు శిక్‌దార్, అమీన్ మరియు చౌకిదారులు ముఖ్యులుగా వుండేవారు. పన్నుల సేకరణ, శాంతిని కాపాడడం, విద్య నివ్వడం, పరిశుభ్రతను కాపాడడం వీరి ప్రముఖ కర్తవ్యాలుగా వుండేవి.

సుల్తానుల కాలంలో ఖరాజ్ (భూమి పన్ను) జకాత్, ఉశ్రు , ఖమ్స్ (యుద్ధ సమయంలో దోపిడి చేసిన సంపద పై పన్ను) జెసియా, వారసుదారులు లేని ఆస్తిమీద పన్ను, దిగుమతి సుంకం, ఇంటిపన్ను మొదలైనవి ఖజానాకు ప్రముఖమైన ఆదాయాలు. పన్ను వసూలు చేసే అధికారులు వుండేవారు. ఖాజీలు ప్రాంత్యాలు మరియు పట్టణాలలో న్యాయవిషయంలో సుల్తానుకు సహాయంగా వుండేవారు.

**సామాజిక వ్యవస్థ :** సుల్తానుల పరిపాలనలో షియా మరియు హిందూ ప్రజలకు ధార్మిక నిర్బంధాలు వుండేవి. ముస్లిం సర్దారులనే ఉన్నత పదవులక్కు నియమించేవారు. సుల్తానుల పరిపాలనలో సహాయం చేయడానికి హిందువులను పన్ను వసూలు చేయు అధికారులగా నియమించుకొనే వారు. ఇతర చేతిపని వారిని, వాస్తు శిల్పులను, కట్టడ నిర్మాణానికి నియమించుకున్నారు.

బానిసత్య వ్యవస్థ వీరి కాలంలో బాగా పెరిగిపోయింది. యుద్ధ ఖైదీలను బానిసలుగా నియమించుకొనేవారు. రాజభవనంలో అనేక మంది స్త్రీలు బానిసలుగా వుండేవారు. స్త్రీలహోదా ఉన్నతంగా వుండేది కాదు. పరదా మరియు బాల్య వివాహ పద్ధతి అమలులో వుండేవి. ఉన్నత

NOT TO BE REPUBLISHED @KTBS

వర్గ మహిళలు లలిత కళలలో పాల్గొనేవారు. గ్రామీణ మహిళలు వ్యవసాయం, గృహ కార్యాలలో నిమగ్నమైవుండేవారు.

**ఆర్థిక వ్యవస్థ :** అధిక పన్నుల భారం ప్రజల మీదవుండేది. రవాణా సంపర్కం (మార్పు) మార్గం సరిగాలేనందున అన్ని భాగాలలోను వ్యవసాయం ఒకేవిధంగా వుండేదికాదు. వ్యవసాయం సంపదకు మూలంగావుండేది. ఢిల్లీలో సుల్తానులు తమ స్వంత కర్మాగారాలను కలిగి వుండేవారు. బంగారం వెండి సామాగ్రుల తయారీ, బట్టల తయారీ. ఎంబ్రాయిడరీ వేయడం, రంగులు వేయడం మొదలగు పరిశ్రమలు వుండేవి.

**సాహిత్యం :** విదేశీ రచయితలు, చరిత్రకారులు సుల్తానుల ఆస్థానంలో ఆశ్రయం పొందారు. వారి గ్రంథాలు అరబిక్, పర్షియన్ బాషలలో వుండేది. మహమ్మద్ గజిని ఆస్థానంలో అల్‌బరోని అనే ప్రసిద్ధ విద్వాంసుడు వుండేవాడు. ఇతను తత్వజ్ఞాని, గణిత శాస్త్రజ్ఞుడు, భూగోళ శాస్త్ర వేత్త మరియు రచయిత. ఇతను భారతదేశ సామాజిక, ఆర్థిక, ధార్మిక విషయాలలో కూడిన ''తారిఖ్-ఉల్-హింద్'' అనేగ్రంథం రచించాడు. ఇది భారతదేశపు సామాజిక, ఆర్థిక, మరియు మతాల గురించి వివరిస్తుంది. ఉత్బి అనే విద్వాంసుడు అరబిక్ భాషలో 'తారిక్ ఇ-యామిని', హసన్ నిజామియ తాజుల్ 'మాసిఖ్' అనే గ్రంథాన్ని రచించాడు. మిన్హాజ్- ఉస్ సిరాజ్ 'తబఖత్-ఈ-నాసిరి అను గ్రంథాన్ని రచించాడు. అమర్ ఖుస్రు ఆరు ప్రముఖ గ్రంథాలను రచించి హిందూ ముస్లిం సంస్కృతి గురించి వివరణ ఇచ్చాడు. ఇతనిని 'భారతదేశచిలుక' అని పిలిచేవారు. జియా ఉద్దీన్ బరాని 'తారీక్-ఇ-పరోజ్ షాహి' మరియు పిరోజ్ తుగ్లక్ ఫుతుహత్-ఇ-ఫిరోజ్ షాహి' అనే గ్రంథాలు రచించాడు.

**కళలు-వాస్తు శిల్పం:** ఢిల్లీ సుల్తానులు భారత దేశంలో 'ఇండో-ఇస్లామిక్' అను కొత్తశైలి వాస్తు శిల్పాన్ని పరిచయం చేశారు. స్థంభాలు (కమానులు), గుమ్మటాలు మరియు మినార్‌లు ఈ శైలి ముఖ్య లక్షణాలు ఢిల్లీ సుల్తానులు కోటలు, మసీదులు, రాజభవనాలు సార్వజనిక కట్టడాలు, మదరసాలు, ధర్మశాలలను నిర్మించారు. ఇండో-ఇస్లామిక్ శైలికి ఉదాహరణలు ఢిల్లీలోని కువత్-ఉల్-ఇస్లాం మసీదు, కుతుబ్ మినార్, అలై దర్వాజా, జమైత్ ఖానా మసీదులు.



**అలై దర్వాజా**



**కువత్-ఉల్-ఇస్లాం మసీదు**

NOT TO BE REPUBLISHED ©KTRS

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి:**

1. గుర్జర–ప్రతీహార, రాజపుత్ర వంశ స్థాపకులు ________ .
2. పృథ్వీరాజ్ చౌహాన్ మొదటి తరైన్ యుద్ధంలో ________ ను ఓడించాడు.
3. మహమ్మద్ ఘోరి ప్రముఖ సైన్యాధికారి ________ .
4. ఢిల్లీ సుల్తానులలో పరిపాలన సాగించిన మొదట మహిళ ________ .
5. ఖిల్జీ వంశంలో ప్రసిద్ధ రాజు ________ .
6. తుగ్లక్ కాలంలో రాజధానిని ఢిల్లీ నుంచి ________ కు మార్చాడు.

**II. క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

7. రాజ పుత్ర రాజులు సాహిత్యానికి చేసిన సేవలను రాయండి.
8. కాశ్మీరులో కార్కోట వంశపు ప్రముఖ రాజు ఎవరు? అతడు తన సామ్రాజ్యాన్ని ఎలా విస్తరించాడు?
9. ఇల్తమష్ పరిపాలన పద్ధతిని వివరించండి.
10. అల్లావుద్దీన్ ఖిల్జి పరిపాలనా సంస్కరణలు ఏవి?
11. మహమ్మద్ ఖాన్ తుగ్లక్ అమలులోనికి తెచ్చిన పరిపాలనా సంస్కరణలు ఏవి?
12. ఢిల్లీ సుల్తానులు కళలు–వాస్తు శిల్పానికి చేసిన సేవలేనిమి? ఉదాహరణలను రాయండి.
13. మొదటి పానిపట్టు యుద్ధ పరిణామాలేవి?

**III. కార్యాచరణం.**

1. భారతదేశ భూపటంలో రాజపుత్ర రాజ్యాలను గుర్తించండి.

**IV. కార్యయోజనం.**

1. ఉపాధ్యాయుల మార్గ దర్శనంలో ఢిల్లీ సుల్తానులు నిర్మించిన నిర్మాణాల చిత్రాలను మరియు సమాచారాన్ని సేకరించి, ఆల్బమ్ తయారు చేయండి.

* * * * *

©KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 3

# భారతదేశ మత ప్రచారకులు

ఈ అధ్యాయంలో మనం క్రింది అంశాలను తెలుసుకుంటాము.

- భారతీయ మత ప్రచారకులు మరియు మత సంస్కర్తల పరిచయం మరియు వారు ప్రతిపాదించిన సూత్రాలు, బోధనలు.
- అద్వైత, విశిష్టాద్వైత మరియు ద్వైత సిద్ధాంతాలు

భారతదేశ సామాజిక, ధార్మిక ఇతిహాసం (చరిత్ర)లో సా.శ. 8వ శతాబ్దం నుండి 13వ శతాబ్దపు మొదటి సగంభాగం వరకుగల అవధి చాలా ముఖ్యమైనది. అ అవధిలో మూడు వైదిక మతాలను పెంచి, పోషించి ప్రచారకులైన ఆచార్యత్రయులైన శ్రీ శంకరులు, శ్రీ మధ్వలు మరియు శ్రీ రామానుజులు కన్నడనాడులో జీవించారు. మూడు ముఖ్య వేదాంత శాఖలైన అద్వైత, ద్వైత మరియు విశిష్టాద్వైత సిద్ధాంతాలు కూడా ప్రాచుర్యంలోనికి వచ్చాయి, అంతేకాకుండా కుల మరియు లింగాధారిత అసమానతలకు వ్యతిరేకించి, శ్రీ బసవేశ్వరుడు సంక్షేమంలో సామాజిక విప్లవానికి నాంది అయ్యారు. వారు బోధించిన తత్వాలు కేవలం ఆధ్యాత్మిక సిద్ధాంతాలు కాకుండా సమాజం మరియు మతాన్ని వైచారికంగా సంస్కరణలు చేశాయి. ఈ లక్ష్యసాధనకొరకు ఆచార్యత్రయులు మరియు శరణాగునట్లు బోధించిన భక్తి మార్గం ద్వారా సమాజం మరియు మతాన్ని పునఃశ్చేతనం చేశారు.

©KTBS NOT TO BE REPUBLISHED

### శ్రీ శంకరాచార్యులు

శ్రీ శంకరాచార్యులు కేరళలోని కాలడి గ్రామంలో నంబూద్రి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి శివగురువు, తల్లి ఆర్యాంబ శంకరాచార్య చాలా తెలివైనవాడు, చురుగ్గా ఉండేవాడు. ఏడేళ్ళకే అన్ని గ్రంథాలో పాండిత్యాన్ని గడించాడు. అతను గోవింద భగవత్పాదులు అనే గురువువద్ద వేద–శాస్త్రాల, పురాణాల అధ్యయనాన్ని చేసాడు.



శ్రీ శంకరాచార్యులు

శంకచార్యులు ఉపనిషత్తులు మరియు బ్రహ్మ సూత్రాలను లోతుగా అధ్యయనం చేసి అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈ సిద్ధాంతం ప్రకారం బ్రహ్మ ఒక్కడే సత్యం. మిగిలిన ప్రపంచం ఒక భ్రమ. జీవుడు బ్రహ్మమే, జీవుడు బ్రహ్మ వేర్వేరు కాదు.

ఈ విశ్వం ఒక మాయ, బ్రహ్మ మొక్కటే సత్యం. మనుషుల అజ్ఞానులు, వారికి ఈ జగత్తు మాయ అని, బ్రహ్మమే సత్యమని వారికి తెలియదు. కావున జ్ఞానమార్గం ద్వారా మనం ప్రపంచం యొక్క భ్రాంతిని తెలుసుకొని, మన జీవితాన్ని పరమ సత్యమైన బ్రహ్మతో ఐక్యం చేసుకోవాలి. అప్పుడే మనం మోక్షాన్ని పొందగలం. ఈ విధంగా శంకరాచార్యులు జ్ఞానమార్గాన్ని ఉపదేశించారు.

జీవాత్మకు ప్రత్యేక ఉనికి లేదని ప్రతిపాదించిన శ్రీ శంకరాచార్యులు దీనినే ''నేనే బ్రాహ్మను'' లేదా ''**అహం బ్రహ్మాస్మి**'' అని నొక్కి చెప్పాడు. బ్రహ్మం సత్యం, నిర్గుణుడు, అతనికి రూపు రేఖలు లేవు (నిర్గుణ, నిరాకార, నిర్వికార) అని తెల్పాడు. శంకరాచార్యులు భారతీయ ఆలోచనలకు నూతన ఒరవడి మరియు చైతన్యాన్ని నింపారు.

**శ్రీ శంకరాచార్యులు రచించిన గ్రంథాలు:** శంకర భాష్యం, ఆనంద లహరి, సౌందర్య లహరి, శివానంద లహరి, వివేక చూడామణి, ప్రబోధ సంస్కర్త మరియు దక్షిణామూర్తి స్తోత్రం ముఖ్యమైన గ్రంథాలు, శంకరాచార్యులు ''భజ గోవిందం'' స్తోత్రం అత్యంత ప్రాచుర్యం పొందింది.

శంకరుడు కన్యాకుమారి నుండి కాశ్మీర వరకు కాలినడకన భారతదేశమంతా పర్యటించి తన తత్వాన్ని చాటుకున్నాడు. అతను తన అద్వైత సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి భారతదేశ నలు దిశలలో నాలుగు పీఠాలను స్థాపించారు.

**మీకివి తెలిసుండనీ**

శంకరాచార్యులు స్థాపించిన పీఠాలు

1. బదరీనాథ్ – జ్యోతిర్ పీఠం
2. ద్వారక – కాళికా పీఠం
3. పూరి –గోవర్ధన పీఠం
4. శృంగేరి – శారద పీఠం

@KTBS NOT TO BE REPUBLISHED

**శ్రీ రామానుజాచార్యులు**

శ్రీ రామానుజాచార్యులు చైన్నె సమీపంలోని శ్రీ పెరంబదూర్ గ్రామంలో జన్మించారు. తండ్రి కేశవ సోమయాజి, తల్లి కాంతిమతి. దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ విద్యా కేంద్రమైన కంచిలోని (దక్షిణ భారత దేశంలోని, ప్రముఖ విద్యాసంస్థ) యాదవ ప్రకాశుల వారి వద్ద వేదోపనిషత్తులను అధ్యయనం చేశారు. అటు తరువాత శ్రీరంగానికి వెళ్లి అక్కడ మాఠాధిపతి అయ్యారు. శైవ మతస్థుడైన చోళ రాజు రామానుజాచార్యులకు సమస్యలను కలిగించేవాడు. అప్పుడు కర్నాటకపు హోయస్సళ రాజు విష్ణువర్ధనుడు శ్రీ రామానుజాచార్యులను స్వాగతించారు. రామానుజులు మేలుకోటకు వెళ్ళి చెలువ నారాయణ స్వామి ఆలయాన్ని నిర్మించారు.

శ్రీ రామానుజాచార్యులు జన సామాన్యులకు ముక్తి మార్గాన్ని చూపుటకు చాలా ఆసక్తి కలిగి ఉండేవారు. వీరు శ్రీరంగంలో అనేక గ్రంథాలను రాసారు. వేదాంత సంగ్రహం, వేదాంత సారం,

వేదాంత దీపిక, శ్రీ భాష్యం. తమ అత్యంత మహత్వ పూర్ణమైన గ్రంథం ''గీతా భాష్యం'' లో భక్తి తత్వానికి ప్రాధాన్యత నిచ్చారు.

శ్రీ రామానుజాచార్యులు ప్రతిపాదించిన సిద్ధాంతాన్ని ''విశిష్టాద్వైతం'' అని మరియు ఆ మతాన్ని ''శ్రీ వైష్ణవ మతం'' అని పిలుస్తారు. అందువల్ల ఆయన శిష్యులు 'శ్రీ వైష్ణవు'లైనారు.


**శ్రీ రామానుజాచార్యులు**

శ్రీ రామానుజాచార్యులు జీవం మరియు ప్రకృతి బ్రహ్మ అధీనం, అని ఆత్మ మరియు పరిమాత్మ ఒకటి కావని తెలిపారు. భక్తి మరియు శరణాగతి (ప్రపత్తి) ముక్తికి చాలా ముఖ్యమైనవని ఆయన పేర్కొన్నారు. కులవివక్షను ఖండించిన శ్రీ రామానుజాచార్యులు అన్ని కులాల వారికి భక్తి సూత్రాన్ని ప్రబోధించారు. ఎలాంటి కోరికలు లేకుండా భగవంతునికి శరణాగతి కావాలని తెలిపారు. భక్తి మార్గం ద్వారా మోక్షం లభిస్తుందని శ్రీ రామానుజులు ప్రతిపాదించారు.

ఉత్తరాది సాధువు రమానంద మరియు రాయిదాస వీరు రామానుజుల సిద్ధాంతం ద్వారా ప్రభావితులైనారు. ఇది ఉత్తర భారత దేశంలో భక్తి మార్గం అభివృద్ధికి దారితీసింది. విజయనగరపు తుళువ, ఆరవీడు చక్రవర్తులు, శ్రీ వైష్ణవ మార్గపు అనుచరులుగా మారారు.

**మీకిది తెలిసుండనీ**

**దక్షిణ భారతదేశంలోని కొన్ని ముఖ్యమైన శ్రీ వైష్ణవ మతాలు**

1. యతిరాజ మఠం – మేలుకోటె మరియు శ్రీపెరంబదూర్
2. పరకాల (బ్రహ్మ తంత్ర) మఠం – మైసూరు.
3. అహోబిల మఠం – అహోబిలం (కర్నూలు, ఆంధ్ర ప్రదేశ్)
4. ఆండవన్ మఠం – శ్రీరంగం
5. వామై మలై మఠం – సుచీంద్రం

## శ్రీ మధ్వాచార్యులు

శ్రీ మధ్వాచార్యులు కర్ణాటకలోని ఉడుపి సమీపంలోని పాజక గ్రామంలో జన్మించారు. అతను మధ్యగేహ నారాయణ భట్ట మరియు వేదవతిగారి కొడుకు. విష్ణువు వీరి ఆరాధ్య దైవం. శ్రీ మధ్వాచార్యులు బాలుడుగా ఉన్నపుడే అపారమైన పాండిత్యాన్ని కనబరిచారని తెల్పబడింది.

@KTRS NOT TO BE REPUBLISHED

గురువు అచ్యుతప్రేక్షగారి వద్ద వేదాలు, ఉపనిషత్తులను అభ్యసించారు. ఇదే గురువులు శ్రీ మధ్వాచారునలకు సన్యాస దీక్షను ప్రసాదించారు. శ్రీ మధ్వాచార్యులు చదువుకుంటున్నప్పుడే స్వతంత్రంగా తన మేధాశక్తిని పెంచుకుని ధర్మశాస్త్రం వాదనల్లో తమ గురువులను ఓడించారు. అతను ''ద్వైత సిద్ధాంతం'' ను ప్రతిపాదించారు. ప్రాణం/ఆత్మ మరియు పరమాత్ము వేరు వేరు అనుటయే **ద్వైతం** యొక్క అర్థం.



**శ్రీ మధ్వాచార్యులు**

మధ్వాచార్యులు తన సిద్ధాంతాన్ని ప్రతిపాదించడానికి తీర్థయాత్రకు వెళ్లి అనేక చోట చర్చల్లో పాల్గొన్నారు. హడగిన గోపీచందనం అనబడు గుట్టలో ఉన్న శ్రీకృష్ణుడి విగ్రహాన్ని తీసుకొచ్చి ఉడుపిలో ప్రతిష్ఠించారు మరియు శ్రీకృష్ణుని పూజకు అష్ట యతులను నియమించాడు. శ్రీకృష్ణుని పూజా భాధ్యతను ఒప్పుకొని తరువాత అష్టమఠాలు ఏర్పడ్డాయి.

శ్రీ మధ్వాచార్యుల ప్రకారం జగత్తు మాయ కాదు, అది పరమేశ్వరుని వలే సత్యం. వీటిలో ఈశ్వరుడు మాత్రమే స్వతంత్రుడు, మిగిలిన జగత్తు మిథ్య (భ్రాంతి)ఈ పరమాత్మ మరియు జీవుల మధ్య స్వామి-సేవకుల / భక్తుల సంబంధం ఉంది. విష్ణువు లేదా నారాయణుడు ఒక్కడే సర్వోన్నతుడు. విష్ణువును భక్తితో పూజించడం ద్వారా ఆత్మోద్ధారం లేదా ముక్తి సాధ్యమని తెలిపాడు.

**శ్రీ మధ్వాచార్యుల కృతులు :** గీతాభాష్యం, గీతా తాత్పర్య నిర్ణయం, మహాభారత తాత్పర్య నిర్ణయం, విష్ణు తత్వ నిర్ణయం, భాగవత తాత్పర్య నిర్ణయం, సూత్ర భాష్యం, మాయావాద ఖం డన మొదలగునవి.

శ్రీ మధ్వాచార్యుల సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన వారిలో ముఖ్యులు పద్మనాభ తీర్థులు, నరహరి తీర్థులు, విజయేంద్ర తీర్థులు మరియు వాదిరాజ తీర్థులు.

**విశ్వగురువు శ్రీ బసవణ్ణగారు - సాంస్కృతిక నాయకుడు**

కర్నాటక యొక్క ధార్మిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక పరివర్తనలోని అగ్రగణ్యులలో శ్రీబసవణ్ణగారు ఒకరు. శ్రీ బసవణ్ణగారు 12వ శతాబ్దానికి చెందిన వారు వారి తండ్రి పేరు మాదరస మరియు తల్లిపేరు మాదలాంబికె. శ్రీ బసవణ్ణగారు ఇప్పటి విజయపుర జిల్లాలోని బసవన బాగేవాడిలో జన్మించారు. వీరు కుల వ్యవస్థను వ్యతిరేకించారు.

@KTBS NOT TO BE REPUBLISHED

కూడల సంగమలో ధ్యాన సాధన చేసిన వారు కూడల సంగమ దేవుడినే అంకితంగా ఉంచుకొని వచనాలు రాశారు. వారు మంగల వాడి రాజు బిజ్జలగారి వద్ద ఆర్థిక మంత్రిగా పనిచేశారు. తమ నిజాయితి, కర్తవ్య విధేయత, దూరదృష్టి, ప్రజలపట్ల శ్రద్ధ వలన తరువాత సంక్షేమ (కల్యాణ) రాజ్యంలో ప్రధానమంత్రి అయ్యారు. సమాజంలో నాటుకు పోయిన, ఉదాసీనత, మూఢన మ్మకాలు, కర్మాచరణలను ఖండించారు. శ్రీబసవణ్ణగారు ఆర్థిక, సామాజిక, ధార్మిక, సంస్కరణలకు కారణమయ్యారు.



**విశ్వగురు శ్రీబసవణ్ణ కర్నాటక సాంస్కృతిక నాయకుడు**

ప్రపంచ మొట్టమొదటి పార్లమెంటుగా ప్రసిద్ధిచెందిన 'అనుభవమంటపం'ను బీదర్ జిల్లాలోని బసవకళ్యాణలో ఉనికిలోనికి తెచ్చారు. శ్రీబసవణ్ణగారు ఆత్మకళ్యాణంతోపాటు లోకకల్యాణం కార్యాలు కూడా చేశారు.

శ్రీ బసవణ్ణగారు 'జ్ఞానమే గురువు' గురువుగా పెట్టుకొని ఇష్టలింగపు పరికల్పనతో దేహమే దేవాలయం అని స్థావరం, దేవాలయాలను నిరాకరించి ఏకదేవతారాధనను ప్రతిపాదించారు. 'దయ అనునది మతానికి మూలం' అనెడి అహింసాతత్వానికి ప్రాధాన్యతనిచ్చారు. పని భోజనం (దాసోహ) మరియు ఇష్టలింగం ఇవి శ్రీబసవణ్ణగారు అమలలోకి తెచ్చిన వినూతన పరికల్పనలు. వీటి ద్వారా శ్రీ బసవణ్ణగారు లౌకిక, లింగాతీత సమసమాజాన్ని సంక్షేమంలో నెలకొల్పారు. స్థావరక్కళివుంటు, జంగమక్కళివిల్ల. 'కాయకవె కైలాస' అని చెప్పిన శ్రీ బసవణ్ణగారు 'పని' యొక్క పవిత్రతోపాటు ప్రజలలో శ్రమయొక్క సంస్కృతిని పెంపొందించెడి పని తత్వానికి (కాయకతత్వ) ప్రాధాన్యతనిచ్చారు. పనిలో హెచ్చు-తగ్గులుండవు. (మేలు-కీలుగలు) అన్నారు. 'ఎనగింత కిరియరిల్ల, శివభక్తరిగింత హిరియరిల్ల' (నాకంటె చిన్నవారులేరు-శివభక్తుల కంటె పెద్దవారు లేరు.'') అని సకల జీవాత్ములకు హితాన్ని కోరుకునేవారు. 'దాసోహ తత్వంద్వారా సేకరణా ప్రవృత్తిని తొలగించారు. వారి సమాజోధార్మిక చింతన దానిని సాకారం చేసిన పని, అనన్యమైనదిగానున్నది. వారు స్త్రీల స్వాతంత్ర్య సమానత్వాన్ని ప్రతిపాదించారు.

ప్రపంచంలోని ప్రజలందరూ సమానులు, పుట్టుకతో ఎవరు అంటరానివారు కారని శ్రీ బసవణ్ణగారు చాటి చెప్పారు. ఆత్మ కళ్యాణం మరియు లోక కళ్యాణం నేపథ్యంలో రాసిన రాతలే వచనాలు.

ఇవి కన్నడ సాహిత్యానికిచ్చిన వినూతన సేవలు, వచనాలు ఒక అర్థంలో ప్రపంచానికి ఇచ్చిన 'రాజ్యాంగం' అనవచ్చు. అనేక వచనాల ద్వారా వచనకారులు అప్పటి సమాజంలోగల లోపదోషాలను ఎత్తి చూపి అవగాహన కల్పించడానికి ప్రయత్నించారు.

©KTBS NOT TO BE REPUBLISHED

వచనోద్యమం కారణంగా వారి అనుచరులు కుల, వర్ణ, లింగ బేధం లేకుండా కలిసి పోయారు. వీరిలో సత్యక్క, అయ్దక్కి లక్కమ్మ, సిద్ధరామ, చన్నబసవణ్ణ, మోళిగె మారయ్య, అంబికర చౌడయ్య, మడివాల మాచయ్య, మాదార చెన్నయ్య, సమగార హరళయ్య, కిన్నరి బొమ్మయ్య మరియు ఇతరులు.

| మీకిది తెలిసుండని : (ఒక వచనం) |
|---|
| కళబేడ, కొలబేడ, హుసియ నుడియలు బేడ |
| మునియ బేడ, అన్యరిగె అసహ్యపడబేడ |
| తన్న బణ్ణిసబేడ, ఇదిర అళియలు బేడ, |
| ఇదే అంతరంగ శుద్ధి, ఇదే బహిరంగ శుద్ధి |
| ఇదే నమ్మ కూడల సంగమదేవ నొలిసువ పరి. |

శ్రీ బసవేశ్వరుడు మానవ కుల సంక్షేమానికి సందేశాలు అన్నికాలాల్లో ప్రసిద్ధచెందాయి. (సర్వకాలికమైనాయి) వీరు అందరితోకూడిన సమసమాజ అశయాలకు ప్రతీక వీరి సందేశాలతో కర్నాటక రాష్ట్ర సాంస్కృతిక గొప్పతనం దేశ-విదేశాలలో మరింత ఎత్తుతు ఎదిగిందె ఈ నేపథ్యం లో కర్నాటక ప్రభుత్వం 13-02-2024న విశ్వగురువు బసవణ్ణగారి చిత్తరువు (ఫోటో)ను ఆవిష్కరించడం ద్వారా వారిని 'కర్నాటక యొక్క సాంస్కృతిక నాయకుడు'గా ప్రకటించింది.

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. దిగువ ఇచ్చిన వాక్యాలను సరైన పదాలతో పూరించండి.**

1) శ్రీ శంకరాచార్యులు కేరళలోని _________ లో జన్మించారు.

2) ప్రపంచం మాయ, బ్రహ్మ ఒక్కడే సత్యమని ప్రతిపాదించిన వారు _________

3) శ్రీ రామానుజాచార్యుల శిష్యులను _________ అని అంటారు.

4) ద్వైత సిద్దాంతాన్ని ప్రతిపాదించినవారు _________

**II. క్రింది ప్రశ్నలను గుంపుల్లో చర్చించి సమాధానాలు రాయండి.**

5) అద్వైత సిద్ధాంతంను ఎవరు ప్రతిపాదించారు?

6) శ్రీ రామానుజాచార్యులు ప్రతిపాదించిన సిద్ధాంతం ఏది? వారి మతాన్ని ఏమంటారు?

7) శ్రీ రామానుజాచార్యులు రచించిన గ్రంథాలను పేర్కొనండి.

8) శ్రీ మధ్వాచార్యులు ప్రతిపాదించిన సూత్రాలు ఏమిటి?

9) శ్రీ శంకరాచార్యులు రచించిన గ్రంథాలను పేర్కొనండి.

10) శ్రీ బసవణ్ణగారు చేసిన సంక్షేమ కార్యాలేవి?

11) శ్రీ బసవణ్ణగారితో వచనోద్యమంలో గుర్తింపు పొందిన అనుచెరులెవరు?

12) శ్రీ బసవణ్ణగారు ప్రతిపాదించిన 'కాయవే కైలాస' అనగా నేమి?

## III. కార్యాచరణాలు.

1) ప్రముఖ వచనకారుల వచనాలను సేకరించి ఒక గుంపులో చదివి నిర్వచించండి.

2) శ్రీ బసవన్నగారి సమకాలిన వచనకారుల భావ చిత్రాలను సేకరించండి.

3) వచనాల పాటల పోటీని నిర్వహించండి.

## IV. కార్యయోజనాలు :

1) ఉపాధ్యాయుల సహాయంతో, ద్వైత మరియు అద్వైత సిద్ధాంతాల సూత్రాల గురించి ఒక వ్యాసం రాయండి.

2) స్థానికంగా గల వచన గాయకులను పాఠశాలకు ఆహ్వానించి, వివిధ వచనాలను చదివించండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 4

Z8C3HZ

# విజయనగర సామ్రాజ్యం మరియు బహమని రాజ్యం

**ఈ అధ్యాయంలో మీరు ఈ క్రింది అంశాల తెలుసుకుంటారు.**

- విజయనగర సామ్రాజ్యం మరియు బహమని సామ్రాజ్య స్థాపన.
- విజయనగర సామ్రాజ్యం మరియు బహుమని సామ్రాజ్యాలను పరిపాలించిన రాజ వంశాలు.
- శ్రీ కృష్ణ దేవరాయల సాధనలు మరియు సేవలు
- విజయనగర సామ్రాజ్య సాంస్కృతిక సేవలు.
- బహమని సామ్రాజ్య సాంస్కృతిక సాధనలు.

భారతదేశ చరిత్రలో విజయనగర సామ్రాజ్య స్థాపన ఒక మహత్తరమైన సంఘటన. దక్షిణ భారత దేశంలో దేవగిరి యాదవులు, వరంగల్ కాకతీయులు, మధురై పాండ్యులు, ద్వార సముద్రపు హొయసాలులు మరియు తంజావూరు బోళులు మొదలగు రాజ కుటుంబాలన్ని అల్లా ఉద్దీన్ ఖిల్జీ దాడులకు నశించాయి. దీని పరిణామంగా అన్ని చోట్ల రాజకీయ అస్థిరత, అరాజకత్వం, మతకలహాలు, భయాందోళనలు కన బడ్డాయి. ఇలాంటి సన్నివేశాలలో విజయనగర సామ్రాజ్యం స్థాపించబడింది.

హరిహర మరియు బుక్క రాయలు సా.శ. 1336లో తుంగభద్రా నది దక్షిణ తీరాన ఈ సామ్రాజ్యాన్ని స్థాపించారు. హంపి విజయనగర సామ్రాజ్యానికి రాజధాని అయింది.

**విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన నాలుగు రాజవంశాలు**

↓

సంగమ | సాళువ | తుళువ | అరవీడు

సంగమవంశ (1336–1486) ప్రసిద్ధ రాజులు అంటే మొదటి హరిహర, బుక్కరాయ రెండవ హరిహర మరియు ప్రౌఢదేవరాయలు. మొదటి హరిహర విజయనగర సారమాజ్యానికి తన శక్తితో కొండలమధ్య కొత్తరాజధాన్ని అభివృద్ధి చేశాడు.

NOT TO BE REPUBLISHED @KTBS

మధురై సుల్తానుని పదవీచ్యుతున్ని చేసి బుక్కరాయ పుత్రుడు కంపన సామ్రాజ్యాన్ని విస్తరించాడు. ఈ దిగ్విజయాన్ని గూర్చి గంగా దేవి రచించిన 'మధురవిజయం' అనే సంస్కృత గ్రంథంలో చాలా విషయాలు వివరించ బడ్డాయి. కొండ వీడు రెడ్డి రాజులను ఓడించి పెనుకొండ ప్రాంతాన్ని బుక్కరాయలు విజయనగరంలోకి చేర్చాడు. బుక్కరాయలు జైనుల, శ్రీవైష్ణవుల మధ్య ఏర్పడిన మత కలహాలని పరిష్కరించి సర్వమత సమానత్వాన్ని, ధర్మాన్ని పాటించాడని శ్రావణ బెళగోళ శాసనం తెలుపు తుంది. రాజధానిలో కోటను కట్టించి దేవాలయాలను నిర్మించి వ్యవసాయ పనులకు ఎక్కువ ప్రోత్సాహాన్నిచ్చారు. చైనదేశ మీంగ్ వంశ రాజు ఆస్థానానికి బుక్కరాయలు రాయభారిని పంపించాడు.

**మీకిది తెలుసా?**

*నికోలో కొంటి అనే ఇటలి యాత్రికుడు విజయనగరానికి వచ్చి విజయనగరం గురించి వర్ణించాడు. రాజధాని 60 చదరపుమైళ్ళు వరకు విస్తరించి వుందని తెలపాడు.*

**రెండవ హరిహర:**

బుక్కరాయల కుమారడైన రెండవ హరిహరుని 27 సంవత్సరాల పరిపాలన కాలంలో విజయనగర చాలా విశాలపు సామ్రాజ్యంన్ని కలిగివుండేది. ఇతను కొండవీడు, కర్నూల్, నెల్లూరు కోటలను గెలిచాడు బహుమని సుల్తాను ముజాహిద్ మరణించిన సమయంలో ఇతని రాజ్యాన్ని గోవానుండి కొంకణ తీరం ఉత్తరానికి విస్తరించాడు. కృష్ణానది ఉత్తర దిక్కులో ఉన్న పాంగళకోటను 1398లో వశపరచుకొన్నాడు.

**మీరు తెలుసుకోవాలి**

*పర్షియా దేశరాయభారి అబ్దుల్ రజాక్ 1443 ఏప్రిల్ చివరిలో విజయనగర రాజధాని లోవుండి దాని వైభవంతో ప్రభావితం చెంది చెప్పిన మాటలు క్రింది వి ధంగా వున్నాయి. "విజయనగరం వంటి నగరాన్ని కన్నులతో చూడలేదు చెవులతో వినలేదు, ఎందుకంటే దానికి సరితూగే పట్టణం ప్రపంచంలోనే కనబడలేదని చెప్పాడు.*

**రెండవ దేవరాయలు (ప్రౌఢదేవరాయలు)**

సంగమ వంశంలో ప్రసిద్ధ రాజు, రెండవ దేవరాయలు (ప్రౌఢదేవరాయలు) ఇతను 'గజవేటగాడు' అన్న బిరుదు సహా ధరించాడు. రెండవ దేవరాయలు ఒర్సిస్సలోని గజపతి కపిలేంద్రను ఓడించి కొండవీడును జయించాడు సరిహద్దు ప్రదేశాలలోవున్న నాయకులను అణచి వేసి ఈశాన్య పరిహద్దును కృష్ణా నదివరకు విస్తరించాడు. తరువాత కేరళను గెలిచి కేరళ, శ్రీలంకాల నుంచి కప్ప కానుకలను స్వీకరించాడు. దీనివలన 'దక్షిణాపథ చక్రవర్తి' అని అనిపించుకున్నాడు. ఈ విజయాలవలన విజయనగర సామ్రాజ్యం సింహళ సరిహద్దు నుంచి గుల్బర్గా వరకు మరియు తెలంగాణనుండి, మలబారు తీరానికి విస్తరించుకున్నాడు.

© KTBS NOT TO BE REPUBLISHED

సంప్రదాయక శత్రువులైన బహుమని అహమద్ షాను బిజాపుర వరకు తరిమికొట్టి పోయి ముదుగళ్ మరియు బంకాపురాన్ని తన స్వాధనం చేసుకున్నాడు. రెండవ దేవరాయ దళపతియైన లక్కణ్ణదండేశుడు ఒక నౌకాయాన విజయ యాత్రను చేపట్టి విజయవంతు డైనాడు.


రాజముద్ర వరాహ

ఇతను పరమత సహనం కలవాడు. రాజధానిలో మసీదును నిర్మించాడు. జైన, వైష్ణవ దేవాలయాలు నిర్మించాడు. స్వయంగా కవి అయిన ఈయన ఆస్థానంలో సంస్కృత కవి డిండిమ భట్టు మరియు కన్నడ లక్కణ దండేశుడు వుండేవారు దేవరాయల కాలంలో వీరశైవం సంప్రదాయం మరియు సాహిత్య పునర్జీవనం చెందింది. సా.శ. 1446 లో రెండవ దేవరాయల మరణా నంతరం వచ్చిన రాజులు బలహీనులైనందున సంగమవంశ పరిపాలన అంతమైంది.

సా.శ. 1485 నుండి 1505 మధ్య కాలంలో సాలువ వంశం పరిపాలన చేసింది. సాళువ నరసింహుడు ఈ వంశపు ప్రసిద్ధరాజు.

**శ్రీ కృష్ణదేవరాయలు (1509-1529) :**


శ్రీ కృష్ణ దేవరాయలు

తుళువ వంశంలో నరసనాయక మరియు రెండవ భార్య నాగలాంబిక కుమారుడైన శ్రీకృష్ణ దేవరాయలు విజయనగర సామ్రాజ్య చక్రవర్తులలో అత్యంత శ్రేష్ట రాజు. ఇతని పరిపాలనాకాలంలో విజయనగర సామ్రాజ్యం పరాకాష్టకు చేరుకుంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన అశోకుడు, సముద్రగుప్తడు హర్షవర్ధనుడు మొదలైన వారి సరసన నిలువ దగిన ఇతను సుమారు 20 సంవత్సరాలు పరిపాలన సాగించాడు. కృష్ణదేవ రాయలు పరిపాలనకు వచ్చాక రాజ్యంలో పల మరియు బయట అనేక కఠిన సమస్యలు ఉండేవి. క్రొత్త జలమార్గాల ద్వారా వచ్చిన యూరోపియనులు ఇక్కడ తమ స్థావరాలను స్థాపించడం ప్రారంభించారు. ఉత్తర భారత దేశంలోని మొఘలులు దక్షిణం వైపుకు

@KTBS NOT TO BE REPUBLISHED

రాజ్యాన్ని విస్తరెం చడానికి ప్రయత్నించారు. బహుమని రాజ్యంలో ఉన్న ఐదు షాహి రాజ్యాల సుల్తానులు కొత్త రూపం మార్చుకొని కృష్ణ దేవరాయల విరుద్ధంగా తిరుబాటు చేశారు. దీనితో బాటు ఉమ్మత్తూరు మరియు ఒరిస్సా రాజులు విజయనగరం మీద పగ సాధిస్తూవుండేవారు.

## కృష్ణదేవరాయల సైనిక సాధనలు

రాబర్ట్ సివెల్ స్యుయేల్ చెప్పినట్లుగా కృష్ణదేవరాయలు ఎనలేని పరాక్రమశాలి, చతురంగ సేనాని, మరియు రాజకీయ నిపుణుడు. ఇతను అన్ని యుద్ధాలను జయించి దక్షిణంలో విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరించాడు. ఉమ్మత్తూరు మాండలిక గంగరాజును ఓడించి వారి దగ్గరనుమచి శివనసముద్ర కోటను గెలిచాడు. తరువాత రాయచూరు కోటను వశపరచు కొన్నాడు. గోవాను విజయపుర సుల్తాను నుండి గెలవడానికి పోర్చుగీసు వారికి సహాయం చేయడం ద్వారా వారితో వ్యాపార సంబంధాలను పెంచుకున్నాడు. ఉదయ గిరికోటను ఆక్రమించు కొన్నాడు. ఉదయగిరిని ఆక్రమిస్తున్నప్పుడు రాయలు ''నేను ఆక్రమించ లేని గొప్ప కోటనా ఇది? ఒకేరోజులో ఈ కోటను ఆక్రమించకుండా వదలను అన్నాడు. రాయల ఈ మాట అతని కార్య సాధనను చూపిస్తుంది. కళింగ రాజధాని కటక్‌ను జయించి, గణపతి ప్రతాపరుద్రుని ఓడించి శాంతి ఒప్పందాన్ని చేసుకున్నాడు.

కృష్ణదేవరాయలు బీజాపూర్ (ఇప్పటి విజయపుర) ఆదిల్‌షాహిను ఓడించి రాయచూరు కోటను ఆక్రమిమచాడు. రాయచూరు ఆక్రమణ ప్రారంభంలో సైనికులను ఉద్దేశించి ''ఈ ప్రపం చంలో అందరూ మరణిస్తారు. యుద్ధంలో మరణిస్తే వీరస్వర్గం గెలిస్తే విజయలక్ష్మి అందువలన అందరూ నావెంట రండి: పిరికి వారు కావద్దు'' అని వారిని ప్రోత్సాహించాడు.

రాయచూరు, బీదర్ మరియు కలబురగి కోటలను వశపరచుకొన్నాడు. కృష్ణదేవరాయలు బహుమని రాజ్య ప్రధాని కాసీం బరీద్‌ను ఓడించి, అతను బండించిన బహుమని రాజపుత్రుని బీదరులో బహుమని సంహాసనం మీద కూర్చోచెట్టి ''యవనరాజ్య ప్రతిష్టాపనాచార్యుడు' అను బిరుదును పొందాడు. కృష్ణ దేవరాయలు మరణించి నప్పుడు విజయనగరం అత్యంత విశాలం గావుండి అన్నిదిక్కులకు విస్తరించి ఉండినది.

© KTBS NOT TO BE REPUBLISHED




కృష్ణ దేవరాయల యుద్ధ నైపుణ్యంతో బాటు మంచి పరిపాలన దక్షుడు. రాజ్య పరిపాలన విషయంలో ఇతనికి వున్న వ్యవహారిక జ్ఞానం గురించి ఇతను రచించిన ''ఆముక్త మాల్యద'' అనే తెలుగు గ్రంథం తెలుపుతుంది వ్యవసాయాన్ని విస్తరింప చేయడానికి నీటి సౌకర్యలను కల్పించాడు. పోర్చుగీసుల స్నేహంతో విదేశీ వ్యపారాన్ని పెంచుకున్నాడు. వివాహాల మీద ఉన్న పన్నును రద్దు చేశాడు. కళ, సాహిత్యం మరియు ధార్మిక శ్రేష్ట పోషకుడైవుండేవాడు. ఇతని ఆస్థానంలో 'అష్ట దిగ్గజాలు' అనీ కవులుండేవారు. స్వయంగా కవియైన కృష్ణదేవరాయలు 'జాంబవతి కళ్యాణం'' అనే నాటకాన్ని సంస్కృత భాషలో రచించాడు. అల్లసాని పెద్దన, నందితిమ్మన, దూర్జటి, తెనాలి రామకృష్ణుడు మొదలైన ఆస్థాన కవులుండేవారు.

**కార్యాచరణం**

తెనాలి రామకృష్ణుని జ్ఞానానికి సంబంధించిన కథలు చదవండి.

శ్రీకృష్ణ దేవరాయలు హంపిలో కృష్ణ దేవాలయంను కట్టించాడు. ఇతను తన కాలంలో అనేక దేవాలయాలతో బాటు హంపి విరూపాక్ష దేవాలయం, మహారంగ మంటపాన్ని నిర్మించాడు. అన్ని మతాల వారు ఇతని కాలంలో ధార్మిక స్వాతంత్ర్యం పొందివుండేవారని పోర్చగీసు రాయబారి పాయెస్ మరియు బర్బోస చెప్పి ఇతని ఘనత మరియు సామర్థ్యాలను కీర్తించారు.

©KTBS NOT TO BE REPUBLISHED

## విజయనగర సామ్రాజ్య పతనం

కృష్ణదేవరాయల తరువాత అచ్యుత రాయలు మరియు సదాశివరాయలు పరిపాలించారు. కృష్ణదేవరాయల అల్లుడు అరివీడు వంశం రామరాయలు పరిపాలనను నియంత్రించారు. రామరాయలు తన 23 సంవత్సరాల పరిపాలనలో చేసిన యుద్ధాలు సామ్రాజ్య గౌరవాన్ని పెంచినప్పటికి ఇది విజయనగరానికి అనేక శత్రువులను సృష్టించడానికి కారణమయింది.

దఖ్ఖన్ సుల్తానుల రాజ్యాలు అప్పుడప్పుడు చేసే దాడులకు ప్రతీకారంగా రామరాయలు విజయపురం మరియు గోల్కొండ ప్రదేశాలను వశ పరుచుకో వడం యుద్ధానికి దారి చేసింది. విజయనగర సామ్రాజ్యాభివృద్ధి సమృద్ధిలో పొందిన సంపదలపై రాగ, ద్వేషాలు పెంచుకొన్న దక్కను సుల్తానులు మతం పేరుతొ తమ రాజకీయ భిన్నాభిప్రాయాలను మరచి ఏకమయ్యారు.

1565లో జరిగిన రక్కసతంగడి (తాళికోట) యుద్ధంలో నాలుగు రాజ్యాలు ఏకమై విజయ నగరం మీద దాడి చేశాయి. ఈ యుద్ధంలో రామరాయల సైన్యం ఓడిపోయి అతను పతనం చెందాడు విజయం, సాధించిన దక్కన్ సుల్తానుల సైన్యాలు సిరిసంపదలతో కూడిన విజయనగర సంపదను కొల్లగొట్టారు. దీనితో సామ్రాజ్య రాజధాని హంపి నాశనమై వైభవాన్ని కోల్పోయింది. తరువాత అరవీడువంశం పెనుగొండ, చంద్రగిరి చివరికి వెల్లూరులలో పరిపాలన 1646 వరకు సాగించింది. కర్నాటకలో మైసూరు ఒడెయార్లు, కెళది నాయకులు మరియు చిత్రదుర్గ పాలేగార్లు మొదలైన విజయనగర సామంతులు స్వతంత్రులైనారు.

> **మిరు తెలుసుకోవాలి**
>
> విజయనగర సామ్రాజ్యంలో పెనుగొండ, చంద్రగిరి, పడ్డేబీడు, తిరువాడి (తిరువాంకూరు) ములువాయి (ములుబాగిలు) సాంతళిగె (శివమొగ్గ ప్రదేశ) మరియు మంగలూరు ప్రముఖ ప్రాంత్యాలు

> **మీకు తెలుసా?**
>
> - హొన్నమ్మ అను మహిళ రెండవ దేవరాయల ఆస్థానంలో విలేఖరిగా వుండిరి.
> - విజయనగర సామ్రాజ్య కాలంలో అత్యంత జనప్రియమైన ఆట కుస్తీ హరియక్క అను మహిళ ఆ కాలంలో ప్రఖ్యాత కుస్తీ యోధురాలు.

## విజయనగర సారమాజ్య సాంస్కృతిక సేవలు

**పరిపాలన:** విజయనగర సామ్రాజ్య పరిపాలన వంశ పారంపర్యంగా కొనసాగింది. రాజులు తమ పెద్ద కుమారుడునే ఉత్తరాధికారిగా నియమించేవారు. వికేంద్రీకరణ, అధికారం గల ప్రబలమైన కేంద్ర పరిపాలనను పొందివుండేవారు. మంత్రి మండలి, సైన్య ప్రభుత్వం, ప్రాంతీయ మండలాధికారి లేదా రాజు ఒక నాయకునికి లేదా పాలేగాళ్ళకు సైనిక సహాయ పద్ధతి ప్రకారం షరత్తు

© KTBS NOT TO BE REPUBLISHED

మీద భూమిని ఇచ్చేవారు. నాయంకర (నాయకురు) రాజ్యమండలం, గ్రామపరిపాలన ఇదేమాదిరి అనేక విధానాలు వుండేవి. తిమ్మరసు ప్రధాన మంత్రిగావుండేవారు. సామ్రాజ్యాన్ని రాజ్యం, నాడు, మరియు గ్రామాలు అని పరిపాలన ప్రాంతాలుగా కలిగియుండేది.

రాజు న్యాయ విచారణలో పరమాధికారాన్ని కలిగి వుండేవాడు. ప్రాంత్యాలలో ప్రాంతీయ ఆధికారి న్యాయ తీర్మానం చేసేవాడు. శిక్షలు కఠినంగా వుండేవి. గ్రామ పరిపాలన చివరి దశగా వుండేది గ్రామాలలో గ్రామ సభలో గ్రామ పరిపాలన నిర్విహించు చుండేవి. గౌడ, కరణ (శానుభోగు) తలారి గ్రామ పరిపాలనలొ సహాయపడేవారు. నాడుకు నాడగౌడ, పట్టణానికి పట్టణస్వామి పరిపాలన నడిపేవారు.

**కార్యాచరణం**

గ్రామపంచాయతికి వెళ్లి గ్రామసభలు నడిపించు విధానాన్ని గురించి సమాచారన్ని సంగ్రహించండి.

**సైన్య వ్యవస్థ :** విజయనగరం సమర్థవంత మైన సైన్యాన్ని కలిగివుండేది. అందులో రిజర్వుడు సైన్యం, సామంతుల సైన్యం మరియు సుసభ్య సైన్యం (చక్రవర్తుల రాజుయొక్క అంగరక్షకుల గుంపు) అనుమూడు భాగాలుగా విభజింప బడి వుండేది. పదాతిదళం, అశ్వదళం, గజదళం మరియు ఫిరంగులు సైన్యంలోని ప్రముఖభాగాలు. 1368 నుండి యుద్ధంలో ఫిరంగుల ఉపయోగం ప్రారంభమయింది. బృహత్ ఆకార ఏనుగులు ఉండేవి. అరబ్ దేశాల గుర్రాలు విజయనగర సైన్యంలో మిక్కిలి ఆకర్షణీయంగా వుండేవి. సైన్యంలో నౌకాదళం వుండేది. అన్ని రకాల జాతులవారు సైన్యంలో చేరి గౌరవస్థానాన్ని పొందేవారు. ఒక్కలిగరు, వేటగారు, పాళీగాండ్రుగా వుండేవారు. కోటలు-కందకాలు యుద్ధంలో ప్రముఖ పాత్రను వహించేవి.

**సామాజిక వ్యవస్థ :** అనేక వృత్తులను ఆధారంగా చేసుకున్న కుల వ్యవస్థ అమలులో వుండేది. చేనేతపనివారు. కమ్మరి, కంసాలి, పద్మశాలి, కంచుపని చేసేవారు, వడ్రంగి, చేనేత, వారు, తోళ్ళ పని చేసేవారు మొదలైన అదిక సంఖ్యలో ఉండేవారు. బాల్య వివాహం, సతి సహగమనం మరియు దేవదాసి పద్ధతి అమలులో వుండేవి. సామాన్యంగా ఏకపత్నిత్వం అమలులో వుండి నమా రాజులు మరియు శ్రీమంతులు అనేక భార్యలను పొంది వుండేవారు. విజయనగర సామ్రాజ్యంలో స్త్రీలు గౌరవ స్థానాన్ని పొందారు. స్త్రీ కుస్తీ ఆటలు ఆడేవారు. (కుస్తీ పట్టు) రాజభవన అంగరక్షకులుగా స్త్రీలను నియమించేవారు. హోళి, దీపావళి మరియు దసరా పండగలను సార్వజనికంగా ఆచరిస్తూ వుండేవారు. దసరా పండుగ హంపిలో రాజాశ్రయంలో వైభవంగా జరుగుతుండేది. సంగీతం, నృత్యం జనప్రియంగా వుండేవి.

**ఆర్థిక వ్యవస్థ:** విజయనగర సామ్రాజ్యం ఆర్థికంగా చాలా సుభిక్షంగా వుండేది. భూమిపై పన్ను రాజ్యం ప్రముఖ ఆదాయం వ్యవసాయ దారులు తమ ఉత్పత్తిలలో నాల్గవ భాగం (1/4 వంతు) పన్ను రూపంలో చెల్లించేవారు. వృత్తి పన్ను, భూమిపన్ను, రహదారి పన్ను, సంతపన్ను, వాణిజ్య

NOT TO BE REPUBLISHED ©KTBS

పన్ను, ఎగుమతి మరియు దిగుమతి పన్ను, సామంతుల నుంచి వచ్చే కప్పకానుకలు రాజ్యానికి వచ్చే ఇతర ఆదాయ మార్గాలు వ్యవసాయం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిది. సంవత్సర కాలంలో తొలకరి వర్షం మరియు వర్షంకాలం అయిన తరువాత పంటలను పిండించేవారు. జొన్న, రాగి, సజ్జ, గోధుమలు, అవిసె, పెసలు, మినపప్పు, కంది, నువ్వులు, వేరుశెనగ, పత్తి, చెరకు కాల్బకి ముఖ్య పంటలుగా వుండేవి విజయ నగర రాజులు, బావులు, చెరువులను నిర్మించి వ్యవసాయం, నీటిపారుదులకు ప్రోత్సాహాన్నిచ్చారు. వీరి కాలంలో గేణి, గుత్తిగే, సిద్ధాయ, వార మరియు గడి అనే ఐదు రకాల వ్యవసాయ పద్ధతులు వుండేవి.

**కార్యాచరణం**

ఇప్పుడు మైసూరు దసరా మరియు అప్పటి విజయ నగర సామ్రాజ్య కాలంలోని దసరా పండుగము పోల్చి విశ్లేషించండి.

విజయనగర సామ్రాజ్యంలో వీరి పరిశ్రమలు మరియు వాణిజ్య క్షేత్రాలు అత్యంత ప్రగతిని సాధించాయి. మిరియాలు, లవంగాలు, ఏలక్కి మొదలైన మసాల పదార్థాలు, పెట్లుప్పు, (సొరుప్పు ఇనుము, వజ్రాలు, కళకండ చెక్కర, కస్తూరి, శ్రీగంధం, సుగంధ ద్రవ్యాలు, మొదలైన వస్తువులను ఎగుమతి చేసేవారు. బట్టలువేసే పరిశ్రమ ముఖ్య వరిశ్రమగా ఉండేవి. బంగారు వరహాలు, 'వెండి తారా', 'రాగికొయ్య', 'గద్యాణ' మరియు 'పగోడ' మరియు 'కాసులు' మొదలగు నాణెములు చలామణిలో వుండేవి.

**కార్యాచరణం**

వెనుకటకాలం నాట డబ్బు, కాసుకలు నాణ్యములు లేదావాటి చిత్రాలు సేకరించండి.

భట్కళ, హొన్నావర, మంగళూరులు విజయనగర ప్రముఖ ఓడకావులు. అరబ్, చైనా, పోర్చుగల్ మొదలైన విదేశీ వ్యాపారులు విజయనగర సామ్రాజ్యంతో సంబంధం పొంది వుండేవారు.

**ధార్మిక వ్యవస్థ :** విజయనగర సామ్రాజ్యం అన్ని మతాలకు ప్రోత్సాహ మిచ్చిన కీర్తిని పొందింది. శ్రీవైష్ణవ మరియు జైన మతాచారులు తమ తమ మతాభి ప్రాయాలను మరచి, పరస్పరం గౌరవించు కొనే వాతావరణాన్ని కలిగి వుండేది. విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన ఆరంభపు రాజులు శైవ మరియు వీరశైవ పోషకులుగ వుండి తరువాత వైష్ణవ మత ఉపాసకులుగా మారారు.

విజయనగర సామ్రాజ్యంలో ముస్లింలకు మసీదులు, నిర్మించబడ్డాయి. విజయనగర రాజులు పోర్చుగీసులతో వ్యాపార భాంధవ్యాన్ని పెంచుకొని చర్చిలు నిర్మించడానికి అనుమతి నిచ్చి క్రైస్తవ మతాన్ని ప్రోత్సాహించడమేగాక చర్చిలు నిర్మించడానికి అనుమతినిచ్చారు.

NOT TO BE REPUBLISHED © KTBS

**సాహిత్యం :** విజయనగర సామ్రాజ్యంలో వున్న శాంతి సువ్యవస్థ, ఆర్థిక ప్రగతి పరిణామం వలన సాహిత్యం వేగంగా అభివృద్ధి చెందింది. కన్నడ, సంస్కృతం, తెలుగు మరియు తమిళ భాషల్లో అనేక సాహిత్య గ్రంథాలు రచింపబడ్డాయి.స

రత్నాకరవర్ణి రచించిన ''భరతేశ వైభవ'' చామరసుడు రచించిన 'ప్రభులింగలీల' కుమార వ్యాసుని 'గదుగిన భారత' కన్నడంలో రచించబడిన ప్రముఖ్య కావ్యాలు. 'పాల్కురికి సోమనాథుని తెలుగురచన అయిన 'బసవ పురాణం' ను భీమకవి కన్నడంలో రచించారు. బసవాది శివ శరణుల వచనాల సంకలనమైన 'శూన్య సంపాదన' నిర్మాణమైంది. లక్కణ దండేశుని 'శివతత్వ చింతామణి' సంకలనాలైన మాత్రమే కాకుండా మానవ వైద్యశాస్త్రం, పశువైద్య శాస్త్రం, కావ్యశాస్త్రం, జ్యోతిష్య శాస్త్రం, పాకశాస్త్రం రచించారు. పురందర దాసులు, కనకదాసులు, శ్రీపాదరాయలూ, వ్యాసరాయలు దాస సాహిత్యాన్ని శ్రీమంతం చేశారు. కనకదాసుని రచనలలోని 'మోహిని తరంగిణి', 'నలచరిత్ర' హరిభక్తసార' మరియు 'రామదాస చరిత్ర' ముఖ్యమైనవి.

విద్యారణ్యుడు ''శంకరవిజయం'' మరియు సర్వ దర్శన సంగ్రహం'' సంస్కృత భాషలో రచించాడు. ఇతని సోదరుడైన సాయణాచార్యుడు 'వేదార్థ ప్రకాశ'' అనే వేదభాష్యం మరియు ఆయుర్వేద సుధానిధి, పురుషార్థ సుధానిధి మొదలైన రచనలు చేశారు. కంపణ్ణరాయు భార్యయైన గంగాదేవి ''మధురవిజయం'' అనే గ్రంథాన్ని రచించింది. ఇది కంపణ్ణ దండయాత్రను అక్కడవున్న పవిత్ర స్థలాల వర్ణలను తెలియచేస్తుంది.

రెండవ దేవరాయల ఆస్థాన కవియైన శ్రీనాథుడు 'కవిచక్రవర్తి' అను బిరుదును పొందాడు శ్రీకృష్ణదేవరాయల కాలంలో అష్టదిగ్గజాలు అనే ప్రసిద్ధ కవులుండేవారు. అల్లసానియొక్క పెద్దన ''మనుచరిత్ర'' తిమ్మణ్ణగారి 'పారిజాతాపహరణం'' తెనాలి రామకృష్ణుడు రచించిన ''ఉభటారాధ్య చరితం'' వీరికాలంలోని ప్రముఖ గ్రంథాలు.

తమిళ కవులైన పరంజ్యోతియార్, వీరరాఘవన్, మండల పురుష జ్ఞానప్రకాశ హరిహర మొదలైన వారు కృష్ణ దేవరాయల ఆస్థానంలో వుండేవారు పరంజ్యోతి అయ్యుకవి ''తిరువళయాడల్ పురాణం'' అను గ్రంథాన్ని రచించాడు. విజయనగర కాలంలో సంస్కృత, కన్నడ, తెలుగు, తమిళం భాషలకు చక్కటి ప్రోత్సాహం లభించింది.

### కళలు మరియు వాస్తుశిల్పం

విజయనగర రాజులు కళా మరియు వాస్తు శిల్పక్షేత్రాలలో చేసిన సాధన చిరస్మరణీయమైనది. అందుకే చక్రవర్తులను వాస్తు కళమహా పోషకులు అని పిలుస్తారు. వీరి కాలంలో దేవాలయాలు, రాజభవనాలు, కొటలు, గోపురాలు, మహామంటపాలు, సార్వజనిన కట్టడాలు, చెరువుల కట్టలు, కాలువలు, ఆనకట్టలు, మొదలైనవి నిర్మించ బడ్డాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

## విజయనగర సామ్రాజ్యం కళా వైశిష్ట్యాలు:

> **కార్యాచరణం**
>
> హంపి యాత్రను చేపట్టి అక్కడవున్న దేవాలయాలు మరియు కట్టడాలను గురించి వివరాలు సేకరించండి.

విజయనగర సామ్రాజ్య రాజులు చాలుక్యంలు, చోళులు, రాష్ట్రకూటలు మరియు హొయ్సళ వాస్తు శైలి మాదరీలను కొన సాగించారు. వీరి శైలి ప్రధాన లక్షణమే మంటే అనేక స్థంభాలుగల వరుసలతో కూడిన విశాల సభామంటపాలు లేదా కళ్యాణ మంటపాలు. దేవాలయాలపై ఎత్తైన గోపురాలు (రాయగోపురాలు) కల్గివుంటాయి. పత్రాకృతిక కమానులు మరియు మంటపాలను కల్గివుంటాయి. ఈ కళలో అలంకారం కన్నా భవ్యత, విస్మయం, గాంభీర్య భావనలకు ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చారు. వీరు కట్టదాలకు బూదిద మిశ్రమ ఎర్రటి బండలు ఉపయోగించారు. దే వాలయాల ముందు గోపురాల నిర్మాణ పద్ధతిని మొట్టమొదటిసారి విజయనగర రాజులు ప్రారంభించారు.

### ప్రముఖ దేవాలయాలు

> **మీరు తెలుసుకోవాలి**
>
> వీరు కట్టించిన దేవాలయాలు కట్టడాలు, నిర్మించిన ప్రతిమలను చూసిన ప్రఖ్యాత చరిత్రకారుడు పర్సి బ్రౌన్ విజయనగర వాస్తు శిల్పం శైలిని "ద్రావిడ శైలిశ్రేష్ఠ రూపం" అని వర్ణించాడు.

వీరి కాలంలో నిర్మించిన దేవాలయాలను హంపి, శృంగేరి, తిరుపతి, కంచి, లేపాక్షి, కార్కళ, మూడబిదరె, బట్కళ, చిదంబరం, కాళహస్తి, నంది, శ్రీశైలం, కోళార్ మొదలైన ప్రదేశాలలో చూడవచ్చు.

శృంగేరిలో వున్న విద్యాశంకర దేవాలయం విజయనగర కాల ఆరంభ దేవాలయాలలో ప్రముఖ మైనవి. ఈ దేవాలయాల విన్యాసం. భారత దేశంలోనే అపురూప ఆదర్శణీయ దేవాలయం. విజయనగర కాలంలో అత్యంత ప్రాచీన హంపిలోగల విరూపాక్ష దేవాలయం విశాలమైన ప్రాంగణమును కలిగి, సొగసుగా చెక్కబడిన స్తంభాలు, అలంకార పైకప్పు కలిగియుంది.

NOT TO BE REPUBLISHED @KTBS



విజయ విఠల దేవాలయం



విరూపాక్ష దేవాలయం, హంపి

హంపిలో ఉండే విజయ విఠల దేవాలయం శృంగారమయంగా కళాత్మకతకు పేరు గాంచింది. సప్తస్వరాలూ వినిపించే స్తంభాలు విశాలమైన కళ్యాణమంటపాలు, రాతితో చేసిన రథం ఈ దేవాలయ సౌందర్యాన్ని పెంచుతాయి.స

కృష్ణదేవరాయుల కాలంలో నిర్మించిన మహానవమి దిబ్బలో నవరాత్రి ఉత్సవాలు జరుగుతూ వుండేవి. రాజధానికి చాలాదూరంలో ఉండే ప్రాంతాలరాజులు, మండలాధీశ్వరులు, చక్రవర్తి ఆజ్ఞమేరకు వచ్చే చేరేవారని, పర్షియా రాయభారి అబ్దుల్ రజాక్ తన గ్రంథ రచనల్లో తెలిపాడు. కమల్ మహల్, గజశాల, రాణి స్నాన గృహం, ఇండో ముస్లిం శైలిలోవుండే ఉత్తమ కట్టడాలకు ఉదాహరణాలుగా ఉన్నాయి. లక్ష్మీ నరసింహా, శసగకాయ గణేశ, హలగింజ గణేశుడు, ఉద్ధన వీరభద్రుని శిల్పాలు ఆకర్షణాళియంగా వున్నాయి. విజయనగర హంపికోట భద్రమైన 7 వరుసలతో కూడి వుండేది. ప్రస్తుతం 4 వరుసలు మాత్రమే వున్నాయి.

**సంగీతం మరియు నృత్యం:**

విజయనగర రాజులు లలిత కళలైన సంగీతం, నృత్యం, నాటకం, యక్షగాన కళలను పోషించారు. కళాకారులకు రాజభవనం మరియు దేవాలయాలలో గౌరవం వుండేది. పురందరదాసు, కనకదాసు తమ కీర్తనల ద్వారా కర్ణాటక సంగీతానికి సేవ చేసారు. నాట్య కారులు సర్వాలంకార భూషితులై దేవాలయ మరియు రాజ భవనాలలో నృత్య ప్రదర్శనలు ఇచ్చేవారు.



రాతి రథం

NOT TO BE R

## బహమని రాజ్యం

14వ శతాబ్దంలో కనిపించిన మరొక ముఖ్యమైన మలుపు బహమనీరాజ్యం ఉదయించడం. బహుమని సామ్రాజ్యాన్ని సా.శ. 1347 లో అల్లావుద్దీన్ హసన్ గంగూ బహమన్‌షా స్థాపించాడు. సా.శ. 1347 నుండి 1686 వరకు బహమని మరియు షాహి వంశాలు పరిపాలన చేశాయి. ఈ వంశాలలో ఒకటవ ఇబ్రాహిం ఆదిల్‌షా, రెండవ మహమద్‌షా, ఫిరోజ్‌షా, యూసఫ్, ఆదిల్ ఖాన్, రెండవ ఇబ్రహిం ఆదిల్‌షా, ప్రముఖులు. అల్లావుద్దీన్ హసన్ గంగూ బహమనిషా పుత్రుడు మహమ్మద్‌షా కలబురగి (కల్బుర్గి)లో ప్రఖ్యాతి చెందిన విశాలమైన జామియ మసీదును సా.శ. 1367లో కట్టించాడు. ఇతని తరువాత ఫిరోజ్‌షా ఫిరోజాబాద్ అనే కొత్త రాజధానిని కట్టించాడు. నక్షత్ర వీక్షణాలయాన్ని రచించాడు. ఇతడు మంచి విద్వాంసుడు.

**మహమ్మద్ గవాన్ (1411-1481) :** 1347 నుంచి 1426 వరకు కలబురగి బహమనీల రాజధానిగా వుండేది. గవాన్ బహమని రాజ్యానికి నిష్టావంతుడైవుండి, నిస్వార్థం

లో పరిపాలన చేశాడు. బహమని రాజ్యానికి ప్రధాన మంత్రిగా వుండి రాజ్యాన్ని ఉన్నత శిఖరానికి తీసుకొనిపోయాడు. కైరో నగరంలో ఇస్లాం ధర్మశాస్త్రం, న్యాయశాస్త్రం చదివి, అరబ్బీ, పారశీక భాషలలో పాండిత్యాన్ని సంపాదించాడు. బహమని సుల్తానులు అయిన హుమాయూన్, నిజాంషా మరియు మూడో మహమ్మద్‌షా కాలంలో మంత్రిగాను, ప్రధాన మంత్రిగాను సేవ చేశాడు. ఇతను తన ద్విగ్విజియాలను మరియు కట్టుదిట్టమైన పరిపాలనతో బహమని రాజ్యకీర్తిని పెంచాడు. గవాన్ కొంకణ, గోవా మరియు బెళగావిలను వశపరచుకున్నాడు. తరువాత ఒరిస్సాపై దాడిచేసి అక్కడవున్న కొండవీడు ప్రాంతాన్ని ఆక్రమించు కొన్నాడు. 1481 లో కంచిపై దాడి చేసి అపారమైన సంపదను దోచుకున్నాడు. బహమని రాజ్యం సర్వతోముఖాభివృద్ధికి కారణమైన మహమ్మద్ గవాన్‌పై శత్రువులు కుతంత్రం చేసి రాజ ద్రోహ నిందను మోపి శిరచ్ఛేదనానికి గురిచేశారు ఇతని తరువాత రాజ్యం బలహీనమైన ఐదు భాగాలుగా విడిపోయింది.




NOT TO BE REPUBLISHED ©KTBS

**బహమనియొక్క ఐదు రాజ్యాలుగా విభజన (సా.శ. 1518)**

| ఆహమద్ నగర్ | విజయపురం | బిరార్ | బీదర్ | గోల్కొండ |
|---|---|---|---|---|
| (నిజామ్ షాహి) | (ఆదిల్ షాహి) | (ఇమాద్ షాహి) | (బరీద్ షాహి) | (కుతుబ్ షాహి) |

**రెండవ ఇబ్రహీం ఆదిల్ షా (1580 – 1627)**

ఆదిల్ షాహీలలో ప్రసిద్ధ రాజైన రెండవ ఇబ్రహీం తన 9 సంవత్సరాల వయస్సులో సింహాసనాన్ని అధిరోహించాడు. ఇతని పరిపాలన కాలం 47 సంవత్సరాలు అయి చారిత్రాత్మక సంఘటనలతో కూడివుంది. ఇతను రాజకీయంగా విజయపురాన్ని వైభవంగా అత్యున్నత శిఖరానికి చేర్చాడు. దక్ష పరిపాలన చేసి, కళ, సాహిత్యం, విద్యారంగాలలో గణనీయమైన ప్రగతిని సాధించాడు.

''కితాబ్–ఇ–నవరస'' అనే గ్రంథంలో ఇతడు సరస్వతి, గణేశ మరియు నరసింహ స్తుతితో ఆరంభించాడు. ఇది ఇతని వైశిష్టతను తెలియ చేస్తుంది. దీనితో పాటు మహమ్మద్ ప్రవక్త గురించి స్తుతులు ఉన్నాయి ఈ గ్రంథం ఇబ్రహీం యొక్క విద్వత్తు ఘనత మరియు మతాల ఉదారతకు సాక్షి అయింది.

©KTBS NOT TO BE REPUBLISHED

**బహమని సుల్తానల సాంస్కృతిక సేవలు:**

బహమని మరియు షాహి సుల్తానులు సుమారు రెండు శతాబ్దాల కాలం కర్ణాటకలో పరిపాలన చేశారు. కర్ణాటకతో పాటు తమిళనాడులోని తంజావూరు వరకు రాజ్యాన్ని విస్తరించారు. పరిపాలన ఇస్లాంమత శాస్త్ర ఆధారంగా వ్యవస్థితం చేశాడు.

**మీకిది తెలిసుండనీ**

రెండవ ఇబ్రహీం ఆదిల్ షా నహీ పతి దాసర భాగవత ప్రవసంతో ఆకర్షితుడై అతని ఆస్థానంలో ఖాజాందార్ అధికారిగా నియమించుకొన్నాడు.

**పరిపాలన:** పరిపాలనలో కేంద్ర, ప్రాంతీయ మరియు గ్రామ పరిపాలన అనే మూడు విభాగాలు వుండేవి. వీటిలో పన్ను, న్యాయ మరియు సైన్య పరిపాలన కూడ వుండేది. కేంద్ర ప్రభుత్వంలో 'సుల్తాన్' పరిపాలన యొక్క ముఖ్యస్థుడుగా వుండేవాడు. మంత్రి మండలాన్ని ''మజ్లీస్–ఇ–ఇల్విత్'' అని పిలిచేవారు. దీనిలో ఉన్నతాధికారులు, దండ నాయకులు, ఉలేమార్లు, అమీరులు సుల్తాను యొక్క సహాయకులు మరియు బంధువులు సభ్యులుగా ఉండిరి.

గవాన్ రాజ్యంలో అప్పటి నాలుగు తరఫ్ (ప్రాంతాలు)లను ఎనిమిది ఘటకాలుగా విభజించి, ఈ ప్రాంతాలను 15 సర్కారులుగా విభజించాడు ఈ సర్కారులకు సుబేదారు అనే అధికారి ''ప్రభుత్వం యొక్క ముఖ్య పరిపాలనాధికారి. సర్కారులను పరగణాలుగా విభజించాడు. కాత్వాల్, దేశముఖ్ మరియు దేశాయి అనే అధికారులు పరగణాల అధికారులై ఉండేవారు. పరిపాలనా చెవరి భాగం (అట్టడుగు భాగం) అయిన గ్రామాలలో పటేల్ కులకర్ణి మరియు కాపలాదారులు అనే అధికారులు వుండేవారు. గ్రామ పరిపాలనా భాగాలు స్వతంత్ర సంస్థలై వుండేవి.

**రెవెన్యూ (ఆదాయం) సైన్యం మరియు న్యాయపరిపాలన :** అమీర్-ఇ-జుమ్లా రెవెన్యూ ముఖ్య అధికారి గా ఉండిరి. భూమిపై పన్ను రాజ్యానికి ముఖ్య ఆదాయం. ఉత్పత్తిలో 1/3 నుంచి ½ వ భాగాన్ని పన్ను రూపంలో వసూలు చేసేవారు. ఇల్లు, గనులు, పొగాకు, గడ్డిగోదాము, వ్యాపారం, వృత్తి పన్నుతో సహా 50 రకాల పన్నులను విధించేవారు. పన్నుల రూపేణ వచ్చే ఆదాయాన్ని రాజభవనం, యుద్ధం, అంగరక్షకులు, కోట మరియు ఇతర కట్టడాల నిర్మాణానికి ఉపయోగించేవారు.

బహమని రాజ్యం సైనిక బలం మీద నడిచేది. సైన్యానికి ఎక్కువ ఖర్చు పెట్టేవారు. వీరి రాజ్యంలో నాలుగు రకాల సైనిక వర్ణాలుండేవి. స్థిర సైన్యం, యుద్ధం సమయంలో నియమించే సైన్యం సుల్తాన్ మరియు కోటను రక్షించే సైన్యం, ధర్మ యుద్ధం కొరకు సైన్యం. కావులాదారులు, పదాతి దళం, అశ్వదళం, మరియు ఫిరంగి సైన్యం అనే ముఖ్యమైన విభాగాలు సైన్యంలో వుండేవి. ఆదిల్ షాహి రాజ్యంలో వున్న అనేక కోటలలో బిజాపూర్ కోట చాలా సుభద్రంగా వుండేది.

సుల్తాన్ రాజ్యానికి సర్వోచ్ఛ న్యాయాధీశుడుగా వుండేవాడు సాంప్రదాయ మరియు ఇస్లాం మతాను సారంగా న్యాయ పరిపాలన చేసేవాడు, ఖాజీలు, ఉన్నతాధికారులు న్యాయపరిపాలనలో సహకరించేవారు. వీరి దక్ష పరిపాలనతో రాజ్యం ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక క్షేత్రాలలో ప్రగతిని సాధించింది.

**ఆర్థిక, సామాజిక మరియు ధార్మిక వ్యవస్థలు :**

వ్యవసాయం గ్రామాలలో ముఖ్య జీవనాధారం. నేతపనివారు, గాణిగ, చక్కెర, బెల్లం తయారి నూలువడకడం, చర్మ పరిశ్రమ, కుమ్మరులు, కంసాలె, సుగంధి, వడ్రంగి, శిల్పకారులు మొదలైన ఉద్యోగాలు అస్థిత్వంలో ఉండేవి.

ధాబోల్, రాజాపుర, చౌల మరియు గోవా ఓడరేవులు గావుండేవి. పట్టు, మద్యం, బంగారు, వెండి, రాగి, సీసం, గాజు మరియు గుర్రాలను ప్రముఖంగా దిగుమతి చేసుకొనేవారు. వ్యాపారం మరియు వృత్తి సంఘాలు ఉండేవి ''హొన్ను' అనే బంగారు నాణ్యం 'లారి' 'టంక' అనే వెండి

NOT TO BE REPUBLISHED ©KTBS

నాణ్యాలు చలామణిలో వుండేవి.

సమాజంలో అవిభక్త పిత్రు ప్రధాన కుటుంబాలు ముందుకు సాగాయి. జాతి పద్ధతి మరియు బహుపత్నిత్వ వివాహాలు కొనసాగాయి. భక్తి పంథ హరిదాసులు మరియు ముస్లిం సూఫీలు రెండు సమాజాల్లో ప్రీతి విశ్వాసాలు పెంచడానికి ప్రయత్నించేవారు. ముస్లిం సమాజంలో సున్ని, షియా, సయ్యాద్, శేక్, పఠాన్ అనే వర్గాలు ఉండేవి. ముస్లిం స్త్రీలలో పరదా పద్ధతి అమలులో వుండేది.

**మీకిది తెలుసా?**

యూసుఫ్ ఆదిల్ షా యొక్క భార్య –బీబిజి ఖానం మరియు దిల్‌షా అఘా, చాంద్ బీబీ, షహర్ బాను బేగం – వీరు బహమని వంశంలోని ప్రసిద్ధ మహిళలు.

**విద్య, కళలు మరియు వాస్తుశిల్పం :** వీరి విద్యా పద్ధతి ఇస్లాం సంస్కృతిని అభివృద్ధి చేయు ఉద్దేశ్యం గా వుండేది. మక్‌తబ్ అనే పాఠశాలలు వుండేవి. ఇవి మసీదుల నియంత్రణలో వుండేవి. మకీతబ్‌లలో అక్షరజ్ఞానం, మతం, న్యాయం, కావ్యం అలంకరణ శాస్త్రాలను వాక్చాతుర్యాలను భోధించేవారు. మదరసాలు ఉన్నత శిక్షణ కేంద్రాలుగా వుండేవి. స్వయంగా విద్వాంసుడైన గవాను, బీదర్‌లో ఇస్లాం మతం మరియు న్యాయ విద్యను ప్రోత్సాహించడానికి మదరస (మహావిద్యాలయాలు) లను స్థాపించాడు. ఇది 242 అడుగుల పొడవు, 222 అడుగుల వెడల్పు మరియు 56 అడుగుల ఎత్తువుండే మూడు అంతస్తుల భవనం. దఖ్ఖన్ శైలిలో నిర్మించబడిన భవ్యకట్టడం. ఇక్కడ సుమారు 3000 వేల మూల హస్త ప్రతులు గ్రంథాలయంలో వుండేవి. ఇది విద్యార్థులకు, అధ్యాపకులకు, మరియు సాంప్రదాయక వ్యక్తులకు సంపన్మూల కేంద్రంగా వుండేది. ఇక్కడ ఖగోళ శాస్త్రం, వ్యాకరణం, గణితం, తత్వశాస్త్రం, చరిత్ర, రాజనీతి శాస్త్రాలను అధ్యయనం చేసేవారు.

సుల్తానులు ఇండో పార్సనిక్ శైలియొక్కవాస్తు శిల్పకళను అభివృద్ధి చేశారు. ఒకటవ ఆదిల్‌షా నిర్మించిన జామియా మసీదు ఈ కాలంలో ఒక ముఖ్యమైన స్మారకం. ఇబ్రహిం రోజా గోల్‌గుంబజ్, గగన్‌మహల్, అసార్ మహలులు వీరి ప్రముఖ స్మారకాలు. ఈ స్మారకాల వలన ఆదిల్ షాహిలు ప్రపంచ ప్రఖ్యాతి చెందారు. ప్రపంచ ప్రసిద్ధ కట్టడాలలో విజయపురంలో వున్న గోల్ గుంబజ్ ఒకటి. ఇది 1800 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని కలిగివుంది. నాలుగు మూలలలో ఏడు అంతస్తుల గల మీనారులు వున్నాయి. మధ్య భాగంలో బృహదాకార గుమ్మటంవుంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

**గోల్‌గుంబజ్:** మన రాష్ట్రంలోని విజయపురంలో ఈ స్మారకంవుంది. దీనిని మహమ్మద్ ఆదిల్‌షా నిర్మించాడని ప్రతీతి. దాని కట్టడ నిర్మాణం సుమారు 1626లో ప్రారంభించి 1656 లో ముగిసింది. ఇది సుమారు 51 అడుగుల ఎత్తు విశాలమైన గుమ్మటాన్ని కలిగి ఉండి గుమ్మటంలో నాలుగు స్థంభాలు వీటలో పైకి ఎక్కడానికి మెట్లు నిర్మించబడ్డాయి. గుమ్మాటం, గోళాకార గోడలలో ఒక పక్క నిలుచుకొని చిన్నగా మాట్లార్ఘుడితే ఇంకొక ప్రక్క చెపిని పెట్టి పినవచ్చు. ఇదే దీని విశేషం. ఇది భారత దేశంలో అతి పెద్ద గుమ్మటం.



గోల్ గుంబజ్



జామియా మసీదు



బీదర్ కోట

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి:**

1) విజయనగర సామ్రాజ్యం స్థాపన అయిన సంవత్సరం _________

2) మధుర విజయం రాసిన కవయిత్రి _________

3) ప్రౌడ దేవరాయల మంత్రి _________

4) ఆయుక్త మాల్యదను తెలుగులో రచించిన రాజు _________

5) బీదర్‌లో మదరసాలను స్థాపించినవారు _________

6) 'కితాబ్ ఏ-నవరస' గ్రంథాన్ని రచించిన కవి ________

**II. క్రింది ప్రశ్నలను గుంపుల్లో చర్చించి జవాబులు రాయండి.**

7) విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన నాలుగు రాజవంశాల పేర్లను రాయండి?

8) రెండవ దేవరాయలు సాధనలు తెల్పండి ?

9) కృష్ణదేవరాయలు అధికారానికి వచ్చిన తరువాత ఎదుర్కొన్న సమస్యలను తెల్పండి ?

10) ఆర్థిక వ్యవస్థ మరియు సమాజానికి విజయనగర రాజుల సేవలేమి?

11) విజయనగర కాలంలోని కళలు, వాస్తు కళల గురించి రాయండి?

12) ''మహమ్మద్ గవాను బహమని రాజ్యంలో ఉత్తమ ప్రధాని'' ఏవిధంగానో వివరించండి?

13) బహమని సుల్తానుల పరిపాలన, పన్ను వ్యవస్థను తెల్పండి?

14) బహమని సుల్తానుల యొక్క కళ, శిక్షణ మరియు వాస్తు కళల గురించి వివరించండి.

**III. కార్యాచరణాలు.**

1) హంపిలోని వివిధ స్మారకాల చిత్రాలను సేకరించండి.

2) హంపిలో ఉన్న మహానవమి దిబ్బలో ఆచరించే విజయదశమి పండుగ గురించి వివిధ గ్రంథాల అధ్యయనం చేయండి.

3) తెనాలి రామకృష్ణ కథలను మీ పెద్దల నుండి తెలుసుకొని రాయండి.

**IV. కార్య యోజనాలు :**

1) హంపిని దర్శించి, అక్కడ ఉండే స్మారకాలను గురించి వ్యాసం రాయండి.

2) హంపిలోని విజయనగరం కాలంనాటి మార్కెట్ వ్యవస్థను గురించి వ్యాసం రాయండి.

* * * * *

©KTBS NOT TO BE REPUBLISHED

L5T2C9

## అధ్యాయం – 5

# మన రాజ్యాంగం

**ఈ అధ్యాయంలో ఈ క్రింది అంశాలు తెలుసుకుంటాము.**

- రాజ్యాంగ రచనా సమితి.
- రాజ్యాంగ సముదాయ కమిటి
- రాజ్యాంగ పీఠిక
- రాజ్యాంగపు లక్షణాలు
- (ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశ రాష్ట్రనీతి నిర్దేశనా) సూత్రాలు.

మన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. ఆ సమయంలో పాకిస్తాన్ నుంచి వలసవచ్చిన నిరాశ్రయులకు పునర్వసతి కల్పించడం, సంస్థానాల విలీనీకరణం, చట్టాన్ని సువ్యవస్థీకరించడం మొదలగు సవాళ్ళుండేవి. సంస్థానాల విలీనీకరణాన్ని సర్దార్ వల్ల భాయ్ పటేల్ విజయ వంతంగా సాధించారు. దేశ వ్యవస్థిత పరిపాలనా నిర్వహణకు చట్టాలు అవసరం. రాజ్యాంగ నిర్మాణం లాంటి సవాళ్ళను కూడ సమర్థ వంతంగా నిర్వహించడమైనది. ఇలాంటి రాజ్యాంగరచన, వాటి లక్షణాలు వాటిలో ప్రస్తావించిన ప్రాథమిక హక్కులు, విధులను గురించి తెలుసు కుందాం.

> **మీకిది తెలిసుండనీ**
>
> **కేబినెట్ ప్రతినిధి బృంద సభ్యులు :** లార్డ్ పెథిక్ లారెన్స్, – భారత శాస నాంగ వ్యవహారాల కార్యదర్శి. సర్ స్టాఫోర్డ్ క్రిప్స్ – ఇంగ్లాండువాణిజ్య మండలీ అధ్యక్షులు. ఎవి అలెగ్జాండర్ – ఇంగ్లాండు నౌకాదళ అధ్యక్షులు.

**భారత రాజ్యాంగ నిర్మాణ సభ :** ఏదైనా దేశంలో ప్రభుత్వం కొన్ని ప్రాథమిక సూత్రాలు మరియు నియమావులకు అనుగుణంగా పరిపాలన నిర్వహిస్తుంది. అలాంటి సూత్రాలు మరియు నియమాల సంకలనాన్ని 'రాజ్యాంగం' అని అంటారు. సమితి నిర్మాణానికి సంబంధించి మోతిలాల్ నెహ్రూ సమితి యొక్క శిఫారస్సు మరియు భారత జాతీయ కాంగ్రెస్ యొక్క కరాచి సమావేశంలోని నిర్ణయాలు ఒత్తిడి చేశాయి. క్యాబినెట్ బృందం శిఫారస్సు మేరకు సా.శ. 1946 జులైలో రాజ్యాంగ నిర్మాణ సమితిని నిర్మాణం చేయడమైంది.

రాజ్యాంగ నిర్మాణ సమితి యొక్క మొదటి సభ డిసెంబర్ 9వ తేది 1946వ సంవత్సరంలో జరిగింది. అనంతరం డిసెంబర్ 11, 1946లో డా. రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షన రాజ్యాంగ రచనా సభ జరిగింది. ఈ సభలో జవహర్ లాల్ నెహరు, సర్దార్ వల్లభాయ్ పటేల్, డా. బి.ఆర్. అంబేద్కర్, బి.ఎన్. రావు, సి.ఎన్. ముఖర్జీ, మౌలానా అబ్దుల్ కలాం అజాద్, సి. రాజగోపాలా చారి,

@KTBS NOT TO BE REPUBLISHED



డా.రాజేంద్రప్రసాద్

కె.ఎం. మున్షి, టి.టి. కృష్ణమాచారి, శ్రీమతి సరోజినినాయుడు, శ్రీమతి సుచేత కృపలాని, కర్నాటకకు చెందిన ఎస్. నిజలింగప్ప, కె.సి. రెడ్డి, కెంగల్ హనుమంతయ్య, టేకూరు సుబ్రమణ్యం మొదలైన వారు పాల్గొన్నారు.



డా.బి.ఆర్. అంబేడ్కర్

**ముసాయిదా సమితి :** రాజ్యాంగ నిర్మాణ సమితి దేశానికి సంబంధించినవిషయాలను సమగ్రంగా వివరంగా పరిశీలించడానికి 22 సమితులు మరియు కొన్ని ఉప సమితులను రచించింది. దీనిలో అతి ముఖ్యమైనది ముసాయిదా కమిటి. దీనికి డా.బి.ఆర్. అంబేడ్కర్ అధ్యక్షత్వాన్ని వహించారు. వీరు రాజ్యాంగ నిర్మాణానికి చేసిన సేవలాధారంగా వారిని '**రాజ్యాంగ శిల్పి**' అని పిలువడమైనది. ఈ సమితిలో ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, అల్లాది కృష్ణస్వామి అయ్యర్, కె.యం. మున్షీ, టి.టి. కృష్ణమాచారి మొదలైన ప్రముఖులు సభ్యులుగా ఉండిరి.

**రాజ్యాంగ నిర్మాణం :** రాజ్యాంగ నిర్మాణ సమితి సా.శ. డిసెంబర్ 11, 1946న ఏర్పడింది. సభలను నిర్వహించి రాజ్యాంగాన్ని రచించారు. ఈ సభల్లోని ఈ చర్చల్లో సా.శ. 1909, 1919 మరియు 1935వ సంవత్సరాల్లో బ్రిటిష్ ప్రభుత్వంచే తీసుకు రాబడిన అనేక నియమాలు, బ్రిటిష్ పార్లిమెంటరీ వ్యవస్థను, అమెరికన్ బిల్ ఆఫ్‌రైట్లను, ఐర్లాండ్ యొక్క సామాజిక నిర్ణాయక వ్యవస్థల సూత్రాలను అధ్యయనం చేసి, వానిలో కొన్నింటిని మన రాజ్యాంగంలోనికి పొందుపరచారు. చివరిగా నవంబరు 26, 1949 లో భారత రాజ్యాంగం అంగీకారం పొంది జనవరి 26, 1950 లో అమలులోనికి తెచ్చారు. ఈ దినాన్నే మనం గణతంత్ర దినోత్సవంగా ఆచరిస్తున్నాం.

**మీకివి తెలిసుండనీ :**



బి. ఎన్. రావ్

- సా.శ. 1929లో జరిగిన భారతీయ జాతీయ కాంగ్రెస్ లాహోర్ సమావేశంలో భారతదేశ ప్రజలకు 'సంపూర్ణ స్వరాజ్యం' కావాలి అనే నినాదాన్ని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నిర్ణయం ప్రకారం సా.శ. 1930 జనవరి 26న స్వాతంత్ర్య దినోత్సవంగా అచరించ బడింది. దీని జ్ఞాపకార్థంగా క్రొత్త రాజ్యాంగాన్ని సా.శ. జనవరి 26, 1950 లో అమలు లోనికి తీసుకొనివచ్చారు.
- బెనగల్ నరసింగరావ్ గారు రాజ్యాంగ రచనా సమితియొక్క సలహాదారులుగా పని చేశారు. వేరు నెదర్‌ల్యాండ్ యొక్క ది హేగ్‌లోకల అంతర్జాతీయ న్యాయాలయం న్యాయాధిపతులుగా సేవ అందించారు. వీరు జమ్ము మరియు కాశ్మీర్ దేశీయ సంస్థానపు ప్రధానమంత్రిగా నుం డిరిఈ వీరు కన్నడిగడవడం మనకు గర్వకారణం.
- రాజ్యాంగం దినోత్సవం – భారతదేశ రాజ్యాంగాన్ని అంగీకరించిన నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా సా.శ. 2015 నుండి అచరించబడుతోంది.

©KTBS NOT TO BE REPUBLISHED





# మన
# భారత రాజ్యాంగ
# పీఠిక

భారత దేశ ప్రజలమైన మేము భారత దేశాన్ని సర్వసత్తాక
సామ్యవాద, లౌకిక సర్వమత సమానత్వ గణతంత్ర రాజ్యంగా
రచించడానికి మరియు సమస్త **ప్రజలందరికి**
సామాజిక, ఆర్థిక, మరియు రాజకీయ న్యాయం.
విచార, అభివ్యక్తీ, విశ్వాస, ధర్మబద్ధ
మరియు ఆరాధనలతో, **స్వాతంత్ర్యం**
స్థానమాన మరియు అవకాశాలలో **సమానత్వాన్ని**
కల్పించు టకై మరియు వ్యక్తి గౌరవాన్ని జాతీయ
సమైక్యతను సమగ్రతను, సంరక్షించి వారిలో
**సౌభ్రాతృత్వాన్ని** పెంపొందించడానికి శ్రద్ధ
పూర్వకంగా సంకల్పం చేసుకొని
మనరాజ్యాంగ సభలో 1949వ సంవత్సరం నవంబరు ఇరవై
ఆరువతేది. అయిన ఈ రోజు ఈ మూలకంగా
**ఈ రాజ్యాంగాన్ని అంగీకరించి, రూపొందించుకొని**
**మాకు మేము సమర్పించు కున్నాము.**

©KTBS
NOT TO BE REPUBLISHED



## రాజ్యాంగ పీఠిక (ప్రవేశిక)

ప్రపంచంలోని ఇతర దేశాలు రాజ్యాహంలాగా భారత రాజ్యాంగం తనదే అయిన ప్రవేశిక తెలిగియుండి. ఈ పీఠిక మన రాజ్యాంగంలోని మూల తత్వాలు మరియు ప్రజల ధ్యేయోద్ధేశాలన ం ప్రతిబింబిస్తున్నది. అందువలన దానిని రాజ్యాంగం యొక్క చేతి అద్దం అని పిలువబడుతోంది ఉన్నట్లు జవహర్ లాల్ నెహ్రూ 13 డిశంబర్, 1946 రాజ్యాంగ నిర్మాణ సభలో నివేదించిన ధ్యేయాల నిర్ణయం మన రాజ్యాంగ ప్రవేశికకు ఆధారమైంది. ఈ నిర్ణయాన్ని రాజ్యాంగ నిర్మాణ సభ 22 జనవరి 1947న అంగీకరించి ఆమోదించింది.

### రాజ్యాంగ ప్రవేశికలోని ముఖ్యాంశాలు :

**1) భారతదేశ ప్రజలైన మనం (We the people of india)** :

ప్రవేశికలో సూచించబడిన తత్వాలు రాజ్యాంగ ఆలోచనను ప్రతిబింబిస్తాయి. భారతదేశ ప్రజలైన మనం అనడంతోపాటు ప్రారంభమయ్యే ప్రవేశిక ముఖ్యమైనది. రాజ్యాంగ నిర్మాణ సభలోని సభ్యులు రాజ్యాంగాన్ని రాసినప్పటికీ దాని రచనా (నిర్మాణ) అధికారాన్ని భారతదేశ ప్రజలనుండి పొందియుంటారనేది ఇది సూచిస్తుంది.

**2) సార్వభౌమత్వం (Sovereignty)** :

సార్వభౌమత్వమే స్వతంత్ర దేశ జీవితం, సార్వభౌమాధికార దేశమైన భారతదేశం తన అంతర్గత నీతి (విధానం) మరియు విదేశాంగ విధానాన్ని వేరె దేశాల ఒత్తిడికి లోనుకాకుండా స్వేచ్ఛగా నిర్మాణంచిసిందె. అది దేశ సార్వభౌమాధికారాన్ని ఎత్తిచూపుతోంది.

**3) సమాజ (సామ్య) వాదం (Socialism)** :

రాజ్యాంగ ఆశయంలో భాగమైన సమాజవాద పరికల్పనను ప్రవేశికలో చేర్చబడింది. భారతదేశాన్ని సుఖీరాజ్యం మరియు సమాజవాద దేశంగా చేయడం రాజ్యాంగపు ప్రధాన లక్ష్యం. ప్రజా ప్రభుత్వం ద్వారా సమాజవాదాన్ని అమలుచేయవచ్చునని తెలుస్తోంది.

**4) లౌకిక వాదం (Secularlism)** :

మతాలన్నింటిని సమానంగా చూడాలని ప్రతిపాదించడమే లౌకికవాదం. అది కేవలం లౌకిక జీవనానికి సంబంధించినది కాకుండా ఆధ్యాత్మిక జీవనానికి కూడా సంబంధించినది అని జవహర్‌లాల్ నెహ్రూ అభిప్రాయపడ్డారు.మొత్తానికి సర్వమత సమభావపు విధానాన్ని అనుసరించడమే లౌకిక వాదం.

NOT TO BE REPUBLISHED @KTBS

**5) ప్రజా స్వామ్యం (Democratic) :**

ప్రజాప్రభుత్వం ఒక ప్రభుత్వ పద్ధతి. ప్రొ. జాన్ రాబర్ట్ సీలెగారి ప్రకారం 'ప్రతియొక్క వాటా గల ప్రభుత్వమే ప్రజాప్రభుత్వం' అన్నారు. భారత దేశంలో కూడా ప్రజాప్రభుత్వం ఉంది. ప్రజలు సార్వత్రిక ఎన్నికలలో తమనుండి ఎన్నికైన ప్రతినిధుల ద్వారా పాలింపబడుతారు. ఇందులో ప్రజతీ ప్రభువులుగాగల ప్రభుత్వమే ప్రజాప్రభుత్వం.

**6) గణతంత్ర రాజ్యం (Republic) :**

దేశ ముఖ్యస్తున్ని నిర్ధిష్ట కాలానికి ప్రజల చేత ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నుకోబడే వ్యవస్థే గణతంత్ర రాజ్యం. ఇంగ్లాండు ప్రజాప్రభుత్వం దేశమైనప్పటికీ గణతంత్ర రాజ్యం కాదు ఎందుకనగా ఇంగ్లాండు ముఖ్యుడైన రాజు/రాణి వంశపారంపర్యంగా కొనసాగుతారు. భారతదేశ రాష్ట్రపతి పరోక్ష ఎన్నికం విధానం ద్వారా ఎన్నుకోబడుతాడు.

**7) న్యాయం (Justice) :**

న్యాయం, స్వాతంత్ర్యం, సమానత్వం మరియు సోదరభావం భారతదేశ రాజకీయ పద్ధతిలోని నాలుగు తాత్విక స్థంభాలు. పేరులందరికీ సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయాన్ని లభింపజేయడమే రాజ్యాంగం యొక్క ముఖ్య గురి 'అధికారికంగా దొరకవలసిన దానిని పొందడమే న్యాయం'.

**8) స్వేచ్ఛ (Liberty) :**

ఇతరుల హక్కులకు భంగం కలుగకుండా మన హక్కులను నిరాటంకంగా అనుభవించడమే స్వేచ్ఛ. ప్రవేశికలో విచార స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ, నమ్మకపు స్వేచ్ఛ, దైవభక్తి మరియు ఆరాధనా స్వేచ్ఛలకు అవకాశం కల్పించియుండుట ప్రజాప్రభుత్వపు గొప్పతనానికి సాక్షమయింది. స్వేచ్ఛ అందరి సర్వతోముఖాభివృద్ధికి చాలా అవసరం. వ్యక్తికి స్వచ్ఛలేని ప్రజాప్రభుత్వాన్ని ఊహించుకోలేము.

**9) సమానత్వం (Equality) :**

స్వేచ్ఛలాగనే సమానత్వం కూడా ముఖ్యం. ఈ రెండూ ఒకే నాణేనికి రెండు ముఖాలు. సమానత్వం లేని స్వేచ్ఛకు అర్థంలేదు. ఏదైనా మతం, కులం, లింగం, వర్ణం మరియు నివాసస్థలం మొదలగు వాటి ఆధారంగా తారతమ్యం చేయకూడదు అని తెల్పడమే సమానత్వం. సమానహోదా మరియు సమానావకాశాలు అందరికీ దొరకాలన్నదే దాని ఆశయం.

@KTBS NOT TO BE REPUBLISHED

**10) సోదర భావం (భ్రాతృత్వం) (Fraternity) :**

వ్యక్తియొక్క పరువు దేశ ఐక్యత మరియు సమగ్రతకు భ్రాతృత్వం చాలా అవసరం. భూమిమీద నివసించెడి ప్రజలందరూ మీలు–కీడు, పేద – ధనిక, తెలుపు మరియు నలుపు అనం అమానుష భేద భావాలను పెంచుకోకుండా జీవించడమే భ్రాతృత్వం (సోదర భావం).

అందరిలోను సహోదరత్వపు భావనలను ఛడటమే భ్రాతృత్వం. వ్యక్తికి పరువు మరియు గౌరవాలు అత్యవసరమయినందున ఎటువంటి భేదభావం చేయకూడదు.

**11) దేశ ఐక్యత మరియు సమగ్రత (Unity and Integrity) :**

వివిధ కులమతాలకు చెందిన ప్రజలుగల భారతదేశంలో ఐక్యతను కల్గించెడి అవసరాన్ని గుర్తించడమైనది. రాష్ట్రాల కూటమియైన భారతదేశంలో ఐక్యతను పెంచుకోవడంకో సమే ఏక పౌరసత్వం ఉంది.

దానిలాగనే దేశంలో భావుకతను పెంచడం కోసం దేశ రాజ్యాంగం, జాతీయజెండా, జాతీయ గీతాలను గౌరవించడంలాంటి 11 ప్రాథమిక విధులను రాజ్యాంగంలో చర్చబడ్డాయి. ఇవన్నియు భారతదేశ ప్రజలలో ఐక్యతతో పాటు భావుకత (సమైత్యత) వృద్ధిచేస్తాయి. దేశాన్ని నిర్మించెడి కార్యంలో ప్రజలతి కూడా బాధ్యతలున్నాయని గుర్తు చేస్తాయి.

మొత్తానికి ప్రవేసిక రాజ్యాంగపు అద్దం లాంటిది మరియు ముందుమాటలాంటిది. అది భారతదేశ రాజకీయ వ్యవస్థ యొక్క పద్ధతి, తత్వాలు (సూత్రాలు) ధ్యేయలక్ష్యాలు మరియు విలువల సారాంశం. ప్రవేశికలో సూచించిన సూత్రాలు మరియు ధ్యేయ లక్ష్యాలను ఒప్పందం కోసం అమలు చేసి, సాకారం చేసెడి బాధ్యత పాల తులతోపాటు ప్రజలైన మనకు కూడా ఉంది.

**భారత రాజ్యాంగ ముఖ్య లక్షణాలు :**

**లిఖిత అతిపెద్ద రాజ్యాంగం :** మన రాజ్యాంగం అతి పెద్ద లిఖిత రూపంలో ఉంది. ప్రభుత్వ అంగాలైన శాసనాంగం, కార్యాంగం, న్యాయాంగాల నిర్మాణా, అధికారాలు ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశ సూత్రాలు లిఖిత రూపంలో ఉన్నాయి. మన రాజ్యాంగం మూలతః 22 భాగాలు 8 మార్గదర్శకాలు 395 విధులను కలిగివుంది. తరువాత అనేక సవరణల వల్ల ప్రస్తుతం 25 భాగాలు, 12 ప్రకరణలు, (మార్గదర్శకాలు) 450 విధులతో కూడిన బృహత్ రాజ్యాంగమైనది.

**పాక్షిక అనువు, పాక్షిక అనువుకాని రాజ్యాంగ :** ఏ దేశ రాజ్యాంగాన్ని సులభంగా సవరణ చేయవచ్చో దానిని సరళ రాజ్యాంగం అని పిలుస్తారు. ఏ రాజ్యాంగ సవరణ విశేష విధానానికి లోబడి ఉంటుందో దానిని ధృడ లేదా కఠిణరాజ్యాంగం అని పిలుస్తారు. భారత రాజ్యాంగం చాలా సులభం కాకుండా చాలా కఠినం కూడా కాకుండా సరళ మరియు కఠినాలతో మిశ్రమంగా ఉంది.

NOT TO BE REPUBLISHED @KTBS

**పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ :** మన రాజ్యాంగం పార్లమెంటరీ విధానానికి అవకాశం కల్పిస్తుంది. ప్రజలచే ఎన్నుకోబడిన పార్లమెంటు సర్వ సత్తాధి కారాన్ని కలిగి వుంది. కేంద్ర మరియు రాష్ట్రాలలో కార్యనిర్వాహక మంత్రివర్గం శాసన సభ, అధికారానికిలోబడి ఉంటుంది. శాసన సభ విశ్వాసాన్ని కోల్పోయిన మరుక్షణమే శాసనసభ మంత్రవర్గం రాజీనామా చేయవలసి ఉంటుంది.

**గణతంత్ర వ్యవస్థ :** దేశ ముఖ్యస్తున్ని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నుకోబడు రాజకీయ వ్యవస్థను గణతంత్ర వ్యవస్థ అంటారు. భారతదేశ రాజకీయ వ్యవస్థ యొక్క ముఖ్యస్తుడైన రాష్ట్రపతిని పరోక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం వలన భారతదేశం ఓక గణతంత్ర వ్యవస్థ అయింది. గణతంత్రం అను పదం భారతదేశం ఏ వంశపారంపర్య రాజు లేదా రాణి పాలనకు లోబడి లేదని సూచిస్తుంది.

**కూటమి వ్యవస్థ :** భారత దేశం, వివిధ భాషలు, కులాలు, ప్రజలు మరియు విశాల భూప్రదేశం కలిగి ఉండటం వలన రాజ్యాంగం సమాఖ్య పద్ధతికి అవకాశం కల్పిస్తుంది. కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారం పంపకమైనది. (కేంద్ర పట్టీకలో 100 విషయాలు, రాష్ట్రపట్టికలో 61 విషయాలు, సమాన భాగస్వామ్య పట్టికలో 52 విషయాలలో కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారం విభజించబడినది). ఈ రెండు ప్రభుత్వాల మధ్య ఏర్పడు వివాదాలను పరిష్కరించడానికి సుప్రీం కోర్టు అధికారాన్ని పొంది ఉన్నది.

**ప్రాథమిక హక్కులు :** భారత పౌరులకు వేరుగా రాజ్యాంగంలో కల్పించిన హక్కులను ప్రాథమిక హక్కులంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా స్వతంత్ర సంస్థలు చేసే చట్టాలు ఈ హక్కులను అణచి వేసే విధంగా ఉండకూడదు. భారత దేశంలో ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే సుప్రీం కోర్టులోకాని, హైకోర్టులోకాని విన్నవించుకోవచ్చును. ఈ హక్కులను రాజ్యాంగంలోని 3వ భాగం లో పేర్కొన్నారు. ప్రస్తుతం భారతీయ పౌరులకు ఆరు ప్రాథమిక హక్కులు మాత్రమే ఉన్నాయి. స్వతంత్ర హక్కు , సమానత్వపు, హక్కు, శోషణను నిరోధించే హక్కు , మత స్వాతంత్ర్యపుహక్కు, విద్యా సాంస్కృతిక హక్కు, రాజ్యాంగ పరిహారపు హక్కు. ఈ హక్కుల రక్షణ బాధ్యతను సుప్రీం కోరు కలిగివుంది అందువలన సుప్రీంకోర్టును 'ప్రాథమిక హక్కుల సంరక్షకుడు' అని పేర్కొన్నారు.

**ప్రాథమిక విధులు :** హక్కులు, విధులు ఒకే నాణెపు రెండు ముఖాలు సా.శ. 1976 నాటి 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా వీటిని మన రాజ్యాంగంలోని 4 'ఏ' భాగంలో 51 వ 'ఏ' అధీకరణం లో 11 ప్రాథమిక విధులను తెలిపారు. 2002 లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలకు తల్లి దండ్రులు నిర్బంధ విద్యను అందించే అవకాశాన్ని కల్పించారు. దీనిని ప్రస్తుతం 11 ప్రాథమిక విధులను రాజ్యాపంలోని 4A భాగంలో నమోదు చేయబడింది.

**ఆదేశ సూత్రాలు :** మన రాజ్యాంగం 4వ భాగంలో ఆదేశ మాత్రాలను కల్పించడమైంది. వీటిని ఐరిష్ (ఐర్లాండు దేశ) రాజ్యాంగం నుండి తీసుకోబడింది. ఇవి సామాజిక మరియు ఆర్థిక ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడానికి పునాది అయినాయి. ప్రభుత్వం వీటిని అమలు పరచకపోతే

NOT TO BE REPUBLISHED ©KTBS

న్యాయాలయంలో ప్రశ్నించే హక్కులేదు. అయితే ఇది దేశపరిపాలనకు మూల నియమాలు, శాసనాలను చేసిన తరువాత దానిని అమలు పరచేటప్పుడు ప్రభుత్వం ఈ సూత్రాలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి.

**స్వతంత్ర్య మరియు ఏకీకృత న్యాయ వ్యవస్థ:** మన రాజ్యాంగం న్యాయ వ్యవస్థ స్వతంత్రమైన ఏకీకృత న్యాయ వ్యవస్థగా ఉన్నది. ప్రజల ఉక్కులను రక్షించి, నిర్భయంగా పని చేవండానికి న్యాయాలయాలు స్వాతంత్ర్యం పొందాయి. శాసన శాఖ కాని, కార్య నిర్వహణ శాఖ గాని న్యాయాలయ కార్యకలాపాలలో జోక్యం చేసుకొనే హక్కులేదు. ప్రజల హక్కులను రక్షించి నిర్భయంగా పని చేయడానికి న్యాయాలయాలు స్వతంత్ర్యాన్ని కలిగి ఉన్నాయి. సుప్రీంకోర్టు అత్యున్నతమైన న్యాయాలయం. అయినందున అన్ని హైకోర్టులు, సబార్డినెట్ కోర్టులుసు ప్రీంకోర్టు పరిధిలో పని చేస్తాయి.

**ఏక పౌరసత్వం :** భారత రాజ్యాంగం ఏక పౌరసత్వ పద్ధతిని అళవరచుకొంది. భారతదేశంలో ఒక వ్యక్తి జాతీయ పౌరసత్వాన్ని పొందియుంటాడే తప్ప రాష్ట్ర పౌరసత్వం పొందియుండడు. భారతీయులలో ఐక్యత, సమగ్రత మరియు విడదీయరాని విధేయత మొదలగు ఉదార మనోభావాలను పెంచడానికి ఏక పౌరసత్వం పద్ధతి అనుబంధమైంది.

**సార్వత్రిక వయోజన ఓటు హక్కు :** మన రాజ్యాంగం పౌరు లందరికి సార్వత్రిక ఓటు హక్కు అవకాశాన్ని కల్పించింది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఇది ప్రజల సర్వాధికారానికి సంకేతమైంది.

**ద్విసభా పద్ధతి:** భారతదేశ శాసనాంగాన్ని 'పార్లమెంట్' అనిపిలుస్తారు. ఈ పార్లమెంటు ద్విసభాపద్ధతిని కలిగివుంది. దిగువసభ (లోకసభ) ఎగువసభ (రాజ్యసభ) కలిగి ఉంటుంది.

**పార్టీల పద్ధతి:** రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్థంభాలు. భారత దేశం లో బహుపక్ష పార్టి పద్ధతి అమలులో ఉంది. సార్వజనిక ఎన్నికలలో మెజారిటీ పాధించిన పక్షం అధికార పార్టిగాను మిగతా పార్టీలు ప్రతి పక్షంగా ఉంటాయి.

**ప్రాథమిక హక్కులు**

వ్యక్తి, వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన సామాజిక, మరియు రాజకీయ వాతావరణాన్ని ప్రాథమిక హక్కులు అని పిలుస్తారు. సమాజంలో మానవుడు పౌర జీవనాన్ని నడ పడానికి ప్రాథమిక హక్కులు అత్యవసరం. ఈ హక్కులు ప్రజాస్వామ్యం జయప్రదం కావడానికి అవసరం. మన రాజ్యాంగం లోని మూడవ భాగంలో 7 ప్రాథమిక హక్కులను కల్పించారు. అయితే సా.శ॥ 1978లో అమల్లోకి వచ్చిన రాజ్యాంగంలోని 44 వ సవరణ చట్టం ద్వారా ఆస్తి హక్కును రద్దుపరచారు. ప్రస్తుతం 06 ప్రాథమిక హక్కులు కలవు.

NOT TO BE REPUBLISHED @KTBS




@KTBS NOT TO BE REPUBLISHED

**మీకిది తెలిసుండనీ**

1895లో జాతీయ కాంగ్రెసు ప్రజలకు హక్కులను కల్పించాలని తెలియ చేసింది.

1895 లో బాల గంగాధర తిలక్ తన స్వరాజ్య బిల్ లో ప్రజల హక్కులను గురించి తెలియ చేశారు.

1925లో శ్రీమతి అనిబెసెంట్ 'కామన్ వెల్త్ ఆఫ్ ఇండియా' బిల్‌లో వ్యక్తి స్వాతంత్ర్యం, ఆత్మసాక్షి స్వాతంత్ర్యం, వాక్ స్వాతంత్ర్యం శాసనాల ముందు సమానం అని ప్రతిపాదించారు.

1946లో క్యాబినెట్ మిషన్ ప్రాథమిక హక్కులను సమర్థించింది.

ఆస్తి హక్కు ప్రస్తుతం రాజ్యాంగంలోని 300 'A' విధి ప్రకారం చట్ట బద్ధ హక్కు అయింది.

**సమానత్వపు హక్కు:** ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే ఈ హక్కు ముఖ్యమైనది. శాసనాత్మకంగా సామాజికంగా, ఆర్థికంగా సమానత్వాన్ని కల్పిస్తుంది. ఈ హక్కు చట్టం ముందు అందరూ సమానులే. చట్టం కన్న ఎవ్వరూ గొప్పవారు కాదు. ప్రతి ఒక్కరూ దేశ చట్టాలకు బద్ధులై వుండాలి. పౌరుల మధ్య, జాతి, ధర్మం, లింగం, పుట్టిన స్థలం వీటికి సంబంధించిన వివక్షతను అనుసరించరాదు. సార్వ జనిక ప్రదేశాలు, దేవాలయాలు మొదలైన స్థలాలలో ఎవ్వరికి కానీ

ప్రవేశాన్ని నిషేధించరాదు. ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాయి. అస్పృశ్యతను పాటించరాదు.

**స్వాతంత్ర్యపు హక్కు:** ప్రాథమిక హక్కులలో స్వాతంత్ర్యపు హక్కు ప్రముఖ స్థానాన్ని కలిగివుంది. ఈ హక్కు పరిధిలో వాక్, భావ ప్రకటన, నిరాయుధులుగా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పరచడం, సంఘ సంస్థలను స్థాపించుట, భారత దేశంలో సంచరించడానికి, ఏదైన వృత్తిని చేపట్టు స్వాతంత్ర్యాన్ని పౌరులకు కల్పించారు. పౌరులకు ఇదే రక్షణాత్మక హక్కు కూడ పరియైన్త కారణం లేకుండా ఏ వ్యక్తిని బంధించ డానికి వీలుతేదు. అలాగే ప్రభుత్వం శాసనాలు చేయడం మూలంగా వ్యక్తికి ప్రాణహాని చేయకూడదు. స్వాతంత్ర్యాన్ని అణచి వేయకూడదు.

**శోషణకు వ్యతిరేక హక్కు:** ఈ హక్కు పరిధిలో ఏ ఒక్క పౌరునికి ఏదైన పద్ధతిలో కలిగించే శోషణను వ్యతిరేకించడం మరియు రాజ్యాంగ రక్షణ కల్పించు హక్కును ఆ వ్యక్తికి ఇవ్వబడింది. ఈ సమస్యను నివారించడానికి శోషణను నిరోధించే హక్కును రాజ్యాంగంలో కల్పించారు. మహిళలు, పిల్లలు, బీదవారు మరియు బలహీనవర్గాల వారిపై దోపిడీలనుండి రక్షించడమే ఈ హక్కు యొక్క ముఖ్య ఉద్దేశ్యం 14 సంవత్సరాలకన్న తక్కువ వయస్సు కలిగిన పిల్లలను పరిశ్రమలు, గనులు లేదా ప్రమాద కరమైన ఆరోగ్యానికి హాని కలిగించే పనులలో నియమించరాదు.

**మీకిది తెలిసుండనీ**

**శోషణను నిరోధించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చట్టాలను అమలు లోనికి తెచ్చింది.**

| | |
|---|---|
| కనిష్ట కూలీ చట్టం – 1948 | అనైతిక అమ్మకపు నిరోధ చట్టం – 1956 |
| వర కట్ననిషేధ చట్టం – 1961 | జీతపద్ధతి నిర్మూలన చట్టం – 1976 |
| సతిసహగమ నిషేధ చట్టం – 1987 | మానవ హక్కుల సంరక్షణా చట్టం – 1993 |
| కుటుంబ దౌర్జన్యం నుండి మహిళల సంరక్షణా చట్టం – 2005 | |

**మత స్వాతంత్ర్య హక్కు:** భారత దేశం ఏ ఒక్క మతాన్ని కూడ జాతీయ మతంగా స్థానం కల్పించలేదు. వారు తమ ఆత్మ సాక్షికి అనుగుణంగా ఏ మతాన్నైనా స్వీకరించడం, పాటించడం, ప్రచారం చేయు స్వాతంత్ర్యాన్ని పొందివున్నారు. ధార్మిక సంస్థల నిర్వహణ కోసం ఏ విధమైన పన్నును విధించడం గాని, వసూలు చేయడం గాని చేయరాదు. ధార్మిక సంస్థలను రాజకీయ ఉద్దేశ్యాలకోసం వినియోగించ డానికి వీలుతేదు.

©KTBS NOT TO BE REPUBLISHED

**విద్యా మరియు సాంస్కృతిక హక్కు:** దేశంలో నివసించే పౌరులు తమదైన భాష, లిపి, సంస్కృతిని కలిగివున్నారువీటి రక్షణ ప్రభుత్వం, యొక్క భాద్యత అవుతుంది ధార్మిక, అల్ప సంఖ్యాకులను రక్షించు ఉద్దేశ్యాలతో ఈ హక్కును రాజ్యాంగంలో పేర్కొన్నారు. అల్ప సంఖ్యాత సంస్థలు, ధన సహాయం పొందే విద్యా సంస్థలు విద్యార్థుల ప్రవేశాన్ని ఎవ్వరు కాని నిరాకరించకూడదు.

**కార్యాచరణం**

కర్నాటక రాష్ట్రంలో గల మానవ హక్కుల కమిషన్ హక్కుల ఉల్లంఘన అయినప్పుడు కమీషన్ తీసుకొనే విధానాలను గురించి వార్తా పత్రికల ద్వారా గల వివరాలను తెలుసుకోండి.

**మీకిది తెలిసుండనీ**

రాజ్యాంగాన్ని 86 వ సవరణ ద్వారా 21 ''ఎ'' విధి నియమం ప్రకారం 2002లో విద్యను ఒక హక్కుగా పరిగణించారు. దీని ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి రాష్ట్ర ప్రభుత్వమే ఉచిత మరియు నిర్భంధ విద్యను కల్పించాలి. కర్ణాటక రాష్ట్రం రాష్ట్ర విద్యాహక్కు చట్టాన్ని (RTE - The Right of Children to Free and Compulsory Education Act - 2009) ను అమలు పరచింది.

**రాజ్యాంగ పరిహారవు హక్కు:** మన రాజ్యాంగ ధీరులు ప్రాథమిక హక్కులను కల్పించడమే కాకుండా వీటిని రక్షించే బాధ్యతను 32ను విధి ద్వారా అవకాశం కల్పించారు. డా.బి. ఆర్. అంబేడ్కర్ ఈ విధిని ''**రాజ్యాంగపు ఆత్మ మరియు హృదయం**'' అన్నారు. ప్రాథమిక హక్కులకు ఏదైనా వ్యక్తిగాని రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వంగాని నిర్లక్ష్యం చేస్తే రక్షణకోసం నేరుగా సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోనవచ్చు. అందువలన సుప్రీంకోర్టును 'ప్రాథమిక హక్కుల రక్షకుడు' అని పిలువబడింది. ఈ న్యాయాలయం హక్కుల రక్షణకోసం ఈ క్రింద ఇచ్చిన రిట్ దరఖాస్తులను స్వీకరించవచ్చును.

అ) **హెబియస్ కార్పస్ :** ఒకవ్యక్తి ఏకారణం లేకుండా బంధింవ బడితే అతను లేదా ఎవరైన అతని తురుపున విడుదలకోసం ఒక రిట్ దరఖాస్తును వేయవచ్చును. బంధించిన వ్యక్తిని 24 గంటలలోపల న్యాయాలయం ముందు లేదా న్యాయమూర్తి ముందు హాజరు పరచవలెను.

బి) **పరమాదేశం (మాండమస్) :** ఎవరైనా ఒక అధికారి తన అధికారాన్ని చలాయించడాన్ని నిరాకరిస్తే లేదా సార్వజనిక బాధ్యతలను నిర్వహించడానికి నిరాకరిస్తే లేదా ఏదైనా సబార్డినేట్ న్యాయాలయం లేక బాధ్యతలను నిర్వహించడానికి నిరాకరిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టు సంబంధిచిన వారికి వారి కర్తవ్యాలను నిర్వహించడానికి ఆదేశం ఇవ్వడమే పరమాదేశం.

© KTBS NOT TO BE REPUBLISHED

సి) ప్రతి బంధకాజ్ఞ (ప్రోహిబిషన్): ఇది కూడ న్యాయాలయానికి సంబంధించినదే. బార్డినేట్ న్యాయాలయాలు తమ అధికార వ్యాప్తిని దాటి విచారణను చేయాలి లేదా తీర్పు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు ప్రకటించిన రాత పూర్వక నిషేదాజ్ఞ (ప్రొహిబిషన్)

డి) ఉత్ప్రేక్షణా లేఖ (సెర్టియోరరి): ఈ రిట్ దరఖాస్తు ప్రకారం క్రింది న్యాయాలయాలు తమ అధికార వ్యాప్తిలోవుంటే దానిని రద్దు పరచి, దానికి సంబంధించిన దావా ను సంబంధించిన పై న్యాయాలయానికి బదలాయించమని సుప్రీంకోర్టు క్రింది న్యాయాలయానికి ఇచ్చు ఆజ్ఞా పత్రమే ఉత్ప్రేక్షణాలేఖ (సెర్టియోరరి).

ఇ) అధికార లేఖ (కో-వారంట్) : అర్హత లేని వ్యక్తి శాసనానికి వ్యతిరేకంగా ప్రభుత్వ ఉద్యాగాన్ని పొంది వుంటే అలాంటి వ్యక్తులకు విరుద్ధంగా న్యాయాలయాలో ప్రశ్నించడాన్ని కో-వారెంట్ అంటారు.

**సర్వజన హితాసక్తి అర్జీ (PIL-Public interest litigation) :** సార్వజనిక హితాశక్తిని రక్షించడానికి సార్వజనిక హితాసక్తి దావాలను వేయబడుతాయి. శాసన పరమైన హక్కులు, జీవనావశ్యకతలను పొందు హక్కు , పరిసర మాలిన్యం వలన జీవరక్షణ హక్కు, గౌరవంగా జీవించే హక్కు మొదలగు వాటికి సంబంధించిన ఈ అర్జీలను వేయవల్సి ఉంటుంది. సంఘసంస్థలు వ్యక్తులు సాధారణంగా న్యాయాలయంలో అర్జీ వేయవలసి ఉంటుంది. ఇటీవల సమాచారం (మాధ్యమాల ద్వారా) ఆధారంగా న్యాయాలయాలే స్వయం ప్రేరితంగా సార్వజనిక హితాసక్తి అర్జీలను నమోదు చేయడాన్ని గమనించవచ్చు.

**ప్రాథమిక విధులు:** హక్కులు విధులు ఒకే నాణ్యానికి రెండు ముఖాలు ప్రాథమిక విధులు పాటించని హక్కుకు ప్రాముఖ్యతగాని, విలువలుగాని ఉండవు. 42వ రాజ్యాంగ సవరణ ప్రకారం 4 'ఏ' భాగంలో 4వ అధ్యాయం, 51వ అధికరణంలోనికి 42వ రాజ్యాంగ సవరణతో10 ప్రాథమిక విదులను చేర్చబడమైంది వాటిని ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. మన రాజ్యాంగం, జాతీయ పతాకం, జాతీయ గీతాన్ని గౌరవించడం.
2. స్వతంత్ర్య పోరాటానికి స్ఫూర్తిదాయకమైన విషయాలను, ఆదర్శాలను పాటించడం.
3. భారత దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడడం, రక్షించడం.
4. అవసరమైనప్పుడు దేశాన్ని రక్షించి దేశ సేవను చేయాలి.
5. భారతీయులలో సామరస్యాన్ని, సోదర భావాన్ని పెంచి మహిళల గౌరవానికి భంగం కలిగించే పద్ధతులను విడనాడాలి.
6. మన సంఘ సంస్కృతిని, పరంపరను గౌరవించి రక్షించాలి.

NOT TO BE REPUBLISHED @KTBS

7. అరణ్యాలు, సరోవరాలు, నదులు మరియు వన్య ప్రాణులతో కూడిన ప్రకృతి పరిసరాన్ని రక్షించి అభివృద్ధి చెందించాలి మరియు వన్యజీవులను దయతో చూడాలి.

8. వైజ్ఞానిక మరియు మానవీయ గుణాల విచారణ మరియు భావనలతో మార్పులను పెంచుకోవాలి.

9. దేశ ప్రజల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి ఉన్నతమైన ఆశయాలకు తోడ్పడాలి.

10. సార్వజనిక ఆస్తిని రక్షించాలి మరియు హింసా మార్గాన్ని విడవాడాలి.

| చర్చించండి |
|---|
| భారతదేశ పౌరుడిగా ప్రాథమిక హక్కులను అనుభవించ డంతోపాటు ప్రాథమిక విధులను నిర్వహించాలి. చర్చించండి. |

11. తల్లిదండ్రులు లేదా పోషకులు 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వరకు తమ పిల్లల విద్యకు అవకాశాన్ని కల్పించాలి.

ప్రాథమిక హక్కులకు ఉన్న న్యాయాలయ రక్షణ ప్రాథమిక విధులకు లేవు, విధులను ఉల్లం ఘిస్తే సామాన్య చట్టం ప్రకారం శిక్షను విధిస్తారు.

**రాష్ట్ర విధానపు ఆదేశ సూత్రాలు:** సంక్షేమ రాష్ట్ర ఏర్పాటుకై ఆదేశ సూత్రాలను (నిర్దేశక సూత్రాలను) రాజ్యాంగంలో కల్పించారు. ఈ సూత్రాలు రాష్ట్రం నిర్వహించవలసిన కార్యక్రమాల మార్గదర్శనం. మన రాజ్యాంగ రచయితలు ఐరిష్ రాజ్యాంగం వలన ప్రభావితులై (సామాజిక నిర్దేశన సూత్రాలు) రాజ్యాంగలో పొందుపరచారు. ఆదేశ సూత్రాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన మార్గదర్శక సూత్రాలు. ఆదేశ సూత్రాలు ప్రజలం దరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరమైన న్యాయాన్ని అందించే ఉద్దేశ్యాన్ని కలిగివుంది. అయితే ఇది నైతిక బాధ్యతలను సూచిస్తుంది. కాని ప్రభుత్వాలు సక్రమంగా అమలు పరచక పోతే వాటిని అమలు పరచవలసినదిగా కోరుతూ న్యాయస్థానం లో కేసును వేసే అధికారం ఎవ్వరికి లేదు. ఈ సూత్రాలు సామ్యవాద, ఉదారవాద, గాంధీజీ ఆదర్శాలకు ఆధరంగా రూపొందాయి. ఏపక్షంగాని, వ్యక్తిగాని అధికారానికి వస్తే ఈ సూత్రాలను దృష్టిలో వుంచుకొని పరిపాలన కొన సాగించాలి. అందువలన వీటిని మార్గదర్శక సూత్రాలని పిలుస్తారు.

1. పౌరులందరికి తమ జీవనో పాధికి కావలసిన సౌకర్యాలను కల్పించడం.

2. జాతీయ సంపద మరియు ఉత్పాదనా సాధనాలు కొందరి ప్రజల అధీనంలో వుండడాన్ని నివారించడం.

3. స్త్రీ పురుషులకు సమానమైన పనికి సమాన వేతనం ఇవ్వడం, కార్మికుల యోగక్షేమాన్ని పరి రక్షించడం.

NOT TO BE REPUBLISHED ©KTBS

4. వృద్ధులు, రోగులు, బలహీనులు మరియు అసమర్థులకు ధన సహాయాన్ని అందించడం.

5. దేశం మొత్తానికి ఒకే విధంగా పౌర చట్టాలను అమలుపరచడం.

6. 6 సం పల్లలందరికి శిశు సంక్షేమ విద్యను సమకూర్చడానికి రాష్ట్రం ప్రయత్నించాలి.

7. చారిత్రార్మక కట్టడాలు స్మారకాలను రక్షించడం.

8. న్యాయ శాఖను, కార్య నిర్వాహక శాఖ నుంచి వేరుచేయడం.

9. అంతర్జాతీయ శాంతి, విదేశీయ నీతిని పాటంచడం, భద్రతను కాపాడి అంతర్జాతీయ శాసనాన్ని గౌరవించడం.

10. గ్రామ పంచాయతీలను స్థాపించడం.

11. గ్రామీణ మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం.

12. వ్యవసాయం మరియు పశుసంపదను వై జ్ఞానికంగా అభివృద్ధి పరచడం.

13. మధ్యపాన నిషేధాన్ని అమలు ఏర్పరచడం.

14. వైజ్ఞానిక వ్యవసాయాన్ని ప్రోత్సహించడం.

రాష్ట్ర ఆదేశ సూత్రాలు అత్యంత ముఖ్యమైనవి. అందరి సంక్షేమాన్ని సాధించడమే లక్ష్యంగా ఇవి రూపొందాయి. ప్రాథమిక హక్కులు వ్యక్తికి సంబంధి,చినవి. అయితే ఆదేశ సూత్రాలు సామాజిక జీవనానికి సంబంధించినవి. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఈ సూత్రాలు అమలు పరచడానికి ప్రయత్నం చేస్తాయి. ఈ సూత్రాలు భారత సర్వాంగీకరణ అభివద్ధికి దిక్సూచి అయ్యాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. దేశాన్ని పరిపాలించు మూల శాసనమే ________ .
2. రాజ్యాంగ నిర్మాణ సమితి మొదటి సభ ________ లో జరిగింది.
3. రాజ్యాంగ ముసాయిదా సమితికి అధ్యక్షత వహించినవారు ________ .
4. మన రాజ్యాంగం ________ ప్రభుత్వ పద్ధతి కలిగియుండి.
5. మన రాజ్యాంగం ప్రజలకు ________ పౌరసత్వానికి అవకాశం కల్పించింది.

6. రాజ్యాంగ పరిహారపు హక్కును _________ విధి ద్వారా అవకాశం కల్పించింది.

7. ఆదేశ సూత్రాలను _________ రాజ్యాంగం నుంచి గ్రహించారు.

**II. ఈ క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి సమాధానాలను రాయండి.**

8. నూతన రాజ్యాంగ రచనాసభ అధ్యక్షులు ఎవరు?

9. రాజ్యాంగం ఎప్పుడు అమలులోనికి వచ్చింది?

10. భారత రాజ్యాంగ పీఠికలో ఏ అంశాలలో కలవు?

11. లౌకిక రాజ్యం అనగా నేమి?

12. మన రాజ్యాంగం ప్రముఖ లక్షణాలు ఏవి?

13. రాజ్యాంగంలో గల ప్రాథమిక హక్కు లేవి?

14. ప్రాథమిక విధులను గురించి రాయండి?

15. రాజ్యనీతి ఆదేశ సూత్రాలు ఏవి?

**III. కార్యాచరణాలు :**

1. రాజ్యాంగ రచనా సభలో పాల్గొనిన ప్రముఖ వ్యక్తుల చిత్ర పటాలను వారి గురించిన విషయాలను సేకరించండి?

2. మీరు అనుభవిస్తున్న ప్రాథమిక హక్కులను జాబితాను తయారు చేయండి.

3. మీరు పొందుతున్న ప్రాథమిక విధులను జాబితా చేయమడి.

4. దేశమంతా ఏకరూప శాసనాన్ని అమలులో నికి తీసుకొని రావడానికి కల ఆటంకాలను గురించి చర్చించండి.

**IV. కార్య యోజన**

1. తరగతి ఉపాధ్యాయుల సహాయంతో ప్రాథమిక హక్కులు మిరయు ప్రాథమిక విధులను గురించి ఒక వ్యాసాన్ని తయారు చేసి చర్చించండి.

* * * * *

NOT TO BE REPUBLISHED ©KTBS

P4Y9I8

అధ్యాయం – 6

# కేంద్ర ప్రభుత్వం

**ఈ అధ్యాయంలో క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- కేంద్ర శాసన సభల్లో రాజ్య సభ మరియు లోకసభ, నిర్మాణం, సభ్యత్వం, అర్హతలు మరియు కార్యాలు.
- కేంద్ర కార్య నిర్వహణాంగం – రాష్ట్రపతి ఎన్నికలు, అర్హతలు మరియు అధికారాలు.
- ప్రధాన మంత్రి – వీరి మంత్రి మండలి, అధికారాలు మరియు కార్యాలు.

వెనుకటి అధ్యాయంలో ఇదివరకే భారత దేశం సర్వసత్తాక, స్వాతంత్ర్య సామ్యవాద, లౌకిక, సార్వభౌమ, ప్రజాస్వామ్య దేశమని తెలుసుకున్నాం. ఇంగ్లాండు, ఫ్రాన్సులు ఏకరూప ప్రభుత్వాన్ని కలిగి వున్నాయి. భారత దేశం అమెరికాలో లాగా సంయుక్త ప్రభుత్వ వ్యవస్థను కలిగివుంది. అంటే కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వం కలదు. భారత దేశం రాష్ట్రాలతో కూడివుంది కేంద్ర, రాష్ట్రాల మధ్య రాజ్యాంగ పరంగా అధికార విభజన జరిగింది. జాతీయ సమైక్యతను సంరక్షించు బాధ్యత ఉన్నందు వలన కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ బాధ్యతలను ఇచ్చారు. వీటిని శాసన నిర్మాణాంగం, కార్య నిర్వహణాంగం, న్యాయాంగాల ద్వారా నిర్వహిస్తుంది.

**కేంద్ర ప్రభుత్వం**

| శాసనాంగం | కార్యాంగం | న్యాయాంగం |
|---|---|---|
| లోకసభ (దిగువ సభ)<br>రాజ్యసభ (ఎగువ సభ) | రాష్ట్రపతి<br>ఉపరాష్ట్రపతి<br>ప్రధానమంత్రి<br>కేంద్ర మంత్రి మండళి<br>అటార్నీ జనరల్ | సర్వోన్నత న్యాయాలయం<br>మరియు<br>ఉన్నత న్యాయాలయాలు |

## కేంద్ర శాసనాంగం (శాసన సభ)

భారతదేశం పార్లమెంటు మాదిరి ప్రభుత్వాన్ని కలిగి వున్ననూ కేంద్ర శాసనాంగాన్ని 'పార్లమెంట్' అని పిలువబడింది. మన రాజ్యాంగం 79వ అధికరణం పార్లమెంట్ రచనకు

©KTBS NOT TO BE REPUBLISHED

అవకాశాన్ని కల్పించింది. పార్లమెంటు ద్విసభాపద్ధతిని కలిగివుంది ఎగువ సభను రాజ్య సభ అని దిగువ సభను లోకసభ అని పిలుస్తారు.

**రాజ్యసభ :**

రాజ్యసభ గరిష్ఠ సభ్యుల సంఖ్య 250 ఇందులో 238 మంది సభ్యులను రాష్ట్ర మరియు కేంద్ర పాలిత ప్రాంతాలోని విధాన సభ్యులచే ఎన్నుకో బడి మిగిలిన 12 మంది సభ్యులను సాహిత్యం, కళ, విజ్ఞానం సమాజ సేవలలో విశిష్ట సేవలను అందించిన వ్యక్తులను రాష్ట్రపతి సభ్యులుగా నామినేట్ చేస్తారు. దీనిని 'ఎగువ సభ' అని అంటారు.

**అధికారావధి:** రాజ్య సభ శాశ్వత సభ లోకసభ లాగా రద్దు కాదు. అందువలన రాజ్యసభను శాశ్వత సభ అని అంటారు. అయితే సభ్యుల అధికారావధి ఆరు సంవత్సరాలు. రెండేళ్ళ కొకసారి మూడింట ఒకవంతు సభ్యులు పదవీ విరమణ చేస్తారు. సభ్యులు తమస్థానంలో కొనసాగడానికి ఇష్టం లేకపోతే స్పీకరుకు రాజానామాను ఇవ్వవచ్చును.

**రాజ్య సభ సభ్యులు కావడానికి అర్హతలు:**

1. భారత దేశ ప్రజలై వుండాలి.
2. 30 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి.
3. లాభదాయక పదవిలో ఉండరాదు.
4. న్యాయాలయల నుండి జైలు శిక్షను పొంది వుండకూడదు.
5. దివాళా అయి ఉండకూడదు.
6. మత స్థిమితంగా లేని వారిగా వుండకూడదు.
7. కాలకాలానికి పార్లమెంటు అప్పడప్పుడు నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగివుండాలి.

**ఉపరాష్ట్రపతి :** రాజ్యసభకు అధ్యక్షతను వహిస్తారు. సభ్యులలో ఒక్కరిని డిప్యూట్ చైర్మేన్ స్థానానికి ఎన్నిక చేస్తారు. సభ సమావేశాలు జరపాలంటే 1/10 వంతు సభ్యులు సభకు హాజరు కావాలి. సంవత్సరంలో రెండుసార్లు సమావేసాన్ని ఏర్పరచాలి. సభ్యుల కోరిక ప్రకారం విశేష సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు.

> 2020 కంటే ముందు లోకసభలో మొత్తం 545 మంది సభ్యులుండేవారు. దీనిలో 543 మంది సభ్యులను సార్వత్రిక వయస్సు ఓటుహక్కు పద్ధతి ద్వారా ఎన్నుకోబడేవారు. రాష్ట్రపతి ఆంగ్లో ఇండియన్ సముదాయం నుండి ఇద్దరిని లోకసభ సభ్యులుగా నామినేట్ చేసేవారు అయితే, 2020 నాటి 104వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆంగ్లో ఇండియన్ సముదాయపు సభ్యులను నామినేట్ చేసెడి పద్ధతిని కొనసాగించలేదు. అందువలన ప్రస్తుతం లోకసభ సభ్యుల మొత్తం సంఖ్య 543 అయింది.

**లోకసభ :** లోకసభ సభ్యులు ప్రజలచే నేరుగా ఎన్నుకోబడుట వలన దానిని 'ప్రజల సభ' (జనతా సభ)అని పిలుస్తారు. లోకసభలో మొత్తం సభ్యులు

NOT TO BE REPUBLISHED ©KTBS

543 మంది ఉంటారు. వారిని షెడ్యూల్డు కులాల వారికి 84 స్థానాలు షెడ్యూల్డు తెగల వారికి 47 స్థానాలు కేటాయించ బడినవి.

రాజ్యాంగంలోని 106వ సవరణ చట్టం (నారీశక్తి వందనం చట్టం) అమలైన తరువాత లోకసభలోని మొత్తం స్థానాలలో 33 శాతం స్థానాలను మహిళలకు రిజర్వు చేసిఉంచాలి.

**అధికారావధి :** లోకసభ అధికారావధి 5 సంవత్సరాలు. ప్రధానమంత్రి ఆధ్వర్యంలోని కేంద్ర మంత్రి మండలిని లిఖిత పూర్వక సూచనలతో రాష్ట్రపతి లోకసభ గడువు పూర్తి కాకముందే రద్దు చేయవచ్చును దేశ అత్యవసర పరిస్థితులలో లోకసభ అధికారావధిని ఒక సంవత్సరం పొడగించవచ్చును.

**సభ్యుల అర్హతలు :**

1. భారత దేశ ప్రజలై వుండాలి.
2. 25 సంవత్సరాల వయస్సు నిండిన వారైవుండాలి.
3. లాభదాయక పదవిలో ఉండరాదు.
4. న్యాయాలయాల నుంచి ఏ విధమైన జైలు శిక్షను పొందివుండ కూడదు.
5. దివాళీ అయి ఉండకూడదు.
6. మతిస్థిమితం లేనివారుగా ఉండకూడదు.
7. కాలకాలానికి పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలను కలిగి వుండాలి.

**లోకసభ స్పీకరు:** లోకసభ సభ్యులలో ఒకరిని స్పీకరుగాను, మరియొకరిని డెప్యూటి స్పీకరుగాను ఎన్నుకొనే అవకాశం కలదు. స్పీకరుగా ఎన్నికైన తరువాత పార్లిమెంటు అన్నిపార్టీలకు అతీతంగా పని చేయవలసి ఉంటుంది. స్పీకరు సభాకార్యా కలాపాలకు అధ్యక్షత వహించి శాంతి, క్రమ శిక్షణను కాపాడుతారు. పార్లమెంటులో ప్రతి సభ్యుడు ప్రధానమంత్రిలో సహా స్పీకరును గౌరవించడం సంప్రదాయం. ఏమైన బిల్లు ఓటింగ్ విషయంలో సమానమైన ఓట్లుపడితే ప్రతిష్ఠంబన ఏర్పడితే నిర్ణయాత్మక ఓటును (కాస్టింగ్ ఓటును), వేసే హక్కు ఇతనికి కలదు. స్పీకరు సభకు అనివార్య కారణాలవలన హాజరు కాకపోతే డిప్యూటి స్పీకరు సభాకార్యకలాపాలను నిర్వహిస్తారు.

**కార్యాచరణం**

పాఠశాలలో యువ పార్ల మెంటు పోటీని ఏర్పరచి అందులో ప్రధాన మంత్రి, స్పీకర్, ప్రతిపక్ష నాయకునిగా పాల్గొని అనుభవాలను పొందండి.

NOT TO BE REPUBLISHED @KTRS

**ప్రతి పక్షం (విపక్షం) :** సంబంధించిన సభలోని (లోకసభ లేదా రాజ్యసభ) మొత్తం సంఖ్యలో 10 శాతం స్థానాలు పొందిన రాజకీయ పక్షాన్ని 'ప్రతిపక్షం' అంటారు.

**ప్రతిపక్షనాయకుడి పాత్ర-విధులు :**

- ప్రభుత్వం పాలనలోతప్పులు చేసినచో, వాటిని ఎత్తి చూపడం.
- ప్రభుత్వ నీతి నియమాలను చర్చించడం.
- ప్రభుత్వం, మంత్రిమండలి అధికారులను హెచ్చరించం డం.
- ప్రతిపక్ష నాయకునికి గౌరవ ప్రదమైన స్థానం ఉంది.

**కార్యాచరణం**

సంసద్ టి.వి. (Sansad TV) పార్లమెంటు కార్యకలాపాల ప్రత్యక్ష ప్రసారాలు వీక్షించి, కింది వాటి గురించి టిప్పణి రాయండి.

1) స్పీకర్ పాత్ర

2) ప్రతిపక్ష నాయకుని పాత్ర

3) పాలక పక్ష నాయకుని పాత్ర

**పార్లమెంటు అధికారాలు – విధులు :**

**శాసన సంబంధమైనవి :** అధికారాలు మరియు విధులు పార్లమెంటు ప్రాథమికంగా శాసనాన్ని చేయు అంగం. కేంద్ర జాబితాల్లోని అంశాలకు సంబంధించిన బిల్లలను పరిశీలించి అమోదించు అధికారం పార్లమెంటుకు కలదు. ఆర్థిక అంశాలకు సంబంధించిన బిల్లులను లోకసభలో మాత్రమే ప్రదేశపెట్టాలి. మిగతా బిల్లులను ఏ సభలో నైనను ప్రవేశపెట్టవచ్చు. అయితే బిల్లు అమలుపరచాలం టే చర్చల ద్వారా ఉభయ సభల్లోనూ ఆమోదం పొందాలి. బిల్లుకు అనుకూలంగాను, ప్రతికూలం గానూ సమానంగాను ఓట్లువస్తే స్పీకరు తన కాస్టింగ్ ఓటును వినియోగించు కొనవచ్చును. బిల్లును గురించి భిన్నాభిప్రాయాన్ని సభలో రాష్ట్రపతి ఉభయసభల సంయుక్తసమావేశాన్ని ఏర్పరచి పరిష్కరిం చవచ్చు. ఉభయ సభల ఆమోదం లభించిన తరువాత ఈ బిల్లును రాష్ట్రపతి పరిశీలన, ఆమోదాలకు పంపించడం జరుగుతుంది. రాష్ట్రపతి ఆమోదం తెలిపిన తరువాత బిల్లు చట్టంగా అమలు పరచబడుతుంది.

**కార్యనిర్వాహకాంగ అధికారాలు మరియు విధులు :** భారతదేశం పార్లమెంటు ప్రభుత్వ పద్ధతి అయినందు వలన ప్రధానమంత్రి, కేంద్ర మంత్రి మండలి పార్ల మెంటుకు బాధ్యత వహిస్తుంది. పార్లమెంటు మంత్రిమండలిని ప్రశ్నించడం, తద్వారా కార్యాంగం పై సంపూర్ణ నియంత్రణను కలిగి వుం టుంది. పార్లమెంటు విశ్వాసం ఉన్నంతవరకూ మంత్రి మండలి అధికారంలో కొనసాగుతుంది. విశ్వాసం కోల్పోతే మంత్రిమండలి రాజానామా చేయవలసి వుంటుంది. కార్యాంగం మీద అందులోనూ ప్రధానమంతి, మంత్రి మండలిని లోక సభ కూడ తన అధీనంలో ఉంచు కుం టుంది. ప్రభుత్వం పనితీరు, నిర్ణయాల గురించి లోక సభలోని మెజారిటీ సభ్యుల విశ్వాసాన్ని కోల్పోతే ప్రభుత్వం ప్రధానమంత్రి, మంత్రి మండలి రాజీనామా చేయవలసి ఉంటుంది.

© KTBS NOT TO BE REPUBLISHED

**అర్థికాధికారాలు మరియు విధులు :** లోకసభ దేశ ఆర్థిక సంపదపై సంపూర్ణంగా నియంత్రణను కలిగి వుంటుంది. లోకసభ అనుమతి లేనిదే ప్రభుత్వానికి క్రొత్త పన్నులను విధించేందుకుగాని లేదా రద్దు చేసేందుకుగానీ అధికారం ఉండదు. ప్రభుత్వ సొమ్మును లోకసభ ఆమోదం లేనిదే ఖర్చుపెట్ట కూడదు. ఆర్థిక బిల్లులను (ఆదాయ, వ్యయం) మొదట లొకసభలో ప్రవేశ పెట్టవలసిన నియమం కలదు. ఆర్థిక బిల్లులు లోకసభలో ఆమోదం పొందిన తరువాత రాజ్య సభకు పంపిస్తారు. రాజ్య సభ బిల్లును గురించి కొన్ని సలహాలు. సూచనలు ఇవ్వవచ్చు మరియు 14 రోజుల వరకు ఆపవచ్చును. 14 రోజులలో వెనకకు పంపించకపోతే బిల్లు ఆమోదం పొందినదని పరిగణించి అది రాష్ట్రపతి అనుమతికి పంపించ బడుతుంది.

**న్యాయా వ్యవస్థ అధికారాలు మరియు విధులు :** రాష్ట్రపతిని పదవీచ్యుతిని చేయు పద్ధతి లోనే సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తులను పదవీచ్యుతిని చేసే అధికారం పార్లమెంటు ఉభయ సభలకు కలదు. న్యాయాలయానికి సంబంధించిన కొన్ని దర్యాప్తు నివేదికలను చర్చించు అధికారం ఉభయ సభలకు కలదు.

**రాజ్యాంగాన్ని సవరించే ఆధికారం మరియు విధులు :** రాజ్యాంగంలో సవరణలు చేయు విషయం లో లోకసభ మరియు రాజ్య సభలకు సమాన అధికారాలు ఉంటాయి. వివరణలకు సంబంధించిన బిల్లును ఏ సభలోనైనా ప్రవేశ పెట్టవచ్చు. అయితే బిల్లుకు రెండు సభల అంగీకారం తప్పని సరిగా ఉండాలి. ఒక సభలో అంగీకరించిన బిల్లును ఇంకొక సభ తిరస్కరిస్తే రాజ్యాంగాన్ని సవరించ డానికి వీలులేదు. కొన్ని సందర్భాలలో రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల విధాన సభల ఒప్పందం కూడ అవసరం.

© KTBS
NOT TO BE REPUBLISHED

**ఇతర అధికారాలు మరియు విధులు :**

1. సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయాలయాల అధికార పరిధిని గురించి శాసనాలను రూపొంచించండం.
2. రెండు లేక అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు ఒకే హైకోర్టును స్థాపించు అధికారం.
3. కొత్త రాష్ట్రాల ఏర్పాటు, పేరులో మార్పు, రాష్ట్రాల సరిహద్దును నిర్ణయించండం.
4. పబ్లిక్ సర్వీసు కమిషన్, ప్రణాలిక సమితి, ఎన్నికల సంఘం, వెనుకబడిన వారి వర్గాల సమితి, మొదలైన సమితుల నివేదికలను గురించి చర్చించడం.
5. దేశ అత్యవసర పరిస్థితి, రాష్ట్రాల అత్యవసర పరిస్థితి, ఆర్థిక అత్యవసర పరిస్థితులను ప్రకటించండం.



నూతన పార్లమెంటు భవనం

**మీకిది తెలిసుండనీ :**

**నూతన పార్లమెంటు భవనం**

భారతదేశ ప్రజాప్రబుత్వ వ్యవస్థ యొక్క చైతన్యపు సంకేతం మన పార్లమెంటు భవనం. సా.శ. 1927లో లోకార్పణ (జాతికి అంకితం) అయిన భారతదేశ పాత పార్లమెంటు భవనం దేశ స్వాతంత్ర్యా నంతరం నుండి 2023 వరకు సుమారు 75 సంవత్సరాలు పార్లమెంటు కార్యకలాపాలకు సాక్షి అయింది.

భారత దేశంలోజ ప్రజాప్రభుత్వ వ్యవస్థ వేర్లు బలపడేవరకు పార్లమెంటు కార్యకలాపాలు మరియు ఈ కార్యకలాపాలలో పాల్గొనే వారి సంఖ్య పెరిగేకొద్దీ నూతన పార్లమెంట్ భవనం నిర్మించి 28-05-2023న జాతికి అంకితం (లోకార్పణ) చేయడమైనది.

**నూతన పార్లమెంటు భవనం యొక్క లక్షణాలు :**

1. సుమారు 65,000 చ.మీ. ల వైశాల్యం కలిగియుంది.
2. 888 ఆసనముల (సీట్లు) లోకసభ సభాంగణం (సభావేదిక) మరియు 384 ఆసనాలు రాజ్యసభ సభాపణం కలిగియుంది.
3. పర్యావరణ స్నేహి మరియు దివ్యాంగ స్నేహి నిర్మాణం (కట్టడం).
4. అత్యాధునిక సౌకర్యాలుగల సభాంగణం కలిగియుంది.

NOT TO BE REPUBLISHED @KTBS

## కేంద్ర కార్యాంగం:

కేంద్ర శాసన సభ తయారు చేసిన శాసనాలను అమలులోనికి తెచ్చునవే కార్య నిర్వహిణాంగం. ఇది కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలను విధి నిర్ణయాలను అమలు పరుస్తుంది. ఈ కార్యవర్గం, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి మంత్రి మండలిని కలిగివుంటుంది. రాష్ట్రపతి నామమాత్ర

ప్రధాన కార్య నిర్వహణాధికారి. అయితే ప్రధాన మంత్రితో సహా మంత్రి మండలి నిజమైన కార్య నిర్వహక వర్గంగా పని చేస్తుంది.

## రాష్ట్రపతి

మన రాజ్యాంగం 52వ అధికరణ రాష్ట్రపతి స్థానానికి అవకాశాన్ని కల్పించింది. భారత దేశ రాష్ట్రపతి రాజ్యాంగ ముఖ్యస్థుడు. దేశ ప్రథమ పౌరుడు. కార్యాంగ ముఖ్యస్థుడు సైనిక దళాల (వాయుసేన, భూసేన, నౌకాసేన) సర్వోన్నతాధికారిగా ఉంటాడు. సర్వోన్నతస్థానాన్ని పొందిం ఉంటాడు. వారి అధికారాన్ని ఏ న్యాయాలయంలోనూ ప్రశ్నించడానికి వీలుతీదు. ఇంతటి స్థానాన్ని అలకరించువారు భారత దేశ సత్ప్రవర్తన కలిగివుండాలి.

**రాష్ట్రపతి ఎన్నిక విధానం:** రాజ్యాంగం 54 మరియు 55 వ అధికరణంలో రాష్ట్రపతిని ఎన్నుకొనే విధానాన్ని సూచించారు. రాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభలకు ఎన్నికయిన సభ్యులు, అన్ని రాష్ట్రాల విధాన సభ సభ్యులు ఢిల్లీ, పాండిచ్చేరి సభ లలో ఎన్నికైన సభ్యులు ఓటర్లుగా ఉంటారు, సుప్రీంకోర్టు జడ్జి వారితో ప్రమాణవచనం చేయిస్తారు. వీరి పదవీకాలం 5 సంవత్సరాలు. తిరిగి ఎన్నిక కావడానికి వీరు అర్హులు. రాజ్యాంగాన్ని అతిక్రమిస్తే మహాభియోగం ప్రక్రియ ద్వారా రాష్ట్రపతిని పదవినుండి తొలగించు అధికారము పార్లమెంటుకు కలదు.

@KTBS NOT TO BE REPUBLISHED

### మీరు తెలుసుకోండి

**మహాభియోగం :** రాజ్యాంగంలోని 61వ విధి రాష్ట్రపతి పదవీచ్యుతి విధానానికి సంబంధించినది. రాష్ట్రపతి పార్లమెంటు అభివాజ్య అంగంగా ఉంటారు. అంతే కాకుండా వీరు రాజ్యాంగ రక్షకులు. అందువలన ఎవ్వరూ కూడ రాజ్యాంగాన్ని అతిక్రమించకుండా చూసుకోవాలి. ఒక దేశ రాష్ట్రపతియే రాజ్యాంగ నియమాలను అతిక్రమిస్తే రాజ్యాంగం 61వ అధికరణ ప్రకారం వీరి విరుద్ధంగా నింద వేయ వచ్చును. దీనిని పార్లమెంటులోని ఏసభలోనైనా ప్రవేశ పెట్టవచ్చు. తరువాత 14 రోజులు ముందుగానే నోటీసు ఇచ్చి చర్చకు తేదీని నిర్ణయించాలి. దీనికి సభలో 1/4 భాగం సభ్యుల సంతకం ఉండాలి. సభలోను చర్చించి దానికి సభలోని సభ్యుల సంఖ్య 2/3 వంతు సభ్యులు ఆమోదిస్తే, రాష్ట్రపతిని పదవి నుంచి తొలగించవచ్చు. మరొక సభలో కూడా రాష్ట్రపతి పదవీచ్యుతి నిర్ణయం భాగం 2/3 భాగం మెజారిటీ ఆమోదమైనటో రాష్ట్రపతిని పదవీచ్యుతి చేయవట్టు. అయితే ఇంతవరకు ఇటువంటి సంఘటనలు భారతదేశంలో జరగలేదు.

**అర్హతలు :**

1. భారత దేశ ప్రజలై వుండాలి.
2. 35 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు కలిగి వుండాలి.

3. పార్లమెంటు సభ్యులు కావడానికి కావలసిన అర్హతలను పొంది వుండాలి.

4. ఎటువరిటి లాభదాయక పదవులలో ఉండరాదు.



**రాష్ట్రపతి భవనం – న్యూఢిల్లీ**

NOT TO BE REPUBLISHED

**రాష్ట్రపతి అధికారాలు మరియు విధులు :**

**కార్య నిర్వహణాధికారం మరియు విధులు :** దేశ పరిపాలన అంతా రాష్ట్రపతి పేరులోనే జరుగుతుంది. ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు. తరువాత ప్రధానమంత్రి సలహాపై మిగతా మంత్రులను నియమిస్తారు. భారత దేశంలో ఉన్నత పదవు లయిన అటార్నీ జనరల్, కంట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్, (CAG-Controller and Auditor General) సుప్రీంకోర్టు న్యాయాధి పతులు, హైకోర్టు న్యాయ్యాధి పతులు, గవర్నర్‌లు, ప్రణాలిక సమితి ఉపాధ్యాక్షులు మరియు సభ్యులు, కేంద్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ చైర్మన్, సభ్యులు, ఎన్నికల కమిషనర్, రక్షణా సేనల అధిపతులు మరియు వివిధ దేశాల రాయబారులను నియమించు అధికారం రాష్ట్రపతికి కలదు. అదే విధంగా పైన తెలిపిన అధికారులను రాజ్యాంగ పరంగా పదవీచ్యుతుని చేయు అధికారం కూడ రాష్ట్రపతిదే.

**శాసనాధికారాలుమరియువిధులు:** రాష్ట్రపతిపార్లిమెంటుసమావేశాన్నిఏర్పరచడం, రెండుసభలను ఉద్దేశించి ప్రసంగం చేయడం, మరియు లోకసభను విస్తరించు అధికారాన్ని పొందిఉంటారు. పార్ల మెంటు రెండు సభలలోను ఆమోదం పొందిన శాసనాలకు, ఒప్పందాలను పునః పరిశీలించడం వెనుకకు పంపడం లేదా అడ్డుపడే అధికారాన్ని పొందిఉంటారు ముందు లోకసభకు ఇద్దరు

# మన రాష్ట్రపతులు



డా॥ రాజేంద్రప్రసాద్
1950–1962



డా॥ రాధాకృష్ణన్
1962–1967



డా॥ ఝాకీర్ హుసైన్
1967–1969



డా॥ వి.వి. గిరి
1969–1974



డా॥ ఫక్రుద్దీన్ అలి అహమ్మద్
1974–1977



శ్రీ నీలం సంజీవరెడ్డి
1977–1982



శ్రీ గ్యాని జైల్ సింగ్
1982–1987



శ్రీ ఆర్. వెంకటరామన్
1987–1992



డా॥ శంకర దయాళ శర్మ
1992–1997



డా॥ కె.ఆర్. నారాయణ
1997–2002



డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం
2002–2007



శ్రీమతి ప్రతిభా పాటీల్
2007–2012



శ్రీ ప్రణబ్ ముఖర్జి
2012–2017



శ్రీ రామనాథ్ కోవింద్
2017–2022



శ్రీమతి ద్రౌపది ముర్ము
2022–

©KTBS NOT TO BE REPUBLISHED

ఆంగ్లో ఇండియనులు మరియు రాజ్యసభకు 12 మంది సభ్యులను నామినేట్ చేయు అధికారాన్ని పొందిఉంటారు. ఈ అన్ని అధికారాలను ప్రధాని మరియు మంత్రిమండలి సలహా మేరకు నిర్వహిస్తారు. 2020 కంటే ముందు లోకసభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను లోకసభ సభ్యులుగా నామినేట్ చేయు అధికారం రాష్ట్రపతికి ఉండేది. అయితే, 2020లో అమల్లోకి వచ్చిన 104వ రాజ్యాంగ సవరణ చట్టం ఈ నామినేట్ విధానాన్ని కొనసాగించలేదు. కళలు, విజ్ఞానం, సమాజసేవ, సాహిత్య రంగాలలో విశిష్ట సేవలు చేసిన 12 మందిని రాజ్యసభ సభ్యులుగా నామినేట్ చేసెడి అధికారం రాష్ట్రపతికి ఉంది. వీరు తమతుగల అధికారాలను ప్రధానమంత్రి నేతృత్వంలోని మంత్రిమండళి సలహా ప్రకారం నిర్వహిస్తారు.

**న్యాయాధికారాలు మరియు విధులు :** న్యాయాలయాలు అపరాధులకు ఇచ్చిన శిక్షను తగ్గించడం, మరణ శిక్ష వంటి కఠిన శిక్షను రద్దు పరచడం వంటి అధికారం రాష్ట్రపతికి కలదు. చట్టపరమైన, రాజ్యాంగ పరమైన సంబంధాల అంశాలపై రాష్ట్రపతి సుప్రీంకోర్టును సలహా కోరవచ్చు.

**ఆర్థికాధికారాలు మరియు విధులు :** రాష్ట్రపతి అనుమతి లేనిదే ఆర్థిక బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టరాదు. ప్రణాళిక సమితి నివేదిక ఆధారంగా మహా లెక్కాధికారులు మరియు పరిశోధకులు ఇచ్చిన నివేదికను పార్లమెంటులో చర్చించ వలసినదిగా రాష్ట్రపతి శిఫారస్సు చేస్తాడు. సంచిత నిధి వీరి పేరుపై ఉండి సర్వోన్నత న్యాయాలయ న్యాయమూర్తులు, లోకసేవా కమిషన్ అధ్యక్షులు, సభ్యులకు ఈ నిధినుండి వేతనం మంజూరు చేయబడుతుంది. మొత్తం మీద ఆర్థిక చట్టం కావాలంటే వీరి అనుమతి అవసరం.

**మిలిటరీ అధికారాలు మరియు విధులు :** రాష్ట్రపతి సమస్త సేనాధిపతులకు అధికారి. భూసేన, వాయుసేన, నౌకాసేన అధికారులను, మంత్రి మండలి సలహా మేరకు నియమిస్తారు. పార్లమెంటు ఒప్పందం పైన యుద్ధం మరియు శాంతిని ప్రకటించు అధికారం వీరికి కలదు.

> **చర్చించండి :**
>
> కర్నాటకలో రాష్ట్ర అత్యవసర పరిస్తితి అమలులోనికి వచ్చిన సందర్భాలను గురించి విరాటపాధ్యయులతో చర్చించండి.

**అత్యవసర అధికారాలు మరియు విధులు :** మన రాజ్యాంగంలోని 18వ భాగంలో 3 రకాల అత్యవసర పరిస్థితులను వివరించడమైనది. రాష్ట్రపతి 3 వివిధ అత్యవసర పరిస్థితిలను ప్రకటించవచ్చు.

1. జాతీయ అత్యవసర పరిస్థితి (352 వ విధి/అధికరణం)
2. రాష్ట్ర అత్యవసర పరిస్థితి (356 వ విధి/అధికరణం)
3. ఆర్థిక అత్యవసర పరిస్థితి (360 వ విధి/అధికరణం)

**విచక్షణాధికారాలు:** రాష్ట్రపతి మంత్రి మండలి సలహాతో అవసరం లేకుండా కొన్ని విచక్షణాధికారాలు పొంది ఉన్నారు. అవి ఏమంటే

@KTBS NOT TO BE REPUBLISHED

1. లోకసభ సార్వత్రిక ఎన్నికలలో ఏ పార్టీకి స్పష్టమైన మేజారిటీ లేకపోతే, ఏ పార్టీకి చెందిన నాయకులనైన ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆజ్ఞాపించు అధికారం కలదు.

2. పార్లమెంటు ఆమోదించి శాసనాలను రాష్ట్రపతి ఆమోదానికి పంపినప్పుడు దీనిని మరొక సారి పరిశీలించుటకు వెనకకు పంపించవచ్చు.

3. ప్రధాన మంత్రి సలహామేరకు లోకసభలను రద్దు చేయు అధికారం

**మీకివి తెలిసుండనీ**

1. **జాతీయ అత్యవసర పరిస్థితి :** (352 వ విధి) దేశం మొత్తానికి లేదా దేశం ఏదైన ఒక ప్రదేశంలోని భద్రతకూ, యుద్ధం లేదా పొరుగు దేశాలనుంచి ఆక్రమణలోవలన భంగం కలిగితే లేదా అంతరిక గలాటాల వలన భంగం వాటల్లితే ఈ అత్యవసర పరిస్థితిని ప్రకటించ వచ్చు. ఉదా: 1961 – 1975 సంవత్సరాలలో దీనిని ప్రయోగించారు.

2. **రాష్ట్ర అత్యవసర పరిస్థితి :** (356 వ విధి) రాష్ట్రంలో గవర్నరు నివేదిక ఆధారంగా లేదా ఇతర కారాణాల వలన రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ నియమానుసారంగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన సాగించడానికి వీలులేని పరిస్థితి ఏర్పడి దానికి సంబంధిసించి నివేదిక అందుకున్న తరువాత 356వ అధికరణ ప్రకారం రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును. (ఉదా: కర్ణాటకలో 20–1–2008 నుంచి 29.5.2009వరకు). దేశం మరియు రాష్ట్రాలలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన ఆరు నెలలలో పునే ఎన్నికలు నిర్వహించాలి.

3. **ఆర్థిక అత్యవసర పరిస్థితి :** (360వ విధి) దేశ ఆర్థిక పరిస్థితి దిగజారి పోయింది అనిపిస్తే 360వ అధినియమం ప్రకారం ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును. అయితే దానిని ఇంతవరకూ ప్రకటించలేదు.

NOT TO BE REPUBLISHED @KTBS

**వివేచనాధికారాలు :** రాష్ట్రపతి మంత్రిమండళి సలహా లేకుండా కొన్ని అధికారాలను చళాయించువచ్చు, వాటిని వివేచనాధికారాలు అంటారు అలాంటి అధికారాలనగా

1) సార్వత్రిక ఎన్నికలలో లోకసభలో ఏ పార్టి (పక్షం) మెజారిటి పొందలేనప్పుడు ఏ పక్షం నాయకుడినైనా ప్రభుత్వ నిర్మాణం చేయమని ఆహ్వానించే అధికారం.

2) పార్లమెంటు అంగీకరించిన చట్టాన్ని రాష్ట్రపతి అనుమతి కొరకు పంపినప్పుడు దానిని పునః పరిశీలనకు వాపసు పంపే అధికారం.

## ప్రధాన మంత్రి

రాజ్యాంగంలో సూచించిన విధంగా రాష్ట్రపతికి కేంద్ర ప్రభుత్వం అధికార విధుల నిర్వహణలో సహాయ కుడిగాను, సలహాదారుడిగాను, ప్రధానమంత్రితో కూడిన మంత్రిమండలికి అవకాశాన్ని కల్పించారు. అయితే ప్రధానమంత్రి రాజకీయ కార్యపాలక కేంద్ర బిందువు అయినందున దేశ

# మన ప్రధాన మంత్రులు



జవహర్‌లాల్ నెహరూ
1947–1964



శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి
1964–1966



శ్రీ గుల్జారిలాల్ నందా
1966



శ్రీమతి ఇందిరాగాంధి
1966–77, 1980–84



శ్రీ మొరార్జీ దేశాయి
1977–1979



శ్రీ చరణ్ సింగ్
1979–1980



శ్రీ రాజీవ్ గాంధి
1984–89



శ్రీ వి. పి. సింగ్
1989–1990



శ్రీ చంద్రశేఖర్
1990 నవంబర్ –1991 జూన్



శ్రీ పి.వి. నరసింహరావు
1991–1996



శ్రీ హెచ్.డి. దేవేగౌడ
1996 జూన్ –1997 ఏప్రిల్



శ్రీ. ఐ.కె. గుజరాల్
1997 ఏప్రిల్ –1998 మార్చి



శ్రీ అటల్ బిహారి వాజ్ పేయి
మే –18, 1996 – 31 మే 1996,
19 మార్చి 1998–2004



డా. మన్‌మోహన్‌సింగ్
2004 – 2014



శ్రీ నరేంద్ర మోడీ
2014 –

@KTBS
NOT TO BE REPUBLISHED

సమగ్ర పరిపాలన నిర్వహించు అధికారాన్ని పొందివున్నారు. రాష్ట్రపతి అధ్యక్షులు అయితే ప్రధాన మంత్రి ప్రభుత్వాధినేత అవుతారు. లోకసభలో విశ్వాసం వున్నంత వరకూ వీరు అధికారంలో కొనసాగుతారు.

## ప్రధానమంత్రి అధికారాలు మరియు విధులు :

**1) మంత్రుల నియామకం నియమించుట, శాఖల పంపకం, మంత్రులను అధికారం నుంచి తొలగించు అధికారం:** మంత్రి మండలి సభ్యుడు అయిన ప్రధానమంత్రి మంత్రులకు వివిధ శాఖలను కేటాయించడానికి రాష్ట్రపతికి శిఫారస్సు చేస్తారు. పదవులను కేటాయించు పూర్తి అధికారం ప్రధాన మంత్రికి కలదు. నిందకులోనయిన వారిని వివాదాలను సృష్టించు మంత్రులను మంత్రి మండలినుంచి తొలగించు అధికారం కలదు.

**2) ప్రభుత్వాధి నేత:** ప్రభుత్వం ఎదుర్కొను అనేక సమస్యలకు వీరే బాధ్యులుగావుండి వివిధ శాఖల మంత్రుల మధ్య సమన్వయం సాధించి కార్యం నిర్వహిస్తారు. ప్రణాళిక, రక్షణ, విదేశాంగ నీతిని రూపొందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

**3) కేంద్ర క్యాబినెట్ నాయకులు:** ప్రధాన మంత్రి అధ్యక్షతలో మంత్రిమండలి సభ జరుగుతుంది. మంత్రిమండలి కార్యకాలాపాలు, దేశ అంతర్జాతీయ విషయాలలో చర్చ. నిర్ణయం వీరి అధ్యక్షతలోనే జరుగుతుంది. వీరు రాష్ట్రపతికి మరియు మంత్రి మండలి మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తారు.

**4) లోకసభను రద్దు చేయునట్లు సలహానిచ్చెడి అధికారం :** లోకసభను రద్దు చేయమని రాష్ట్రపతికి సలహానిచ్చెడి అధికారం ప్రధానమంత్రికి ఉంది. సాధారణంగా సహోద్యోగ మంత్రుల నుండి పరిపాలనలో నిరీక్షించిన సహకారం లభించనప్పుడు, మంత్రిమండళితో తీవ్ర భిన్నాభిప్రాయాలు ఏర్పడినప్పుడు మరియు మంత్రి మండళి లోకసభ విశ్వాసం కోల్పోయినప్పుడు ప్రధాన మంత్రి రాష్ట్రపతికి సలహా ఇస్తాడు.

**కేంద్ర మంత్రి మండలి :**

మన రాజ్యాంగంలోని 74(1)నే విధి రాష్ట్రపతికి సహాయం మరియు సలహా లివ్వడానికి ప్రధాన మంత్రి యొక్క నేతృత్వంలో మంత్రిమండళి ఉండాలని తెలుస్తోంది. ప్రధానమంత్రి నేతృత్వంలోని కేంద్ర మంత్రి మండళి నిజమైన (నైజ) కార్యనిర్వహతంగా (కార్యాంగం) ఉండి, దేశం యొక్క సమస్త పరిపాలనను నిర్వహిస్తుంది. కేంద్ర మంత్రి మండళి సర్వజన పద్ధతులు (నీతులు) మరియు ప్రణాలికలను రూపకల్పిన చేసి అమలు చేస్తుంది. కేంద్ర మంత్రి మండళిని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి

1. క్యాబినెట్ గ్రేడ్ మంత్రి 2. మంత్రి 3. సహాయమంత్రి

రాజ్యాంగంలోని 91వ సవరణ చట్టం ప్రకారం కేంద్ర మంత్రి మండళి పరిమాణం ప్రధాన మంత్రితో కలిపి లోకసభ సభ్యుల మొత్తం సంఖ్యలో 15 శాతం మీరకూడదు. ఈ

©KTBS NOT TO BE REPUBLISHED

మంత్రిమండళి రెండు రకాల బాధ్యతలు కలిగియుంటుంది. ప్రతి మంత్రి తన శాఖ అగు–పోగులు (ఆగు–హోగులు), విజయాలు, వైఫల్యాలకు వ్యక్తిగత బాధ్యత కలిగియుంటారు. మరియు మంత్రి మండళి తన పాలనా నిర్వహణ, నియమ–నిబంధనలు మరియు కార్యక్రమాలకు సంబంధించి పార్లమెంటుకు (లోకసభ) సామూహిక బాధ్యత కలిగియుంటుంది. అందివలన మంత్రిమండళి పార్లమెంటు విశ్వాసం ఉన్నంతవరకు అధికారంలో కొనసాగుతుంది అవిశ్వాస తీర్మాన నిర్ణయాన్ని అంగీకరించడం ద్వారా లోకసభ మంత్రిమండళిని అధికారం నుండి తొలగించవచ్చు.

**మీకిది తెలిసుండనీ :**

**అవిశ్వాస తీర్మానం :** మంత్రిమండళి లోకసభ యొక్క విశ్వాసాన్ని పోగొట్టు కున్నచో రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీనినే అవిశ్వాస తీర్మానం అని అంటారు.

@KTBS NOT TO BE REPUBLISHED

## భారతదేశ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మరియు వాటి రాజధానులు

**రాష్ట్రాలు**

1. ఆంధ్రప్రదేశ్ (అమరావతి)
2. అరుణాచల్ ప్రదేశ్ (ఇటానగర్)
3. అస్సాం (దిస్పుర)
4. బిహార్ (పాట్నా)
5. గోవా (పణజి)
6. గుజరాత్ (గాంధీనగర్)
7. హర్యానా (చండీఘఢ్)
8. హిమాచల్ ప్రదేశ్ (శిమ్లా)
9. కర్నాటక (బెంగళూరు)
10. కేరళ (తిరువనంతపురం)
11. మధ్యప్రదేశ్ (భోపాల్)
12. మహారాష్ట్ర (ముంబై)
13. మణిపూర్ (ఇంఫాల్)
14. మేఘాలయ (శిల్లాంగ్)
15. మిజోరాం (ఇజ్వాల్)
16. నాగాల్యాండ్ (కోహిమా)
17. ఒడిశా (భువనేశ్వర్)
18. పంజాబ్ (చండీఘఢ్)
19. రాజస్తాన్ (జైపూర్)
20. సిక్కిం (గ్యాంగ్టాక్)
21. తమిళనాడు (చెన్నై)
22. త్రిపుర (అగర్తల)
23. ఉత్తర ప్రదేశ్ (లక్నో)
24. పశ్చిమ బెంగాల్ (కోల్కత్తా)
25. ఛత్తీస్ ఘడ్ (రాయపూర్)
26. జార్ఖండ్ (రాంచి)
27. ఉత్తరాఖండ్ (డెహారాడూన్)
28. తెలంగాణ (హైదరాబాద్)

**కేంద్రపాలిత ప్రాంతాలు**

1. అండమాన్ మరియు నికోబార్ దీవులు (పోర్ట్ బ్లెయిర్ / శ్రీవిజయపురం)
2. చండీఘఢ్ (చండీఘఢ్)
3. దాద్ర మరియు నగర హవేలి దమన్ మరియు దియు (దమన్)
4. ఢిల్లీ (జాతీయ రాజధాని ప్రదేశం)
5. జమ్ము మరియు కాశ్మీర్ (శ్రీనగర్ – వేసవికాలం, జమ్ము – చలి కాలం)
6. లడాఖ్ (లేహ్)
7. లక్షదీవులు (కవరత్తి)
8. పుదుచేరి (పుదుచేరి)

**మీకివి తెలిసుండనీ**

**గైర్‌సైన్ :** ఉత్తరాఖండ్ రాష్ట్రం యొక్క చలికాలపు రాజధాని

**ధర్మశాల :** హిమాచల ప్రదేశ్ రాష్ట్రం యొక్క రెండవ రాజధాని

**అటార్నీ జనరల్ :** భారతదేశ అత్యున్నత చట్ట సలహాకారుడు. వీరిని రాష్ట్రపతి నియమిస్తాడు.

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరియైన పదాలతో పూర్తి చేయండి.**

1. భారత దేశం ________ లకూటమి.
2. కేంద్ర శాసన శాఖను ________ అని పిలుస్తారు.
3. రాజ్య సభ స్పీకరుగా ________ ఉంటారు.
4. లోకసభ సభ్యులు కావడానికి ________ సంవత్సరాల వయస్సు కలిగివుండాలి.
5. మూడు సైన్యాధిపతుల సైన్యాధికారి ________ .
6. రాజ్యాంగం ________ మరియు ________ ల అధీకరణంలో రాష్ట్రపతిని ఎన్నుకునే విధానాన్ని ఏర్పరచారు.
7. కేంద్రంలో సేవా సమితి అధ్యక్షులను ________ నియమిస్తారు.

**II. ఈ క్రింది ప్రశ్నలకు తోటి విద్యార్థులతో చర్చించి సమాధాన మివ్వండి.**

8. పార్లమెంటులోని రెండు సభలను తెల్పండి
9. రాజ్యసభ నిర్మాణాన్ని వివరించండి.
10. లోకసభ సభ్యులు కావడానికి కావలసిన అర్హతలు ఏవి?
11. రాష్ట్రపతి ఎన్నికల పద్ధతిని వివరించండి.
12. ప్రధాన మంత్రి అధికారాలను పట్టీ చేయండి.
13. కేంద్ర మండలి నిర్మాణం మరియు దాని బాధ్యతలను వివరించండి.

**III. కార్యాచరణాలు :**

1. భారతదేశ పార్లమెంటులాగా మీ పాఠ శాలలో అణుకు (మాక్) పార్లమెంట్ ఏర్పాటు చేయండి.
2. మీ నియోజకవర్గపు పార్లమెంటు సభ్యున్ని కలిసి, వారి కార్యల గురించి చర్చించండి

**III. కార్య యోజనం**

1. నూతన పార్లమెంటు భవనపు నమూనాను తయారుచేసి పాఠశాలలో ప్రదర్శించండి.

* * * * *

NOT TO BE REPUBLISHED ©KTBS

అధ్యాయం – 7

# రాష్ట్ర ప్రభుత్వం

I3S4M6

**ఈ అధ్యాయంలో క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- రాష్ట్ర శాసన శాఖలో శాసనసభ, విధాన (శాసన) పరిషత్తు నిర్మాణం, అధికారం మరియు విధులు
- రాష్ట్ర కార్య నిర్వహణా శాఖలో గవర్నరు, అధికారాలు మరియు కార్యాలు (విధులు)
- ముఖ్య మంత్రి నియామకం, అధికారాలు మరియు కార్యాలు. (విధులు)



**విధానసౌధ – బెంగళూరు**

© KTBS NOT TO BE REPUBLISHED

భారత దేశం 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రదేశాలను కూడిన దేశం. కేంద్ర ప్రభుత్వం మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం కూడ తమదే అయిన శాసనాంగం, కార్యాంగాలను కలిగిఉంది.

- **రాష్ట్ర ప్రభుత్వం**
  - **శాసనాంగం**
    - కర్నాటక శాసనసభ (దిగువ సభ)
    - విధాన పరిషత్తు (ఎగువసభ)
  - **కార్యాంగం**
    - గవర్నర్
    - ముఖ్యమంత్రి
    - రాష్ట్ర మంత్రిమండళి
    - అడ్వొకేట్ జనరల్
  - **న్యాయాంగం**
    - సబార్డినేట్ కోర్టులు (అధీన న్యాయాలయాలు)

## రాష్ట్ర శాసనాంగం (శాసన శాఖ)

గవర్నర్ రాష్ట్ర శాసకాంగంలో సమగ్రమైన భాగంగా ఉంటారు. కొన్ని రాష్ట్రాలలో ద్విసభల శాసన వ్యవస్థ ఉండగా మరికొన్ని రాష్ట్రాలలో ఏకసభ శాసన వ్యవస్థ ఉంది. ద్విసభ శాసన వ్యవస్థగల రాష్ట్రాలలో దిగువ సభమైన శాసనసభ మరియు ఎగువ సభమైన విధానపరిషత్ రెండూ ఉనికిలో ఉన్నాయి. ఏకసభ శాసన వ్యవస్థగల రాష్ట్రాలలో దిగువ సభమైన శాసన సభ మాత్రమే ఉనికిలో ఉంటుంది ఎగువ సభమైన విధాన (శాసన) పరిషత్ ఉనికిలో ఉడదు. శాసన సభ రాష్ట్ర ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తే, విధాన పరిషత్ వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

> ***మీకిది తెలిసుండనీ :*** *ఆంధ్రప్రదేశ, బిహార్, కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రల శాసనాంగాలు ద్విసభల (రెండు) శాసన వ్యవస్థలు కలిగియుండగా, మిగిలిన రాష్ట్రాలు ఏకసభ శాసన వ్యవస్థను కలిగియున్నాయి.*

### శాసన సభ (విధాన సభ) :

> మీ కార్యాచరణం నియోజకవర్గం శాసన సభ సభ్యున్ని సందర్శించి వారి విధులను గురించి చర్చ జరపండి.

శాసనసభరాష్ట్రశాసకాంగపుదిగువసభ,శాసనసభసభ్యుల సంఖ్య ఆ రాష్ట్ర జనాభా మీద ఆధారపడి ఉంటుంది. ఏదైనా రాష్ట్ర శాసనసభ సభ్యుల సంఖ్య 500 కంటే ఎక్కువగా ఉండవచ్చు, 60 కంటే తక్కువ కూడా ఉండవచ్చు. చిన్న రాష్ట్రాల శాసన సభలు తక్కువ సభ్యులను పొందిముండవచ్చు. ఉదాహరణ : సిక్కిం శాసన సభ 32 మంది సభ్యులను కలిగియుంది. కర్నాటక శాసన సభ ప్రస్తుతం 224 మంది ఎన్నుకోబడిన సభ్యులను కలిగియుంది. 15వ శాసనసభ చివరివరకు కర్నాటక శాసనసభ మొత్తం 225 సభ్యులను చివరివరకు కర్నాటక శాసన సభ మొత్తం 225 సభ్యులను కలిగియుండేది. ప్రస్తుతం 16వ శాసనసభ 224 ఎన్నుకోబడిన సభ్యులను మాత్రమే కలిగియుంది. 224 మంది సభ్యులు ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడుతారు. 2020 వరకు గవర్నర్ ఆంగ్లో-ఇండియన్ సముదాయం నుండి ఒక సభ్యున్ని రాష్ట్ర శాసనసభకు నామినేట్ చేయడానికి అవకాశం ఉండేది. అయితే, 2020లో అమల్లోకి వచ్చిన రాజ్యాంగంలోని 104వ సవరణ చట్టం ప్రకారం ఆంగ్లో-ఇండియన్ సముదాయం నుండి ఒక సభ్యున్ని రాష్ట్ర శాసన సభకు నామినేట్ చేసే పద్ధతిని కొనసాగించలేదు. అందువలన ఇకముందు కర్నాటక శాసన సభ 224 మంది ఎన్నుకోబడిన సభ్యులను మాత్రమే కలిగియుంటుంది. కర్నాటక శాసన సభలో షెడ్యూల్డ్ కులాలకు 36 స్థానాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు 15 స్థానాలు కేటాయించ (రిజర్వు) బడింది.రాజ్యాంగంలోని 106వ సవరణ చట్టం (నారీశక్తి వందన చట్టం) అమలైన వచ్చిన తరువాత ఆయా రాష్ట్రాలు మరియు కొన్ని కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభల మొత్తం స్థానాలలో 33 శాతం స్థానాలను మహిళలకు కేటాయించాల్సి ఉంది.

©KTBS NOT TO BE REPUBLISHED

**శాసన సభ సభ్యులు కావడానికి అర్హతలు :** (1) భారత దేశ ప్రజలై ఉండాలి. (2) 25 సంవత్సరాల వయస్సు కలిగి వుండాలి (3) ఏ ప్రభుత్వ ఉద్యోగంలో వుండరాదు. (4) ఏ న్యాయాలయంలో శిక్షకు గురి అయిఉండకూడదు. (5) మతి స్థిమితం లేనివారిగా ఉండకూడదు. (6) దివాలాకోరు అయి వుండ కూడదు. (7) పార్లమెంటు కాలకాలానికి నిర్ణయించు ఇతర అర్హతలు కలిగి ఉండాలి.

**అధికారావధి :** విధానసభ అధికారావధి 5 సంవత్సరాలు వ్యవధికి ముందుగా మంత్రి మండలి సలహాపై రద్దు చేయవచ్చు. ఈ సందర్భంలో రాష్ట్ర గవర్నరు పరిపాలనకు లోబడి వుంటుంది. సభ్యులు తమ స్థానంలో కొనసాగడం ఇష్టం లేకపోతే స్పీకరుకు రాజీనామా ఇవ్వాలి.

ఎన్నికలలో ఎన్నికయిన సభ్యులలో ఒకరిని స్పీకరుగాను, మరొకరిని డిప్యూటి స్పీకరుగాను ఎన్నిక చేయవచ్చును. సమావేశాలు వీరి అధ్యక్షతలో జరుగుతాయి. సభ్యులలో శాంతి, క్రమశిక్షణనుకాపాడడం.గౌరవాన్నికల్పించడం,సమావేశాన్ని ఏర్పాటు చేయడం, వాయిదా వేయడం, సభ్యుల హక్కు బాధ్యతలను రక్షించడం, సభలో సమానంగా ఓట్లు వచ్చినప్పుడు మెజారిటి ఓటు వేయడం వంటి కార్యాలను నిర్వహిస్తారు.

> **కార్యకలాపం**
> శాసన సభ సమావేశ సమయంలో సందర్శించి కార్యకలాపాలను వీక్షించండి. అక్కడ జరిగే చర్చలను గురించి లఘు టిప్పణి తయారు చేయండి.

**రాష్ట్ర శాసకాంగ అధికారాలు మరియు కార్యాలు**

**అధికారాలు మరియు కార్యాలు :** ప్రస్తుతం తెలిపిన విధంగా రాష్ట్రజాబితా, ఉమ్మడి జాబితా లో వచ్చే విషయాల పై శాసనాన్ని చేయు అధికారం విధాన సభకు కలదు శాసనం అమలుకు అవసరమైతే రెండు సభల ఒప్పందాన్ని తీసుకొని గవర్నర్ సంతకాన్ని తీసుకోవాలి. గవర్నరు కొన్ని చట్టాలను రాష్ట్రపతి సమ్మతికి పంపించవచ్చు.



సువర్ణ విధానసౌధ – బెళగావి

**ఆర్థికాధికారాలు మరియు కార్యాలు :** ఆర్థిక విషయాలలో విధాన సభకు ఎక్కువ అధికారాలు కలవు. ఆర్థిక బిల్లులను మొదట విధాన సభలోనే ప్రవేశ పెట్టాలి విధానసభ అంగీకరించిన బిల్లును విధాన పరిషత్తుకు పంపిస్తారు. విధాన పరిషత్తు ఈ బిల్లును తిరస్కరించడానికి అధికారం లేకపోయిననూ 14 రోజుల వరకు నిలిపి పేయవచ్చును.

**కార్య నిర్వహణాధికారాలు మరియు కార్యాలు :** రాష్ట్ర కార్యాంగం విధాన సభను వహిస్తుంది. విధాన సభ విశ్వాసం ఉన్నంత వరకు మంత్రిమండలి అధికారంలో వుంటుంది. విశ్వాసాన్ని కోల్పోతే రాజీనామ ఇవ్వవలసి వస్తుంది. మంత్రి మండలిలోని ప్రతి ఒక్క మంత్రి వ్యక్తిగతం గానూ మరియు మంత్రి మండలి సామూహికంగాను విధాన సభకు బాధ్యత వహిస్తుంది.

NOT TO BE REPUBLISHED © KTBS

**ఎన్నికల అధికారాలు మరియు కార్యాలు :** రాష్ట్రపతి, రాజ్యసభ సభ్యులు, విధానపరిషత్ సభ్యులు స్పీకరు (సభాపతి), మరియు డిప్యూటీ స్పీకర్ (ఉపసభాపతి)ని ఎన్నికల ద్వారా ఎంపిక చేయు అధికారం శాసనసభకు ఉంది.విధాన సభకు కలదు.

**రాజ్యాంగాన్ని సవరణ చేయు అధికారం :** కొన్ని రాజ్యాంగ సవరణ చట్టాలను సగంభాగం రాష్ట్రాల శాసన సబం ఆమోదం అవసరం. ఉదాహరణకు సరుకులు మరియు సేవాపన్నుల (GST) కు సంబంధించిన 122వ సవరణ చట్టం 2016.

**ఇతర అధికారాలు మరియు కార్యాలు :** రాష్ట్ర లోక సేవా కమిషన్ నివేదిక, రాష్ట్ర వెనుకబడిన వర్గాల కమిషన్ నివేదిక, రాష్ట్ర మహిళా కమిషన నివేదిక మరియు రాష్ట్రంలోని ఇతర కమిషన్‌ల నివేదికలను శాసన సభలో చర్చించబడుతుంది.

**విధాన పరిషత్తు :**

రాష్ట్రం శాసనాంగ ఎగువ సభను విధాన పరిషత్తు అని పిలుస్తారు. దీనిలోని సభ్యులసంఖ్య ఆ రాష్ట్ర విధానసభ సభ్యుల సంఖ్యలో మూడవ వంతు ఉంటుంది. అయితే 40 కన్నా తక్కువ ఉండరాదు. ఉదాహరణ : తెలంగాణ రాష్ట్ర విధానపరిషత్ సభ్యుల సంఖ్య 40. కర్నాటక విధాన పరిషత్ సభ్యుల సంఖ్య 75. ఈ సభ్యుల 5 రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తారు విధాన సభ సభ్యుల చే స్థానిక సంస్థల నుంచి పదవీధర క్షేత్రంనుంచిఉపాధ్యాయ క్షేత్రం నుంచి కొందరు ఎన్నుకో బడితే, కళలు, సాహిత్యం, విద్య, సమాజ సేవ, విజ్ఞానం మొదలగు క్షేత్రాల సేవలను పరిగణించి గవర్నర్ నామినేట్ చేస్తారు. విధాన పరిషత్తు శాశ్వత సభ అయినందున ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అవధి పూర్తిచేసుకొన్న 1/3 వంతు సభ్యులు పదవీ విరమణ చేస్తారు. విధానపరిషత్ సభ్యులు తమలోనే ఒకరిని సభాపతి (స్పీకర్)గా మరొకరిని ఉపసభాపతిగా ఎన్నుకుంటారు. విధాన పరిషత్ కార్యకలాపాలు సభాపతి అధ్యక్షతన జరుగుతాయి. సభలో శాంతి, క్రమశిక్షణ కాపాడెడి, పరువును పెంచెడి, కార్యకలాపాలను వాయిదా వేయు, సభ్యు హక్కులు బాధ్యతలను రక్షించు, సభలో సమరూపతలు వచ్చినప్పుడు నిర్ణయాత్మక ఓటు వేయు కార్యాలను సభాపతి నిర్వహిస్తారు.

**సభ్యుల అర్హతలు :** (1) భారత దేశ ప్రజలై ఉండాలి. (2) 30 సంవత్సరాల వయస్సు కలిగి వుండాలి (3) ఏ ప్రభుత్వ ఉద్యోగంలో వుండరాదు. (4) ఏ న్యాయాలయంలో శిక్షకు గురి అయిఉండకూడదు. (5) మతి స్థిమితం లేనివారిగా ఉండకూడదు. (6) దివాలాకోరు అయి వుండ కూడదు. (7) పార్లమెంటు కాలకాలానికి నిర్ణయించు ఇతర అర్హతలు కలిగి ఉండాలి.

**విధాన పరిషత్ అధికారాలు మరియు కార్యాలు :**

**శాసనాధికారాలు మరియు కార్యాలు :** శాసనాన్ని చేయడంలో విధాన పరిషత్‌కు కూడ అధికారం వుంది. సాధారణ శాసనాన్ని రెండు సభలలోనూ ప్రవేశ పెట్టవచ్చు. ఒక సభ ఒప్పుకొన్న శాసనాన్ని

NOT TO BE REPUBLISHED @KTRS

మరొక సభకు పంపించవచ్చు. విధాన పరిషత్ శాసనాన్ని మూడు నెలల వరకు నిలిపి వేయవచ్చు. రెండవసారి మరలా పంపించి నప్పడు ఒక నెల లోపల తప్పక పంపాలి. లేకపోతే దానిని రెండు సభల ఆమోదంగా భావించి గవర్నరు ఒప్పందానికి పంపించ బడుతుంది.

**ఆర్థికాధికారాలు మరియు కార్యాలు :** ఆర్థిక విషయాలను గురించి విధాన సభ ఎక్కువ అధికారాలను పొందివుంది. విధాన పరిషత్తు కేవలం 14 రోజుల వరకు నిలిపి వేయు అధికారం కలదు. 14 రోజుల కన్న ఎక్కువ కాల నెలిపి వేస్తే రెండు సభలు ఒప్పుకున్నారని భావించి గవర్నరు సంతకానికి పంపించ బడుతుంది.

**పరిపాలనాధికారాలు మరియు కార్యాలు :** ఇది ప్రభుత్వం మీద తక్కువ నియంత్రణ కలిగివుంది. సభ్యులు మంత్రులను ప్రశ్నలను అడగడం ద్వారా విషయాలను తెలుసుకోవచ్చును. సమాధానాలు సంతృప్తి కరంగా లేసిచో మంత్రి రాజినామాకు బలవంతం చేయవచ్చును. కాని అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి వీలులేదు.

| కార్యాచరణం |
|---|
| మీ వార్డు సభ్యునినుండి మీ నియోజక వర్గంలోని లోక సభ సభ్యుని మరియు వివిధ ప్రజా ప్రతినిధుల పేర్లు పట్టిక చేయండి. |

**రాష్ట్ర కార్య నిర్వహక శాఖ :**

రాష్ట్ర కార్యాంగం గవర్నరు, ముఖ్యమంత్రి, మంత్రి మండలితో కూడి ఉంటుంది. గవర్నరు రాజ్యాంగ పరంగా కార్య నిర్వహణాధిపతిగాను, ముఖ్య మంత్రితో కూడిన మంత్రి మండలి వాస్తవ కార్య నిర్వహణాధిపతిగా వ్యవహరిస్తారు. గవర్నరు లేని సమయంలో స్వయంగా లేదా తన అధీనంలోని అధికారుల ద్వారా అధికారాన్ని నిర్వహిస్తారు.

**గవర్నరు :**

కేంద్రంలోని ప్రధాన మంత్రి, మంత్రి మండలి సిఫారస్సులపైన గవర్నరును రాష్ట్రపతి నియమిస్తారు ప్రతి రాష్ట్రానికి ఒక గవర్నరు ఉండాలన్న నియమం కలదు. అయితే రెండు లేదా అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలకు ఒక్కరినే గవర్నరుగా నియమించ వచ్చు.

**అర్హత, అధికారావధి, జీత భత్యాలు:** (1) భారత దేశ ప్రజలై వుండాలి (2) 35 సంవత్సరాల వయస్సు కంటే ఎక్కువ వయస్సు కలిగి వుండాలి. (3) ఏ ప్రభుత్వ ఉద్యోగంలో వుండ కూడదు. (4) పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనాంగం సభ్యులుగా వుండకూడదు. సభ్యత్యం కలిగి వుంటే గవర్నరుగా నియమింప బడిన తరువాత సభ్యత్వానికి రాజీనామా చేయాలి. గవర్నరు పరిపాలనాధికారం 5 సంవత్సరాలు. అయితే నూతన గవర్నరు నియమించేంతవరకు అధికారంలో కొన సాగుతారు. కేంద్ర మంత్రి మండలి సలహాపై రాష్ట్రపతి గవర్నరును అవధికి మునుపే వెనుకకు పిలిపించు కొనవచ్చును. వారికి పార్లమెంట్ నిర్ణయించు జీతం, భత్యం నివసించేందుకు అధికార గృహం లోకభవన్ (రాజభవన్)న్ని ఇస్తారు వీరి అధికారాలను ప్రశ్నించడానికి వీలులేదు. మరియు క్రమినల్ సంబంధమైన వివాదాలను గురించి విచారించకూడదు.

© KTBS NOT TO BE REPUBLISHED

**అధికారాలు మరియు కార్యాలు :**

గవర్నరు రాష్ట్ర కార్య నిర్వహణ శాఖకు రాజ్యాంగ బద్ధమైన అధిపతి అయితే వాస్తవంగా ముఖ్య మంత్రితో కూడిన మంత్రి మండలి కార్య నిర్వహణాధికారాలను కలిగివుంటారు. అయినా గవర్నరు అధికారాలు ఈ క్రింది విధంగా కలవు.

**కార్య నిర్వహణత అధికారాలు మరియు కార్యాలు :** వీరు ప్రధాన కార్య నిర్వహణాధికారి. రాష్ట్రం లో ముఖ్య మంత్రి అతని సలహా పై ఇతర మంత్రులను నియమిస్తారు. రాష్ట్ర పబ్లిక్ కమిషనరును నియమిస్తారు. అన్ని విశ్వవిద్యాలయాల కులపతిగా వుంటారు. విశ్వవిద్యాలయ కులపతులను మిగతా అధికారాలను నియమించు అధికారం కలదు.

**శాసన నిర్వాణాధికారాలు:** సమావేశాలను ఏర్పాటు చేయడం, వాయిదా వేయడం, ముఖ్య మంత్రి సిఫారస్సులపైన విధానసభను రద్దు చేయు అధికారం కలదు. విధాన సభకు ఒకరిని విధాన పరిషత్తుకు ఆరోవంతు సభ్యులను నియమించు అధికారాన్ని పొందారు. శాసనాంగం అంగీకరించి శాసనానికి సంతకం చేయుట నిలిపి వేయు అధికారం కలదు. అవసరమైతే రాష్ట్రపతి సంతకానికి పంపడం చేయవచ్చు.

> **చర్చించండి**
>
> "రాష్ట్ర ఆదేశాలను గవర్నర్ ఆజ్ఞాను సారం" అని "దేశ దేశాలను రాష్ట్రపతి ఆజ్ఞాను సారం" అని విడుదల చేస్తారు. ఎందుకు? మీ ఉపాధ్యాయులతో చర్చించండి.

**ఆర్థికాధికారాలు మరియు కార్యాలు :** గవర్నరు సంతకం లేకుండా ఆర్థిక బిలులను విధాన సభలో ప్రవేశ పెట్టడానికి వీలుతీదు. రాష్ట్ర ఆర్థిక కమీషనరును ప్రణాలిక సంఘాన్ని నియమించు అధికారాన్ని పొందివున్నారు. రాష్ట్ర అత్యవసర నిధి వీరి అధానంలోవుంది. కరువు భూకంపం వంటి ఆకస్మిక సంఘటనలను భరించడానికి ఈ నిధి నుంచి డబ్బును విడుదల చేయు అవకాశం కలదు.

**న్యాయాధికారాలు మరియు కార్యాలు :** అపరాధం చేసి శిక్ష విధింపబడిన వారికి క్షమాభిక్షను పెట్టడం, శిక్షను తగ్గించడం, వాయిదా వేయడం లేదా వేసిన శిక్షను మార్చడం వంటి అధికారాలు కలవు రాష్ట్ర అడ్వకేట్ జనరల్, జిల్లా న్యాయాలయాలను, నియమించు అధికారం కలదు.

**విచక్షణాధికారాలు :** రాష్ట్ర ముఖ్య మంత్రిని నియమించునప్పుడు విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. శాసన సభ అంగీకరించిన శాసనాన్ని గవర్నరు సంతకానికి పంపినప్పుడు రాష్ట్రంలో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడినప్పుడు లేదా వైఫల్యం ఏర్పడితే రాష్ట్రపతికి నివేదికను పంపించి రాష్ట్రపతి పాలనను విధించమని కోరవచ్చు. ముఖ్యమంత్రి, మంత్రి మండలిని రద్దు పరవచ్చు. విధానసభను రద్దు చేయవచ్చును.

**రాష్ట్రమంత్రి మండలి :**

మన రాజ్యాంగం రాష్ట్రంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రిమండలిని ఏర్పాటు చేసే అవకాశాన్ని కల్పించారు. మంత్రి మండలి గవర్నరు కార్య నిర్వహణలో సహాయం చేస్తూ విధాన

NOT TO BE REPUBLISHED @KTBS

సభకు బాధ్యత వహిస్తారు. ఈ మంత్రి మండలి అనేక కార్యాలను నిర్వహిస్తుంది. అవి ఏమిటంటే (1) ప్రభుత్వ విధానాలను నిర్ణయిస్తుంది. (2) రాష్ట్ర ఆదాయ వ్యయాలను తయారు చేసి శాసన సభలో ప్రవేశ పెట్టునట్లు చేస్తుంది. (3) రాష్ట్రపబ్లిక్ సర్వీసు కమీషనరు, సభ్యులు లోకాయుక్త అధ్యక్షులు మొదలగు అధికారులను నియమించునప్పుడు గవర్నరుకు శిపారస్సు చేస్తుంది. (4) ప్రతి ఒక్క మంత్రిని తమశాఖకు సంబంధించిన పనులను పరిశీలన చేసి సమర్థవంతంగా నిర్వహించునట్లు చూడటం. వాటి మధ్య సమన్వయాన్ని కల్పిచడం ఇదే విధంగా మంత్రిమండలి రాష్ట్ర వాస్తవిక కార్యాంగంగా కార్యాలను న్విహిస్తుంది. (5) వివిధ శాఖల కార్యాలను పర్యవీక్షించి, వాటి మధ్య సమన్వయం లేవడం.

> **కార్యాచరణం**
>
> ఇప్పుడి వరకు గల మనరాష్ట్ర గవర్నర్ల పేర్లు మరియు వారికాలావధిని తెలుపు పట్టిక తయారు చేయండి.

**ముఖ్యమంత్రి:** ముఖ్యమంత్రి కూడా రాష్ట్ర ప్రభుత్వాధినేత. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి లేదా పతనం వారి వ్యక్తిగత ప్రవర్తనపై ఆధారపడి వుంటుంది. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అధికారాలు వీరికి ఉంటుంది. వీరు రాష్ట్రమంత్రి మండలి నిర్దేశకుడిగానూ మెజారటీ పొందిన పార్టీ నాయకుడుగానూ ఉంటారు. రాష్ట్ర శాసనాంగంలోని ఏదైనా ఒక సభలో సభ్యత్వాన్ని పొందివుండాలి. సభలో సభ్యత్వం లేని వ్యక్తి కూడ ముఖ్యమంత్రి పదవిని అధిష్టించడానికి అవకాశం వుంటుంది. అయితే వ్యక్తి బాధ్యతలను స్వీకరించిన నాటినుంచి ఆరునెలల లోపుగా ఒక సభలోనైనా సభ్యుడిగా ఎన్నిక కావాలి.

**ముఖ్యమంత్రి అధికారాలు మరియు కార్యాలు :**

1. మంత్రుల పట్టిక తయారు చేసి గవర్నరుకు సిఫారస్సు చేస్తారు.
2. మంత్రులకు శాఖలను కేటాయించడం పునర్వవస్థీకరణకు సలహా నివ్వడం.
3. ప్రభుత్వానికి నిష్టావంతుడిగా లేనివారిని, మంత్రి మండలికి విరుద్ధంగా ప్రవర్తించువారిని, క్రిమినల్ నేరం చేసినవారిని మంత్రి మండలి నుంచి తొలగించ వలసినదిగా గవర్నరుకు శిఫారస్సు చేస్తారు.
4. ప్రభుత్వాధి నేత అయి వారి నియమాలు రచించడంలో ప్రముఖ పాత్ర వహిస్తారు.
5. మంత్రి మండలి సమావేశాలకు అధ్యక్షత వహించి సభను ఏర్పరచడం, లేదా వాయిదా వేయడం వంటి అధికారాన్ని కలిగివుంటారు.
6. వివిధ శాఖల కార్యదక్షతను పరిశీలించి వాటి మధ్య నమన్వయాన్ని సాధిస్తారు.
7. కాలమితికి ముందుగానే విధాన సభను రద్దు చేయవలసినదిగా గవర్నరును కోరవచ్చు.
8. గవర్నరు – మంత్రి మండలి మధ్య ప్రధానమైన వారధిగా ఉంటారు.
9. గవర్నరకు సలహా దారుడిగానూ ఉండి వివిధ అధిపతుల నియమకానికి తమ సలహాలను ఇస్తారు.

NOT TO BE REPUBLISHED @KTBS

## కర్నాటక ముఖ్యమంత్రుల పట్టిక మరియు అధికారావధి

| క్ర.సం. | పేట | పరిపాలనా కాలావధి |
|---|---|---|
| 1. | శ్రీ కె.సి. రెడ్డి | 25 అక్టోబర్ 1947 – 30 మార్చి 1952 |
| 2. | శ్రీ కెంగల్ హనుమంతయ్య | 30 మార్చి 1952 – 19 ఆగస్ట్ 1956 |
| 3 | శ్రీ కడిదాళ్ మంజప్ప | 19 ఆగస్ట్ 1956 – 31 అక్టోబర్ 1956 |
| 4 | శ్రీ ఎస్. నిజలింగప్ప | 1 నవంబర్1956 – 16 మే 1958 |
| 5 | శ్రీ బి.డి. జత్తి | 16 మే 1958 – 9 మార్చి 1962 |
| 6 | శ్రీ ఎస్.ఆర్. కంఠి | 14 మార్చి 1962 – 20 జూన్ 1962 |
| 7 | శ్రీ ఎస్. నిజలింగప్ప | 21 జూన్ 1962 – 28 మే 1968 |
| 8 | శ్రీ వీరేంద్ర పాటిల్ | 29 మే 1968 – 18 మార్చి 1971 |
| | (రాష్ట్రపతి పాలన) | 19 మార్చి 1971 – 20 మార్చి 1972 |
| 9 | శ్రీ డి. దేవరాజ అరసు | 20 మార్చి 1972 – 31 డిశంబర్ 1977 |
| | (రాష్ట్రపతి పాలన) | 31 డిశంబర్ 1977 – 28 ఫిబ్రవరి 1978 |
| 10 | శ్రీ డి. దేవరాజ అరసు | 28 ఫిబ్రవరి 1978 – 7 జనవరి 1980 |
| 11 | శ్రీ ఆర్. గుండూ రావ్ | 12 జనవరి 1980 – 6 జనవరి 1983 |
| 12 | శ్రీ రామకృష్ణ హెగ్డే | 10 జనవరి 1983 – 29 డిసెంబర్ 1984 |
| | | 8 మార్చి 1985 – 13 ఫిబ్రవరి 1986 |
| | | 16 ఫెబ్రవరి 1986 – 10 ఆగస్ట్ 1988 |
| 13 | శ్రీ ఎస్.ఆర్. బొమ్మాయి | 13 ఆగస్ట్ 1988 – 21 ఏప్రిల్ 1989 |
| | (రాష్ట్రపతి పాలన) | 21 ఏప్రిల్ 1989 – 30 నవంబర్ 1989 |
| 14 | శ్రీ వీరేంద్ర పాటీల్ | 30 నవంబర్ 1989 – 10 అక్టోబర్ 1990 |
| | (రాష్ట్రపతి పాలన) | 10 అక్టోబర్ 1990 – 17 అక్టోబర్ 1990 |
| 15 | శ్రీ ఎస్. బంగారప్ప | 17 అక్టోబర్ 1990 – 19 నవంబర్ 1992 |
| 16 | శ్రీ ఎం. వీరప్పమొయిలి | 19 నవంబర్ 1992 – 11 డిశంబర్ 1994 |

@KTBS
NOT TO BE REPUBLISHED

| | | |
|---|---|---|
| 17 | శ్రీ హెచ్.డి. దేవేగౌడ | 11 డిశంబర్ 1994 – 31 మే 1996 |
| 18 | శ్రీ జె.హెచ్. పటేల్ | 31 మే 1996 – 7 అక్టోబర్ 1999 |
| 19 | శ్రీ ఎస్. ఎం. కృష్ణ | 11 అక్టోబర్ 1999 – 28 మే 2004 |
| 20 | శ్రీ ఎన్. ధర్మసింగ్ | 28 మే 2004 – 2 ఫెబ్రవరి 2006 |
| 21 | శ్రీ హెచ్.డి. కుమార స్వామి | 3 ఫిబ్రవరి 2006 – 8 అక్టోబర్ 2007 |
| | (రాష్ట్రపతి పాలన) | 8 అక్టోబర్ 2007 – 12 నవంబర్ 2007 |
| 22 | శ్రీ బి.ఎస్. యడియూరప్ప | 12 నవంబర్ 2007 – 19 నవంబర్ 2007 |
| | (రాష్ట్రపతి పాలన) | 20 నవంబర్ 2007 – 29 మే 2008 |
| 23 | శ్రీ బి.ఎస్. యడియూరప్ప | 30 మే 2008 – 4 ఆగస్ట్ 2011 |
| 24 | శ్రీ డి.వి. సదానంద గౌడ | 5 ఆగస్ట్ 2011 – 11 జులై 2012 |
| 25 | శ్రీ జగదీష్ శెట్టర్ | 12 జులై 2012 – 12 మే 2013 |
| 26 | శ్రీ సిద్ధరామయ్య | 13 మే 2013 – 15 మే 2018 |
| 27 | శ్రీ బి.ఎస్. యడియూరప్ప | 17 మే 2018 – 23 మే 2018 |
| 28 | శ్రీ హెచ్.డి. కుమారస్వామి | 23 మే 2018 – 23 జులై 2019 |
| 29 | శ్రీ బి.ఎస్. యడియూరప్ప | 26 జులై 2019 – 26 జులై 2021 |
| 30 | శ్రీ బసవ రాజ బొమ్మాయి | 27 జులై 2021 – 20 మే 2023 |
| 31 | శ్రీ సిద్ధరామయ్య | 20 మే 2023 నుండి |

@KTBS NOT TO BE REPUBLISHED

- అడ్వొకేట్ జనరల్ – రాష్ట్ర అత్యున్నత చట్ట సలహాదారుడు
- కర్నాటక రాష్ట్ర ప్రణాళిక సంఘాన్ని (వండళి) ఇప్పుడు కర్నాటక రాష్ట్ర పరివర్తనా సంస్థ (SITK - State Institute for Transformation of Karnataka) గా పునర్నామకరణం చేయబడింది.

కర్నాటక ముఖ్యమంత్రుల పట్టిక మరియు అధికారావధి వివరాలు కర్నాటక కైపిడి నుండి పొందడమైనది. మరియు www.kla.kar.nic.in అంతర్జాలం నుండి పొందడమైనది.

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి :**

1) భారత దేశం __________ రాష్ట్రాలను మరియు __________ కేంద్రపాలిత ప్రాంతాలను కలిగివుంది.

2) కర్నాటక రాష్ట్ర విధాన పరిషత్ __________ సభ్యులను కలిగిఉంది.

3) రాష్ట్ర మంత్రిమండలం __________ మరియు __________ లను కూడివున్న ప్రముఖ నైజ కార్య నిర్వహక శాఖగా ఉంటుంది.

4) గవర్నరును __________ నియమిస్తారు.

**II. ఈ క్రింది ప్రశ్నలకు గుంపుల్లో చర్చించి సమాధానమివ్వండి.**

5) రాష్ట్ర విధానసభ నిర్మాణం తెల్పండి ?

6) రాష్ట్ర విధాన పరిషత్ సభ్యులు ఏ రంగాల ప్రతినిధులను కలిగివుంటుంది?

7) గవర్నర్ అర్హత, అధికార అవధిని తెల్పండి?

8) ముఖ్యమంత్రి అధికారాలు మరియు కార్యాల గురించి టిప్పణి రాయండి.

**III. కార్యాచరణాలు :**

1) కర్నాటక శాసనసభ మరియు విధాన పరిషత్‌కు వెళ్ళి అక్కడ జరుగు కార్యకలాపాలను వీక్షించి, నివేదిక ఆయారు చేయండి.

2) రాష్ట్ర శాసన సభ మాదిరి మీ పాఠశాలలో, పాఠశాల శాసనసభను ఏర్పాటు చేయండి.

**IV. కార్య యోజనాలు :**

1) మీ నియోజక వర్గ శాసన సభ్యులతో సభా కార్య కలాపాలను గురించి చర్చించండి.

2) ఇప్పటి వరకు ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రుల భావ చిత్రాలను సేకరించి. ఆల్బం తయారు చేయండి.

* * * * *

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 8

# న్యాయ వ్యవస్థ

L1D1I9

**ఈ అధ్యాయంలో ఈ క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- ఏకీకృత న్యాయ వ్యవస్థలో సర్వోన్నత న్యాయాలయం మరియు ఉన్నత న్యాయాలయాల బాధ్యతలు మరియు కార్యాలు.
- వివిధ దశలలో అధీన న్యాయాలయాల కార్యాలు.
- జనతా న్యాయాలయాల స్వరూపం బాధ్యతలు.

మన న్యాయ వ్యవస్థ ఏకీకృత న్యాయవవస్థగాఉండి అతిగొప్ప స్థానాన్ని కలిగివుంది. అంటే అమెరికాలో కేంద్రం మరియు రాష్ట్రాలకు ప్రత్యేక న్యాయాలయాలు ఉమటే, మన భారతదేశ మొత్తానికి ఒకటే న్యాయవ్యవస్థ అమలులో ఉన్నది. మన న్యాయాంగం శాసనాంగం మరియు కార్యాంగం నుంచి స్వతంత్రంగా వుంది. సుప్రీంకోర్టు మరియు దాని అధీనంలోని న్యాయాలయాలు సుప్రీంకోర్టు అధీనంలో కార్యాన్ని నిర్వహిస్తాయి. రాజ్యాంగం, శాసన, సంప్రదాయ, న్యాయ ఆధారిత తీర్పులు, రాజ్యాంగ నిబంధనలు, న్యాయ నిర్ణయానికి ఆధారాలు. మన దేశంలో సుప్రీంకోర్టు సర్వోన్నత న్యాయాలయం సుప్రీంకోర్టు తీర్పు అంతిమ తీర్పు.

NOT TO BE REPUBLISHED ©KTBS

**సుప్రీంకోర్టు (సర్వోన్నత న్యాయాలయం) :**

రాజ్యాంగంలోని పార్లమెంట్, చట్టం ప్రకారం సుప్రీంకోర్టు జనవరి 28, 1950లో అమలులోనికి వచ్చింది. ఇది ఢిల్లీలో కలదు. ఈ న్యాయాలయ యొక్క ప్రధాన న్యాయమూర్తితో సహా ఇతర న్యాయమూర్తిని రాష్ట్రపతి నియమిస్తారు. దీనిలో ప్రధాన న్యాయ మూర్తితో సహా 34 మంది న్యాయామూర్తులు ఉంటారు.

**సర్వోన్నత న్యాయాలయం ప్రధాన న్యాయమూర్తికి ఉండవలసిన అర్హతలు :**

1. భారతదేశ పౌరుడైవుండాలి.
2. వీరికి 5 సంవత్సరాల కాలం ఉన్నత న్యాయాలయాలో జడ్జిగా అనుభవం వుండాలి లేదా ఏదైనా హైకోర్టులో 10 సంవత్సరాల కాలం న్యాయమూర్తిగా పని చేసిన అనుభవం ఉండాలి.
3. రాష్ట్రపతి యొక్క అభిప్రాయంతో ప్రజ్ఞావంతుడైన న్యాయ వేత్తగా ఉండాలి.



సుప్రీం కోర్టు – న్యూఢిల్లీ

**నియామకం, అధికారావధి మరియు పదవీచ్యుతి :** సర్వోన్నతి న్యాయాలయ ప్రధాన న్యాయ మూర్తిని మరియు ఇత న్యాయ మూర్తులను రాష్ట్రపతి నియమిస్తాడు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి సర్వోన్నత న్యాయాలయం యొక్క న్యాయమూర్తులలో అత్యంత సీనియర్ న్యాయమూర్తిని తరువాత ప్రధాన న్యాయమూర్తి పదవికి శిఫారసు చేస్తారు. ఈ శిఫారసు మేరకు రాష్ట్రపతి సర్వోన్నత న్యాయాలయ ప్రధాన న్యాయమూర్తిని నియమిస్తారు. సర్వోన్నత న్యాయాలయంలోని ఇతర న్యాయమూర్తులను సర్వోన్నత న్యాయాలయ ప్రధాన న్యాయవ ూర్తి మరియు వలుగురు సీనియర్ న్యాయ మూర్తులతో కూడిన కొలీజియం శిఫారసు మేరఖు రాష్ట్రపతి నియమిస్తారు. వీరి నివృత్తి వయస్సు 65 సంవత్సరాలు. అయితే అంతకం టే ముందుగానే వారు రాష్ట్రపతికి రాజీనామా ఇవ్వవచ్చు. నిరూపించబడిన దుష్ప్రవర్తన లేదా అసవ ఀర్థత ఆధారంగా రాష్ట్రపతి పార్లమెంటులోని రెండు సభల నిర్దిష్ట మెజారిటీ సిఫారస్సు మేరకు వారిని పదవీచ్యుతి చేయవచ్చు. నివృత్తి చెందిన లేదా పదవీచ్యుతి చెందిన తరువాత దేశంలోని ఏ న్యాయాలయంలో కూడా వీరు వకీలు (లాయర్) వృత్తిని కొనసాగించరాదు. వీరి వేతనం, భత్యాలను భారతదేశ సంచితనిధినుండి భరించ బడుతుంది.

**అధికారాలు మరియు కార్యాలు :**

**1) సహజ అధికారాలు :** కేంద్రం – రాష్ట్రాల మధ్య రాష్ట్ర–రాష్ట్రాల మధ్య ఏర్పడే వివాదాలను పరిష్కరించు అధికారం సుప్రీంకోర్టుకు కలదు. ప్రాథమిక హక్కులను రక్షించడం, రాజ్యాంగానికి

అర్థం, వివరణ ఇచ్చే అధికారం కలదు. హె బెయస్‌కార్పస్, కో వారంట్ లాంటి రిట్లను విచారణ చేయు అధికారం కలదు.

**2) అప్పీలు, విచరణాధికారాలు :** క్రింది (అధీన) న్యాయాలయాలు ఇచ్చే తీర్పుకు విరుద్ధంగా సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకొనే అవకాశం కలదు. ఇటువంటి అప్పీలులను స్వీకరించి విచారణ జరుపు అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. అప్పీలు చేసుకోవడానికి ప్రత్యేక అనుమతిని ఇచ్చు అధికారం కూడ సుప్రీంకోర్టుకు కలదు.

**3) సలహా అధికార వ్యాప్తి :** సార్వజనికంగా ప్రముఖమైన విషయాల గురించి రాష్ట్రపతి సలహా అడిగినప్పుడు సుప్రీంకోర్టు సలహాలను ఇచ్చే అధికారం కలదు.

**4) న్యాయ సమీక్ష అధికారం :** సర్వోన్నత న్యాయాలయం శాసనాంగంనుండి రూపకల్పన చేయబడిన శాసనాలు మరియు కార్యనిర్వాహక శాఖ ఆదేశాలు మరియు నిర్ణయాలు రాజ్యాంగ బద్ధంగా ఉన్నాయా లేక తీవా అనౌదానిని సమీక్షచేసెడి అధికారం కలిగియుంది. ఒకవేళ అవి రాజ్యాంగాన్ని ఉల్లంఘించునట్లు ఉన్నాచో వాటిని రాజ్యాంగ విరుద్ధం లేదా అది చెల్లదు అని సర్వోన్నత న్యాయాలయం ప్రకటిస్తుంది. దానిని న్యాయ సమీక్ష అంటారు.

**5) ప్రాథమిక హక్కుల రక్షణ :** భారత రాజ్యాంగంలోని 32వ విధి ప్రకారం విశేషఆజ్ఞ (రిట్)లను ఇవ్వడం ద్వారా సర్వోన్నత న్యాయాలయం ప్రాథమిక హక్కులను రక్షిస్తుంది అందువలన సర్వోన్నత న్యాయాలయాన్ని ప్రాథమిక హక్కుల రక్షకుడు అని అంటారు. డా॥ బి.ఆర్. అంబేడ్కర్‌గారు 32వ విధిని రాజ్యాంగపు ఆత్మ ఉన్నంఘున ఆయినప్పుడు 5 రకాల విశేషాజ్ఞలను (రిట్‌లు) విడుదల చేయడం ద్వారా వాటిని రక్షిస్తుంది. అలాంటి విశేషాజ్ఞలు (రిట్‌లు) అనగా 1) బంధి ప్రత్యక్షీకరణం (హిబియస్ కార్పస్/ Habeas Corpus), 2) పరమాదేశం (Mandamus), 3) ప్రతిబంధకాజ్ఞ (Prohibition), 4) ఉత్ప్రేక్షణా వ్యాసం (Certiorari), 5) అధికార వ్యాసం (Co-Warranto).

పై అధికారాలు మరియు కార్యాలను గమనించినచో సర్వోన్నత న్యాయాలయం భారతదేశ న్యాయ వ్యవస్థలో అత్యంత ముఖ్యపాత్ర వహిస్తున్నదని తెలుస్తోంది. సర్వోన్నత న్యాయాలయం రాజ్యాంగాన్ని రక్షిస్తుంది.

- న్యాయమూర్తి హరిలాల్ జె కానియాగారు భారతదేశ సర్వోన్నత న్యాయాలయపు ప్రథమ ప్రధాన న్యాయమూర్తి.
- న్యాయమూర్తి ధనంజయ యశవంత్ చంద్రచూడ్ గారు భారతదేశ సర్వోన్నత న్యాయాలయం యొక్క 50వ ప్రధాన న్యాయమూర్తి.

@KTBS NOT TO BE REPUBLISHED

## ఉన్నత న్యాయాలయం (హైకోర్టు) :

ప్రతి రాష్ట్రంలోను ఒక హైకోర్టు ఉండాలని రాజ్యాంగంలో తెలియబరచారు. రెండు లేక అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు ఒకే న్యాయాలయం ఉండవచ్చు. హైకోర్టు ఒక ప్రధాన న్యాయమూర్తి ఇతర న్యాయమూర్తులతో కూడి ఉంటుంది. వీరిని రాష్ట్రపతి నియమిస్తారు. న్యాయమూర్తుల సంఖ్య రాష్ట్రం నుంచి రాష్ట్రానికి భిన్నంగా వుంటుంది.




**కర్నాటక ఉన్నత న్యాయాలయం (హైకోర్టు) – బెంగళూరు**

**మీరు తెలుసుకోవాలి**

1. 1862లో బ్రిటిష్‌వారు భారత దేశంలో మొట్టు మొదట కలకత్తా, ముంబయి చెన్నైలలో మూడు హైకోర్టులను స్థాపించారు. ప్రస్తుతం భారత దేశంలో మొత్తం 21 హైకోర్టులు ఉన్నాయి.
2. పంజాబ్, హరియానా, రాష్ట్రాలకు కలిపి చండీఘర్‌లో ఉన్న ఒకే హైకోర్టు ఉన్నది. అదే విధంగా అస్సాంలోని గౌహాతిలో ఉన్న హైకోర్టు, మణిపుర, మేఘాలయ, త్రిపుర, నాగాల్యాండ్, మిజోరాం మరియు అరుణాచల ప్రదేశాలకు హైకోర్టుగా ఉంది.
3. కర్నాటక ఉన్నత న్యాయాలయం బెంగళూరులో ఉంది. అది సా.శ. 1884లో స్థాపించబడింది. 2008లో హుబ్బళ్ళి – ధారవాడ మరియు కలబురగిలలో కర్నాటక హైకోర్టు యొక్క సంచార పీఠాలు స్థాపించబడ్డాయి. అయితే, 2013లో ఈ రెండు సంచార పీఠాలను హైకోర్టు యొక్క శాశ్వత పీఠాలుగా మార్చబడ్డాయి.

**అర్హతలు :** హైకోర్టు మరియు సుప్రీంకోర్టు న్యాయాధిపతులు కావడానికి కావలసిన అర్హతలు :

1. భారత దేశ ప్రజలుగా వుండాలి.
2. కనీసం 10 సంవత్సరాలు ఏదైన కోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా అనుభవం కలిగి వుండాలి. లేదా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ న్యాయాలయాలలో 10 సంవత్సరాల కాలం హైకోర్టులో వకీలుగా అనుభవం కలిగి వుండాలి.

**నియామకం, అధికారావధి మరియు పదవీచ్యుతి :** హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు నలుగురు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన కొలీజియం శిఫారస్సు మేరకు రాష్ట్రపతి నియమిస్తాడు. హైకోర్టులోని తరన్యాయమూర్తులను సుప్రీ కోర్టు ప్రధాన న్యాయ మూర్తి మరియు ఇతర ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన కొలీజియం శిఫారస్సు మేరకు రాష్ట్రపతి నియమిస్తారు. ఉన్నత కొలీజియం న్యాయమూర్తులజ నిజవత్తి వయస్సు 62 సంవత్సరాలు. అంతకు ముందుగానే వారు రాష్ట్రపతికి రాజీనామ ఇవ్వవచ్చు. వారిని నిరూపించబడిన దుష్ప్రవర్తన లేదా అసమర్థత ఆధారంగా రాష్ట్రపతి పార్లమెంటులోని రెండు సభల నిర్దిష్ట మెజారిటి శిఫారస్సుమేరకు పదవీచ్యుతి చేయవచ్చు. వీరి వేతనం మరియు భత్యాలను పార్లమెంటు చట్టం చేయడం ద్వారా నిర్ధారిస్తుంది. వారి వేతనాలు మరియు భత్యాలను రాష్ట్ర సంచిత నిధినుండి భరించబడుతుంది.

**అధికారాలు మరియు కార్యాలు :** ఈ కోర్టు అధికార వ్యాప్తి రాష్ట్ర మంతటా విస్తరించివుంది. అది చేసే కార్యాలు ఈ క్రింది తెలియ చేసిన విధంగా ఉన్నాయి.

1. సివిల్ (Civil) మరియు నేర (Criminal) వివాదాలు, వైవాహిక సంబంధాలు న్యాయాంగ నిందన వివాదాలను సరిచేయు సహజ అధికారం.
2. అధీన న్యాయాలయాలు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా హైకోర్టులో స్వీకరించి న్యాయాలయ అప్పీళ్ళను విచారించి తీర్పును ఇచ్చు అధికారం కలదు.
3. ఉన్నత న్యాయాలయ వ్యాప్తిలో వచ్చు అధీన న్యాయాల అప్పీళను ఉన్నత న్యాయాలయానికి బదిలీ చెయడం, అధీన న్యాయాలయాలను పర్యవేక్షణ చెయడం అధికారాలను పొంది ఉన్నది. ఇవే కాకుండా సిబ్బందిని నియమించడం, మరియు నియంత్రిచడం, ప్రాథమిక హక్కుల రక్షణ, వివిధ రిట్ దరఖాస్తులను స్వీకరించి న్యాయాన్ని కల్పించు కార్యాన్ని నిర్వహిస్తుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

**సబార్డి నేట్ కోర్టులు (అధీన న్యాయాలయాలు)**

1948లో ఏర్పరచిన న్యాయాలయాల సమ్మేళనం సబార్డినేట్ కోర్టులకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించింది. దీని పరిణామంగా రాజ్యాంగంలో సబార్డినేట్ కోర్టులు వాటి నిర్మాణం కార్యవ్యాప్తి తెలియ చేయడమైంది. ఆ న్యాయాలయాలు రాష్ట్రం నుండి రాష్ట్రానికి కొంచెం భిన్నంగా వుండి, వాటి ముఖ్య లక్షణాలు సామాన్యంగా ఒకే విధంగా వుంటాయి. న్యాయాలయాలను రెండు భాగాలుగా విభజించారు. అవి ఏమిటంటే :

1. పౌర (సివిల్) న్యాయాలయాలు
2. అపరాధ (క్రిమినల్) న్యాయాలయాలు

**పౌర న్యాయాలయాలు (Civil court) :** ప్రతి జిల్లాలోను సివిల్ కోర్టులుంటాయి. దీనికి జిల్లా జడ్జ్ ముఖ్య న్యాయాధిపతిగా వుంటారు. దీని న్యాయాధిపతిని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, గవర్నరు నియమిస్తారు. ఈ న్యాయాధిపతి దేశం లేదా రాష్ట్రంలోని ఏదైన న్యాయస్థానం లో 7 సంవత్సరాల కాలం అడ్వకేట్‌గా పని చేసిన అనుభవం కలవారై ఉండాలి. ఇతర న్యాయమూర్తులను ఎరీక్ష మూలకంగా నియమింపబడుతారు.

ఈ న్యాయాలయాలు పౌరుల వివాదానికి కారణమైన ఆస్తి, భూమి, డబ్బు వ్యవహారం, వివాహం విడాకులు ఇతర వివాదాలకు సంబంధించిన విషయాలను విచారిస్తాయి. అంతేకాకుండా క్రింది కోర్టులు ఇచ్చిన తీర్పులను పరిశీలించు అధికారాన్ని కలిగివుంది. జిల్లా న్యాయాధిపతి (జడ్జ్) జిల్లాలలోవున్న సివిల్ కోర్టులన్నింటిపైన పర్యవేక్షణను, నియంత్రించు అధికారాన్ని కలిగివుంటారు.

ఈ న్యాయాలయ పరిధిలో ఈ క్రింది న్యాయాలయాలు కలవు

1. సబార్డినేట్ జడ్జికోర్టులు (Court of Subordinate Judges)
2. అదనపు సబార్డినేట్ జడ్జికోర్టులు (Court of Additional Subordinate Judge)
3. మున్సిఫ్ కోర్టులు (Court of Municif)
4. అదనవు మున్సిఫ్ కోర్టుల (Court of Additional Muncif)

**అపరాధ న్యాయాలయం లేదా దండాధికార న్యాయాలయం (Criminal court) :** ఏప్రిల్ 1, 1974లో క్రిమినల్ కోర్టులు అమలలోనికి వచ్చాయి. దీనిని జిల్లా దండాధికార న్యాయాలయం అని పిలువబడుతోంది. ఇది హైకోర్టు నియంత్రణలో వుంటుంది. ఈ కోర్టులలో హత్య దోపిడీ, దొంగతనం చేయడం మొదలైన నేరాలకు సంబంధించిన వివాదాలకు విచారణ జరుపుతుంది. న్యాయాలయం మరణ శిక్షను జీవావధి శిక్షను ఇచ్చే అధికారం కలదు. అయితే ఈ కోర్టు ఇచ్చే మరణ శిక్షను హైకోర్టు ధృడపిరచ వలసివుంటుంది. అదే విధంగా ఈ న్యాయాలయ తీర్పునకు విరుద్ధంగా హైకోర్టులో అప్పీళ్లు చేయవచ్చు. ఈ న్యాయాలయ పరిధిలో ఇతర క్రిమినల్ న్యాయాలయాలు కలవు.

**ప్రధాన మేజిస్ట్రేట్ న్యాయాలయం :** ఈ న్యాయాలయానికి, మరణ శిక్ష జీవావధి శిక్షను విధించు అధికారం లేదు. అయితే 7 సంవత్సరాల శిక్షను విధించు అధికారం కలదు.

NOT TO BE REPUBLISHED @KTBS

**ప్రథమ దర్జీ మేజిస్ట్రేట్ కోర్టులు:** ఈ న్యాయాలయం అప్పీళ్ళను చేసుకొనే అధికారాన్ని కలిగివుంది మూడు సంవత్సరాల వరకు శిక్ష విధించడం లేదా 10,000 రూపాయిల జరిమాన విధించు అధికారాన్ని లేదా రెండూ విధించు అధికారాన్ని కలిగివుంది. ఇదే కాకుండా క్రింది మేజిస్ట్రేట్ న్యాయాలయాలు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా అప్పీళ్ళను విచారిస్తాయి.

> **కార్యాచరణం**
> మీకు దగ్గరలోని న్యాయాలయాన్ని సందర్శించి అక్కడ జరిగే వాదో పవాదులను గమనించండి. ఉపాధ్యాయలతో చర్చించండి

**ద్వితీయ దర్జీ మేజిస్ట్రేట్ కోర్టులు :** ఈ న్యాయాలయం రెండు సంవత్సరాల వరకు శిక్షను విధించడం మరియు 5000/- రూపాయిల కంటే అధికంకాక జరిమానా విధించుట లేదా రెండింటినీ విధించు అధికారాన్ని కలిగి వుంటాయి.

**తృతీయ దర్జీ మేజిస్ట్రేట్ కోర్టులు:** ఈ న్యాయాలయం తక్కువ అధికారాన్ని కలిగివుంది. ఒక నెల జైలశిక్ష లేదా 50/- జరిమానా లేదు రెండింటినీ విధించు అధికారాన్ని కలిగివుంటాయి. అయితే ద్వితీయ, తృతీయ శ్రేణి మేజిస్ట్రేట్ న్యాయాలయాలకు అప్పీళ్ళను స్వీకరించు అధికారం లేదు.

జిల్లా మరియు సెషన్స్ న్యాయాలయం వేరే వేరే కాకుండా ఒక్కటిగా వుంటే ఈ రెండు న్యాయాలయాలకు ఒక్కరే జడ్జిగా కార్యాన్ని నిర్వహిస్తారు. సివిల్ వివాదాలు విచారణ జరుపు సందర్భంలో జిల్లా న్యాయాలయం అనీ క్రిమినల్ వివాదాల విచారణ జరువు సందర్భంలో సెషన్స్ న్యాయాలయం అనీ పిలుస్తారు.

©KTBS NOT TO BE REPUBLISHED

**రెవెన్యూ కోర్టులు :**

ప్రతి ఒక్క జిల్లా కూడ రెవెన్యూకోర్టును కలిగివుంటుంది. ఇది రెవెన్యూకు సంబంధించిన వివాదాలకు విచారణ, భూ రికార్డు మొదలగు వాటిపై విచారణను నడిపిస్తుంది. రెవెన్యూ కోర్టులు ఈ క్రింది కోర్టులను కలిగి వుంటుంది.

**తహిసిల్దార్ కోర్టులు :** రెవెన్యూ న్యాయాలయలలో అత్యంత క్రింది కోర్టు తహసిల్దార్ న్యాయాలయం. దీనికి తహిసిల్దార్ న్యాయాధిపతిగా వుంటారు. ఈ న్యాయాలయాన్ని తాలుకా మెజిస్ట్రేట్ కోర్టు అని కూడా పిలుస్తారు.

**జిల్లా ఉపవిభాగాధికారుల న్యాయాలయం :** తహసిల్దార్ న్యాయాలయా నిర్ణయాలు, తీర్పులకు వ్యతిరేకంగా వేసిన అప్పీళ్ళను ఉప విభాగాధికారుల న్యాయాలయం స్వీకరించి విచారణ జరుపుతుంది. సహాయ కమిషనర్ (Assistant Commissioner) ఈ న్యాయాలయాలకు న్యాయాధిపతిగా వుంటారు.

**జిల్లా రెవెన్యూ న్యాయాలయం లేదా జిల్లా మేజిస్ట్రేట్ న్యాయాలయం :** ఈ న్యాయాలయం ప్రతి జిల్లాలోను ఉంటుంది. ఈ కోర్టు తహసిల్దార్ న్యాయాలయం లేదా జిల్లా ఉప విభాగాధికారుల న్యాయాలయాలు ఇచ్చు తీర్పులకు వ్యతిరేకంగా అప్పీళ్ళను స్వీకరించి, విచారణ జరువుతుంది. జిల్లాధికారి (Deputy Commissioner) ఈ న్యాయాలయానికి ప్రధాన జడ్జ్.

> **మీకిది తెలిసుండనీ**
>
> పరిపాలనా దృష్టితో కర్నాటక రాష్ట్రం నాలుగు విభాగాలు కలిగి వుంది.
> (1) బెంగళూరు (2) మైసూరు
> (3) కలబురగి (4) బెళగావి

**కమిషనర్ న్యాయాలయం:** కమిషనర్ న్యాయాలయం జిల్లా మేజిస్ట్రేట్ న్యాయాలయాలు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా అప్పీళ్ళను స్వీకరించి విచారణను జరువుతుంది. వీటికి జడ్జిగా రాష్ట్రస్థాయి విభాగాధి కారులు ఉంటారు.

**రెవెన్యూ మండలి:** ఇది రెవెన్యూ అప్పీళ్ళకు సంబంధించినంతవరకు అత్యున్నత న్యాయాలయం. ఈ న్యాయాలయానికి సబార్డినేట్ రెవెన్యూ కోర్టులు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా చేసిన అప్పీళ్ళను స్వీకరించి, విచారణ చేయు అధికారం కలదు. రెవెన్యూ కార్యదక్షులు దీనికి ప్రముఖులు శ్రేష్ఠ న్యాయాలయం ఆధ్వర్వంలో వీరు కార్యం నిర్వహిస్తారు.

**జనాతా (ప్రజా) న్యాయాలయాలు (లోక్ అదాలత్) :** భారత దేశంలో న్యాయాలయాలలో తీర్పు వెలువడడానికి చాలా సమయం పడుతుంది. ఖర్చు కూడ అధికంగా వుంటుంది. దీనిని ఉద్దేశించి, అప్పీళ్ళను త్వరితంగాను, తక్కువ ఖర్చుతోనూ జరిపించడానికి జనతా న్యాయాలయాలు 1985లో అమలులోనికి వచ్చాయి. ఒక నిర్దిష్ట సమయంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు మధ్య గల వివాదాలకు రాజీని చేక్కుర్చడం లేదా పరిష్కరించు ఉద్దేశ్యాన్ని కలిగి వుంటుంది.

ఈ న్యాయాలయాలు గుజరాత్, ఢిల్లీ, కర్నాటక మొదలయిన కొన్న రాష్ట్రాలలో కార్యాన్ని నిర్వహిస్తున్నాయి. సుప్రీం కోర్టులోని కొందరు న్యాయాధిపతులు, సమాజ సేవకులు, యువ న్యాయశాస్త్ర వట్టభద్రులు ఈ న్యాయాలయ స్థాపనకు వునాది వేశారు. రాష్ట్ర ఉన్నత న్యాయాలయం మరియు వేరే ఏదైనా న్యాయాలయంలోనైనా పరిష్కరించ కుండా ఉన్న వివాదాలను ఈ న్యాయాలయం ద్వారా పరిష్కరించుకో వచ్చును.

ఇది ప్రముఖంగా మూడు గుణాలను కలిగివుంది.

1. సంధి కుదర్చడానికి ఎక్కువ ఆసక్తిని కలిగివుంది.
2. తీర్పులు త్వరగా, తక్కువ ఖర్చుతో కూడి వుంటాయి.
3. ఇతర న్యాయాలయాల పని భారాన్ని తగ్గిస్తుంది.

ఈ న్యాయాలయం కొన్ని ప్రకరణలకు సంబంధించిన ప్రమాద (ఆక్సిడెంట్స్), భూ స్వాధీనం, బ్యాకింగ్ సంబంధించిన ప్రకరణలు వివాహ మరియు జీవితాంశాన్ని, కార్మికుల సమస్యలు మొదలైన సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ న్యాయాలయాలు జిల్లా న్యాయాలయ సేవా అధికారం

©KTBS NOT TO BE REPUBLISHED

మరియు తాలూకా న్యాయాలయ సేవా సమితిచే రచింపబడిన న్యాయాలయాలుగా వున్నాయి. దీనిలో ఇద్దరు సంధానకర్తలుగా ఉంటారు.

ఈ విధంగా లోక్ అదాలత్‌లలో ఇచ్చిన తీర్పు అంతిమం దానికి విరుద్ధంగా హైకోర్టుకు అప్పీళ్ళు చేసుకొనే అవకాశం లేదు ఈ తీర్పుకు రెండు పక్షాల వారూ బద్ధులుగా వుండాలి. ఇది ఇచ్చిన తీర్పు పౌర న్యాయాలయాలు ఇచ్చిన తీర్పు అంత గౌరవాన్ని కలిగివుంటుంది.

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి:**

1) సర్వోన్నత న్యాయాలయం ________ న ఉనికిలోనికి వచ్చింది.

2) రాజ్యాంగపు 32వ విధిలో విడుదల చేయదగు విశేష ఆజ్ఞల సంఖ్య ________ నియమిస్తారు.

3) అపరాధ న్యాయాలయం (క్రిమినల్)________ లో ఉనికిలో నికి వచ్చింది.

4) రెవిన్యూ న్యాయాలయాలలో చాలా క్రింద ఉన్న న్యాయాలయం ________ న్యాయాలయం.

**II. క్రింది ప్రశ్నలకు మీ తోటి విద్యార్థులతో చర్చించి సమాధాన మివ్వండి.**

5) సర్వోన్నత న్యాయాలయం న్యాయాధి పతుల నియామక విధానం మరియు వారి అర్హతలు ఏవి?

6) ఉన్నత న్యాయాలయం అధికారాలు, కార్యాలు ఏవి?

7) పౌర న్యాయాలయం అధీనంలో గల అధీన న్యాయాలయాలు ఏవి?

8) జనతా న్యాయాలయం (లోక్ అదాలత్) స్థాపించడానికి గల ఉద్దేశ్యా లేవి?

**III. కార్యాచరణాలు :**

1) మీకు సమీపంలోని వకీలు (లాయరు)ను సందర్శించి సరోన్నత న్యాయాలయం గురించి ఎక్కులు విషయాలను పొందండి.

2) మీకు సమీపంలో గల న్యాయాలయాన్ని సందర్శించి న్యాయాలయ కార్యకలాపాలను వీక్షించి, ఒక నివేదిక తయారు చేయండి.

**IV. కార్య యోజనం :**

1) వార్తా పత్రికలలో వచ్చిన ఉన్నత న్యాయాలయాల తీర్పుకు సంబంధించిన వివరాలు సేకరించి ఆల్బం తయారు చేయండి.

* * * * *

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 9

# కుటుంబం

E9U3F7

**ఈ అధ్యాయంలో క్రింది అంశాలు నేర్చుకుంటాం.**

- కుటుంబం యొక్క అర్థం.
- కుటుంబంలో సభ్యుల సంబంధాలు.
- వ్యక్తియొక్క అభివృద్ధిలో దశలు.

**కుటుంబం :**

కుటుంబం భారతదేశపు ప్రాచీన పరంపర వ్యవస్థయై ఉన్నది. తల్లి–తండ్రి, పిల్లలు, మనవళ్ళు, మధ్య పెంపొందించు సంబంధాల వ్యవస్థను కుటుంబం అంటారు. కుటుంబం సమాజంలోని ఒక అంశం. అది జీవకణం వంటిది దీని నుండే సమాజము ప్రగతిని పొంది దేశం నిర్మించ బడుతుంది.

కుటుంబం భావనాత్మకతపై ఆధారపడి ఉంటుంది మాతృప్రేమ, పితృవాత్సల్యం, భార్యా – భర్తల అనురాగం, పిల్లలను కని, పెంచి, పోషించే అభిలాష వంటి భావనలు కుటుంబానికి ఆధారమై ఉంటాయి.

సమకాలీన భారతీయ కుటుంబాల్లో తల్లి దండ్రులు ఒక నిర్లయం తీసుకునే ముందు వారి పిల్లలతో చర్చించి నిర్లయాలు తీసుకుంటారు అది చిన్న వస్తువు కొనడంగానీ, బహుమతి ఇవ్వడం కానీ, పిల్లల క్రమశిక్షణకు సంబంధించిన విషయం కానీ కుటుంబపు ఖర్చు, వ్యయం, సంపాదనలు కానీ, భారతీయ కుటుంబాల్లో తల్లి పాత్ర ప్రముఖంగా ఉంటుంది. బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకొనుటలో తల్లి సమాన హక్కులను పొంది ఉన్నది.

**కుటుంబ లక్షణాలు:**

కుటుంబం సార్వత్రికం. అన్ని కాలాల్లోనూ, అన్నిదేశాల్లోనూ కనిపించు సామాజిక వ్యవస్థ, సమాజం యొక్క అన్ని వ్యవస్థలకూ ఇది కేంద్రమై ఉండును. కుటుంబాల వల్లనే ఇరుగు, పొరుగు, గ్రామం, నగరం, రాష్ట్రం మరియు దేశాల నిర్మాణం ఏర్పడింది. కుటుంబ సభ్యులు బాల్యం నుండే తమ తమ సామాజిక బాధ్యతలను తెలుసుకోవడమే కాకుండా సమాజానికి సహకారం కూడా అందించడం తెలుసుకుంటారు. సమాజం యొక్క సంప్రదాయాలూ, నైతిక నియమాలూ, ప్రవర్తనలను కుటుంబం నియంత్రిస్తుంది. కుటుంబం సర్వవ్యాపి, శాశ్వతంగా, మరియు పరం పరంగా వస్తున్న అంశం అని చెప్పవచ్చు.

@KTBS NOT TO BE REPUBLISHED

**తల్లి-తండ్రి, భర్త-భార్య మరియు పిల్లలు :** వివాహం అన్ని వర్గాలలో ఆమోదం పొందివుం డడం వలన కుటుంబం పవిత్రమైన సామాజిక సంస్థ అయినది. తల్లి-తండ్రి, భార్య-భర్త. మరియు పిల్లలకు సంబంధించిన పరస్పర హక్కులను, బాధ్యతలను కుటుంబం సృష్టిస్తుంది. భారత చరిత్రలో భార్య మరియు పిల్లలను పోషించడం మరియు రక్షించడం భర్త కర్తవ్యం. పిల్లల ఆలానా పాలన మరియు చదువించడం తల్లి దండ్రుల కర్తవ్యం. విశేషంగా భారతదేశంలో వృద్ధులైన తల్లి-తండ్రుల పోషణ పిల్లల బాధ్యత.

**బాల్యం మరియు యవ్వనం:** వ్యక్తి సామాజిక పెదుగుదల దశలలో బాల్యం మరియు యవ్వనం ముఖ్యమైనవి. మాతృభాషను శిశువు తెలుసుకో వడమే కాక దాని సహాయంతో మూల సామాజిక విషయాలను అవగాహన పరచుకొంటుంది. కుటుంబ మరియు సామాజిక పరిసరాలలో పెరిగిన పిల్లలు వాటికి అనుగుణంగా విలువలను పెంపొందించుకొంటారు, మరియు సమ వయస్సు పిల్లలతో స్నేహ సంబంధాలు పెంపొందించుకొంటారు. అందరిలో కలిసి పోయే లక్షణాలను అలవరచుకొంటారు. సామాజిక ప్రవర్తన పిల్లలపై ప్రభావం చూపి సామాజిక సంబంధాలను రూపుదిద్దుతుంది. యవ్వనంలో ఇది ముందుకుపోయి స్నేహం, స్వతంత్రం, భద్రత అంగీకారం వీటికోసం ఆత్రతను చూపిస్తుంది. ఈ వయస్సులో పెంపొందించుకోనే ప్రవర్తన మరియు అభిప్రాయాలు ప్రౌఢ మరియు వయోజన వయస్సు వరకు వస్తాయి.

**కుటుంబం మరియు తరాలు / సంతతి :** కుటుంబం అనేక తరాల బాంధవ్యంపై నిలబడింది. రక్తసంబంధాలను కుటుంబం కలిగి ఉంటుంది. ఇది అన్నిరకాల సమాజాల్లో కనబడుతుంది. తాతలు అవ్వాతాతలు (Grand parents) మొదటి తరానికి చెందినవారు తల్లి తండ్రులు (Parents) రెండవ సంతతకి చెందినవారు. పిల్లలు మూడవ సంతతికి చెందినవారు. ఈ విధంగా తరతరాళతో కూడిన సభ్యుల ఆధారంగా కుటుంబాలను వర్గీకరిస్తారు.

I. తల్లి-తండ్రి మరియు పిల్లలతో కూడిన కుటుంబం. దీనిని కేంద్ర/ విభక్త కుటుంబం అని అంటారు (కనిష్ఠంగా రెండు తరాలు)

II. తల్లి-తండ్రి, పిల్లలు మనువరాళ్ళులో కూడిన రక్తసంబంధ కుటుంబాలను అవిభక్త / విస్తృత కుటుంబం (Joint Family) అని అంటారు. (కనిష్ఠంగా మూడు / నాలుగు తరాలు)

**కుటుంబ రకాలు :**

కుటుంబం వివిధ తత్వాల ఆధారంగా కుటుంబంను వర్గీకరించడం జరిగినది. అధికారం ఆధారంగా తండ్రి ప్రధాన కుటుంబం మరియు తల్లి ప్రధాన కుటుంబం అని వర్గీకరించ వచ్చును. వాటి పరిణామం ఆధారంగా విభక్త మరియు అవిభక్త కుటుంబం అనే విధాలుగా చూడవచ్చు.

NOT TO BE REPUBLISHED ©KTBS

1. **తండ్రి ప్రధాన కుటుంబం:** తండ్రి నడవడికలో మరియు తండ్రి పేరులో ఆస్తిపాస్తులు కల్గిన కుటుంబాన్ని తండ్రి ప్రధాన కుటుంబం అని అంటారు. తండ్రి ప్రధాన కుటుంబాలు ప్రాచీన భారత. చైనా, రోమ్, ఈజిప్ట్ మెదలైన దేశాలలో మెదటి నుంచి అస్తిత్వంలోవుంది ఇప్పటికి కొనసాగుతున్నాయి.

2. **తల్లి ప్రధాన కుటుంబ :** తల్లి కుటుంబాన్ని నడిపిస్తూ అమె పేరుమీద ఆస్తిపాస్తులను కల్గిన కుటుంబాన్ని తల్లి ప్రధాన కుటుంబం అని అంటారు. భారత దేశంలో కేరళ రాష్ట్రంలో గల మలబార్‌లో నాయర్ మరియు ఈశాన్య రాష్ట్రలలో కొన్ని ఆదివాసి సముదాయాలలో ఈ రకమైన కుటుంబాలు కన్పిస్తాయి.

3. **ఆధునిక కేంద్ర కుటుంబం:** కుటుంబం రచన మరియు వాటిలో నివశించే సభ్యుల సంఖ్య ఆధారంగా కుటుంబాలను కేంద్ర కుటుంబం మరియు విస్త ృత కుటుంబం అంటారు. తల్లి, తండ్రి మరియు వారి అవివాహిత పిల్లలు మాత్రం సభ్యులుగాగల కుటుంబాన్ని **కేంద్ర కుటుంబం** అంటారు కేంద్ర కుటుంబాలు ఆధునిక సమాజంలో అధికంగా కన్పించు చున్నాయి, వైయుక్తికంగా, వ్యక్తిగత సుఖం, స్వయంతృప్తి. ఆస్తిహక్కు మెదలైన సామాజిక విలువలు భౌగోళిక మరియు సామాజిక సంరచన, విజ్ఞాన మరియు తంత్రజ్ఞానంలో అభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణం, సామాజిక మాధ్యామాలు, స్త్రీ స్వాతంత్ర్య అంశాల వలన కేంద్రకుటుంబాలు అనుదినం ఎక్కువ అగుటకు కారణమైనవి. కేంద్ర కుటుంబాన్ని చిన్న కుటుంబం, మూల కుటుంబం, ప్రాథమిక కుటుంబం, వైయక్తిక కుటుంబం, విభక్త కుటుంబం అని కూడా అంటారు.

© KTBS NOT TO BE REPUBLISHED

**కేంద్ర కుటుంబంలో కన్పించే ప్రముఖ లక్షణాలు**

1. ఆధునికత  2. సంకీర్ణం  3. చిన్నపరిమాణం
4. వదులైన నియంత్రణ  5. సభ్యుల అధిక స్వాతంత్ర్యం

**ఉమ్మడి కుటుంబం) :** ఉమ్మడి కుటుంబాల్లో బార్య, భర్త, వారి పిల్లలు మనమరాళ్ళు. ఈ విధం గా రెండుకుంటే అధిక తరాల సభ్యులు సామాన్యంగా ఒకే కుటుంబంలో నివసిస్తారు. ఒకే గదిలో వండిన ఆహారం తినడం, సమాన ఆస్తి హక్కులు కల్గి, ఒకే కుటుంబ పూజా పద్దలిని కల్గి, నిర్దిష్ట రక్త సంబంధాలను, పరస్పర సంబంధాలను, కల్గిన జనుల గుంపును ఈ విధమైన కుటుంబం కలిగి ఉండును.

> **మీరే చేయండి.**
> మీ ముత్తాతల కాలంనుమచి ప్రస్తుతం వరకు వంశవృక్షంను కుటుంబ పెద్దలలో చర్చించి వంశవృక్షాన్ని రచించండి.



ఉమ్మడి కుటుంబం

**ఉమ్మడి కుటుంబ లక్షణాలు :**

**పరిమాణంలో పెద్దది:** రక్త సంబంధం గలవారు ఒకే ఇంటిలో నిరంతరం కలిసి నివసిస్తూ ఉంటారు. అందువలన కుటుంబ పరిమాణం పెద్దదిగా వుంటుంది.

**ఆస్తి:** కుటుంబంలోని సభ్యులందరు ఆస్తియొక్క అధికారాన్ని కలిగివుంటారు. ఈ విధమైన కుటుంబంలో అధికారం మరియు సంపదను ఉపయోగించడం సామరస్యంతో జరుగుతుంది. ఉమ్మడి కుటుంబంలోని సభ్యులందరి పరస్పర సహకారం వలన కార్యాలు జరుగు తుంటాయి. అయితే యజమాని ధర్మాధికారిగా పని చేస్తారు. సభ్యుల ఒప్పందం మీద ఆస్తి అమ్మడం / వాటాలు అప్పగించడం జరుగుతుంది.

**కార్యాచరణం**

మీతాతలకాలం నుండి ఉన్నఉమ్మడి కుటుంబంలో ఉన్న సభ్యులసంఖ్య (పురుషరు–స్త్రీ) మరియు వీరు చేస్తున్న పనులు (కార్వలు) బాధ్యతలను గురించి మతండితో చర్చించి వివారాలను తెలుసుకోండి.

**నివాస స్థలం:** కుటుంబ సభ్యులందరూ ఒకే ఇంటిలో నివసిస్తారు. ఒక కుమారుడు తన భార్య పిల్లలతో ప్రత్యేక కుటుంటం కలిగివుండిననూ వారు మూల కుటుంబంతో సంబంధాన్ని కొనసాగించు కుంటు పోతారు. ఈ కొత్త కుటుంబాన్ని ఉమ్మడి కుటుంబం యొక్క భాగం (శాఖ) అని పరిగణిస్తారు.

**వంటగది:** ఉమ్మడి కుటుంబాల్లోని సభ్యులందరూ ఒకేవంట గదిలో ఆహారాన్ని తయారు చేసుకుంటారు.

**కార్యాచరణం**

చిన్న (కేంద్ర) కుటుంబాలు ఎక్కువ కావడం వలన కుటుంబంలో పెద్ద వారి క్షేమ సంరక్షణ లేకపోవడం దీని పరిణామంగా పెద్దలు వృద్ధాశ్రమాలలో అనాథులుగా జీవించవలసి వస్తుంది. అందువలన ఉమ్మడి కుటుంబ ఆదర్శాలను పాటించడం, మంచిది. ఉమ్మడి కుటుంబ ఆదర్శాలను పట్టీ చేయండి.

**మతం :** సామాన్యంగా ఉమ్మడి కుటుంబ సభ్యులందరూ ఒకే మతాన్ని నమ్ముతారు. ఒకే విధమైన దేవుని పూజను చేస్తారు. ప్రముఖమైన దానాలు,

© KTBS NOT TO BE REPUBLISHED

ఆభరాణలు, వ్రతాలు మరియు నిత్య పూజలు కుటుంబం యొక్క దిననిత్య కృత్యాల భాగమై ఉంటాయి.

**స్వయం సమృద్ధి :** ఉమ్మడి కుటుంబాలు స్వయం సమృద్ధి కేంద్రలుగా కనబడు తుంటాయి అది తన సభ్యుల జీవితాలను సంపూర్ణంగా ఆవరించి ఉంటుంది. అది తమ కుటుంబ సభ్యులకు కావలసిన ఆవసరాలు తీరుస్తుంటుంది. అందరు తమ కుటుంబ కార్యాలను పంచు కుంటారు. శ్రమ, వయస్సు మరియు లింగం ఆధారంగా కార్య విభజన అవుతుంది.

**అధికార నిర్వహణ (ఆకృతీకరణ) :** ఉమ్మడి కుటుంబంలో అందరికంటే పెద్దవారు నిర్ణయాలను తీసుకొను ఆధికారాన్ని కలిగివుంటారు. అతని అధికారాన్ని హస్తాంతరం చేయడం కూడ సం ప్రదాయకంగా ఇంటిపెద్దరికం ఆధారంగా హస్తాంతరం చేయడం జరుగుతుంది.

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరెనై పదాలతో పూరించండి.**

1. సమాజంలోని జీవకణం ________ అయినది.
2. తండ్రి ఆ కుటుంబ యజమాని అయినచో ఆ కుటుంబాన్ని ________ అంటారు.
3. కేరళలోని మలబార్‌కు చెందిన నాయర్‌లలో ________________ కుటుంబ వ్యవస్థ కనబడుతుంది.

**II. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి.**

4. కుటుంబం సమాజపు కేంద్రం ఎలా వివరించండి.
5. కుటుంబం విధాలు తెల్పండి.
6. ఉమ్మడి కుటుంబం అనగానేమి?
7. చిన్న (కేంద్ర) కుటుంబాలు అంటే ఏమి?
8. కుటుంబ లక్షాణాలు ఏమి?
9. వ్యక్తియొక్క సామాజిక అభివృద్ధి దశలలో బాల్యం మరియు యౌవ్వనం యొక్క పాత్రను తెల్పండి.
10. ఉమ్మడి కుటుంబం లక్షణాలను తెల్పండి.
11. ఆధునిక కుటుంబాలు రోజురోజుకు పెరగడానికి కారణాలేవి?

**III. కార్యాచరణాలు :**

1. చిన్న – ఉమ్మడి కుటుంబాల ప్రయోజనాలు, నిష్ప్రయోజనాల గురించి చర్చించండి?
2. ఆదివాసి సముదాయాల కుటుంబ వ్యవస్థను తెలుసుకోవడానికి ఆదివాసులు నివసించెడి స్థళాలను సందర్శించండి?

**IV. కార్య యోజనం :**

1. మాతృ ప్రధాన – పితృ ప్రధాన కుటుంబ పద్ధతి గురించి, ఎక్కువ వివరాలు సేకరించండి.

NOT TO BE REPUBLISHED ©KTBS

భూగోళ శాస్త్రం

అధ్యాయం – 10

# మన రాష్ట్రం – కర్నాటక – భౌగోళిక విభాగాలు

U5L5B2

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసు కుంటారు.**

- మన రాష్ట్రం యొక్క ప్రాముఖ్యత మరయు వంశ పారంపర్యం గురించి.
- కర్నాటక అన్న పేరుకు వివరణ మరియు రాష్ట్ర అవతరణ.
- కర్నాటక యొక్క భౌగోళిక ఉనికి, వైశాల్యం, నేల, దీని వనరులు మరియు పొరుగు రాష్ట్రాలు.
- కర్నాటక యొక్క భౌతిక లక్షణాలు.
- కర్నాటక యొక్క భౌతిక విభాగాలు.
- కర్నాటకలో వున్న కొండలు, ఉన్నత శిఖరాలు.

©KTBS NOT TO BE REPUBLISHED

వెనుకటి తరగతిలో సహజ భౌగోళిక అంశాల గురించి అధ్యయనం చేశారు. ఇప్పుడు మనదేశం, కన్నడ నాడు, కర్నాటక గురించి అధ్యయనం చెయబోతున్నాం. ఇది తనదే అయిన గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను కలిగి వుంది మనరాష్ట్రం, భారత దేశంలోని గొప్ప రాష్ట్రాలలో ఒకటి. కర్నాటక రాష్ట్రం సుసంపన్నమైన విభిన్న ప్రకృతి దృశ్యాలు, వృక్షజాలం మరియు జంతు జాలం, వైవిధ్యమైన మట్టిరకాలు, జలాశయాలు, ఖనిజ మరియు మానవ వనరులలతో అలరారు చున్నది. సాహిత్యం, కళలు తనదే అయిన ప్రత్యేక రీతిలో సంస్కృతిని కల్గి వుండటమే కాక పవిత్రమైన ధార్మిక, ఆధ్యాత్మిక చారిత్రక ఆనవాలు గడించిన పుణ్యక్షేత్రాలు ఎన్నో మన రాష్ట్రంలో వున్నవి. ప్రకృతి సౌందర్యం మరియు వన్య మృగాల సంపదలో ప్రపంచ కీర్తిని గడించిన ఘనత మన రాష్ట్రానికి వున్నది.

**పేరు యొక్కనేపథ్యం :** కర్నాటక అనే పేరు ప్రాచీన కాలం నుండి వాడుకలో వుంది. దీనిని కరునాడు (కర్ + నాడు – అనగా నల్లరేగడి భూమి) అని పిలిచేవారు. తమిళ్ భాషలో 'శిలప్పధికారం' అనే ప్రాచీన రచనలో 'కరునాట్' అన్న పదం 'కర్నాటక' ను తెలుపుతుంది. కరునాట్ అనగా ఉన్నతమైన లేదా ఎత్తైన ప్రదేశం అని అర్థం. ఇది పూర్వం ''కావేరి నది నుండి గోదావరి నదివరకు వ్యాపించి ఉండేది'' అని నృపతుంగ యొక్క కవిరాజ మార్గంలో పేర్కొన బడినది. సా.శ. 1799 నాటి నాల్గవ ఆంగ్లో – మైసూరు యుద్ధానంతరం వెనుకటి రాజుల పరిపాలనా రాజ్యమైన మైసూరు రాజ్యం ఉనికిలోనికి వచ్చింది. సా.శ. 1956లో రాష్ట్రాల పునర్విభజన చట్ట ప్రకారం బాంబె , హైదరాబాదు, మద్రాసు మరియు కొడగు ప్రాంతాలలో చేరి పోయిన కన్నడ భాషను మాట్లాడే ప్రజలు ఉండే ప్రదేశాలను ఒక్కటిగా చేయటం వలన సా.శ. 1956 నవంబర్ 1న 'విశాల మైసూరు రాష్ట్రం

రూపకల్పన జరిగింది. ఈ మరపపురాని సంఘటన చిహ్నంగా ప్రతి సంవత్సరం నవంబర్ ఒకటిన రాజ్యోత్సవాన్ని జరువు కుంటాము. కన్నడికుల ఇష్టప్రకారం మన రాష్ట్రాన్ని 'కర్నాటక' అని 1973 నవంబరు 1న మరలా నామకరణం చేశారు.

### భోగోళిక ఉనికి

భారత దేశంలోని 28 రాష్ట్రాలలో కర్నాటక కూడా ఒకటి. ఇది భారత దేశం యొక్క దక్షిణాన వుండి, ద్వీపకల్పం యొక్క పశ్చిమ మధ్యభాగంలో వెలసినది. ఇది 11°-31' మరియు 180°-45'



@KTBS
NOT TO BE REPUBLISHED

ఉత్తర అక్షాంశాలు అదే విధంగా 74°-12' మరియు 78° - 40', తూర్పు రేఖాంశాల మధ్యద విస్తరించినది. మనరాష్ట్రం బీదరు జిల్లాలో ఔరద్ తాలుకు నుండి ఉత్తరాన చిట్ట చవరిలో

వున్న చామరాజనగరం జిల్లావరకు మొత్తం 750 కి.మీ. పొడవు వున్నది. పడమట నుండి తూర్పుకు 400 కి.మీ. వెడల్పుగా వున్నది. ఉత్తర కన్నడ జిల్లా కారవార, పూర్తిగా పడమటగా ఉండగా కోలారు జిల్లాలోని ముళబాగిలు తాలూకా తూర్పున చివరగా వున్నది. కర్నాటక రాష్ట్రం భూమిని మరియు నీటిని సరిహద్దులుగా పొంది ఉన్నది. పడమటన అరేబియా సముద్రం, ఉత్తరాన మహారాష్ట్ర, తూర్పున ఆంధ్రప్రదేశ్, ఈశాన్యంలో తెలంగాణ దక్షిణాన మరియు ఆగ్నేయంలో తమిళునాడు, నైరుతి వైపు కేరళ, వాయవ్యాన గోవా సరిహద్దులుగా ఉన్నవి. ఆకారంలో కర్నాటక జీడిపప్పును పోలివుండును.




కర్నాటక జిల్లాలు మరియు జిల్లా కేంద్రాలు

**వైశాల్యం :** కర్నాటక రాష్ట్రం 1, 91, 791 చదర కి.మి. విస్తరించి వున్నది. వైశాల్యంలో భారత దేశపు ఎనిమిదవ పెద్ద రాష్ట్రముగా మరియు 2011 నాటి జనాభా లెక్కల ప్రకారం 6, 10, 95,297 జనాభాను కలిగి, జనాభా విషయంలో తొమ్మిదవ స్థానాన్ని పొంది ఉంది. భారత దేశపు మొత్తం భౌగోళిక వైశాల్యంలో కర్నాటక వైశాల్యం 5.83 శాతం వున్నది.

> **మీరు తెలుసుకోండి**
>
> రాజ్యాంగలోని 371J విధిప్రకారం విధి కేంద్ర ప్రభుత్వం చే ప్రత్యేక హోదాను పొందిన సంక్షేమ (కల్యాణ) కర్నాటక జిల్లాలు – బీదర్, రాయచూరు, కలబురగి, కొప్పళ, యాదగిరి, బళ్ళారి, విజయనగర.

నేడు మన రాష్ట్రంలో 31 జిల్లాలు వున్నాయి. ఈ జిల్లాలలో మొత్తం 239 తాలూకాలూ, 745 హోబళ్ళు, 347 పట్టణ వ ఎరియు నగరాలు 29,483 గ్రామాలు ఉన్నాయి. విస్తీర్ణం లో బెళగావి జిల్లా చాలా పెద్దది. మరియు బెంగళూరు నగరం అతి చిన్న జిల్లా. బెంగళూరు కర్నాటకకు రాజధాని. పరిపాలనా సౌలభ్యం కొరకు కర్నాటకను నాలుగు విభాగాలుగా విభజించనారు. అవి ఏవనగా బెంగళూరు, మైసూరు, బెళగావి మరియు కలబురగి.

**భౌగోళిక విభాగాలు**

కర్నాటక రాష్ట్రం భారత ద్వీప కల్పంలో ఒక భాగంగా ఉంటూ విభిన్న భౌతిక లక్షణాలను కల్గి ఉన్నది. దీని దక్షిణ భాగం ఎన్నో హెచ్చు తగ్గులు కల్గిన భూస్వరూపాలను కల్గి వుండగా, ఉత్తర భాగం విశాలమైన మైదానం కల్గి ఉన్నది. తీర ప్రాంతాలు, పర్వత ప్రాంతాల మధ్య విశిష్టమైన రీతిలో భేదాలు కల్గి ఉన్నది. భూమి ఈశాన్యం వైపున కొంత ఏటవాలుగా ఉండగా, పశ్చిమాన ఎక్కువ ఏటవాలుగా ఉన్నది, మధ్యలో కొండల వరుసలు, లోయల వరుసలు చూడవచ్చును. ఈ రాష్ట్రంలో ఎక్కువ ప్రాంతాలు సముద్ర మట్టానికి 450 నుంది 900 మీటర్ల ఎత్తులో ఉన్నవి. కొన్ని భాగాలలో 1800 మీటర్ల కంటే ఎత్తైన భాగాలున్నాయి.

భూమి ఉపరితలపు లక్షణాలనాధారంగా కర్నాటకను మూడు సహజ విభాగాలుగా విభజింప బడినది. (1) తీరమైదానాలు (2) పర్వత ప్రదేశాలు (3) మైదాన ప్రదేశాలు.

**1. తీరమైదానాలు**

భాషా ప్రాతిపదికప్పై రాష్ట్రాల విభజన జరిగిన తరువాత కర్నాటకకు సముద్ర తీరం మరియు తీర మైదానం లభించాయి. ఈ ప్రకృతి విభాగము అరేబియా సముద్రం మరియు మలెనాడు మధ్య విస్తరించనది. ఇది దక్షిణంలో మంగళూరు నుండి ఉత్తరంలో కారవార వరకు 320 కి.మీ. పొడవుగా వుంది. దీని వైశాల్యం 12 నుండి 6–4 కి.మీ. వెడల్పు గావుంది. దక్షిణ ప్రాంతన్ని విశాలంగా ఉండి ఉత్తరం వైపుకు పోయేకొద్ది వెడల్పు తగ్గి, చాలా చోట్లలో ఏటవాలుగా ఉన్నది దీని ఎత్తు సముద్ర మట్టానికి 200 మీటర్ల పైన ఉన్నది. దీనిని **'కెనరా లేదా కర్నాటక**

© KTBS NOT TO BE REPUBLISHED

తీరం' అని కూడా అంటారు సముద్రపు కోత ద్వారా సృష్టించబడిన తీరప్రాంతాలు గుండా వేగంగా ప్రవహించే నదులు ఎశ్చురీస్ (నదీముఖద్వారాల)ను ఏర్పరుస్తున్నాయి. అయితే ఈ ప్రాంతాల్లో డెల్టా ప్రాంతాలు లేవు.

సముద్ర తీరం పొడవునా ఎన్నో ఓడరేవులున్నవి. వాటిలో **'నవ మంగళూరు'** కర్నాటక రాష్ట్రంలోని అతి పెద్ద ఓడరేవుగా పిలువబడుచున్నది. భట్కళ, మల్పే, కారవార, కుమట, బెలేకెరే మరియు హొన్నావర చేపల రేవులను కల్గి ఉన్నవి. ఇక్కడ ఎన్నో సుందరమైన సముద్ర తీరాలు పర్యాటకులను ఆకర్షిస్తూ ఉన్నవి. అవి ఏమనగా మంగళూరు సమీపాన ఉన్న సోమేశ్వర, ఉళ్ళాల, పణంబూరు, ఉడుపి సమీపాన గల మల్పే, కారవార, హొన్నావర సమీపాన ఉన్న ముర్డేశ్వర, మరవంతె మరియు గోకర్ణ సమీపాన ఉన్న ఓం బీచ్ ప్రముఖమైనవి. సముద్ర తీరాన ఎన్నో చిన్న చిన్న ద్వీపాలున్నవి. వాటిలో మల్పె సమీపాన వున్న సెయింట్ మేరి ద్వీపం (కోకోనట్ ద్వీపం) కారవార సమిపాన ఉన్న అంజద్వీపం, దేవగడ, కాంజిగుడ్డ ద్వీపాలు మొదలైనవి. తీర ప్రాంతాన నివసించే ప్రజల ముఖ్యవృత్తి – చేపలు పట్టుట వ్యవసాయం చేయడం కూడా మరొక ముఖ్యమైన వృత్తి. ఇక్కడ జీడిపప్పు, కొబ్బరి, వక్క , ఏలక్కి మరియు వరి పంటలను పండించెదరు. దక్షిణ కన్నడ, ఉడుపి మరియు ఉత్తర కర్నాటకలు తీర ప్రాంతపు జిల్లాలై ఉన్నాయి.

**2. పర్వత (మలెనాడు) ప్రదేశం :**

మన రాష్ట్రపు పశ్చిమ కనుమలనే మలెనాడు అంటారు. దీనినే ''సహ్యాద్రి పర్వతాలు'' అని కూడా అంటారు మలెనాడు ఉత్తర దక్షిణాన సముద్ర తీర రేఖకు సమానాంతరంగా విస్తరించి ఉన్నది. పశ్చిమాన లోతైన ఏటవాలు ప్రదేశాలు వుండగా, తూర్పు వైపుకు పోతూ క్రమంగా, నిధానంగా అంచెలంచెలుగా ఏటవాలుగా అయినవి. వీటినే కనుమలు అని అంటారు. ఇవి 650 కి.మీ. పొడవునూ, 50–76 కి.మి. వెడల్పును కల్గి ఉన్నవి. వీటి సరాసరి ఎత్తు సముద్ర మట్టానికి సుమారు గా 900 నుండి 1500 మీటర్ల వరకు ఉన్నది. ఈ పర్వతాలు అరేబియా సముద్రం మీదుగా వర్షాన్ని మోసుకుని వచ్చే మేఘాలను అడ్డగించి 200 సె.మి. కంటే ఎక్కువ వర్షపాతం కల్గడానికి ఇవి తోడ్పడతాయి. ఇక్కడ ఉన్న ఎత్తైన శిఖరాలు ఏవనగా ముళ్ళయ్యనగిరి, కుదురెముఖ, కల్లత్తగిరి, రుద్రగిరి, దేవీరమ్మన గుడ్డ మొదలగునవి. ఇవి చిక్క మంగళూరు జిల్లాలో ఉన్నవి. ఇవి కాక. బల్లాళరాయన దుర్గ, మెర్తిగుడ్డ, పుష్పగిరి, కొడచాద్రి మొదలగు పడమటి కనుమలలోని ఎత్తైన శిఖరాలు, వీటి అన్నిటిలోనూ ముళ్ళయ్యనగిరి (1913 మి) శిఖరం రాష్ట్రంలోనే ఎత్తైనది.

**మీరు తెలుసుకోండి**

- కర్నాటక ముఖ్యద్వారం అని నవమంగలూరు ఓడరేవును అంటారు.
- సెంట్ మేరిస్ ద్వీపం స్థానికంగా తోన్సేపార్ అని అంటారు.
- మురుడేశ్వర సమీపంలో నేత్రాణి ద్వీపముంది. ఇచ్చట పావురాలు అధికంగా ఉంటాయి. కావున దీన్ని పిజన్ ఐల్యాండ్ అని అంటారు.

©KTBS NOT TO BE REPUBLISHED

**పర్వత ఘాట్‌లు :**

కర్నాటకలో తూర్పు మైదానాల నుండి పడమటి కనుమలను దాటి తీర మైదానాలకు వెళ్ళే దారులను పర్వత మార్గాలు లేదా కొండల వరుసల మధ్యగల దారులు (Ghat sections) అని అంటారు. ప్రముఖ పర్వత మార్గలు అనగా :

1. **చార్మాడి ఘాట్ :** మంగళూరు మరియు చిక్క మంగళూర్ల మధ్య సంపర్కం కల్పిస్తుంది.
2. **శిరాడి ఘాట్ :** ఇది హాసన, సకలేశపుర – మంగళూరుల మధ్య సంపర్కం కల్పిస్తుంది.
3. **ఆగుంబె ఘాట్ :** శివమొగ్గ మరియు ఉడుపి మధ్య సంపర్కం కల్పిస్తుంది.
4. **హులికల్ ఘాట్:** ఈ ఘాట్ రోడ్డు శివమొగ్గ, కుందాపుర మధ్య సంపర్కం కల్పిస్తుంది.




ఎత్తైన ప్రాంతాల (మలెనాడు)లో వర్షపాతము ఎక్కువగా ఉండటం వలన ఈ ప్రదేశం అందమైన దట్టమైన సతత హరితారణ్యాలను కల్గి వున్నది. ఇది కర్నాటకలో ఎన్నో నదులకు జన్మస్థానమయినందున, ఇక్కడున్న లోతైన ఏటవాలు ప్రదేశాలకు ప్రవహించనపుడు అత్యంత సుందరమైన జలపాతాలు ఏర్పడినవి వాటిలో భారత దేశంలోనే ఎత్తైన జోగ్ జలపాతం (శరావతి నది) కూడా వున్నది. ఉంచళ్ళి, మగోడు, గోకాక్, శివనసముద్రం, అబ్బి జలపాతాలు ప్రముఖమైనది. ఈ నదులు లోయలను, కనుమలను కూడా ఏర్పరచినవి. ఇక్కడ కాఫీ, టీ, రబ్బరు మరియు మసాలా దినుసులు, సుంగంధ ద్రవ్యాలు సమృద్ధిగా పండును. ఎక్కువగా కాఫీ పంటలు పండించడం వలన చిక్క మంగలూరును '**కాఫి నాడు**' అని అంటారు. కొడగు జిల్లాలో చల్లటి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండుట వలన దానిని '**కార్నాటక కాశ్మీర్**' అని అంటారు. **నారింజ** పండ్లు కొడగు జిల్లాలో సమృద్ధిగా పండుటవలన ఈ జిల్లాను '**నారింజ భూమి**' అని అంటారు. మలెనాడు ప్రదేశాన్ని '**జీవవైవిధ్యతా కేంద్రంగా**' గుర్తించి రక్షణను కల్పించినారు. హాసన్, కొడగు, శివమొగ్గ మరియు చిక్క మంగళూరు మలెనాడు యొక్క జిల్లాలు.

©KTBS NOT TO BE REPUBLISHED

**3. మైదాన ప్రదేశం :**

> **కార్యకలాపం:**
> మీ జిల్లా ఏ ప్రాకృతిక విభాగం లో వున్నది? సరిహద్దు జిల్లాలను పేర్కొని ప్రత్యేక లక్షణాలను పట్టిక చెయండి.

తూర్పు మలనాడులో విశాలమైన మైదానం వుండి, సరాసరి 450 నుండి 760 మీ ఎత్తున ఉన్నది. ఈ ప్రాంతం కృష్ణ, తుంగభద్ర మరియు కావేరి నదుల నీటి ప్రవాహాలతోగల ప్రదేశాలను కూడివుంది ఇక్కడ ఎన్నో చోట్ల పర్వత శ్రేణులను చూడవచ్చును. తూర్పు వైపున భూమి ఏటవాలుగా వుండి, ఉత్తరం నుండి దక్షిణం వరకు ఎత్తు క్రమంగా పెరుగి ఉంటుంది. మైదానాలను రెండు భాగాలుగా విభజిం వచ్చును అవి ఏవనగా i) ఉత్తర మైదానాలు ii) దక్షిణ మైదానాలు.

**i) ఉత్తర మైదానాలు :** ఇది విశాలంగా ఉండి నల్లరేగడి మట్టితో విస్తరించి ఉన్నది. సముధ్ర మట్టానికి 365 నుంది 610 మీటర్ల ఎత్తులో ఉన్నది. అక్కడక్కడ కొండలు, గుట్టలతో ఈ ప్రాంతం నిండి ఉన్నది. వాటిలో నరగుంద కొండ, పరసగడ గుట్ట, గురుమిట్కల్ గుడ్డ, ఇళకల్ గుట్ట ముఖ్యమైనవి. తూర్పున ఉన్న సవదత్తి మరియు బాదామి ప్రాంతాలలో వున్న కొన్ని సున్నపూరాయి శిఖరాలు సబ్బుగా ఉండి. చాలా హెచ్చు తగ్గుల భూభాగాలకు దారి తీసాయి. దాదాపు 62 మీటర్ల ఎత్తునుండి ప్రవహిస్తున్న నది ఘటప్రభ వలన గోకాక్ జలపాతం ప్రసిద్ధి చెందింది. ఇవేకాక చాయ భగవతి మరియు సోగల జలపాతాలు ఉత్తర మైదాన ప్రాంతంలో వున్నవి. బీదర్, విజయపురం, కలబురగి, యాదగిరి, గదగ్, కొప్పళ, రాయచూరు, బళ్ళారి, హావేరి, బాగలకోట జిల్లాలు మరియు ధారవాడ, బెళగాం జిల్లాలోని కొన్ని భాగాలు ఉత్తర మైదాన ప్రాతంలో ఉన్నవి. వేసవి కాలంలో ఎక్కువ వేడిగా ఉండటం వలన ఈ ప్రాంతం అధిక **ఉష్ణోగ్రత గల ప్రాంతం** (వేడి భూమి) అని పేరుపొందినది. ఈ ప్రాంతంలో పాడి పంటలేవనగా జొన్న, సద్దలు, వేరుశనగ, ప్రత్తి మరియు పప్పు ధాన్యాలు.

**ii) దక్షిణ మైదానాలు :** ఇది ఉత్తరాన తుంగభద్రానది ప్రాతంనుండి దక్షిణాన చామరాజనగర్ జిల్లావరకు విస్తరించినది. ఇది చాలావరకు ఎర్రమట్టిని కల్గి వున్న పీఠభూమి. ఇది ఎన్నో ఎత్తు పల్లాలను కల్గి సముద్ర మట్టానికి 900 నుంది 975 మీటర్ల ఎత్తులో ఉన్నది. ఇది ఉత్తరపు మైదానం కంటే ఎత్తున ఉండి, తూర్పువైపున ఏటవాలుగా ఉన్నది. ఇది ఎన్నో కొండలతో కూడిన ప్రాంతం. అవి ఏవనగా చిత్రదుర్గలోని కొండలూ, బెంగళూరు గ్రామాంతర జిల్లాలోని నారాయణ దుర్గ, సావనదుర్గ, శివగంగ, తుమకూరు జిల్లాలోని మధుగిరి కొండ. మధుగిరి కొండ ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఏకశిలా కొండ: చిక్క బళ్ళాపుర జిల్లాలోని నందికొండ, చెన్నకేశవకొండ, మరియు స్కందగిరి కొండ(హరిహరేశ్వర కొండ) మండ్య జిల్లాలోని ఆదిచుంచనగిరి, చామరాజనగర జిల్లాలోని బిళిగిరి రంగన కొండ, మలెమహాదేశ్వర కొండ, గోపాలస్వామి కొండ,

©KTBS NOT TO BE REPUBLISHED



ముళ్ళయ్యన గిరి



ఏకశిలా కొండ – మధుగిరి

> **కార్యాచరణం**
> మీ జిల్లా యొక్క భౌగోళిక వైవిధ్యత గురించి టిప్పణి రాయండి.

మైసూరు జిల్లాలోని చాముండి కొండ ప్రముఖమైనవి. అంతేకాక ఈ ప్రాంతం వర్షచ్ఛాయా ప్రాంతంగా ఉన్నది. కావేరి, పాలార్, పెన్నార్ ఇక్కడ ప్రవహిస్తున్న ముఖ్య నదులు రాగి, వరి, చెరకు, వేరుశనగ, మల్బరీ చెట్లు, కూరగాయలు, ఫలాలు, పుష్పాలు మొదలగునవి ఇక్కడి ముఖ్యమైన పంటలు. బెంగళూరు నగర, బెంగళూరు గ్రామీణ, బెంగళూరు దక్షిణ (రామనగర), దావణగెరె చిత్రదుర్గ, తుమకూరు, కోలార్, చిక్కబళ్ళాపురం, మండ్య, మైసూరు మరియు చామరాజనగర మొదలగు జిల్లాలు దక్షిణ మైదాన ప్రాంతంలో ఉన్న జిల్లాలు.

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. కన్నడ రాజ్యోత్సవాన్ని _________ వ తేదీన జరుపుకుంటాం.
2. కర్నాటక అని మరలా నామకరణం చేసిన సంవత్సరం _________
3. _________ రాష్ట్రం కర్నాటకకు తూర్పున ఉంది.
4. కర్నాటక యొక్క _________ జిల్లా విస్తీర్ణంలో అతి పెద్దది.
5. కర్నాటక భారత దేశంలో _________ వైపు ఉంది.
6. మాల్పే సమీపంలో _________ ద్వీపం ఉంది.
7. కర్నాటక పశ్చిమ ఘట్టాల భాగాన్ని _________ కొండలని పిలుస్తారు.
8. ఆగుంబె ఘాట్‌లు _________ మరియు _________ స్థలాలను కలుపుతుంది.

9. కర్నాటక యొక్క కాశ్మీర్ అని ________ జిల్లాను అంటారు.

**II. ఈ క్రింది ప్రశ్నలను సమూహాలలో చర్చించి సమాధానాలు రాయండి.**

10. కర్నాటకలో అక్షాంశం మరియు రేఖాంశాల యొక్క పరిడిసి రాయండి.
11. మన పొరుగు రాష్ట్రాలకు పేరు రాయండి.
12. కర్నాటకలోని నాలుగు పరిపాలనా విభాగాలు ఏవి?
13. భారతదేశంలో కర్నాటక భౌగోళిక స్థానాన్ని తెలపండి.
14. కర్నాటకలోని ప్రధాన సహజ విభాగాలను తెలపండి ?
15. మలెనాడు ప్రాంతం యొక్క లక్షణాల గురించి రాయండి.
16. కర్నాటక తీర మైదానాల గురించి రాయండి.
17. దక్షిణ మైదానాలలోని ప్రధాన కొండలను పేర్కొనండి.
18. పశ్చిమ కనుమలలో ప్రధాన ఘాట్‌లు ఏవి?

**III. జతపరచి రాయండి:**

| | |
|---|---|
| i) జోగ్ జలపాతం | ఎ) మంగళూరు |
| ii) ఓం బీచ్ | బి) ఉత్తర మైదానం |
| iii) నంది గిరిధామ | సి) శరావతి నది |
| iv) ఏక శిలా కొండ | డి) గోకర్ణ |
| v) వేడి ప్రదేశం | ఇ) చిక్క బళ్ళాపురం |
| | ఎఫ్) మధుగిరి కొండ |

NOT TO BE REPUBLISHED @KTBS

**IV. కార్యాచరణాలు :**

1. కర్నాటక భూపటాన్ని రూపొందించి, జిల్లాలను గుర్తించి వాటికి పేర్కొనండి మరియు అక్షాంశ, రేఖాంశ పరిధులను తెలపండి.
2. మలెనాడు మరియు కోస్తా జిల్లాలను కర్నాటక భూపటంలో గుర్తించి, పేర్లు వ్రాసి, ప్రఖ్యాతగాంచిన జలపాతాల చిత్రాలను సంగ్రహించండి.

**V. కార్యయోజనం :**

1. మీ భోధకుని సహాయంతో మీ జిల్లా / నగరం యొక్క భూపటంను తయారు చేసి, అక్షాంశం మరియు రేఖాంశాల స్థానం, పొరుగు జిల్లాలను లేదా ఇతర ప్రాంతాలను

అధ్యాయం – 11

# కర్నాటక నైసర్గిక సహజ వైవిధ్యం

K6K7H9

ఈ అధ్యాయంలో మనం ఈ క్రింది వాటిని నేర్చుకుందాం

- కర్నాటక వాతావరణం యొక్క ముఖ్య లక్షణాలు.
- కర్నాటకలో ఋతువులననుసరించి శీతోష్ణస్థితిలో వచ్చే మార్పులు.
- కర్నాటకలో ఋతువుల ననుసరించి జరిగే వర్షపాత విస్తరణ పరిణామాలు.
- కర్నాటకలోని మట్టి రకాలు, వాటి విస్తరణ.
- కర్నాటకలోని సహజ వృక్ష జాలం, రకాలు, విస్తరణ, జంతు సంపద.

## కర్నాటక శీతోష్ణస్థితి

కర్నాటక ఉష్ణమండల ఋతుపవన శీతోష్ణస్థితి కలిగి ఉన్నది. వేసవి కాలంలో ఎక్కువ వేడిగా ఉండి ఆర్ద్రతను కల్గి ఉండడం, చలికాలంలో చల్లగా వుండి పొడిగా ఉండడం. ఈ శీతోష్ణ స్థితి ముఖ్య లక్షణం. ఈ శీతోష్ణస్థితి అప్పుడప్పుడు మారుతూ ఉంటుంది. ఈ విధంగా ఉండటానికి, భౌగోళిక స్థానం, సముద్రం తీరం, భౌతిక నైసర్గిక లక్షణాలు, వృక్షవర్గ సమూహాలు మరియు ఋతుపవనాలు మొదలగునవి ముఖ్య కారణాలు. కనుక సంవత్సరపు శీతోష్టస్థితి, వర్షపాత విస్తరణ రాష్ట్రమంతటా ఒకే రకంగా ఉండదు.

**వాతావరణ ఋతువులు:** భారతదేశం వలె కర్నాటక వార్షిక శీతోష్ణస్థితిని నాలుగు భాగాలుగా విభజింపవచ్చును.

1. వేసవి కాలం (మార్చి – మే)
2. వర్షాకాలం (జూన్ – సెప్టెంబర్)
3. తిరోగమున ఋతు పవన కాలం (అక్టోబర్ – నవంబర్)
4. చలి కాలం (డిశంబర్ – ఫిబ్రవరి)

1. **వేసవి కాలం :** ఈ కాలంలో ఉష్ణోగ్రత అధికంగా ఉంటుంది. వాతావరణం పొడిగా ఉంటుంది. మార్చి తరువాత ఉష్ణోగ్రత రాష్ట్రమంతా ఒకే విధంగా పెరుగుతుంది. ఏప్రిల్, మే నెలల్లో గరిష్ట స్థాయికి చేరుకుంటుంది రాయచూరులో సాధారణంగా ప్రతి సంవత్సరం 45.6$^{0}$ సె. ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. కనుక అది మన రాష్ట్రంలోనే అధిక ఉష్ణోగ్రత నమోదు అయ్యే ప్రాంతంగా ఉన్నది. ఉత్తర మైదానాల్లోని ఇతర జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రత

© KTBS NOT TO BE REPUBLISHED

పెరుగు తుంది. మొత్తానికి ఈ సమయాన మొత్తం కర్నాటకలో వాతావరణం వేడెక్కుతుంది. ఉత్తర మైదానంలో ఆర్ద్రత ప్రమాణం దక్షిణ మైదానం కంటే తక్కువగా ఉంటుంది. వేసవి కాలంలో అధిక ద్రవీభవనం వలన వర్షపు మేఘాలు ఏర్పడి, ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షం కురుస్తుంది. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ళు కూడా పడును. ఇవి సాధారణంగా మిట్ట మధ్యాహ్నం కొంతసేపు మాత్రం కురుస్తాయి. ఈ జల్లులు కాఫీ మొక్కలు పువ్వులు వికసించటానికి సహకరిస్తాయి. కనుక ఈ రకపు వర్షాన్ని '**కాఫీ పువ్వుల వర్షం**' అని, అంతేకాక ఈ జల్లలు మామిడి. పంటకు సహాయం చేస్తుంది. కాబట్టి దీనిని ''**మామిడి జల్లులు**'' అని కూడా పిలుస్తారు. కర్నాటక రాష్ట్ర సరాసరి వార్షిక వర్షపాతంలో 7% ఈ కాలంలోనే కురుస్తుంది.

2. **వర్షాకాలం :** దీనిని నైరుతి ఋతు పవనాల కాలం అని కూడా అంటారు అరేబియా సముద్రం మీదుగా వీచే ఈ గాలులు తేమ అంశాన్ని కలిగి ఉండి. పడమటి కనుమలను ఢీకొని అత్యధిక వర్షాన్ని కురిపిస్తాయి. ఈ పవనాలు తూర్పువైపుకు వెళ్ళేకొద్ది వర్షం తగ్గుతుంది. అందువలన తూర్పు మైదానం వర్షపు నీడ ప్రాంతంగా మారుతుంది. ఆగుంబె అధిక వర్షపాతం గల ప్రదేశం. కనుక ఈ ప్రాంతాన్ని దక్షిణ చిరపుంజి అని అంటారు భాగమండల మరియు హులికల్‌లు కూడా అధిక వర్షం కురిసే స్థలాలు. చిత్రదుర్గలోని బెళ్లకెరె సమీపాన ఉన్న 'నాయకన హట్టి' లో అతి



తక్కువ వర్షపాతం కురిస్తుంది. ఈ కాలంలో రాష్ట్ర మంతటా అదిక ఉష్ణోగ్రతతో పాటు అధిక ఆర్ద్రతను కలిగి ఉండును. రాష్ట్రమంతటా మేఘాలతో కూడిన వాతావరణం ఉండును. ఈ కాలంలో రాష్ట్రము సరాసరి వర్షపాతంలో 80% వర్షాలు కురుస్తాయి. ఇది ఖరీఫ్ పంటల సాగుకు సహాయపడుతుంది.

3. **తిరోగమన ఋతుపవనాల కాలం :** దీనిది 'ఈశాన్య ఋతుపవనాలు' అని కూడా అంటారు. ఉత్తర భారత దేశంలోని అల్పపీడనం కారణంగా నైరుతి ఋతుపవనాల వల్ల ఈశాన్య గాలులు నైరుతి వైపునకు వీస్తూ తిరోగమిస్తాయి. ఈ పవనాలు భూమి పైనుండి వీచులు వలన వర్షాన్ని తీసుకొనిరావు. అయితే బంగాళా ఖాతం పైనుండి వీచుట వలన దక్షిణ మైదాన జిల్లాల్లో కొద్దిగ వర్షం కురుస్తుంది. బంగాళాఖాతం పైనుండి ప్రచండ పవనాల వలన నవంబర్, డిసెంబర్ నెలలో వర్షం కురుస్తుంది. ఈ ఋతువులో రాష్ట్రంలో 12% శాతం వర్ష కురుస్తుంది. ఈ కాలంలో వాతావరణం ఒకేలా ఉండదు.

4. **చలికాలం:** ఈ కాలంలో తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ. ఆర్ద్రత, తక్కువ వర్షపాతం మరియు స్వచ్ఛమైన ఖాలి ఆకాశాన్ని చూడవచ్చును. సరాసరి ఉష్ణోగ్రత $25^{\circ}$ నుండి $27^{0}$ సెల్షియస్, జనవరి నెలలో అతి తక్కువ ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. దీనిని 'కర్నాటక విహార యాత్ర' నెల అని అంటారు. ఈ సమయాన బెళగావిలో కనీస ఉష్ణోగ్రత $6.7^{\circ}$ సె॥ వుంటుంది. ఉత్తర ప్రాంతపు జిల్లాలో తక్కువ ఉష్ణోగ్రత ఉండును. ఉదా: విజయపుర, కలబురగి మరియు బీదర్‌లలో చలికాలంలో వర్షపాత విస్తరణ తక్కువగా ఉంటుంది. అనగా రాష్ట్రపు సరాసరి వర్షపాతంలో 1% భాగం కురుస్తుంది. కొన్నిసార్లు తెల్లవారు జామున దట్టమైన పొగ మంచు కన్పించును.

**వర్షపాతం:** మలెనాడు మరియు తీరప్రాంతం భాగాలు అధిక వర్షం వచ్చే ప్రదేశాలు. తూర్పు భాగపు మైదానాలు తక్కువ వర్షం కురియు ప్రదేశాలు. అకాలిక మరియు అసమాన వర్ష పాతంలో రాష్ట్రంలో అప్పుడప్పుడు కరువు. వరదలు సంభవిస్తుంటాయి.

> **కార్యాచరణం**
>
> వేసవి కాలం, చలికాలం మరియు వర్షాకాలాలో మనం ఇష్టపడు కాలం ఏది? ఎందుకు కారణం ఇవ్వండి.

## కర్నాటకలోని మట్టి

భూమిపై ఉన్న పలుచని పొరనే మట్టి అని అంటారు. వ్యవసాయాభివృద్ధికి సారవంతమైన మట్టి అవసరము. కర్నాటకలో వివిధ రకాలయిన మట్టి వనరులు లభించును. ఈ మట్టిని నాల్గురకాలుగా విభజింపవచ్చును. (1) ఎర్రమట్టి (2) నల్లరేగడి మట్టి (3) ల్యాటరైట్ మట్టి (4) తీరప్రాంతపు ఒండ్రు మట్టి.

©KTBS NOT TO BE REPUBLISHED

1. **ఎర్రమట్టి:** ఇది గ్రానైట్, నీస్ శిలాద్రవ్యాలతో తయారు చేయబడింది. ఈ మట్టిలోని ఇనుప ఆక్సైడ్ పరివర్తన చెందటం వలన ఇది ఎరుపు రంగును పొందింది. ఈ మట్టిలో సున్నం మరియు ఉప్పు ఎక్కువగా ఉంటుంది తక్కువ సేంద్రీయ పదార్థం ఉంటుంది మరియు ఎక్కువ తేలికగా ఉండటం వలన ఈ మట్టిలో సారం తక్కువ. తేమ నిలుపుదల సామర్థ్యం తక్కువ . ఈ మట్టిలో తృణధాన్యాలైన రాగి, నవనె, సజ్జలు, జొన్నలు, ఆరకలు పొగాకు, ద్విదళ ధాన్యాలు, వేరుశనగ మొదలగు వర్షాధార పంటలు ఈ మట్టిలో పండును. ఈ నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో వరి, చెరకు, బంగాళదుంపలు, కూరగాయలు అరటి, కొబ్బరి, వక్క మొదలైన వాటిని పండించడానికి అనుకూలం. తుమకూరు, బెంగళూరు గ్రామీణ, బెంగళూరుదక్షిణ (రామనగర), చిక్కబళ్ళాపురం, కోలారు, చామరాజనగరం, మండ్య, మరియు మైసూరు జిల్లాలలో ఈ మట్టి కనబడుతుంది.

2. **నల్లరేగడి మట్టి:** ఇది బసాల్ట్ రాక్ యొక్క శిథిలీకరణం నుండి ఏర్పడతుంది. ఇది ఎక్కువగా మెగ్నిషియం, అల్యూమినియం మరియు ఇనుప ఆక్సైడ్‌లను కలిగి వున్నాయి. దీనివలన ఇది నలుపు రంగులో ఉండును. దానిని నల్లపత్తినేల (Black Cotton Soil) అని కూడా అంటారు. ఈ మట్టికి తేమను నిలువ ఉంచుకునే శక్తి ఉంటుంది. ఈ మట్టిలో పత్తి, జొన్న, సూర్యకాంతి, మిరపకాయ, మొక్కజొన్న, చిక్కుడు, చెరకు, ఉల్లి మరియు వరి సాగు చేస్తారు. ఈ మట్టి ఉత్తర కర్నాటక జిల్లాల్లో విస్తృతంగా వ్యాపించింది. ఈ రకమైన నల్లమట్టి ధారవాడ, గదగ్, బళ్ళారి, కొప్పళ, కలబురగి, యాదగిరి, బాగలకోట, బెళగావి, చిత్రదుర్గ మరియు చామరాజనగర జిల్లాల్లో పంపిణీ చేయ బడింది.

3. **ల్యాటరైట్ మట్టి:** ఈ రకమైన మట్టి అత్యధిక ఉష్ణోగ్రత, అధిక వర్షపాతం గల ప్రదేశాలలో కనబడుతుంది. నీటలో కరిగే స్వభావం గల సున్నం మరియు సిలికేటులు వర్షపు నీటిలో కరిగి క్రింది పొరలలో చేరి స్థిరపడతాయి. కరగని గుణంగల ఇనుము, మరియు అల్యుమినియం పై పోరలలో మిగిలిపోతాయి, ఇది వర్షాకాలంలో మెత్తబడి, వేసవి కాలలో ఎండి గట్టిపడి ల్యాటరైట్ శిల అవుతుంది. ఈ రాతిని కట్టడాల నిర్మాణాలలో ఉపయోగిస్తారు. ఈ మట్టిలో జీడి, కాఫి, టీ, ఏలకులు, మిరియాలు, రబ్బరు మరియు కొబ్బరి వంటి పంటలు పండిస్తారు ఉత్తర కన్నడ, ఉడుపి, దక్షిణ కన్నడ, కొడగు, చిక్కమగలూరు, శివమొగ్గ, బెళగావి మలెనాడు జిల్లాలలో ఈ రకం మట్టి ఎక్కువగా పంపిణీ చేయబండింది.

NOT TO BE REPUBLISHED @KTBS




NOT TO BE PUBLISHED

4. **తీర ప్రాంతపు ఒండ్రు మట్టి:** నదులు, సముద్రాల ప్రవాహాల ద్వారా కొట్టుకుని వచ్చి నిక్షేపించిన మట్టి, సముద్ర తీర ప్రాంతంలో సంగ్రహించి నిర్మాణమైనది. ఇది రాష్ట్రంలోని తీర ప్రాంతాల జిల్లాలైన ఉడుపి, దక్షిణ కన్నడ మరియు ఉత్తర కన్నడ జిల్లాలలో ఈ మట్టి ఎక్కువగా కనబడును. ఈ మట్టిలో, ఇసుక మరియు బంకమట్టి కలిసివుండి, క్రుళ్లిన జీవపదార్థాలు సమృద్ధిగా ఉండును. వరి, జీడిపప్పు, కొబ్బరి, వక్క , అరటి మొదలగు పంటల సాగుకు ఈ మట్టి అనుకూలం.

## సహజ వృక్షసంపద

సహజంగా పెరిగే వివిధ రకాలయిన మొక్కలూ, వృక్షాలను 'సహజ వృక్ష సంపద' అని అంటారు. కర్నాటకలో వివిధ వృక్ష వర్గ సమూహం పుష్కలంగా ఉన్నది. వృక్షజాతులు జీవరాసుల సమతుల్య స్థితిని కాపాడుటలో ప్రముఖ పాత్ర వహిస్తున్నవి. వృక్షసంపద కలప, పరిశ్రమలకు ముడి పదార్థాలు, వంట చెరకు, మూలికలు తేనె మరియు వెదురును అందిస్తుంది. ఈ అరణ్య ప్రాంతాలు జంతువులకు ఆవాసం అయినది. ఏనుగు, పులి, సింహం, చిరుతపులి, అడవి ఎద్దు, జింక నెమళ్ళు మొదలగునవి కర్నాటక అటవీ ప్రాంతంలో నివసిస్తున్నాయి. ఈ అడవులు మానసిక ఉల్లాసాన్ని కల్గించే పర్యాటక కేంద్రాలు కూడా అయినవి. ఇవి వాతావరణ కాలుష్యాన్ని అదుపులో ఉంచును. శ్రీగంధం చెట్లు కర్నాటక అడవుల ప్రత్యేకత. దీనినుండి సుగంధ ద్రవ్యాలు, నైపుణ్యంతో చెక్కి చేసే వస్తువులు, సబ్బులూ, మందులు మొదలగునవి తయారు చేస్తారు. ఇవి ప్రపంచమంతా పేరుపొందినవి కనుక దేశ వ్యాప్తంగానే కాకుండ విదేశాలకు కూడా ఈ గంధపు వస్తువులను ఎగుమతి చేస్తున్నారు. దీనివలన కర్నాటక 'శ్రీగంధపు భూమి' అని ప్రసిద్ధ చెందింది.

## వృక్ష జాలం రకాలు

వృక్ష, వర్షపాతం, భూస్వరూపల మరియు మట్టి లక్షణాలా ఆధారంగా సహజ వక్షజాలాన్ని విభజించబడింది. అవి ఏవనగా (1) సతత హరిత అడవులు (2) ఆకురాల్చు అడవులు (3) మిశ్రమ అడవులు మరియు (4) పొదలు మరియు గడ్డి భూయులు.

1. **సతత హరిత అడవులు :** ఈ రకం అడువులు ముఖ్యంగా 250 సెం.మీ. కన్నా అధిక వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో పెరుగుతాయి. ఇక్కడి అధిక వర్షం మరియు ఉష్ణోగ్రత అడువులు దట్టంగా పెరగటానికి కారణం అయ్యాయి. ఎత్తైన ఈ చెట్ల చివర కొమ్మలు పందిరిలా ఒకదానికొకటి పెనవేసుకోవడం వలన సూర్య రశ్మి నేలను తాకదు. ఇక్కడ ముఖ్యంగా రోజ్‌వుడ్, బీట, టేకు, మత్తి, నంది, మహోగనీ, కినో దుప్ప, హొన్న, హెబ్బలసు వంటి పొడవైన చెట్లు పెరుగుతాయి. చెట్ల క్రింద దట్టమైన పొదలు వృక్షాలు పెరుగుతాయి. వివిధ రకాలైన మసాలాదినుసు పదార్థాలు, లవంగాలు, ఏలకులు, దాల్చిని, చెక్క, ఔషధి మూలికలు విస్తారంగా పెరుగును. ఈ రకమైన అరణ్యాలను ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, శివమొగ్గ, హాసన్, చిక్కమగలూరు, చామరాజనగర్ మరియు కొడగు జిల్లాలో చూడవచ్చును.

© KTBS NOT TO BE REPUBLISHED




2. **ఆకురాల్చు అడవులు :** చలికాలం తరువాత నీటి తేమ కొరత వలన వృక్షాలు ఆకులు రాల్చును తిరిగి వసంత ఋతువులో చిగురించును. కనుక వీటిని అకురాల్పు అడువులు అంటారు.సంవత్సరానికి సగటున 60-120సెం.మీ. వర్షంపడే ప్రాంతంలో ఇవి కనబడతాయి ఇటువంటి అడువులు చిక్క మగళూరు, మైసూరు, చామరాజనగర, హాసన్ జిల్లాల తూర్పుభాగం, తుమకూరు, చిక్కబళ్ళాపుర, కోలారు దక్షిణ భాగాలు, మండ్య, బెంగళూరుదక్షిణ (రామనగర) మరియు బెంగళూరులోని గ్రామీణ జిల్లాలు మొదలగు ప్రాంతాలో కన పడితాయి. టేకు, మహాగని, తేప, మామిడి, పనస, హొన్న, మత్రి, సాల్, శ్రీ గంధం మరియు వెదురు ఇచ్చట పెరుగు ప్రముఖ వృక్షాలు ఈ వృక్షాలు దట్టంగా పెరగవు.

3. **మిశ్రమ అడవులు :** నిత్యము సతత పచ్చటివర్ణంలో ఉండి విశాలమైన ఆకులున్న వృక్షాలు పెరిగే వృక్ష సమూహమే మిశ్రమఅడవులు. సగటున 120-150 సె.మీ. వరకు వర్షం

పడు భాగాలలో ఇటువంటి వృక్షసంపద కనిపించును. ఇటువంటి అడువులు ఉడుపి, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడలోని కొన్ని ప్రాంతాలు, కొడగు తూర్పు భాగం మరియు చిక్కమగళూరు, హాసన్ మరియు మైసూరు జిల్లాలో కనబడును. టేకు, మహాగని, మర్రి, శ్రీగంధం, పనస, వెదురు మొదలగునవి ఇక్కడ పెరిగే ప్రముఖ వృక్షాలు. ఈ వృక్షాలు వాణిజ్య విలువలు కలిగియున్నాయి.

4. **పొదలు మరియు గడ్డి భూములు :** కర్నాటకలో 60 సెం.మీ. కంటే తక్కువ వర్షం కురిసే ప్రాంతాల్లో ఇటువంటి వృక్ష జాతి కనబడుతుంది. వర్షాభావము, పొడిగా ఉండే వాతావరణం ఉన్నచోట ఈ రకమైన ముళ్లపొదలు పెరుగుతాయి. ఉదా: పవాసు కళ్లి, కసావి, తుయ్యి, ఖర్జూరం, తాటి చెట్లు ఇతర గడ్డిజాతులు ఇక్కడ పెరుగును. అక్కడక్కడ మద్ది, మర్రి, వేప మొదలైన వృక్షాలు కూడ పెరుగును. ఈ రకమైన, వృక్షజాలం, బీదరు, కలబురగి, యాదగిరి, రాయచూరు, కొప్పళ, విజయపురం, బళ్ళారి, చిత్రదుర్గ మొదలగు జిల్లాలలో విస్తరించినది.

తీరప్రాంతాల్లో ఉన్న నదీ ముఖద్వార భూములు, నదులు, నీటికయ్యలు, తీరప్రాంతాల్లోని సరస్సులు మొదలగు ప్రాంతాలలో ఈ వృక్షాలు పెరుగుతాయి. ఈ వృక్షాలు ఉప్పు నీటిలో పెరిగే ప్రత్యేక లక్షణాన్ని కల్గి ఉన్నాయి. వీటినే 'మ్యాంగ్రోవ్ వృక్షాలు' అంటారు. వీటి ఉనికి అంతంత మాత్రమే. సముద్ర మట్టానికి 1400 కి.మి. కంటే ఎత్తుగా ఉన్న ప్రాంతాలు చల్లటి వాతావరణం కల్గి వుండే భాగాలు కుదురేముఖ, బాబాబుడన్‌గిరి, (ఇనాం దత్తత్రేయ పీఠం) బిళిగిరి రంగన గుట్ట, కొడగు జిల్లాలోని బ్రహ్మగిరి మొదలగు గుట్టలపై పచ్చిక బయళ్లలో కూడిన ఏటవాలు ప్రాంతాలు ఉన్నాయి. లోతైన ఈ లోయలలో ఎన్నో అందమైన నీటి సరస్సులు, చిన్న చిన్న జలపాతాలు చూడవచ్చును. ఈ ప్రాంతాలలో ప్రత్యేకమైన 'శోలా అడవులు' పెరుగుచున్నవి.

> **మీరు తెలుసుకోండి**
> - బెంగళూరు సమీపంలోని రామోహళ్ళిలో అతిపెద్ద మర్రిచెట్టు ఉంది.
> - చిక్క బళ్ళాపురం జిల్లాలోని శిడ్లగట్ట తాలూకాలోని టి. వెంకటాపురంలో అతిపెద్ద వేపచెట్టు ఉంది.
> - హావేరి జిల్లాలోని సవణూరులో అతి పెద్ద చింతమాను ఉంది.

**అడవుల విస్తరణ :**

అన్ని రకాల అడవులను కలిపితే కర్నాటకలో నమోదు అయిన అటవీ ప్రాంతం 40649.30 లక్షల చ.కి. మీటర్లు. ఇది రాష్ట్రపు భూగోళ ప్రాంతంలో 22.71 శాతం భాగమున్నది. భారత దేశం లో ఎక్కవగా అడువులున్న రాష్ట్రాలలో కర్నాటక ఏడవ స్థానంలో ఉన్నది. ఉత్తర కన్నడ అధిక అరణ్య ప్రాంతము ఉన్న జిల్లా తరువాత శివమొగ్గ మరియు చామరాజనగర జిల్లాలు వరుసగా రెండవ మరియు మూడవ స్థానాల్లో ఉన్నవి. విజయాపురం అతి తక్కువ అరణ్య ప్రాంతం కల్గిన జిల్లా.

© KTBS NOT TO BE REPUBLISHED

కర్నాటకలో మొక్కలు, వృక్ష సంపద వలననే వన్య మృగసంపద కూడా ఉన్నది. విస్తారమైన అటవీ ప్రాంతమే దానికి కారణము ప్రపంచంలోని జీవ వైవిధ్య వేడి ప్రదేశాల్లో (Hot spots) పడమటి కనుమలు మన రాష్ట్ర సహ్యాద్రి పర్వత శ్రేణి కూడా వుంది. ఇది ఇటీవల ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రకటించబడింది. భారత దేశంలో మొత్తం ఏనుగులలో 21 శాతం మరియు పులలలో 18 శాతం మన కర్నాటకలోనే ఉన్నవి ఇవి కాకుండా చిరుత, అడవి పంది, అడవి ఎద్దులూ, జింకలు, ఎలుగు బంట్లు, ముళ్లపంది మొదలైన జంతువులు కలవు వివిధ రకాల పాములు మరియు రంగురంగుల పక్షులు కూడా ఉన్నాయి.




ప్రముఖ ఉద్యాన వనాలు – వన్యజీవి సంరక్షణా కేంద్రాలు

NOT TO BE REPUBLISHED @KTBS

పశ్చిమ కనుమల కేంద్రమైన కర్నాటకలోని మలెనాడు ప్రాంతం మాత్రం తన సహజ జీవవైవిధ్య సంప్రదాయాలను నిలబెట్టుకున్నది. దీనివలన ఈ ప్రాంతంలో వన్య ప్రాణులు ఎక్కువగా కనబడును. వన్య జీవుల గృహాలయిన కర్నాటక రాష్ట్రపు అడవుల ప్రాంతాలేవనగా; ఉత్తర కన్నడ మరియు బెళగావి భాగాలైన తీరప్రాంతాల భాగాలు, సహ్యాద్రి - మలెనాడులోని పర్వత శ్రేణులు ఉదా: ఇనాం దత్తాత్రేయ పీఠం (బాబా బుడనేగిరి) శ్రేణులు, బిళిగిరి రంగన కొండలు, మలై మహదేశ్వర గుట్ట, గోపాల స్వామి కొండలు మొదలైనవి. దక్షిణ మైదానంలో ఉన్నవి. రాణి బెన్నూరు, ఉత్తర మైదానంలో ఉన్న ప్రముఖ మృగాలయం. కర్నాటకలో 5 జాతీయ ఉద్యానవనాలు, 7 పక్షిధామాలు, 36 వన్య మృగ సంరక్షణ కేంద్రాలు ఉన్నవి.

**మీరు తెలుసుకోండి.**

- కర్నాటకలో ఐదు పులుల సంరక్షణా కేంద్రాలున్నాయి. బండీపుర, నాగర హొళె, బిళిగిరి రంగన బెట్ట, భద్రా మరియు కాళి పులి సంరక్షణా వలయం.
- కర్నాటకలోని ప్రసిద్ధ పక్షిధామం రంగనతిట్టు.

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. వేసవి కాలం __________, __________ నెలల్లో వస్తుంది.
2. అధిక వర్షం కురిసే ఋతువు __________
3. ఉత్తర కర్నాటకలో __________ మట్టి అధికంగా కనబడును.
4. సతత హరితవర్ణ కలిగిన అడవులు ఏడాదికి __________ సెం.మీ. కంటే అధిక వర్షం కురిసే ప్రదేశంలో ఉన్నాయి.
5. అత్యధిక అటవి ప్రాంతం __________ జిల్లాలో ఉన్నవి.

**II. క్రింది ప్రశ్నలను గుంపుల్లో చర్చించి సమాధానాలు రాయండి.**

6. కర్నాటకలోని నాల్గు ఋతువులను పేర్కొనండి.
7. కర్నాటకలో వర్షాకాలం గురించి రాయండి.
8. కర్నాటకలోని మట్టి రకాలను తెలపండి.
9. కర్నాటకలోని వివిధ సహజ వృక్షాలను తెలపండి.

10. కర్నాటకను శ్రీగంధపు భూమి అని ఎందుకు అంటారు?

11. కర్నాటకపు మన అడవులలో గల ప్రధాన వన్య జీవుల పేర్లు చెప్పండి.

**III. క్రింది వాటిని జతపరచండి:**

| | |
|---|---|
| i) ఆదిచుంచనగిరి | ఎ) పక్షిధామం |
| ii) మండగద్దె | బి) జాతీయ ఉద్యానవనం |
| iii) నాగరహొళె | సి) ఆకు రాల్చు అడవి |
| iv) శ్రీగంధం చెట్లు | డి) నెమలి ఆశ్రయ కేంద్రం |
| | ఈ) ఎర్రమట్టి |

**IV. కార్యాచరణం :**

1. కర్నాటకలోని వన్య మృగాల చిత్రపటాలను సేరకరించి ఒక ఆల్బం తయారు చేయండి. పక్షిధామ వన్యమృగాలయాలు గురించి ఒక పట్టికను తయారు చేయండి.

**V. కార్యయోజనం**

1. మీ జిల్లాలో కనబడు స్వాభావిక వృక్ష వర్గాలను గుంపులో చర్చించి వివరాలను రాయండి.

* * * * *

@KTBS
NOT TO BE REPUBLISHED

S4W4U5

అధ్యాయం – 12

# కర్నాటక జల వనరులు

**ఈ అధ్యాయంలో మనం క్రింది అంశాలను తెలుసుకుందాం.**

- కర్నాటకలోని ప్రధాన నదులు.
- కర్నాటకలో నీటిపారుదల రకాలు.
- జలవిద్యుత్ ఉత్పాదన కేంద్రాలు.
- కర్నాటకలోని ప్రధాన ఆనకట్టలు

**కర్నాటక నదులు :**

జల వనరులలో నదులకు విశిష్ట స్థానం ఉంది. కర్నాటకలోని నదులను రెండు ప్రధాన ప్రవాహాలుగా విభజించవచ్చు. అవి తూర్పు దిశగా ప్రవహించే మరియు పడమర దిశగా ప్రవహించే నదులు. తను రెండు రకాలుగా విభజించవచ్చు.




**మీకిది తెలిసుండనీ**

కావేరీనది తన పరివాహతంలో జలపాతాలు 1) చుంచనకట్ట 2) గగన చుక్కి మరియు భరచుక్కి 3) హొగెనాకల్ మరియు ద్వీపాలను 1) శ్రీరంగపట్టణం 2) శివన సముద్రం 3) శ్రీరంగం నిర్మాణం చేసింది.

**మీకిది తెలుసా?**

- మలప్రభ నది కూడల సంగమం వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది.
- కూడలి : తుంగ మరియు భద్ర నదులు కలిసే స్థలం
- హేమావతి నది కృష్ణరాజ సాగర్ దగ్గర కావేరి నదిలో కలుస్తుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

**1.తూర్పు దిశగా ప్రవహించే నదులు:**కృష్ణా,కావేరి,పెన్నార్ మరియు పాలార్ నదులు పుర్వాభిముఖంగా (తూర్పుదిశ) ప్రవహించి బంగాళా ఖాతంలో కలిసే ప్రధాన నదులు.

**మీకిది తెలిసుండనే :**

పెన్నార్ నదికి మరొక పేరు పినాకిని. తమిళనాడులో దక్షిణ పెన్నార్ నదిని (దక్షిణ పినాకిని) పొన్నైయార్ అని అంటారు.

కృష్ణా నది దక్షిణ భారత దేశంలోని రెండవ ప్రధాన నది. ఇది 1392 కి.మీ. తూర్పు దిశగా ప్రవహించి బంగాళా ఖాతం లో కలస్తుంది. అయితే ఇది కర్నాటకలో 480 కి.మీ. దూరం వరకు ప్రవహిస్తుంది. భీమా, తుంగభద్ర ఘటప్రభ మరియు మలప్రభ దీని ఉపనదులు. కృష్ణా నది ఉత్తర కర్నాటకలో నీటిపారుదల మరియు జలవిద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడుతుంది.

కావేరి నది కర్నాటకలో అతి ప్రముఖమైన నది. కావేరి నది **దక్షిణ గంగ** అని ప్రసిద్ధి. కావేరి నది కర్నాటక కొడగు జిల్లాలోని తలకావేరిలో ఉద్భవించి, కర్నాటక మరియు తమిళునాడులో తూర్పువైపుకు 804 కి.మీ. దూరం ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. కర్నాటకలో 380 కి.మీ. దూరం ప్రవహిస్తుంది. ఈ నదికి అనేక ఉపనదులు ఉన్నాయి, ఉదా: హేమావతి, హారంగి, లోకపావని, అర్కావతి, శింషా, లక్ష్మణతీర్థం, కపిల, సువర్ణావతి. కావేరి నది వ్యవసాయానికి, విద్యుత్ ఉత్పత్తికి, తాగునీటి సరఫరాకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

NOT TO BE REPUBLISHED @KTBS

ఉత్తర పినాకిని, దక్షిణ పినాకిని మరియు పాలార్ నదులు చిక్కబళ్ళాపురం, కోలారు, తుమకూరు మరియు బెంగళూరు గ్రామాంతర జిల్లాలలో ప్రవహిస్తూ ఆపై ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడులలోకి ప్రవేశిస్తాయి.

**2. పశ్చిమ దిశగా ప్రవహించే నదులు :** అనేక నదులు ఎత్తైన ప్రాంతాలలో పుట్టి పశ్చిమ వైపుకు ప్రవహించి అరేబియా సముద్రంలో కలుస్తాయి. ఉదా: శరావతి, కాళి, గంగావతి (బేడ్తి), నేత్రావతి, వారాహి, అఘనాశిని మొదలైనవి. ఇవి ఏటవాలుల గుండా ప్రవహించి జలపాతాలను సృష్టిస్తాయి. జలవిద్యుత్ తయారికి ఉపయోగపడుతాయి. శరావతి నదిచే నిర్మించబడిన **జోగ్ జలపాతం** ప్రపంచ ప్రసిద్ధి చెందిన జలపాతం. ఇది భారతదేశంలోనే ఎత్తైన జలపాతం (సుమారు 253 మీ.) కర్నాటక రాష్ట్రంలోని ఇతర ప్రధాన జలపాతాలేవనగా గోకాక్ (ఘటప్రభ), బండాజే (నేత్రావతి) ఉంచల్లి (అఘనాశిని), ఛాయా భగవతి (దోణి నది), చుంచనకట్టి, శింషా, గగనచుక్కి, భరచుక్కి (కావేరి), మరియు మాగోడు జలపాతం (బేడ్తి). మొదలైనవి.

**తెలుసుకోండి**

**కర్నాటకలోని ప్రధాన పెద్ద చెరువులు**

మదగద చెరువు (కడూరు) తొణ్ణూరు చెరువు (పాండవపుర సమీపంలో) హైరిగె చెరువు (హుణసూరు), రామసముద్రం చెరువు (చిక్క బళ్ళాపురం), అమాని బైరసాగర చెరువు (గుడిం బడ), కళ్ళంబెళ్ళ చెరువు (శిరా), బైరమంగళ చెరువు (బిడది) మొదలైనవి.

## కర్నాటక నీటిపారుదల




నీటి పారుదల శాతం వారు ప్రమాణం

వ్యవసాయం కోసం కృత్రిమంగా నీరు సరఫరా చేయడమే నీటిపారుదల. అకాల మరియు అసమాన వర్షపాతం గల ప్రాంతాల వ్యవసాయానికి నీటిపారుదల అత్యవసరం. పురాతన కాలం నుండి కర్నాటకలో వివిధ నీటిపారుదల మూలాలద్వారా వ్యవసాయం చేయడం వాడుకలో ఉంది. ముఖ్యమైన నీటిపారుదల మూలాలేవనగా గ్రామాల్లోని బావులు, కాలువలు, కొలనులు, చెరువులు ముఖ్యమైనవి. మునుపు పల్లెల్లో బావులు నిర్మించి ఆ నీటిని సాగునీటిగా అందించేవారు. ఆ తర్వాత కాలువలు నిర్మించి నదుల నీటిని వ్యవసాయానికి సాగునీరు అందిచడం ఆనవాయితీగా మారింది. పెద్ద పెద్ద చెరువులు ఇప్పటికి ఉన్నాయి. ఉదా: దావణగెరె జిల్లా శాంతిసాగర్, 11 వ శతాబ్దంలో త్రవ్విన కలబురాగి జిల్లా బావులు, విజయనగర కాలం నాటి తుంగభద్ర కాలువలూ, మైసూరు పాలకులు నిర్మించిన వాణివిలాస సాగర్, కృష్ణరాజ సాగర్ వంటి ఆనకట్టలు కర్నాటక సాగునీటికి ఎదుగుదలకు సూచికలు. నేడు రాష్ట్రంలోని నదీజలాలు, భూగర్భజలాలు రెండూ సాగునీటికి ఉపయోగించడుతున్నాయి. రాష్ట్రంలోని సాగు భూమిలో 26.2 శాతం భాగం నీటిపారుదల సౌకర్యం కలిగి ఉంది. భారతదేశపు నీతిపోరుదల క్షేత్రంలో కర్నాటక 9వ స్థానంలో ఉంది.

రాయచూరు జిల్లా ఈ రాష్ట్రంలోనే అతిపెద్ద నీటిపారుదల కాలువలను కలిగి ఉంది. శివమొగ్గా జిల్లాలో అతి ఎక్కువ చెరువు నీటిపారుదల ప్రదేశం ఉంది. బెల్గాం జిల్లా రాష్ట్రంలోనే అతిపెద్ద బావి నీటిపారుదల సౌకర్యాన్ని కలిగి ఉంది. ఇటీవల గొట్టపు బావుల ప్రమాణం పెరిగింది. జిల్లావారు నీటిపారుదలలో బెల్గాం జిల్లా అగ్రస్థానంలో ఉంది. కొడగు జిల్లా చివరి స్థానంలో నిలిచింది.

రాష్ట్రంలోని ప్రధాన కాలువ నీటిపారుదల ప్రాజెక్టులేవనగా, కృష్ణరాజసాగర్ ఆనకట్ట, తుంగభద్రా, హేమావతి, కబిని, హారంగి, వాణివిలాస సాగర్ (మారికణివె), ఎగువ కృష్ణా నది, ఆలమట్టి, నారాయణపుర, మలప్రభా, కారంజా, బెన్నెతొరె హిప్పరగి బ్యారెజీ, భద్ర ప్రాజెక్టు మొదలైనవి.

**మీకిద తెలియని:**

కర్నాటకలో మొట్టమొదటి అతిపెద్ద జలాశయము వాణివిలాస సాగర్‌ను. *1907లో* చిత్రదుర్గ జిల్లాలోని హిరియూరు వద్ద నిర్మించబడింది. దీనిని మారికణివే జలాశయం అనికూడా పిలుస్తారు.

### జలవిద్యుచ్ఛక్తి

భారతదేశంలోనే మొట్టమొదటి జలవిద్యుత్ ఉత్పత్తి చేసిన రాష్ట్రమైన ఘనత కర్నాటకకు దక్కుతుంది. నేల బొగ్గు, పెట్రోలియం లభ్యత లేని మన రాష్ట్రంలో జలవిద్యుత్ ఉత్పత్తికి అపారమైన అవకాశం ఉంది. నిరంతరం మరియు ఎక్కువ శక్తిని సరఫరా చేసే ఈ సంపదను సమ్మ

@KTBS NOT TO BE REPUBLISHED

ద్దిగా అందించే నదీ లోయలు కర్నాటకలో ఉన్నాయి. తూర్పు వైపుకు ప్రవహించే నదులకంటే పశ్చిమ వైపుకు ప్రవహించే నదులలో జల శక్తి సామర్థ్యం ఎక్కువ.

కర్నాటకపు మొదటి జలవిద్యుత్ ఉత్పాదన కేంద్రం 1902లో శివనసముద్రం సమీపంలో ఒక విద్యుత్ కేంద్ర పనిచేయడం ప్రారంభించబడింది. ఇది కావేరి నదిపై నిర్మించిన పథకం. ఇది 1940లో కావేరి నది నీటిని ఉపయోగించుకొని శింషా అను చోట స్థాపించడమైనది. అనే శింషా జలవిద్యుత్ పథకం. విద్యుచ్ఛక్తికి పెరిగిన గిరాకి తీర్చడానికి శరావతి నది యొక్క జోగ్ జలపాతం వద్ద మహాత్మ గాంధీ జలవిద్యుత్ ప్రణాళికను (1947)లో నిర్మించబడింది. అటు తరువాత పంచవర్ష ప్రణాళికల్లో అనేక జలవిద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధి చేయబడ్డాయి. ఫలితంగా జలవిద్యుత్ ఉత్పత్తిలో కర్నాటక భారతదేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.



**కర్నాటకలోని ప్రధాన జలవిద్యుత్ పథకాలు :** శివనసముద్రం, షింషా (కావేరీ నది), శరావతి, లింగనమక్కి, మహాత్మా గాంధీ, గేరు సొప్ప (శరావతి నది), సూపా, నాగఝురి, కద్ర మరియు కొడసళ్ళి (కాళీనది), వారాహి (వారాహి నది), మారికణివె (వేదావతి నది), భద్రా, తుంగభద్ర (తుంగభద్రా నది), ఘటప్రభ (ఘటప్రభా నది), ఆలమట్టి (కృష్ణా నది).

## అభ్యాసాలు

**I. వదిలిన ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. కావేరి నది కొడగు జిల్లాలో ________ అనుచోట ఉద్భవించింది.
2. ప్రసిద్ధ జోగ్ జలపాతం ________ నదిద్వారా ఏర్పడింది.
3. కృష్ణరాజసాగర్ ఆనకట్ట ________ జిల్లాలో గలదు.
4. కర్నాటక మొదటి జలవిద్యుత్ కేంద్రం ________
5. ఆలమట్టి ఆనకట్ట ________ నదిపై నిర్మించబడింది.

**II. క్రింది ప్రశ్నలను సమూహాలలో చర్చించి 2 నుండి 3 వాక్యాలలో జవాబు రాయండి.**

6. కర్నాటకలోని ప్రధాన నదులను పేర్కొనండి.
7. కృష్ణా నది గురించి కొంత వివరణ రాయండి.
8. కావేరి నదికి గల ఉపనదులు ఏవి?
9. కర్నాటకలో నీటిపారుదల రకాలను పేర్కొనండి.
10. మన కర్నాటక రాష్ట్రంలోని ప్రధాన జలవిద్యుత్ కేంద్రాలను పేర్కొనండి.

**III. జతచేసి రాయండి:**

| | |
|---|---|
| i) లింగనమక్కి ఆనకట్ట | ఎ) ఘటప్రభా నది |
| ii) గగనచుక్కి, భరచుక్కి జలపాతం | బి) బేడ్తి నది |
| iii) వాణివిలాస సాగర్ | సి) కాళీ నది |
| iv) గోకాక్ జలపాతం | డి) కావేరి నది |
| v) మాగోడు జలపాతం | ఈ) శరావతి నది |
| | ఎఫ్) మారిలోయ |

NOT TO BE REPUBLISHED @KTBS

**IV. కార్యాచరణం :**

1. కర్నాటకలోని నదులు మరియు వాటి ఉపనదులను పట్టీ చేయండి.

**V. కార్యయోజనాలు**

1. మీ భోధకుని సహాయంతో మీ జిల్లా / నగరం యొక్క భూపటంను తయారు చేసి, అక్షాంశం మరియు రేఖాంశాల స్థానం, పొరుగు జిల్లా లేదా ఇతర ప్రాంతాలను గుర్తించండి.
2. మీ నివాస స్థలానికి దగ్గర్లోగల చెరువు, కాలువ, వాగు, నది, సముద్రం వంట వాటిని సందర్శించి వాటి ప్రాముఖ్యతను చర్చించండి.
3. నదులు రాష్ట్రాల మధ్య సామరస్యాన్ని ఎలా పెంపొందిస్తున్నాయో మీ ఉపాధ్యాయులతో చర్చించండి.

* * * * *

@KTBS
NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 13

# కర్నాటక భూ సంపద

V2H1Q8

**ఈ అధ్యాయంలో క్రింది అంశాలను తెలుసుకుంటాము.**

- కర్నాటకలో భూ వినియోగం విధానాలు.
- వ్యవసాయపు ప్రాముఖ్యత, విధానాలు.
- కర్నాటక ప్రముఖ పంటల పెంపకం మరియు ఉత్పత్తి.

కర్నాటక రాష్ట్రం భౌగోళికంగా ఉత్తమ స్థానంలో ఉంది. ఇక్కడ వైవిధ్యమైన భూ స్వరూపాలు, మట్టి, వనస్పతి, ఖనిజాలు, నదులు మరియు భూగర్భ సంపద మొదలైన వాటిని కలిగియుంది. ఇటువంటి అమూల్యమైన నైసర్గిక సంపదలో గల మట్టి అమూల్యమైనది. దాని ఉపయోగం రాష్ట్ర పురోగతిని సూచిస్తుంది.

## భూమి వినియోగం

భూమిని (నేల) వివిధ ఉద్దేశ్యాల కొరకు ఉపయోగించుకోడాన్ని 'భూ వినియోగం' అంటారు. ఇందులో సాగు భూమి, అరణ్య ప్రదేశం, బంజరు భూమి, వ్యవసాయేతర వసతులు, రోడ్లు, రైళ్ళ మార్గం, ఆనకట్టలు, కాలువలు వంటి వాటి నిర్మాణం కలిగి ఉన్నాయి. భూమి / నేల తగినంత మరియు సరైన వినియోగం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి యొక్క పునాది వంటిది.

కర్నాటక రాష్ట్రం మొత్తం 19.05 లక్షల హెక్టార్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగియుండి, ఇది క్రింది ప్రముఖ ఉద్దేశ్యాలకై వినియోగించబడుతుంది.

@KTBS NOT TO BE REPUBLISHED




వివిధ భూముల ఉపయోగ ప్రమాణ శాతం

1. **నికర సాగు భూమి:** మొత్తం సాగుకు ఉపయోగించబడే భూమి రాష్ట్రంలోని అన్ని ప్రదేశాలలో ఒకేలా ఉండదు. రాష్ట్రంలోనే కలబురగి జిల్లాలో అత్యధికంగా సాగు భూములు ఉన్నాయి. ఆ తర్వాత స్థానంలో బెళగావి, విజయపుర, తుమకూరు, రాయచూరు, బాగల్‌కోట, బళ్ళారి, చిత్రదుర్గ, మైసూరు జిల్లాలు ఉన్నాయి. తీవ్రమైన నగరీకరణం కారణంగా బెంగళూరు జిల్లా అతి తక్కువ సాగు భూమిని కలిగి ఉంది. ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, ఉడుపి మరియు కొడగు జిల్లాలలో సాగుభూమి తక్కువ ప్రమాణంలో ఉంది.

2. **అటవీ ప్రదేశం** : ఉత్తర కన్నడ జిల్లా ఎక్కువ అటవీ ప్రదేశాన్ని కలిగి ఉంది. శివమొగ్గ, చామరాజనగర, చిక్కమగళూరు, కొడగు, బెళగావి, దక్షిణ కన్నడ, ఉడుపి, బళ్లారి జిల్లాలలో కూడా ఎక్కువ అరణ్య ప్రదేశాలు కనిపిస్తాయి. అయితే విజయపురం జిల్లా అత్యల్ప విస్తీర్ణం లో అరణ్య ప్రదేశం కలిగయుంది. బెంగళూరు నగర, బెంగళూరు గ్రామీణ, రాయచూరు, బిదర్ మరియు గదగ జిల్లాలలో తక్కువ అరణ్య ప్రదేశం ఉంది.

3. **సాగుకు అందుబాటులో లేని భూమి:** ఈ భూమి వ్యవసాయం కంటే ఇతర ప్రయోజనాల కోసం కేటాయించబడింది. రైలు మార్గం, రోడ్లు, గృహ నిర్మాణం, పరిశ్రమలు మరియు నీటిపారుదల పథకాలు ఇందులో ప్రముఖమైనవి. ఇటీవల అభివృద్ధికై ఇటువంటి భూమి ఉపయోగం పెరుగుతూ ఉంది. ఇందులో బెంగళూరు నగర జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. శివమొగ్గ, తుమకూరు, బెళగావి, బళ్ళారి, మైసూరు, దక్షిణ కన్నడ జిల్లాలలో కూడా ఎక్కువే. కానీ బీదర్ జిల్లాలో చాలా తక్కువగా ఉండి మిగిలిన జిల్లాలలో ఓ మోస్తరుగా / సాధారణం గా ఉంది.

4. **సాగు చేయని ఇతర భూమి:** ఇందులో శాశ్వత పచ్చిక బయళ్ళు, చెట్లు మరియు తోపులు / తోటలను కలిగి ఉన్నాయి. శివమొగ్గ, తుమకూరు, కోలారు, చిక్కమగళూరు మరియు చిత్రదుర్గ జిల్లాలలో ఈ భూమి ఎక్కువగా, గదగ్, బాగలకోట మరియు ధారవాడ జిల్లాలలో తక్కువగా కనిపిస్తుంది.

5. **బీడు/బంజరు భూమి:** రెండు లేదా మూడు సంవత్సరాలకంటే ఎక్కువ కాలం వరకు నిరంతరంగా సాగు చేయని భూమిని బీడు లేదా బంజరు భూమి అంటారు. కలబురుగి జిల్లా ఎక్కువ బీడు భూమిని కలిగియుంది. రాయచూరు, బెళగావి, విజయపురం, కొప్పళ, తుమకూరు జిల్లాలు తరువాతి స్థానంలో ఉన్నాయి. దక్షిణ కన్నడ, చిక్కమగలురు, కొడగు, మైసూరు, ఉత్తర కన్నడ మరియు ఉడుపి జిల్లాలలో బీడు భూమి తక్కువ ఉన్నా ఇక్కడ

© KTBS NOT TO BE REPUBLISHED

కుడా దాని విస్తీర్ణం ఎక్కువవుతూ ఉంది. ఇటువంటి భూమిని మెరుగుపరచుకోడానికి వీలుకలదు.

## వ్యవసాయం

భూమిని సాగుచేసి పంటలు పండించడాన్ని వ్యవసాయం అంటారు. అంతేకాక పశువుల పెంపకం కోళ్ళ పెంపకం, తేనేటీగల పెంపకం, చేపల పరిశ్రమ మరియు పట్టు పరిశమ కుడా వ్యవసాయ రంగానికి చెందినది. 61.33 శాతం ప్రజలు గ్రామీణ ప్రదేశాలలో నివసిస్తుండటం వలన వారు వ్యవసాయాన్నే తమ జీవనోపాధికొరకు ఆధారపడ్డారు.

**ప్రాముఖ్యత:** కర్నాటక పురాతన మూల వృత్తులలో వ్యవసాయం కుడా ఒకటి. ఇది ప్రముఖ జీవనాధారమైన వృత్తి. ఈ రాష్ట్రపు ఆర్ధిక వెన్నెముక. ఆర్థికాభివృద్ధి వ్యవసాయంపై ఆధారపడియుంది. బ్రతకడానికి ఉద్యోగాన్ని కల్పిస్తుంది. ఇది ప్రజలకు ఆహారం, పరిశ్రమలకు ముడి పదార్థాలను సమ కూర్చుతుంది. వ్యవసాయం రాష్ట్ర ఆదాయపు మూలం, మరియు విదేశీ మారకాన్ని గడింపచేస్తుంది. కాఫీ, పట్టు, మసాలా దినుసు పదార్థాలు, పొగాకు, ప్రత్తి మొదలగు వ్యవసాయ పదార్థాలు ఎగుమతి ఉత్పత్తులు. తృతీయ వృత్తులైన రవాణా, బ్యాంకింగ్ వ్యవస్థ, జీవిత భీమా మొదలైనవాటి వృత్తికి కుడా వ్యవసాయం మద్దతునిస్తుంది.

**వ్యవసాయ రకాలు :** కర్నాటక రాష్ట్రంలో భూ సాగుబడితో పాటు, మట్టి సారవంతం, నీటి లభ్యత, వర్షపాతం, వాతావరణం, భూ స్వరూపం మరియు మార్కెట్ ఆధరంగా వివిధ పంటలు పండిస్తారు. వీటిని బట్టి వ్యవసాయ పద్ధతులు విభజించబడ్డాయి. జీవనాధార వ్యవసాయం, నీటిపారుదల వ్యవసాయం, పొడి వ్యవసాయం, మిశ్రమ వ్యవసాయం, స్థలాంతర వ్యవసాయం, వాణిజ్య వ్యవసాయం, తోటల పెంపకం వ్యవసాయం మొదలైనవి.

కాలువ, చెరువు, బావుల ద్వారా నీటిని ఉపయోగించుకుని చేసే వ్యవసాయ పద్ధతిని ''నీటి పారుదల వ్యవసాయం'' అంటారు. దరి, చెరకు నీటపారుదల వ్యవసాయపు ప్రముఖ పంటలు. వర్షాధార పంటల వ్యవసాయాన్ని మెట్ట సాగు లేదా పొడిసాగు పంటలు అంటారు.

విశాలమైన వ్యవసాయ భూమిలో డబ్బు సంపాదనకై కొన్ని బహు వార్షిక పంటల సాగు చేయడమే ''తోటల పెంపకం'' (Plantation). ఉదా: కాఫీ, టీ, రబ్బరు, కోకో మొదలైనవి. స్వదేశీ ఉపయోగానికి కాక విదేశీ మార్కెట్టును దృష్టిలో ఉంచుకుని చేసే వ్యవసాయమే ''వాణిజ్య వ్యవసాయం'' ఉదా: పొగాకు, ప్రత్తి, జనుము మొదలైనవి. అమ్మకానికే కాక జీవనోపాధి కోసం పండించే పంటల వ్యవసాయ పద్ధతిని ''జీవనాధార వ్యవసాయం'' అంటారు. ఇది పురాతన వ్యవసాయ విధానం.

© KTBS NOT TO BE REPUBLISHED

ఇటీవలి కాలంలో మిశ్రమ వ్యవసాయం మరింత ప్రాచుర్యం పొందుతోంది: పంటలతోపాటు పశుపోషణ, పట్టు పెంపకం, గొర్రెల పెంపకం, కోళ్ళ పెంపకం (పౌల్ట్రీ), తేనెటీగల పెంపకం, చేపల పెంపకం వంటి ఉప వృత్తులను నిర్వహించడాన్ని మిశ్రమ వ్యవసాయం అంటారు.

**కర్నాటక ప్రముఖ పంటలు**

ఇంతకు ముందు వివరించినట్లుగా, వివిధ రకాలైన వ్యవసాయ పద్ధతులవలె కర్నాటకలో పంటల విధాలలో కుడా వైవిధ్యత ఉంది. ఇందుకు భౌగోళిక పరిస్థితులు, వాతావరణ పరిస్థితులు, మట్టి రకం, నీటిపారుదల సరఫరా, రైతుల సంప్రదాయాలు, వ్యవసాయ ఉత్పత్తులకు గల మార్కెట్టు మొదలైనవి కారణాలు.

**పంటల వైశిష్ట్యత**

| | |
|---|---|
| నంజనగూడు | – అరటి |
| బ్యాడగి | – మిరప |
| తిపటూరు | – కొబ్బరి |
| మైసూరు | – తమలపాకులు |
| బెంగళూరు | – నీలి ద్రాక్ష |
| దేవనహళ్ళి | – చక్కోత |
| ఈరనగెరె | – వంకాయ |
| నిప్పాణి | – పొగాకు |
| కమలాపురం | – ఎర్రటి అరటి |

కర్నాటక పంటలు ఈ విధంగా వర్గీకరించవచ్చును. ఆహారపు పంటలు – వరి, రాగి, మొక్కజొన్న, ద్విదళ ధ్యాన్యం, చిక్కుళ్ళు, తృణ ధాన్యాలు మొదలైనవి. **వాణిజ్య పంటలు** – పత్తి, పొగాకు, చెరకు, నేరేడు పళ్ళు, మొదలైనవి. **నూనెగింజల పంటలు** – వేరుశెనగ, నువ్వులు, హుచ్చేల్లు, పొద్దుతిరుగుడు పువ్వులు మొదలైనవి. **తోట పంటలు** – కాఫీ, కొబ్బరి, వక్క, రబ్బరు, అరటి మొదలైనవి. అలాగే కర్నాటకలో వివిధ తోట పంటలు మరియు పువ్వుల పంటలను కుడా పెంచుతారు.

ఇప్పుడు కర్నాటకలోని కీలక పంటల సంక్షిప్త వివరాలను తెలుసుకుందాం.

**ఆహారపు పంటలు**

**మీరిది తెలుసుకోండి :**

వరి గడ్డి జాతి మొక్క. దీని వైజ్ఞానిక పేరు ఒరైసా సటైవా

**1. వరి :** ఇది కర్నాటకలో అత్యంత ముఖ్యమైన ఆహారపు పంట. రాష్ట్రంలోని ప్రజలు బియ్యాన్ని ప్రధాన ఆహారంగా ఉపయోగిస్తున్నారు. మొత్తం సాగు విస్తీర్ణము 28.2 శాతం. భూ ప్రదేశంలో వరి పండించబడుతుంది. నీటిపారుదల, రసాయనిక ఎరువులు మరియు అధిక దిగుబడినిచ్చే జాతుల వాడకం వలన దిగుబడిని ఈ మధ్య కాలంలో మెరుగుపరిచబడింది. వరి ఉష్ణమండల పంట, దీని సాగుకు అధిక వర్షపాతం మరియు ఉష్ణోగ్రత అవసరం. తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో నీటిపారుదల సౌలభ్యం అవసరం. వరి పంటకు చదునైన భూమి ఉండాలి. ఉదా: మైదాన ప్రదేశం, సారవంతమైన బంకమట్టి మరియు ఒండ్రు నేల వరి పంటకు సరైనది. పచ్చని ఆకుల ఎరువు, సహజ ఎరువులు, ఎక్కువ మంది కూలీలు వరి సాగుకు అవసరం.

© KTBS NOT TO BE REPUBLISHED

సుమారు 70% భాగం పంటలు జూన్–ఆగస్ట్ నెలలో నాట్లు వేసి నవంబరు –డిశంబరు నెలలో పంటలు కోస్తారు. దీనిని 'ఖరీఫ్' పంటలు అనిఅంటారు. వేసవిలో నీటిపారుదల అందుబాటులో ఉన్న పారుదల ఉన్న ప్రాంతాల్లో వరి సాగు చేస్తారు. (ఫిబ్రవరి – జూన్) దీనిన 'రబి' పంటలు అంటారు. వరిని వర్షం ఎక్కువగా కురిసే ప్రదేశాలలో (మలెనాడు) చల్లడం ద్వారా మరియు మైదానాలలో నాట్లు వేయడం ద్వారా సాగు చేస్తారు.




**వరి పండించే ప్రాంతాలు:**

వరిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సాగు చేస్తారు. కృష్ణ – తుంగభద్ర లోయ, కావేరి నది లోయ మరియు తీర ప్రాంత జిల్లాలు వరి ఉత్పత్తిని చేస్తాయి. రాయచూరు జిల్లా వరి ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉంది. తిరువాతగా దావణగెరె, మైసూర్, శివమొగ్గ, మండ్య, కొప్పళ, ఉత్తర కన్నడ, ఉడుపి, దక్షిణ కన్నడ మరియు కలబురగి జిల్లాలు ప్రముఖమైనవి. రాష్ట్రంలో వరి పండించే ఇతర ప్రముఖ ప్రదేశాలేవనగా.

తుమకూరు,హాసన్,చిక్కమగళూరు,కొడగుమరియు బెళగావి జిల్లాలు. సాగునీటి ప్రదేశవు వరి అధిక నాణ్యత మరియు అధిక దిగుబడిని కలిగి ఉంది.

**మీకిది తెలియాలి**

కలబురగి జిల్లాను కంది పప్పు ధాన్యాగారం అంటారు.

**2. జొన్న :** కర్నాటకలో వరి తర్వాత రెండవ అతిపెద్ద పంట జొన్న. ఇంతకు మునుపు వరి పండించే ప్రదేశానికంటె జొన్న సాగు చాలా ఎక్కువ ఇటీవల జొన్న సాగు విస్తర్ణంతగ్గిపోయింది. కర్నాటకలో మొత్తం సాగు భూమిలో జొన్న పంటకు 26 శాతం భూభాగంవినియోగిస్తారు. భారతదేశంలో మొక్కజొన్న ఉత్పత్తిలో కర్నాటకరెండవస్థానంలో ఉంది. ఈ జాబితాలో మహారాష్ట్రఅగ్రస్థానంలో ఉంది. జొన్నలు ఉత్తర కర్నాటక ప్రజల ప్రధాన ఆహార ధాన్యం దానిని ఎక్కువగా రొట్టెలు తయారు చేయడాని ఉపయోగిస్తారు. జొన్నదంటులను పశువులకు మేతగా ఉపయోగిస్తారు.

NOT TO BE REPUBLISHED @KTBS

జొన్న ఉత్తర కర్నాటక ప్రజల ప్రధాన ఆహారం. ఇది తరుచుగా రొట్టె చేయడానికి ఉపయోగిస్తారు. జొన్న దంటును పశువుల దానా కోసం ఉపయోగిస్తారు. దక్షిణ కర్నాటకలో పశువుల కోసం జొన్న పండిస్తారు.




• ప్రపంచమంతటా 'ధాన్యాల రాణి'గా ప్రసిద్ధికెక్కిన మొక్క జొన్నలు దక్షిణ కర్నాటక వెలుకు ప్రధాన ఆహార పంట. దక్షిణ కర్నాటకలో ఎక్కువగా పండెది మొక్క జొన్నలను ముఖ్యంగా మానవుల ఆహారం కొరకు మరియు పశువుల మేత కొరకు పండిస్తారు.

జొన్న మరియు మొక్క జొన్న గడ్డి జాతికి చెందిన సస్య వర్గంగా పిలుస్తారు. ఇది ఉష్ణమండల పంట కావున సాగుకు ఒక మోస్తరు వర్షపాతం, పొడి వాతావరణం, ఎరుపు మరియు ఒండ్రు మిశ్రిత నేలలు ఉంటే చాలు. ఇది విత్తే పద్ధతి ద్వారా వానాకాలం సాగు చేయబడుతుంది. అదీ నైరుతిబుతు పవనాలకాలంలో పెంచబడుతుంది.

**సాగు చేసే ప్రదేశాలు :** విజయపుర, కలబురగి, బాగల్‌కోట, రాయచూరు, బెల్గాం, బీదర్, బళ్లారి, దావణగెరె, కొప్పళ్ మరియు గదగ్ జిల్లాల్లో జొన్నలు సాగు ఎక్కువగా పండిస్తారు. విజయాపురం జిల్లా రాష్ట్రంలో జొన్న ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. చిత్రదుర్గ, శివమొగ్గ, చామరాజనగర, హాసన్, తుమకూరు, చిక్క బళ్ళాపురం మరియు మండ్య జిల్లాల్లో కొద్ది ప్రమాణంలో జొన్న సాగు చేయబడుతుంది.

**3. రాగి :** ఇది మంచి పోషకాలు కలిగిన ఆహార ధాన్యం. రాగితో సంగటి, అంబలి, రొట్టె, విసురు పిండి, మాల్ట్, దోస వంటి ఆహార పదార్థాలను తయారు చేసి ఉపయోగిస్తారు. కర్నాటకలో వరి మరియు మొక్కజొన్న తర్వాత రాగి మూడవ ప్రధాన ఆహార పంట. తక్కువ ధరలో లభిస్తుంది. రాగి గడ్డిని పశువుల మేతకు ఉపయోగిస్తారు. రాగి ఎక్కువ కాలం నిల్వ చేయదగిన ధాన్యం.

©KTBS NOT TO BE REPUBLISHED

ఇది ఉష్ణమండల పంట. అధిక ఉష్ణం, సాధారణ వర్ష పాతం, ఒండ్రు మట్టి మిశ్రిత నేల అనువైనది. ఇది అనావృష్టిని తట్టుకోగల గుణాన్ని కలిగి ఉంది. కొన్ని సందర్భాల్లో రాగిని నీటిపారుదల సౌలభ్యాలలో కూడా పండిస్తారు. రాగి నాటడం, కొత, తూర్పారబట్టడం వంటి పనులకు ఎక్కువమంది కూలీలు కావాలి. ఇది ప్రముఖంగా ముంగారు పంట. వేసవిలో కూడా రాగిని నీటిపారుదల సహాయంతో పండించవచ్చు.




**రాగి పండించే ప్రదేశాలు:** రాగి ఉత్పత్తిలో భారతదేశంలోనే కర్నాటక మొదటి స్థానంలో ఉంది. రాగి వినియోగం ఇటీవల తగ్గుముఖం పడుతూ ఉంది. ఫలితంగా రాగి పండించే ప్రదేశాలు తగ్గుతూ వస్తున్నాయి. మొత్తం సాగు భూమిలో 14 శాతం భూమిలో రాగి సాగు చేయబడుతువుంది. దక్షిణ మైదాన జిల్లాలలో రాగి పండించే ప్రదేశాలు కేంద్రీకృతమై ఉన్నాయి. ఇది పాత మైసూరు ప్రదేశవు సాంప్రదాయిక పంట. ఉత్తర కర్నాటకలో మొక్కజొన్నకు ప్రాధాన్యత ఉంటే, దక్షిణ కర్నాటకలో రాగికే ప్రాధాన్యత ఉంది. కర్నాటకలో తుమకూరు అతి ఎక్కువ రాగి సాగుచేసే మరియు ఉత్పాదించే జిల్లా. తరువాతి స్థానంలో బెంగళూరు దక్షిణ (రామనగర), హాసన, మండ్య, బెంగళూరు గ్రామీణ ప్రదేశం, కోలారు, చిక్కబళ్ళాపుర, శివమొగ్గ, చిక్కమగళూరు, చామరాజనగర మరియు దావణగెరె జిల్లాలు రాగి సాగుకు పేరుగాంచాయి.

**వాణిజ్య పంటలు**

**1. చెరకు :** ఇది కర్నాటక యొక్క ప్రధాన వాణిజ్య మరియు పారిశ్రామిక పంట. చెరకు ఉత్పాదనలో కర్నాటక భారతదేశం లో నాల్గవ స్థానంలో గలదు. ఇది ఉష్ణమండల పంట. అధిక ఉష్ణోగ్రతలు మరియు అధిక వర్షపాతం లేదా నీటిపారుదల

**కార్యాచరణం :**
మీ జిల్లాలో పండించే ఆహార పంటలు మరియు వాణిజ్య పంటల పట్టీ తయారు చేయండి.

ఉన్న ప్రదేశాలలో చెరకు పండించబడుతుంది. చెరకు సాగుకు ఇసుక కలిసిన ఒండ్రు మట్టి, ఎర్ర మట్టి నేలలు అనువైనవి. చెరకును పండించిన వెంటనే కర్మాగారాలకు తరలించాలి కావున మంచి రవాణా సౌకర్యం ఉండాలి.

ఇది కూడా గడ్డి జాతికి చెందిన వర్గమే. ఇది దాదాపు మూడు మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. ఇందులో చక్కెర అంశం కలిగి ఉండి, బెల్లం మరియు పంచదార తయారీకి ఉపయోగిస్తారు. ఇది బహువార్షిక పంట కాబట్టి, నీటిపారుదల సౌకర్యం అవసరం.

**సాగు చేసే ప్రదేశాలు :** రాష్ట్రంలో బెల్గాం అతిఎక్కువ చెరకు ఉత్పాదించే జిల్లా. ఆలమట్టి ప్రణాళిక ద్వారా నీటి వసతి పొందిన బాగలకోట రెండవ స్థానంలో ఉంది. మండ్య, మైసూరు, విజయాపుర, బీదర్, బళ్ళారి, శివమొగ్గ, దావణగెరె, హాసన, కొప్పళ, హావేరి చెరకు పండించే ఇతర జిల్లాలు. స్వాతంత్ర్యానికి మునుపునుండే చెరకు సాగులో మండ్య జిల్లా ప్రసిద్ధి గాంచింది.

**2. పత్తి :** పత్తి ఒక నార పంట. పత్తి వస్త్ర పరిశ్రమకు ముడి పదార్థం. అలాగే జంబఖాన, తాళ్ళు, పురుపులు మరియు దిండ్లు తయారు చేయడానికి ఉపయోగించబడుతుంది. పత్తి విత్తనాల నుండి వంట నూనెను ఉత్పత్తి చేస్తారు. దీని చొప్పను పశువులకు మేతగా ఉపయోగిస్తారు.

ఇది ఉష్ణమండల మరియు ఉప ఉష్ణమండలాల వాణిజ్యపు పంట. సాధారణ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రత మరియు నల్లరేగడి నేల పత్తిసాగుకు అనుకూలం. మన రాష్ట్రంలో చాలా ఏళ్లుగా పత్తి వాడకం ఆనవాయితీగా వస్తోంది. పొడవాటి, మధ్యస్థ మరియు చిన్న చారల పత్తి రకాలు ఉన్నాయి. కానీ కర్నాటకలో ఎక్కువగా మధ్యస్థ మరియు చిన్న చారల పత్తి పండిస్తారు. కర్నాటకలో ఆగస్టు, సెప్టెంబర్‌లో పత్తి విత్తుతారు. దీనిని వర్షాధారితంగా పండించడమే ఎక్కువ. నీటిపారుదల సాయంతోను పత్తి సాగుచేయబడును.

**సాగుచేసే ప్రదేశాలు:** రాష్ట్రంలో ఎక్కువగా పత్తి ఉత్పత్తి చేసే జిల్లాలేవనగా: హావేరి, ధారవాడ, గదగ్, మైసూరు, బళ్ళారి, రాయచూరు, కలబురగి, బెళగావి, దావణగెరె, చిత్రదుర్గ, కొప్పళ మరియు విజయాపుర. రాష్ట్రంలోనే హావేరి జిల్లా పత్తి ఉత్పత్తిలో మొదటి స్థానంలో గలదు, ధార్వాడ జిల్లా రెండో స్థానంలో ఉంది.

పత్తి సాగులో తెగుళ్లు మరియు వ్యాధుల నియంత్రణ పెద్ద సమస్య. వ్యాధి నిరోధక మరియు మెరుగైన జాతులను వ్యవసాయ పరిశోధన సంస్థ అభివృద్ధి చేయడం వలన ఇటీవలి కాలంలో దిగుబడులు మరియు ఉత్పత్తిలో సానుకూలత కనబడుతూ ఉంది.

**కార్యాచరణం :**
బడికి రైతులను ఆహ్వానించి వారు సాగుచేసే పంటల పద్ధతులు, వాటి అమ్మకం గురించి చర్చ చేయండి.

**3. పొగాకు:** ఇది నికోషియానా జాతికి చెందిన మొక్క. ఇందులో 'నికోటిన్' అనే మత్తు పదార్థం ఉంటుంది. పోగాకును ధూమపానం, అనగా బీడి, సిగరెట్లు, సిగార్లు, ముక్కు పొడి (నశ్యం) మొదలైన వాటి తయారిలో ఉపయోగిస్తారు. పోర్చుగీస్ వారు 17వ శతాబ్దంలో భారతదేశంలోకి పోగాకును ప్రవేశపెట్టారు. ఆ తర్వాత కర్నాటకలో పండించడం మొదలైంది ప్రస్తుతం ఇది

కర్నాటకవు ప్రధాన వాణిజ్య పంటలలో ఒకటి అయ్యింది. మోస్తరు వర్షపాతం మరియు అధిక ఉష్ణోగ్రత గల ఇసుక కలిసిన మట్టి నేలలో దీనిని పెంచవచ్చు.

కర్నాటకలో బీడిల తయారీ మరియు నమలడానికి వినియోగించెడి చెడి వర్జీనియా, జాతి పొగాకు పండిస్తారు. వర్జీనియా పోగాకు మంచి నాణ్యతను కలిగి అంతర్జాతీయంగా ఎక్కువగా గిరాకిని గడించింది. దీనివలన విదేశి మారక ద్రవ్యం మరియు అబకారి రూపంలో రాష్ట్ర ఖజానాకు తగినంత ఆదాయాన్ని సమకూరుస్తుంది.

**సాగు చేసే ప్రదేశాలు :** భారతదేశంలోనే ప్రధానంగా పొగాకు ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో కర్నాటక నాల్గవ స్థానంలో ఉంది. కర్నాటకలో మైసూరు జిల్లా పోగాకు ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉంది. హాసన, శివమొగ్గ, కొడగు, బెళగావి, బళ్లారి, చిత్రదుర్గ, రాయచూరు, దావణగెరె, తుమకూరు మరియు గదగ్ జిల్లాల్లో పోగాకు సాగు విస్తరించియుంది. బెళగావి జిల్లా 'నిప్పాణి' దేశంలోనే బీడి తయారి పోగాకు మార్కెట్టుకు చాలా పేరుగాంచినది. కర్నాటకలో పండించే పోగాకు ప్రపంచ స్థాయిదై పొగాకు ఉత్పత్తులు చాలా వరకు ఎగుమతి చేయబడుతున్నాయి.

**4. కాఫి (Coffee) :** కర్నాటకలో కాఫీ ప్రముఖ తోట మరియు పానీయాల పంట. సా.శ. 1670 లో, బాబాబుడన్ అను ఒక ముస్లిం సాధువు చిక్కమగళూరు కొండలలో కాఫీ మొక్కలను పెంచాడు. కాబట్టి ఆ కొండలను బాబాబుడన్ గిరి (ఇనాం దత్తాత్రేయ పీఠం) అంటారు. అయితే 'క్రమబద్ధమైన వ్యవసాయం సా.శ. 1826 లో ప్రారంభమై నేడు కర్నాటకలో విస్తారమైన కాఫీ తోటలు కనబడుతున్నాయి.

కర్నాటక అరేబిక మరియు రొబుస్ట అనెడి రెండు రకాల కాఫీని ఉత్పత్తి చేస్తోంది. ఇందులో అరేబిక ఉత్తమ శ్రేణిదై మరియు ప్రపంచ మార్కెట్‌లో డిమాండ్ కలిగి ఉంది. కాఫీ ఉష్ణమండల వర్షారణ్య కొండల వాలు ప్రదేశాలలో పెరుగే పంట. బంకమట్టి మిశ్రమ మట్టి ఈ పంటకు అనువైనది. కాఫీ మొక్కలకు సూర్యుని యొక్క ప్రత్యక్ష కిరణాలు పడకుండా నీడనిచ్చే చోట పెంచాలి. వర్షపు నీరు ప్రవహించె విధంగా ఉండాలి. ఈ అంశాలన్ని గల కర్నాటకలోని మలెనాడులో కాఫీని పండిస్తారు.

**సాగు చేసే ప్రదేశాలు:** మన దేశం కాఫీ ఉత్పత్తిలో 70 శాతం కర్నాటక రాష్ట్రమే ఉత్పత్తి చేస్తుంది. కొడగు జిల్లా కాఫీ ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. చిక్కమంగళూరు మరియు హాసన్ ప్రముఖమైనవి. శివమొగ్గ, చామరాజనగర మరియు దక్షిణ కన్నడ జిల్లాలలో అల్ప ప్రమాణంలో కాఫీ సాగు చేయబడును.

| కార్యాచరణం : |
| --- |
| సేంద్రీయ వ్యవసాయం గురించి మరిన్ని వివరాలు సేకరించండి. |

కర్నాటకలో పండించే కాఫీ అత్యుత్తమ మైనదిగా, రుచి మరియు ఆహ్లాదానికి మరింత ప్రసిద్ధి చెందింది. అందుకే దేశ విదేశాల్లో కాఫీకి మంచి మార్కెట్ ఉంది. ఫలితంగా కర్నాటక 'కాఫీ నాడు' (కాఫీ రాష్ట్రం) గా పేరుగాంచింది.

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరైన పదంతో నింపండి.**

1. వివిధ ప్రయోజనాల కోసం భూమిని ఉపయోగించడాన్ని __________ అంటారు.
2. విపరీతమైన సాగు భూములను __________ జిల్లా కలిగియుంది.
3. కర్నాటకలో అత్యధికంగా చెరకు పండించే జిల్లా __________
4. పొగాకులో __________ అనే మత్తు పదార్థం ఉంటుంది.

**II. ఈ క్రింది ప్రశ్నలను గుంపులలో చర్చించి జవాబు రాయండి.**

5. కర్నాటక భూ వినియోగ పద్ధతులను తెలపండి.
6. కర్నాటకలో వ్యవసాయం ప్రాముఖ్యత గురించి రాయండి.
7. నీటిపారుదల వ్యవసాయం అంటే ఏమిటి? నీటిపారుదల పంటలను పేర్కొనండి.
8. మిశ్రమ వ్యవసాయం యొక్క ప్రధాన లక్షణాలను రాయండి.
9. మొక్క జొన్న గురించి టిప్పణి రాయండి.

**III. జతచేసి రాయండి :**

| అ | ఆ |
|---|---|
| i) కాఫీ | ఎ) విజయాపురం |
| ii) పత్తి | బి) తుమకూరు |
| iii) వరి | సి) బెళగావి |
| iv) రాగి | డి) రాయచూరు |
| v) జొన్న | ఈ) హావేరి |
| | ఎఫ్) కొడగు |

@KTBS NOT TO BE REPUBLISHED

**III. కార్యాచరణాలు :**

1. కర్నాటకలో పండే వివిధ రకాల ఆహార ధాన్యాలు మరియు పప్పులను (ద్విదళ) దాన్యాలను సంగ్రహించండి.
2. కర్నాటక రేఖా చిత్ర పటంలో మొక్క జొన్న, రాగి మరియు ఇతర పంటలు పండే ప్రదేశాలను గుర్తించండి.

**IV. కార్యయోజనం :**

1. మీరు నివసించే చుట్టు ప్రక్కల ప్రదేశాలలో సాగు చేసే పంటల గురించి వివరించండి. మరియు సంబంధిత చిత్ర పటాలను సేకరించండి.

* * * * *

## అధ్యాయం – 14

# ఆర్థిక నిర్మాణం

Y1M8W7

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- పురాతన మరియు సాంప్రదాయిక ఆర్థిక వ్యవస్థ యొక్క లక్షణాలు మరియు మార్పుల స్వరూపాలు.
- ఆదాయం మరియు ఉపాధి మూలాలు
- స్థిరమైన మరియు చలనాత్మక ఆర్థిక వ్యవస్థ లక్షణాలు.
- స్వీయ– ఆర్థిక వ్యవస్థలో భారత దేశం ముందంజ.

@KTBS NOT TO BE REPUBLISHED

### నిర్మాణాత్మక మార్పు (Structural Transformation)

మనం వెనుకటి తరగతిలో ఆర్థిక కార్యకలాపాల గురించి తెలుసుకున్నాం. ఆర్థికపరమైన కార్యకలాపాలను వ్యవసాయం, పరిశ్రమలు మరియు సేవా రంగ కార్యకలాపాలుగా వర్గీకరించబడ్డాయి. ఆర్థిక వ్యవస్థలోని ఈ మూడు రంగాలలోని ఉత్పత్తి మరియు ఉపాధి స్వరూపం, ఆదాయ స్థాయిలు, సాంకేతిక వినియోగం మరియు జీవనశైలిలో జరుగుతున్న మార్పులను ఆర్థిక నిర్మాణం అంటారు.

సాధారణంగా ప్రతి ఆర్థిక వ్యవస్థ యొక్క ఆర్థిక నిర్మాణం నిరంతరం మారుతూ ఉంటుంది. ఉత్పాదనా కార్యకలాపాలలో ఉపయోగించబడే ఉత్పాదనాంగాలైన భూమి, శ్రమ, మూలధనం మరియు సంస్థల సామర్థ్యం ఉత్పత్తిని మెరుగుపరుస్తాయి. తయారీలో వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించిడం ఉపాధి స్వభావం మరియు ఉత్పత్తి స్థాయిని మారుస్తుంది.

ప్రపంచంలోని ఇతర ప్రాచీన ఆర్థిక వ్యవస్థల మాదిరిగానే ప్రాచీన భారతదేశ ఆర్థిక వ్యవస్థ కుడా వ్యవసాయ ప్రధాన ఆర్థిక వ్యవస్థ. దేశంలో ఎక్కువ భాగం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉండేది. అప్పట్లో వ్యవసాయం జీవనాధార వృత్తిగా ఉండేది. జీవనాధారమైన వ్యవసాయంలో, వారు తమ అవసరానికి తగిన ఆహారాన్ని పండించుకునేవారు. ప్రజల కోరికలు చాలా తక్కువ కావడం వలన, వారి జీవితాలు సాధారణంగా ఉండేవి. కాబట్టి శ్రమ / పని విభజన పెద్దగా ఉపయోగపడలేదు, వస్తు మార్పిడి పద్ధతులు వాడుకలో ఉండేవి. వ్యవసాయం వాణిజ్య కరించబడినందున, పురాతన ఆర్థిక వ్యవస్థలు ఆధునికత వైపుకు మారడం ప్రారంభిచాయి. రైతులు తమ ఉపయోగం కోసం పండించకుండా మార్కెట్ల కోసం పంటలు పండించసాగారు. పురాతన ఆహార ధాన్యాలైన రాగి, వరి, మొక్కజొన్న, గోధుమతో పాటు వాణిజ్య పంటలైన కొబ్బరి, పత్తి,

చెరకు, జనపనార, వేరుశెనగ మరియు సుగంధ ద్రవ్యాలు వంటి ఇతర పంటలను పండించడం మరింత లాభదాయకంగా మారింది. వీటిలో పత్తి, చెరకు మరియు ఇతర వాణిజ్య పంటలను వ్యయసాయ ఆధారిత పరిశ్రమలలో వాడకం ప్రారంభిచడం వలన, అనేక పరిశ్రమలు వృద్ధి చెందడానికి దోహదపడింది.

> **మీరు తెలుసుకోవచ్చు :**
>
> మీ ఊరిలో గతంలో ఉన్నటువంటి జనాభా మరియు ప్రస్తుతం ఉన్న జనాభా అలాగే మీ ఊరి వ్యవసాయ రంగంలో జరిగిన మార్పు గురించి.

17వ మరియు 18వ శతాబ్దాలలో బ్రిటిష్‌లో జరిగిన పారిశ్రామిక విప్లవం క్రమంగా వేర్వేరు ప్రాంతాలకు వ్యాపించింది. పారిశ్రామిక విప్లవం సమాజంలో పెట్టు బడి దారులనబడు క్రొత్త వర్గం పుట్టడానికి అవకాశం కల్పించింది. భూస్వాములైన సామంతులు తమవద్దగల డబ్బును పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి ముందుకువచ్చి పెట్టు బడిదారులు అనిపించుకున్నారు. వినూత్న పరిశోధనలను ఉపయోగించి, అపార లాభాలు గడించిన వీరు ఉత్సాహంతో అనేక రకాల పరిశ్రమలను స్థాపించారు. క్రమంగా, వ్యవసాయంతో సహా అన్ని రంగాలలో కొత్త సాంకేతికతలను ఉపయోగించడం ప్రారంభమైంది దీనివలన ఉత్పాదకత, ఉపాధి అవకాశాలు మరియు ఆదాయం పెరిగి ప్రజల జీవితాలు మెరుగుపడ్డాయి. ఇలా ప్రాచీన ఆర్థిక వ్యవస్థలు ఆధునిక ఆర్థిక వ్యవస్థలుగా మారుతున్నాయి. ఈ ప్రక్రియలో కొన్ని ఆర్థిక వ్యవస్థలు ఇతర ఆర్థిక వ్యవస్థల కంటే ముందంజలో ఉన్నాయి. కాబట్టి ప్రపంచంలోని వివిధ ఆర్థిక వ్యవస్థలు వివిధ దశల్లో ముందుకు సాగుతున్నాయి.

భారతీయ వ్యవసాయంలో కూడా ఆధునిక వ్యవసాయాన్ని అలవరచుకునే ప్రయత్నం జరిగింది. దీనివలన అధిక దిగుబడినిచ్చే విత్తనాలూ, యాంత్రిక వ్యవసాయం, రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకం ఎక్కువయ్యాయి. అంతేగాక, వ్యవసాయ విధానంలో ఉత్పత్తి మరియు వ్యవసాయంలో పలు ఆవిష్కరణల ద్వారా అనేక మార్పులు కలిగాయి. పెంపకం సాంకేతికత, నీటిపారుదల వినియోగంలో సాంకేతికతను అలవరచుకోవడం వలన ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదలకు దారితీశాయి. మితిమీరిన రసాయన ఎరువులు. పురుగు మందుల వాడకం వల్ల పర్యావరణం గణనీయంగా కలుషితమైంది. భూమి కోత పెరగడం వల్ల సారవంతమైన భూమి నాశనమైంది. మితిమీరిన నీటి వినియోగం, భూగర్భజలాలను మళ్ళీ సేకరరించుకో కపోవడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయాయి. కొన్ని సందర్భాల్లో మితిమీరిన పురుగుమందుల వాడకం వల్ల నీటి వనరులు కలుషితమయ్యాయి. ఫలితంగా, స్థిరమైన వ్యయసాయ అభివృద్ధకై సేంద్రీయ వ్యవసాయం మరియు సహజ వ్యవసాయాలు మళ్లీ ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

వీటన్నిటి పరిణామంగా భారత దేశ ఆర్థిక వ్యవస్థలో గణణీయమైన మార్పులకు దారితీశాయి. వ్యవసాయంపై ఆధారపడిన జీవనోపాధి గతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ. ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడిన వారు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. కానీ జాతీయ ఆదాయంలో వారి పాత్ర గణనీయంగా తగ్గుతోంది. సేవా రంగం ప్రస్తుతం జాతీయ ఆదాయానికి దోహదపడుతోంది. ఇది వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉపాధిని కల్పిస్తోంది. పారిశ్రామిక రంగం క్రమంగా అభివృద్ధి చెందుట వలన, సేవా రంగం తర్వాత జాతీయ ఆదాయానికి దోహద పడుతుంది.

### ఆదాయ వనరులు (Source of Income)

సాధారణ ఆర్థిక వ్యవస్థలో, ఆదాయ వనరులు రెండు మూలాల నుండి అందుబాటులో ఉంటుంది. ఇవి (1) గృహ యూనిట్లు మరియు (2) వాణిజ్య సంస్థలు. ఇవి పరస్పర వినిమయం ద్వారా ఆదాయాన్ని సృష్టిస్తాయి.

క్రింది రేఖాచిత్రంలో, సాధారణ ఆర్థిక వ్యవస్థలో గృహాలు మరియు వ్యాపార సంస్థలు పరస్పర ఆధారపడటాన్ని మరియు ఆదాయ ప్రవాహాన్ని గమనించండి.




@KTBS NOT TO BE REPUBLISHED

గృహ యూనిట్లు (ఘటకాలు) ఉత్పాదనాంగాలైన భూమి, శ్రమ/పని, మూలధనం మరియు సంస్థలు యాజమాన్యం కలిగియుండి, వాటిని వ్యాపార ఘటకాలకు సరఫరా చేస్తాయి. వ్యాపార ఘటకాలు, భూమి క్రయ విక్రయాలు, శ్రమకు కూలి, మూలధనంపై వడ్డీ మరియు సంస్థకు లభాన్నిస్తాయి. కొనుగోలు అమ్మకం, వేతనాలు, వడ్డీ మరియు లాభం ఇవి గృహ యూనిట్లు (ఘటకాల) ఆదాయాలు.

వాణిజ్య సంస్థలు తయారీ పరికరాలను ఉపయోగించుకొని, వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేసి, గృహ ఘటకాలకు అమ్ముతాయి. వీటి కోసం కుటుంబాలు చెల్లించే డబ్బు వాణిజ్య సంస్థల ఆదాయాలు.

ఆధునిక దేశాలు సంక్షేమ రాజ్యాలయ్యాయి. అందువల్ల ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం ఆదాయాన్ని సేకరించేందుకు గృహాలు మరియు వ్యాపార ఘటకాలపై పన్నులు విధిస్తాయి. ప్రతిగా, గృహ ఘటకాలకు విద్య, ఆరోగ్య, ఇళ్ళు, రవాణా, త్రాగునీరు వంటి సేవలు మరియు రక్షణను కల్పిస్తాయి. అదే విధంగా, ప్రభుత్వం సంస్థలకు రవాణా, సంపర్కం, భద్రత మరియు విద్యుత్ వంటి సేవలను కల్పిస్తుంది దీనిని కింది రేఖాచిత్రంలో గమనిద్దాం.




@KTBS NOT TO BE REPUBLISHED

**ఉపాధి వనరులు (మూలాలు) (Sources of Employment) :**

వ్యక్తులు తమ జీవితాలను గడపడానికి వ్యవసాయం, పరిశ్రమలు మరియు సేవా రంగాల వంటి ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో పని చేస్తారు. కాలక్రమంగా వ్యవసాయ ప్రధాన దేశాలు పరిశ్రమలు మరియు సేవా రంగాల ప్రధాన దేశాలవుతున్నాయి. భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడంతో, వ్యవసాయంలో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరచుకోవడం వలన అనేక మార్పులకు గురైంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరచుకోవడం మరియు నైపుణ్యం కలిగిన వ్యవసాయం వలన వ్యవసాయంలో అల్ప శ్రామిక శక్తి (Surplus Labour Force) పెరిగి దానివలా నిరుద్యోగం పెరిగింది.

ఇప్పటికీ భారతదేశంలో పరిశ్రమలు మరియు సేవా రంగాలూ విస్తరిస్తున్నాయి. శ్రామిక శక్తి (work force) వ్యవసాయం నుండి పారిశ్రామిక మరియు సేవా రంగాలకు మారసాగింది. కానీ పారిశ్రామిక మరియు సేవా రంగాలలో చాలా ఉద్యోగాలకు నైపుణ్యం కలిగిన మానవశక్తి అవసరం ఉండేది. వ్యవసాయం నుండి మారాలని కోరుకునే నైపుణ్యం లేని శ్రామిక శక్తికి ఇది పెద్ద ఆటంకం అయ్యింది. నైపుణ్యం లేని వ్యవసాయ కూలీలకు పరిశ్రమలు మరియు సేవారంగాలలో ఉద్యోగాలు దొరకలేదు. వీరిలో కొందరు శిక్షణ ద్వారా అవసరమైన నైపుణ్యాలను పొంది ఉద్యోగం సంపాదించినా, ఎక్కువ మంది వ్యవసాయంపైనే ఆధారపడ్డారు. కొన్ని రైతు కుటుంబాలు వ్యవసాయ నైపుణ్యాల ద్వారా మంచి దిగుబడిని పొంది, ఇతరులకు మార్గదర్శకంగా దేశ అభివృద్ధిలో కీలకంగా ఉన్నారు. మొత్తంపై భారత దేశంలో స్థూల దేశీయోత్పత్తికి (Gross Domestic product) వ్యవసాయపు పాత్ర తగ్గుతున్నా, వ్యవసాయంపై ఆధారపడే శ్రామికుల సంఖ్య ఇప్పటికి ఎక్కువగానే ఉంది. కాబట్టి నైపుణ్యం లేని రైతు కూలీలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది.

**స్థిరమైన మరియు క్రియాశీల (డైనమిక్) ఆర్థిక వ్యవస్థ (స్టాటిక్ మరియు డైనమిక్ ఆర్థిక వ్యవస్థ)**

స్టాటిక్ (స్థిరమైన) (Static) అనే పదం గ్రీకు భాష స్టాటిక్ (Statike) అనే పదం నుండి వచ్చింది. స్టాటికె అంటే స్థిరంగా నిలుచుట అని అర్థం. ఆర్థిక శాస్త్రంలో ఇది ఎటువంటి మార్పు లేని పరిస్థితిని సూచిస్తుంది. స్థిరమైన ఆర్థిక వ్యవస్థ అనేది కాలాతీత ఆర్థిక వ్యవస్థగా, ఉంటుంది. ఇక్కడ ఎటువంటి మార్పులు ఉండవు. ఆర్థిక వ్యవస్థ ప్రాథమిక అంశాలైన జనసంఖ్యా ప్రమాణం, మూలధన సరఫరా, ఉత్పత్తి విధానం, వ్యాపార సంస్థల స్వభావం మరియు ప్రజల కోరికలు వంటివి మారకుండా స్థిరంగా ఉంటాయి. కాబట్టి ఆర్థికాభివృద్ధి మందగించింది.

బ్రిటీష్ పాలనలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన ఆర్థిక వ్యవస్థగా ఉండేది. బ్రిటిష్ వారి సుదీర్ఘ దోపిడీ ఫలితంగా, భారతదేశం పేద దేశంగా మారింది. పౌష్టికాహారం కొరత మరియు ఆరోగ్య సౌకర్యాల కొరతల వలన మరణాల రేటు పెరిగింది. పేదరికం వలన పెట్టుబడుల కొరత ఎక్కవగా ఉండేది. వ్యవసాయం మరియు పరిశ్రమలలో అనేక పురాతన ఉత్పత్తి విధానాలు ఇంకా ఉపయోగంలో ఉండేవి. అందువల్ల స్వాతంత్ర్యా నికంటే మునుపు భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేది (ఎలాంటి మార్పులేకుండా).

డైనమిక్ (క్రియాశీల) అనే పదం గ్రీకు (డైనమికోస్) "dynamikos" అను పదం నుండి వచ్చింది, దీని అర్థం శక్తివంతమైన మార్పు లేదా నిరంతర మార్పును సూచిస్తుంది. క్రియాశీల ఆర్థిక శాస్త్రం ఆర్థిక వ్యవస్థలోని మార్పుల అధ్యయనాన్ని సూచిస్తుంది. ఇది ఆయా కాలాల ఆర్థిక వ్యవస్థలో ఏర్పడు మార్పుల ప్రక్రియలను విశ్లేషింది. క్రయాశీల ఆర్థిక వ్యవస్థలో ఒక కాలం నుండి మరొక కాలపు జనాభా ప్రమాణం, పెట్టుబడుల సరఫరా, ఉత్పత్తి విధానం, లావాదేవీల

© KTBS NOT TO BE REPUBLISHED

సంస్థల స్వభావం, ప్రజల కోరికలు నిరంతరం మారుతూ ఉంటాయి. ఆర్థిక వృద్ధి ప్రతి సంవత్సరం నిరంతరంగా మారుతూ ఉంటుంది. దీనివలన ఆర్థిక వ్యవస్థ ఆధునికత కూడా మారుతూవుంది. వినూత్న సాంకేతికత వినియోగం వలన ఉత్పత్తి విధానం మరియు ఉత్పత్తి ప్రమాణంలో మార్పుచెందుతుంది. తద్వారా ప్రజల జీవనశైలి మారుతూవుంది.

స్వాతంత్ర్యానంతరం భారతదేశ ఆర్థిక వ్యవస్థ క్రియాశీల ఆర్థిక వ్యవస్థగా మారింది. ఆరోగ్య సౌకర్యాల విస్తరణ కారణంగా, మరణాల రేటు తగ్గి జీవిత కాలం పెరిగింది. పంచవర్ష ప్రణాళికల ద్వారా పెట్టుబడులను పెంచబడింది. వినూత్న సాంకేతికతల వినియోగంతో వ్యవసాయం మరియు పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి పద్ధతులు వేగంగా మారుతున్నాయి. అందువల్ల ఉత్పత్తి పెరిగింది. ప్రజల జీవితాలు మారుతున్నాయి మరియు వారి అవసరాలు మారుతున్నాయి. 1991 తరువాత అమలు చేయబడిన నూతన ఆర్థిక విధానాల కారణంగా సరళీకరణం, ప్రైవేటీకరణం మరియు ప్రపంచీకరణ ప్రక్రియలు మార్పుల వేగాన్ని పెంచాయి. దీనివలన ఆర్థిక వ్యవస్థలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వ్యవసాయంపై ఇది ప్రతికూల ప్రభావం చూపితే, సేవారంగంపై సానుకూల ప్రభావం చూపింది, పారిశ్రామిక రంగం క్రమంగా అభివృద్ధి చెం దసాగింది. ప్రభుత్వపు కొత్త ఆర్థిక విధానాల వల్ల, కష్టాలకు గురైన ప్రజలకు 'భద్రతా వలయం' (Safety Net) ను రూపొందించడానికి శ్రమిస్తూ, అందరి కలయికగల అభివృద్ధి (Inclusive Growth) కై ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది.

NOT TO BE REPUBLISHED @KTRS

## అభ్యాసాలు

**I. ఖాళీలు పూరించండి:**

1. నిర్మాణాత్మక మార్పు ________ కార్యకలాపానికి సంబంధించింది.
2. పురాతన / సాంప్రదాయిక ఆర్థిక వ్యవస్థలో ________ ప్రధానంగా ఉండేది.
3. సాధారణ ఆర్థిక వ్యవస్థలో ________ వలయాలు ఉంటాయి.
4. స్థిరమైన ఆర్థికశాస్త్రం ________ పదం నుండి వచ్చింది.
5. పారిశ్రామిక విప్లవం మొదటిగా ________ దేశంలో జరిగింది.

**II. ఈ క్రింది ప్రశ్నలకు గుంపుల్లో చర్చించి జవాబు రాయండి.**

6. నిర్మాణాత్మక మార్పు అంటే ఏమిటి?

7. పురాతన ఆర్థిక వ్యవస్థ లక్షణాలను పేర్కొనండి?

8. పెట్టుబడిదారి వర్గం ఎలా ఉద్భవించింది?

9. ఆదాయ వనరులు ఏవి?

10. ఉపాధికి మూలాలు ఏవి?

11. స్థిరమైన మరియు క్రియాశీల ఆర్థిక శాస్త్రాల వ్యత్యాసాన్ని వివరించండి?

**III. కార్యా చరణం :**

1. మీ గ్రామంలో రైతులు 20 సంవత్సరాల క్రితం ఎటువంటి పంటలు పండించేవారో మీ తల్లిదండ్రులను అడిగి తెలుసుకుని జాబితా తయారుచేయండి. ప్రస్తుతం మీ గ్రామంలో ఏ పంటలు పండుస్తున్నారో పోల్చండి. 20 సంవత్సరాల కాలంలో మీ గ్రామంలోని పంటలలో వచ్చిన మార్పులను గుర్తించి, దీనిపై క్లుప్తంగా ఒక వ్యాసం రాయండి.

**IV. కార్యయోజనం :**

1. ప్రభుత్వంతోగల వృత్తాకార ఆదాయ ప్రవాహ చిత్రాన్ని గీసి, వివరించండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

* * * * *

అధ్యాయం – 15

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ రంగాలు

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రముఖ రంగాలు
- ప్రాథమిక రంగం అర్థం మరియు ప్రాముఖ్యత.
- తయారీ రంగం వర్గీకరణ మరియు ప్రాముఖ్యత.
- ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల పాత్ర.
- తృతీయ రంగం ప్రాముఖ్యత.
- కర్ణాటక ఆర్తిక వ్యవస్థ

NOT TO BE REPUBLISHED @KTBS

మీకు ఈపాటికే తెలిసినట్లుగా, ఆర్థిక కార్యకలాపాల ఆధారంగా భారత ఆర్థిక వ్యవస్థ మూడు రంగాలుగా విభజించబడింది. అవి ఏవనగా......

1. **ప్రాథమిక రంగం:** వ్యవసాయం, పశుసంరక్షణ, అడవులు, చేపల పెంపకం మరియు మైనింగ్ మొదలైనవి.
2. **ద్వితీయ రంగం :** వివిధ పరిశ్రమలు, భవన నిర్మాణం, విద్యుత్ ఉత్పత్తి మొదలైనవి.
3. **తృతీయ రంగం:** విద్య, రవాణా, సంపర్కం, గోదాములు, పర్యాటకం, హోటల్ మరియు రెస్టారెంట్, భీమా, రియల్ ఎస్టేట్ వ్యాపార సేవలు, ప్రజా పరిపాలన మొదలగునవి.

### ప్రాథమిక రంగం (Primary Sector):

ప్రాథమిక రంగంలో వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలైన పట్టు, తోటల పెంపకం, పశుపోషణ, కోళ్ల పెంపకం, మత్స్య పరిశ్రమ, పూల పెంపకం ఉన్నాయి. ఇవి పరిశ్రమకు సంబంధించిన ముడిసరుకులను సమకుర్చుతాయి.

**వ్యవసాయ రంగం ప్రాముఖ్యత :** భారతదేశంలో వ్యవసాయం ఒక ప్రముఖ వృత్తి. ఇది ఇప్పటికీ మన ఆర్థిక వ్యవస్థకు వెన్నె ముక.

1) అధిక జనాభా జీవనోపాధికై ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.

2) వ్యవసాయాధారిత పరిశ్రమలకు ముడిసరుకులను అందిస్తుంది.

3) ప్రజలకు ఆహారం మరియు జంతువులకు మేత అందిస్తుంది.

4) రైతుల పొదుపు ద్వారా పెట్టుబడులను సేకరించేందుకు వ్యవసాయం సహాయపడుతుంది

వ్యవసాయం ఒక ముఖ్యమైన వృత్తి అయినప్పటికీ, రైతు పరిస్థితి ఇంకా సంతృప్తికరంగా లేదు. దీనికి కారణాలు:


వ్యవసాయం

1) చాలా మంది రైతులు సన్న మరియు అతి సన్నకారు రైతులే.

2) వ్యవసాయ భూమిలో ఎక్కువ భాగం వర్షాధారితమే.

3) వ్యవసాయ రంగంలో ఉత్పాదకత చాలాతక్కువ ఉంది.

4) చాలా మంది రైతులు ఆధునిక వ్యవసాయ సాధనాలు మరియు కొత్త ఉత్పదనా సాంకేతికతలను అలవరచుకోవడంలో వెనుకబడి ఉన్నారు.

5) మధ్యవర్తుల ఒత్తిడుల కారణంగా రైతులకు తమ ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర లభించడం లేదు.

దేశంలో వ్యవసాయోత్పత్తిని పెంచేందుకు, రైతుల స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది.

**కార్యాచరణం :**

*1.* మీ ఊరిలో ఒక రైతును కలుసుకుని క్రింది అంశాల గురించి వివరాలు సేకరించండి.

(ఎ) ఈ సంవత్సరం అతను పండించిన పంటలేవి?

(బి) పంట తరువాత అమ్ముకునే వ్యవస్థ ఎలావుంది.

## ద్వితీయ రంగం (Secondary Sector)

ద్వితీయ రంగాన్ని తయారీ రంగం అని కూడా అంటారు. ఇక్కడ ముడి పదార్థాలను ఉత్పత్తులుగా మార్చబడతాయి. పరిశ్రమలను మూడు విధాలుగా వర్గీకరించవచ్చును. అవి యేవనగా

(అ) వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు.

(ఆ) అటవీ ఆధారిత పరిశ్రమలు.

(ఇ) ఖనిజ ఆధారిత పరిశ్రమలు.

**కార్యాచరణం :**

ఇటీవల వ్యవసాయ రంగం మెరుగుపడడానికి సంబంధించి కలిగే పరిణామాలను తెలుసుకోండి.

యాజమాన్యం ఆధారంగా పరిశ్రమలు రెండు గుంపులుగా వర్గీకరించ బడ్డాయి. ఇవి సార్వజనిక రంగ పరిశ్రమలు మరియు ప్రైవేట్ రంగ పరిశ్రమలు. అయితే సార్వజనిక రంగ పరిశ్రమలు ప్రభుత్వం లేదా పబ్లిక్

© KTBS NOT TO BE REPUBLISHED

యాజమాన్యంలో ఉంటాయి. వీటిని సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైసస్ (CPSE) మరియు స్టేట్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజస్ (SPSE) గా వర్గీకరించారు. ప్రైవేట్ రంగ పరిశ్రమలు ప్రైవేట్ వ్యక్తుల యాజమాన్యంలో ఉంటాయి. వీటిలో బహుళజాతి సంస్థలు మరియు ఇతర ప్రైవేట్ పరిశ్రమలు ఉన్నాయి.



పరిశ్రమ

పెట్టుబడులు మరియు యంత్రోపకరణాల ఆధారంగా పరిశ్రమలను భారీ స్థాయి పరిశ్రమలు మరియు సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమ (MSME's) అని వర్గీకరించ బడును.

**భారతదేశంలో సార్వజనిక రంగం:** స్వాతంత్ర్యానికి మునుపు భారత ఆర్థిక వ్యవస్థలో ప్రజల ఆర్థిక వ్యవస్థ కార్యకలాపాల్లో సార్వజనిక రంగ భాగస్వామ్యం దాదాపుగా లేదు. అప్పుడు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న వ్యాపార సంస్థలైన : రైలు రవాణా, రేవు ట్రస్ట్, తపాలా మరియు టెలిగ్రాం, విమాన రక్షణ పరిశ్రమలు మాత్రమేస ఉండినవి.

స్వతంత్ర భారత దేశంలో 1956లో పారిశ్రామిక విధానం అమలులోకి వచ్చిన తర్వాత, అనేక రంగ పరిశ్రమలు పెద్ద ఎత్తున వ్యాప్తి చెందాయి. సార్వజనిక రంగ సంస్థలు (PSUలు) ప్రస్తుతం వాటి నిర్వహణ స్థాయి, పరిధి, సాంకేతిక నైపుణ్యం మరియు ఉద్యోగ సృష్టి పరంగా జాతీయ ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. భారతదేశంలోని ప్రధాన సార్వజనిక రంగ సంస్థలు BEL, BHEL హిందుస్థాన్ షిప్ బిల్డింగ్ సెంటర్ మొదలైనవి.

**ప్రైవేట్ రంగం:** ప్రైవేట్ రంగం అన్ని రకాల వ్యక్తిగత మరియు ప్రైవేట్ కంపెనీలకు సంబంధించినది. ఈ రంగంలో ఉత్పాదన కార్యకలాపాలకు సంబంధించి వివిధ ఉత్పాదక కంపెనీలు వ్యక్తిగతంగా లేదా ప్రైవేట్ సంస్థల యాజమాన్యం మరియు నిర్వహణకు లోబడిఉంటాయి. ఉదా: టాటా, బిర్లా, జిందాల్, మహీంద్రా, అంబానీ, కిర్లోస్కర్ మొదలైనవి.

**బహుళజాతి సంస్థలు (MNCs') :** తమ స్వదేశంలో ప్రధాన కార్యాలయం కలిగి ఉండి, రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాలలో వ్యాపారాలు మరియు ఆర్థిక లావాదేవీలను నిర్వహించే కంపెనీలను బహుళజాతి సంస్థలు (MNC's) అని అంటారు. భారతదేశంలో ఆర్థిక సంస్కరణల అమలు తర్వాత చాలావరకు బహుళజాతి సంస్థలు తమ వ్యాపార విభాగాలను స్థాపించాయి. ఉదా: సోనీ (జపాన్) సామ్ సంగ్ (ద. కొరియా), హిందుస్థాన్ లివర్ (ఇంగ్లండ్) వంటివి.

NOT TO BE REPUBLISHED ©KTBS

1991 నాటి నూతన ఆర్థిక సంస్కరణల తరువాత భారత ప్రభుత్వం వివిధ మౌళిక సదుపాయాల ప్రాజెక్టులలో సార్వజనిక – ప్రైవేట్ భాగస్వామ్యాన్ని (Public Private partnership) ఏర్పాటు చేసింది. 1991 నాటి నూతన ఆర్థిక సంస్కరణల తర్వాత, ప్రైవేటీకరణకు మరింత ప్రాధాన్యత ను సంతరించుకుంది.

**పారిశ్రామిక రంగం ప్రాముఖ్యత:** పారిశ్రామిక రంగం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఆర్థికాభివృద్ధిలో ఈ రంగం ప్రాముఖ్యత:

1) దేశానికి మరింత ఆదాయన్ని తెస్తుంది.
2) ప్రజలకు ఉపాధి కల్పిస్తుంది.
3) పారిశ్రామిక అభివృద్ధి వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.
4) ట్రాక్టరులు, వ్యవసాయ యంత్రాలు, ఎరువులు వంటివాటిని అందించడంద్వారా వ్యవసాయ ఆధునీకరణకు తోడ్పడుతుంది.
5) నగరాలు మరియు పట్టణాలకు ప్రజలు వలస పోవుట ద్వారా వ్యవసాయ భూమిపై ఒత్తిడిని తగ్గిస్తుంది.
6) ఎక్కువ విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించడానికి సహాయపడుతుంది.
7) పారిశ్రామిక ప్రదేశాలు వ్యాపారం, విద్య, రవాణా, బ్యాంకింగ్ మొదలైనవాటికి కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయి.

## తృతీయ రంగం (Tertiary Sector)

తృతీయ రంగాన్ని సేవా రంగం అని కూడా అంటారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సేవా రంగం ఆధిపత్యంలో ఉంది. బ్యాంకింగ్, భీమా, వ్యాపారం, మార్కెటింగ్, కమ్యూనికేషన్, ఆరోగ్యం, విద్య మరియు శిక్షణ మొదలైనవి సేవల రంగం యొక్క ప్రముఖ విభాగాలు.

**బ్యాంకులు:** ప్రజల నుండి వివిధ రకాల డిపాజిట్ల ద్వారా డబ్బును స్వీకరించు ఆర్థిక సంస్థలే బ్యాంకులు. ఇవి డబ్బు అవసరమైన వారికి రుణాలు కూడా ఇస్తాయి. పొదుపుదారులు మరియు పెట్టుబడిదారుల మధ్య బ్యాంకులు మధ్యవర్తులుగా కార్య నిర్వహణ చేస్తాయి.

**భీమా:** భీమా అనేది డబ్బు నష్టానికి వ్యతిరేకంగా రక్షణనిచ్చు ఒక మార్గం. ఇది మానవ జీవితానికి వినాశనం మరియు ఆస్తికి నష్టం కలిగించే ప్రమాదకర సంఘటనల నుండి రక్షణను కల్పిస్తుంది. ఉదా: మరణం, ప్రమాదాల వల్ల వైకల్యం, వృద్ధాప్యం, అనారోగ్యం, దొంగతనం, అగ్ని ప్రమాదం,

NOT TO BE REPUBLISHED @KTBS

భూకంపం, పైరసీ మొదలైనవి. భీమాలో రెండు రకాలు ఉన్నాయి. అవి సాధారణ భీమా మరియు జీవిత భీమా.



రవాణా

**రవాణా:** రవాణా అనేది ప్రయాణీకులను మరియు వస్తువులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి చేరవేసే వ్యవస్థ. ఇందులో భూరవాణా, జల రవాణా, మరియు వాయు రవాణా అను వివిధ రకాలున్నాయి. ఇవి ఆర్థికాభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. రవాణా సరకులు-సేవలకు విస్తారమైన మార్కెట్‌ను సమకూర్చుతుంది.

**కమ్యూనికేషన్:** ఆలోచనలు, భావాలు మరియు సమాచారాన్ని ఒకరి నుండి మరొకరికి, ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మార్పిడి చేసే వ్యవస్థ. ఇది తపాలా సేవలు, టెలికమ్యూనికేషన్ /దూర సంపర్కం, ఫ్యాక్స్‌లు, ఇ-మెయిల్, వార్తాపత్రికలు, ఇంటర్నెట్ మొదలైనవి ప్రపంచంలోని ప్రతి మూలలో ఉన్న వ్యక్తులను సంపర్కించడానికి ఉపయోగపడతాయి.

NOT TO BE REPUBLISHED @KTBS




**ఆరోగ్యం:** 'ఆరోగ్యమే మహా భాగ్యం' మరియు 'శక్తివంతమైన శరీరంలో శక్తివంతమైన మనసు ఉంటుంది 'అనే మాటలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆరోగ్యానికి గల ప్రాధన్యతను తెలియజేస్తాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ప్రకారం. 'శారీరక, మానసిక, సామాజిక మరియు మేధోపరమైన రుగ్మతలు లేని వాడు ఆరోగ్యవంతుడని పించుకుంటాడు.

భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ మెరుగుపడుతోంది. మరణాల రేటు ప్రతి వెయ్య మందికి 7.2 శిశు మరణాల రేటు ప్రతి వెయ్యి మందికి 47గా, మరియు పిల్లల మరణాల రేటు వెయ్యి మందికి 15కి తగ్గిపోయింది. 2011లో సగటు ఆశించిన ఆయుః ప్రమాణం 66.9 కు పెరిగింది. వైద్యపరమైన అవగాహన కార్యక్రమాలు క్షయ, కలరా మరియు మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులను నియంత్రించడంలో సహాయపడ్డాయి. ప్రభుత్వ ధృడ సంకల్పం వల్ల భారతదేశం నుండి పోలియో పూర్తిగా నిర్మూలించబడింది.

విద్య : Education అనే పదం Educate (ఎజుకేర్) అనే లాటిన్ పదం నుండి ఉద్భవించింది. దీని అర్థం ''వెలుతురు వైపుకు సాగడం'' జాతి పిత గాంధీగారి ప్రకారం ''విద్య అనేది పిల్లల వ్యక్తిత్వంలో సమగ్ర వికాసాన్ని కల్పిస్తుంది''.

ప్రభుత్వం అక్షరాస్యత రేటును పెంచడం కోసం 1988లో ''జాతీయ అక్షరాస్యత మిషన్'' 2001లో సర్వశిక్షా అభియాన్ (SSA), 1995 లో 'మధ్యాహ్న భోజనం పథకం' అమలు చేసింది. మన దేశంలో మాధ్యమిక విద్య నాణ్యతను మెరుగుపరచడానికి, మార్చి 2009 లో 'జాతీయ మాధ్యమిక శిక్షణ అభియాన్' (RMSA) మరియు సెప్టెంబర్ 2009లో 'సాక్షర భారతదేశం' కార్యక్రమాలను ప్రారంభించబడ్డాయి.

| జాతీయ ఆదాయానికి వివిధ రంగాల సేవలు | | | | |
|---|---|---|---|---|
| రంగాలు | 1950&51 (%) | 1990-91(%) | 2000-01 (%) | 2011-12 (%) |
| 1. ప్రాథమిక రంగ | 59 | 35 | 27 | 14 |
| 2. ద్వితీయ రంగం | 13 | 24 | 25 | 27 |
| 3. తృతీయ రంగం | 28 | 41 | 48 | 59 |

NOT TO BE REPUBLISHED ©KTBS

పైన పేర్కొన్న గణాంకాలు మూడు రంగాలు జాతీయ ఆదాయానికి చేసిన సేవలు మరియు తృతీయ రంగం దాని వివిధ విభాగాల ద్వారా చేసిన సేవలను తెలుసుకోవచ్చు.

**కర్ణాటక ఆర్థిక వ్యవస్థ (Karnataka Economy)**

కర్ణాటక 1,91,791 చ.కి.మీ వైశాల్యం కల్గియుంది. ఇది భౌగోళికంగా భారతదేశంలో 8వ అతి పెద్ద రాష్ట్రం. పరిపాలన నిమిత్తం దీన్ని నాలుగు రెవెన్యూ విభాగాలుగా, 31 జిల్లాలు మరియు 239 తాలూకాలుగా విభజించబడింది. ఇది పశ్చిమ కనుమలతో సతత హరితారణ్యములు, సం పన్న వృక్షజాలం, జంతుజాలం మరియు ఖనిజ నిల్వలు వంటి సహజ వనరులను పొంది ఉంది. ఈ వనరులు ఆర్థికాభివృద్ధికి వివిధ రకాలుగా దోహదపడ్డాయి. ఇటువంటి వనరులను కల్గియున్న రాష్ట్రంలో వివిధ విభాగాలు ఆర్థకాభివృద్ధిలో తమ సేవలను అందిస్తున్నాయి.

**వ్యవసాయం:** కర్ణాటకలో 52% కంటే ఎక్కువ మంది శ్రామిక ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారురాష్ట్రంలో వ్యవసాయ పంటలు చక్కని వైవిధ్యతను కలిగివున్నాయి. కర్ణాటక ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వతంత్రతను సాధించింది. కాని పప్పు ధాన్యాల ఉత్పత్తిలో కొరత గల్గివుంది.

సాగు చేస్తున్న భూమిలో దాదాపు 30 శాతం భూమి నీటిపారుదలకు మరియు 70 శాతం భూమి వర్షంపై ఆధారపడి ఉంది. పెద్ద మరియు చిన్నతరహా నీటిపారుదల పథకాల ఏర్పాటువలన

నీటిపారుదల సామర్ధ్యం పెంచారు. ఉదా: ఘటప్రభా, మలప్రభా, తుంగభద్రా, నారాయణపుర, ఆలమట్టి, హేమావతి, హారంగి, కృష్ణరాజ సాగరం మొదలైనవి.

కర్ణాటకలో వరి, జొన్న, రాగి, గోధుమ, మొక్కజొన్న, సజ్జలు వంటివి ప్రముఖ ఆహార పంటలు. పత్తి, చెరకు, పొగాకు, బంగాళ దుంప, నూనె గింజలు, కాఫీ, టీ వంటివి రాష్ట్రపు ప్రముఖ ఆహారేతర పంటలు. ఏలకులు, మిరప, మామిడి, కొబ్బరి, వక్క మరియు అరటి ప్రముఖ మసాలాదినుసులు మరియు తోట పంటలు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తమదైన సేవలు అందిస్తున్నాయి.

**ఉద్యానవన సాగు (హార్టికల్చర్) :** హార్టికల్చర్ సాగులో కర్ణాటక అగ్రగామిగా ఉంది. ఉద్యాన పంటల సాగును మెరుగు పరచడానికి రాష్ట్రప్రభుత్వం అనేక ప్రోత్సాహక చర్యలు చేపట్టింది. అవి ఏవనగా ప్రదేశం విస్తరించడం, రైతులకు సహాయం, విత్తనాలు మరియు మొక్కలను అందించడం, సూక్ష్మ నీటిపారుదల, పురుగులు మరియు రోగ నియంత్రణ, కోత తరువాత మార్కెట్‌ను అందుబాటులోకి తేవడం వంటివి. తోటలు మరియు నర్సరీలను మరింత శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు 'కర్ణాటక స్టేట్ హార్టికల్చరల్ డెవలపెమెంట్ ఏజెన్సీ' (KHDC) స్థాపించబడింది. ఉద్యానవన పంటల విస్తరణకు నబార్డ్ (NABARD) ద్వారా రుణ సుదపాయం కల్పిస్తోంది.


మామిడి చెట్టు

**కర్ణాటకలో పూల పెంపకం :** పూల పెంపకాన్ని ఫ్లోరికల్చర్ అని కూడా అంటారు. ఇందులో పువ్వుల పెంపకం, ఉద్యానవనాల కోసం అలంకారమైన మొక్కల పెంపకం మరియు పూల పరిశ్రమలు ఉన్నాయి. పూల పెంపకంలో కర్నాటక ప్రథమ స్థానం లో ఉంది. రాష్ట్రంలో దేవనహళ్ళి, చిక్కబళ్ళాపుర, హూవిన హడగలి మరియు సవ(ణు)నూరు వంటి తాలూకాలు పూల పెంపకం చేస్తున్నాయి. భారతదేశం నుండి పువ్వుల ఎగుమతి పెరుగడం వలన పువ్వుల చాలా వరకు కర్ణాటక నుండి ఎగుమతి చేయబడతాయి. 'కర్ణాటక అగ్రికల్చరల్ బేస్డ్ ఇండస్ట్రీస్ ఆర్గనైజేషన్' (Karnataka Agro Industrees Corporation), 'నేషనల్ ఫ్లోరికల్చర్ కౌన్సిల్‌లు' కర్ణాటకలో పూల పరిశ్రమ స్థాపించడానికి, శీతల గిడ్డంగి మరియు రవాణా ఖర్చులలో సహాయ ధనం / సబ్సిడీని అందిస్తుంది. పూల పెంపకం ఇటీవల ఒక పరిశ్రమగా ఎదుగుతుండటం వలన, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతోంది.


పూల తోట

© KTBS NOT TO BE REPUBLISHED

**పశుసంపద మరియు పాడిపరిశ్రమ అభివృద్ధి :** భారతదేశంలో పాల ఉత్పత్తిలో కర్ణాటక పదవస్థానంలో ఉంది. దేశంలోని మొత్తం పశుసంపద మరియు కోళ్ళ సంఖ్యలో మన రాష్ట్రంవాటా వరుసగా 6.20 అంత మరియు 6.48 శాతం. రాష్ట్ర పాల ఉత్పాదన 2021-22లో 11.80 మిలియన్ టన్నులకు పెరిగింది. కర్నాటక రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన పశువుల ఆసుపత్రుల ద్వారా పశువులు మరియు కోళ్ళ ఆరోగ్యం సంరక్షి చబడుతుంది.



**పశువుల పెంపకం**

కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (KMF) అనేది రాష్ట్ర స్థాయి సహకార సంస్థ. ఇది 'క్షీరాభివృద్ధి కార్యాచరణ' (Operational Flood) లో రాష్ట్రంలో డయిరీ అభివృద్ధిని అమలు చేయుచున్నది. ఇది వినియోగదారులకు పాలు మరియు పాల ఉత్పత్తులను కూడా విక్రయిస్తుంది.

**చేపల పెంపకం :** కర్ణాటక రాష్ట్రం 320 కి.మీ. పొడవైన తీర ప్రాంతాన్ని కలిగి ఉంది. 27,000 చ.కి.మీ. విశాలమైన పరీవాహక ప్రాంతంలో 6 లక్షల హెక్టార్లకు పైగా లో తట్టు నీటి వనరులతో మత్స్య సంపద అభివృద్ధికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో 9.61 లక్షల మంది మత్స్యకారులు ఉండగా వారిలో 3.28 లక్షల మంది మత్స్యకారులు తీరంలో ఉండగా, 6.33 లక్షల మంది మత్స్యకారులు రాష్ట్రంలో ఉన్నారు. 2021-22లో చేపల సగటు ఉత్పత్తి సుమారు 10.74 మెట్రిక్ లక్షల టన్నులు. భారతదేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో కర్ణాటక రాష్ట్ర ఉత్పత్తి 6.7 శాతం. రాష్ట్రంలో ఏడు ఫిషింగ్ పోర్టులు ఉన్నాయి. అవి కారవార, తద్రి, హొన్నావర, భట్కల్, గంగొళ్ళి, మల్పే మరియు మంగళూరు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు భారత ఆర్థిక వ్యవస్థకు విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని గడించి పెడతాయి.

**పరిశ్రమలు :** భారతదేశంలోని అతి పెద్ద సర్వజనిక రంగ సంస్థల్లో కొన్నింటికి కర్ణాటక నిలయం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL) పరిశ్రమ భారత వైమానిక దళం కోసం మరియు దేశీయ విమానాల తయారీకి సంబంధించిన పరిశోధన మరియు అభివృద్ధికి తనను తాను అంకితం చేసుకుంది. ఇది 9,500 మంది కంటే ఎక్కువ మంది ఉద్యోగులతో కర్ణాటకలో అతిపెద్ద సార్వజనిక రంగ సంస్థ. నేషనల్ ఏరోస్పేస్ లాబొరేటరీ (NAL), ఇండియా హెవి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (BHEIL), ఇండియన్ టెలిఫోన్ ఫ్యాక్టరి (ITI), భారత్ ఎర్త్ మువర్స్ లిమిటెడ్ (BEML), భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (BEL), హిందుస్థాన్ మెషీన్ టూల్స్ (HMT) వం టివి కర్ణాటకలోగల సర్వజనిక రంగ బృహత్ పరిశ్రమలు. మైసూరులోగల టి.వి.ఎస్ మోటారు సైకల్స్ తయారి విభాగం, ధార్వాడ టాటా మోటార్స్, విద్యుత్ పరికరాల తయారీ కంపెనీలైన

NOT TO BE REPUBLISHED ©KTBS

కిర్లోస్కర్, లార్సన్ మరియు ట్యూబ్రో (L & T) మొదలగునవి కర్ణాటకలోని కొన్ని ప్రధాన ప్రైవేట్ రంగ పరిశ్రమలు. ఇన్ఫోసిస్, విప్రో మరియు టి.సి.ఎస్ (TCS) కర్ణాటకలో ముందువరుసలో గల ప్రముఖ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి కంపెనీలు.

కర్ణాటక కూడా గణనీయమైన వనరులు మరియు నైపుణ్యంతో బయోటెక్నాలజీ పరిశ్రమలో ముందుంది. పారిశ్రామిక ఆధారిత బయోటెక్నాలజీ విధానాన్ని అనుసరించిన మొదటి రాష్ట్రం కర్ణాటక. పారిశ్రామిక రంగం రాష్ట్ర ప్రజలకు ఉపాధిని కల్పిస్తోంది. ఇది ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది.

**బ్యాంకింగ్:** భారతదేశ రత్న సర్.ఎం. విశ్వేశ్వరయ్య 'స్టేట్ బ్యాంక్ ఆఫీ మైసూర్' ను 1913 లో స్థాపించారు. అప్పటి నుండి, కర్ణాటక బ్యాంకింగ్ వ్యాపారంలో అగ్రస్థానంలో ఉంది. దక్షిణ కన్నడ మరియు ఉడుపి జిల్లాలు బ్యాంకింగ్ పరిశ్రమకు ఊయలలు "అనిపించుకున్నాయి. కెనరా బ్యాంక్, బ్యాంక్ ప్రధాన సార్వజనిక రంగ బ్యాంకులుగ తమ మూల స్థానాన్ని ఈ రెండు జిల్లాల్లో కలిగి ఉన్నాయి. కెనరా బ్యాంక్ రాష్ట్రంలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు (RRB) ని తొలిసారిగా స్పాన్సర్ చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం 12 సార్వజనిక రంగ వాణిజ్య బ్యాంకులు, 16 ప్రైవేట్ వాణిజ్య బ్యాంకులు మరియు రెండు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులూ ఉన్నాయి. IDBI, axis, ICICI ఇవి కర్ణాటక రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రధాన ప్రైవేట్ బ్యాంకులు. బ్యాంకింగ్ వ్యవస్థ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుంది.

@KTBS
NOT TO BE REPUBLISHED

**పర్యాటకం:** విభిన్న వారసత్వం మరియు సాంస్కృతిక నేపథ్యంతో పర్యాటక రంగం సమాజం యొక్కస్థిరమైన అభివృద్ధికి కర్ణాటకకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి. 1988 నుండి పర్యాటకానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. కర్ణాటక పర్యాటక రంగం రాష్ట్ర సామాజిక-ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది. అలాగే నైపుణ్యం కలిగిన మరియు నైపుణ్యం లేని కార్మికులకు విస్తృతమైన ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తుంది. ఇది రవాణా, వ్యాపారం, ఆరోగ్య సంరక్షణ, ఉద్యానవనాల పెంపకం, పూల పెంపకం మరియు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి కూడా సహాయపడుతుంది.


స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు

**విద్యుత్:** కర్ణాటకలో ఐదు రకాల విద్యుత్తు ఉత్పత్తి అవుతోంది. అవి జలవిద్యుత్, ఉష్ణ విద్యుత్, అణు విద్యుత్,

వాయు విద్యుత్, సౌర విద్యుత్, రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి ప్రముఖ వనరు జలవిద్యుత్. విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు 'కర్ణాటక ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (KPCL) యొక్క యాజమాన్యం మరియు నియంత్రణకు లో బడి ఉన్నాయి. కర్ణాటక ఎలక్ట్రిసిటీ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటేడ్ (KPTCL) రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ పంపిణీకి బాధ్యత వహిస్తుంది.



**వాయు విద్యుచ్ఛక్తి**



**సౌర విద్యుచ్ఛక్తి**



**జల విద్యుచ్ఛక్తి**

@KTBS NOT TO BE REPUBLISHED

**రవాణా:** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రవాణా అనేది జీవనాధారం. వ్యవసాయం, పరిశ్రమలు, మైనింగ్, వాణిజ్యం వంటి ఆర్థిక కార్యకలాపాలు రవాణా వ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. సరైన రవాణా సౌకర్యం లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదు. అందువల్ల, రవాణా వ్యవస్థను 'ఆర్థికాభివృద్ధికి తాళం చెవి' అంటారు. రైలు రవాణా, జల రవాణా మరియు విమానయానం ఇవి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి కీలకం.

**రోడ్డు రవాణా:** కర్నాటకలో విస్తృతమైన రోడ్ నెట్‌వర్క్ ఉంది. రోడ్లు రాష్ట్ర నలుమూలలను కలుపుతున్నాయి. ఇవి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలకు మౌళిక సదుపాయాలుగా పనిచేస్తాయి. ప్రైవేట్ ఫైనాన్షియర్ల సహకారంతో ప్రధాన రహదారులు మరియు వంతెనలను అభివృద్ధి చేయబడుతున్నాయి. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ పథకం క్రింద ప్రధాన రహదారులద్వారా ప్రతి గ్రామానికి రోడ్ల సంపర్కాన్ని కల్పించబడుతుంది.

కర్ణాటక స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ అనేది ప్రభుత్వ యాజమాన్య సంస్థ. ఇది సమర్థవంతమైన ప్రజా రవాణాకు ప్రసిద్ధి చెందింది. సమర్థవంతమైన మరియు సజావుగా

పనిచేయడం కోసం ప్రభుత్వం ఈ రవాణాను నాలుగు కార్పొరేషన్‌లుగా విభజించబడింది. (1) కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (KSRTC), (2) బెంగళూరు మహానగర రవాణా సంస్థ (BMTC) (3) వాయవ్య కర్ణాటక రోడ్ రవాణా సంస్థ (NWKRTC) మరియు (4) కల్యాణ కర్ణాటక రోడ్ రవాణా సంస్థ (KKRTC)

**రైలు రవాణా:** కర్ణాటక సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి మరియు రాష్ట్ర సమగ్రతకు రైలు రవాణా సేవలు అపారమైనవి. బెంగళూరు నుండి దాదాపు అన్ని రాష్ట్రాల రాజధానులకు రైలు సంపర్కం కల్పించబడింది. రైల్వే స్టేషన్లు అప్‌గ్రేడ్ అవుతున్నాయి. రైళ్ల రాకపోకలను సులభతరం చేస్తూ ఎలక్ట్రానిక్ సిగ్నలింగ్ వ్యవస్థను అమలుచేసింది. నైరుతి రైల్వే యొక్క ప్రధాన కార్యాలయం హుబ్లీలో స్థాపించబడింది మరియు రాష్ట్రంలోని చాలా రైల్వేలు దీని అధికార పరిధిలో ఉన్నాయి. ఈ రవాణా ప్రయాణీకులను మాత్రమే కాకుండ సరకులను కూడా సాగిస్తుంది.

**జలరవాణా :** కర్ణాటక రాష్ట్రం 320 కి.మీ. పొడవైన తీరప్రాంతంతో, ఒక పెద్ద ఓడరేవు మరియు 13 చిన్న ఓడరేవులను కలిగి ఉంది. అతిపెద్ద ఓడరేవు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండగా, మిగిలినవి రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. వీటిలో, కారవార, బేలికేరి, మల్పే మరియు మంగళూరు ఓడరేవులు గణనీయంగా సరకును రవాణాను చేస్తాయి. కర్ణాటక రాష్ట్రజల రవాణా ప్రపంచంలోని అనేక రాష్ట్రాలు మరియు అనేక దేశాలతో సంపర్కం కలిగి ఉంది.

**వాయు రవాణా :** వాయు రవాణా అనేది వేగవంతమైన రవాణా. ఇది వస్తువులు మరియు ప్రయాణీకులను ఒక వైపు నుండి మరొక వైపుకు త్వరగా రవాణా చేయగలదు. ఇది రాష్ట్రపు అంతర్గత మరియు విదేశీ వాణిజ్యానికి చాలా ఉపయోగకరం. బెంగళూరు సమీపంలోని దేవనహళ్లిలో పచ్చనిరంగు (Green Field) అంతర్జాతీయ విమానాశ్రయిం ఇది రాష్ట్ర వ్యవసాయం, బయోటెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాల అభివృద్ధికి ప్రధానంగా దోహదపడుతూవుంది. బెంగళూరు మరియు కర్ణాటకలోని ఇతర నగరాలైన మంగళూరు, హుబ్లీ మరియు మైసూరులలో విమానాశ్రయాలు ఉన్నాయి. ఈ విమానాశ్రయాలను ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

**కమ్యూనికేషన్ :** దూరసంపర్క వ్యవస్థ రాష్ట్రంలో ప్రైవేట్ మరియు సార్వజనిక రంగాల ద్వారా నిర్వహించబడుతుంది. భారత సంచార్ కార్పొరేషన్ నిగమ లిమిటెడ్ (BSNL) కాకుండా, రాష్ట్రంలో టెలికమ్యూనికేషన్ సేవలను అందించే కొన్ని ప్రైవేట్ రంగ సంస్థలు ఏవనగా, వోడాఫోన్, ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో మొదలైనవి.

**ఆరోగ్యం మరియు విద్య:** కర్ణాటక తన పౌరుల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచడంలో గణనీయమైన పురోగతిని సాధించింది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ

©KTBS NOT TO BE REPUBLISHED

సేవలను అందించడంలో ఇది స్థిరమైన పురోగతిని సాధిస్తోంది. 'కనీస అవసరాల కార్యక్రమం' ద్వారా గ్రామీణ ప్రాంతంలో అందిస్తున్న ప్రాథమిక ఆరోగ్య మౌళిక సదుపాయాలు ప్రజల అవసరాలను తీరుస్తున్నాయి. కర్నాటకలో 2021-22 లో మొత్తం 2,396 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 9476 ఉప కేంద్రాలు మరియు 202 సామాజిక ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రజా ప్రాముఖ్యత కలిగిన అనేక జాతీయ మరియు రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేసింది మరియు వివిధ రకాల ఆరోగ్య మరియు వైద్య సంస్థల ద్వారా రాష్ట్ర ప్రజలకు క్రమబద్ధమైన ఆరోగ్య సంరక్షణ సేవలను కూడా అందిస్తుంది. ఉదా: జనని సురక్షా పథకం, యశస్విని, మడిలు (ఒడి) మొదలైనవి.

**విద్య :** కర్ణాటక ఆర్థికాభివృద్ధి ఎక్కువగా విజ్ఞాన ఆధారిత సమాజంపై ఆధారపడి ఉంటుంది. రాష్ట్రంలో నాణ్యమైన విద్య అనే హామీతో సార్వజనిక పెట్టుబడులను పెంచడంతో పాటు, విద్యారంగాన్ని గణనీయంగా మెరుగుపరచే సాహస కార్యానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు అస్థిత్వంలో ఉండి మరియు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి.

దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో కర్ణాటక ఒకటి. 2011లో, ఇది 75.36% అక్షరాస్యత రేటును సాధించింది, కర్ణాటక ప్రభుత్వం 'కర్ణాటక నాలెడ్జ్ కమిషన్' (కర్నాటక జ్ఞాన ఆయోగ) ను ఏర్పాటు చేసింది. దీని లక్ష్యం ఉన్నత విద్యను విస్తరించడమే కాకుండా పెరుగుతున్న పరిశ్రమలు మరియు సేవా రంగం అవసరాలను తీర్చడం, అలాగే ప్రపంచ సవాళ్లను ఎదురించడం. పైన పేర్కొన్న అన్ని రంగాలు కూడా పరస్పర సహకారం మరియు ఆధారపడటంతో కర్నాటక ఆర్థికాభివృద్ధికి తమదైన సేవలు అందిస్తున్నాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరైన జవాబుతో నింపండి:**

1. భారతదేశం యొక్క ప్రధాన వృత్తి ________
2. ఆరోగ్యం మరియు విద్య ________ రంగంలోనికి వస్తాయి.
3. కర్నాటక మొత్తం భౌగోళిక విస్తీర్ణం ________
4. స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ వ్యవస్థాపకులు ________
5. తయారీ కార్యకలాపాలు ________ రంగానికి చెందినవి.
6. కర్నాటక తీర ప్రాంతం పొడవు ________ కి.మీ.

7. ఉన్నత విద్య విస్తరణ కోసం కర్నాటక ప్రభుత్వం ________ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

8. కొత్త ఆర్థిక సంస్కరణ విధానం ________ లో ప్రారంభించబడింది.

**II. క్రింది ప్రశ్నలకు సమూహాలలో చర్చించి సమాధానాలు రాయండి.**

9. ప్రాథమిక రంగాన్ని నిర్వచించండి.

10. భారతదేశ వ్యవసాయ రంగం ప్రాముఖ్యతను వివరించండి.

11. పారిశ్రామిక రంగం ప్రాముఖ్యతను వివరించండి.

12. కర్నాటకలోని ఏ జిల్లాలను బ్యాంకింగ్ పరిశ్రమకు మూలాధారం అని అంటారు?

13. గాంధీజీగారి ప్రకారం విద్య అంటే ఏమిటి.

14. పరిశ్రమల వర్గాలను తెలియజేయండి.

15. కర్ణాటకలో ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టుల జాబితాను రాయండి.

16. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఆరోగ్యం అంటే ఏమిటి?

**III. కార్యాచరణాలు :**

1. ''ఈరోజు తృతీయ రంగం విశ్వంలోనే అగ్రగామిగా ఉంది''. ఈ వ్యాఖ్యానానికి అనుబంధ సమాచారాన్ని సేకరించి, వాస్తవిక చిత్రాన్ని అందించండి?

2. మీ చుట్టుపక్కలలోని పరిశ్రమల జాబితా చేయండి, మరియు వాటిని వర్గీకరించండి?

**IV. కార్యయోజనం :**

1. కర్ణాటక ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల కార్యకలాపాలపై నివేదిక తయారుచేయండి.

* * * * *

@KTBS NOT TO BE REPUBLISHED

వాణిజ్య అధ్యయనం

అధ్యాయం – 16

# వాణిజ్య నిర్వహణ

A3G9K3

**ఈ అధ్యాయంలో మనం క్రింది అంశాలు తెలుసుకుంటాం.**

- వాణిజ్య / వ్యాపార నిర్వహణ అర్థం.
- వ్యాపార నిర్వహణ సూత్రాలు.
- నిర్ణయ నైపుణ్యాలు మరియు దాని ప్రక్రియ
- నిర్వహణ ప్రాంతాలు మరియు పరిధి.

**వాణిజ్య నిర్వహణ అర్థం మరియు నిర్వచనాలు:** సాధారణంగా, ''నిర్వహణ'' అనే పదాన్ని ఒక సంస్థ కార్యకలాపాలను నిర్వహించే ప్రక్రియ అనే అర్థంలో ఉపయోగించబడుతుంది. **జె.ఎల్. హాస్సర్ గారి ప్రకారం,** ''నిర్వహణ అనేది మరొకరి చేత పనిని చేయించే ఒక కళ.

© KTBS NOT TO BE REPUBLISHED

నిర్వహణ అనగా సంస్థ యొక్క పూర్వ నిర్ధారిత లక్ష్యాల సాధనకై వ్యక్తుల ప్రయత్నాలను సమన్వయం చేసే మరియు సంయోజనం చేసే విధానంలో మార్గదర్శనం చేయడం ద్వారా ఇతరులతో పని చేయించే ప్రక్రియ. నిర్వహణ అనగా ప్రణాళిక, సంఘటితం, సిబ్బంది నియామకం, మార్గదర్శనం, సమన్వయం మరియు నియంత్రణ వంటి కీలక విధుల మొత్తం.

## నిర్వహణా సూత్రాలు (Principles of Management)

ఒక వాణిజ్య సంస్థను సజావుగా మరియు సమర్థవంతంగా నిర్వహించాలంటే కొన్ని సూత్రాలను అలవరచుకోవడం చాలా ముఖ్యం. హెన్రి ఫయోల్ గారు ఈ క్రింది 14 సూత్రాలను సూచించారు.

**1) విధుల పంపకం / కార్య విభజన :** ఉద్యోగులు లేదా కార్మికుల నడుమ వారు చేయాల్సిన పనులను క్రమ పద్ధతిలో విభజించాలి. దీనివలన ఉత్పత్తి పెరిగి, ఎక్కువ లాభాలు పొందడానికి వీలవుతుంది. ఈ సూత్రాన్ని సంస్థలోని విభాగాలన్నింటికి వర్తింపచేయవచ్చును.

**2) అధికారం మరియు భాద్యత :** ఈ సూత్రం అధికారం మరియు బాధ్యతకు సంబంధించింది. ఈ రెండు అంశాలు పాలకుల అధికారం మరియు ఉద్యోగుల నడుమ భాద్యతను తెలుపుతాయి. ఈ అంశాలు పాలకుల తెలివి, అనుభవం, నైతిక స్వభావాలు మొదలగువాటి కలయిక.

**3) క్రమ శిక్షణ :** ఈ సూత్రం పాలకుల మరియు ఉద్యోగుల మధ్య క్రియాత్మక లక్షణాలను ధనాత్మక క్రమశిక్షణను అన్ని దశల్లో ఉండటాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ లక్షణాలు సంస్థ విజయాలకు ఉపయోగపడతాయి. సీనియర్ అధికారులలో క్రమశిక్షణ, నిఖరంగా మరియు నిష్పక్షపాతంగా ఉండాలి. ఇది చట్టపరమైన జరిమానాలు విధించడంలో కూడా ఉండాలి.

**4) ఏకరూప ఆదేశం :** ఈ సూత్రం ప్రకారం ఉద్యోగి తన కార్యకలాపాల యొక్క ఆదేశాలను ఒక్క ఉన్నతాధికారినుండి మాత్రమే పొందాలి. ఒకే లక్ష్యంతో పని చేస్తున్న ప్రతి గుంపు చర్యలకు ఒక్కటే ప్రణాళిక ఆదేశంగా ఒకరే ఉన్నతాధికారి ఉండాలి.

**5) ఏకరూప నిర్దేశనం :** ఈ సూత్రం ఒకే ఉద్దేశంలో కూడిన సమూహ కార్యాచరణాలకు ఒకే ఆదేశం ఇవ్వడం తెలుపుతుంది.

**6) సామాన్య హితాసక్తి :** ఈ సూత్రం ప్రకారం నిర్వహణ కార్మికులు సంస్థ యొక్క సాధారణ లక్ష్యాలకు చేరుతూ అడుగువేయాలి.

**7) ఉద్యోగుల వేతనాలు :** ఉద్యోగులకు చెల్లించే జీతం నమ్మకంగా ఉండాలని మరియు ఉద్యోగులందరికీ సమ్మతంగా ఉండాలని ఈ సూత్రం పేర్కొంది.

**8) కేంద్రీకృత నిర్వహణ:** ఈ సూత్రం ప్రకారం అధికార వర్గంలో స్థాయిలు ఉండాలి. అధికారపు శ్రేణి స్పష్టంగా నిర్ణయించబడి ఉండి సమగ్రమైన ఉత్పన్నాలను తయారిచేసే విధంగా ఉండాలి.

**9) సోపాన క్రమం:** ఈ సూత్రం ప్రకారం అధికార వర్గంలో స్థాయిలు ఉండాలి. అధికారపు శ్రేణి స్పష్టంగా నిర్ణయించబడి ఉండాలి.

**10) చర్యలు :** ఈ సూత్రం ప్రకారం ప్రజలు మరియు వస్తువులు సరైన స్థలంలో సరైన సమయంలో లభించాలి.

**11) సమానత్వం:** ఈ సూత్రం ప్రకారం, అధికారులు మరియు సాధారణ ఉద్యోగుల మధ్య సమానత్వం మరియు పొందిక లక్షణాలను కలిగి ఉండాలి.

**12) ఉద్యోగుల పదవీకాల స్థిరత్వం:** ఉద్యోగుల పనిలో స్థిరత్వం ఉండాలి. కార్మికులను వేగంగా బహిష్కరించడం చెడు సంప్రదాయానికి దారితీస్తుంది.

**13) నేతృత్వం :** సంస్థయొక్క నేతృత్వం సమాధానకరంగా ఉండాలి. నిర్వహణయొక్క మూల ఏర్పాట్లను పూర్తి స్థాయిలో ఉత్తమ దిశలో తీసుకొని వెళ్ళాలి.

NOT TO BE REPUBLISHED @KTBS

**14) ఐక్యతలో బలం (Espriate Decorps) :** ఈ సూత్రం ప్రకారం ఒక వ్యాపార సంస్థ ఉద్యోగులందరూ ఐకమత్యంతో సంస్థ కార్య కలాపాలు తమ స్వంత పనులుగా భావించి వాటిలో పాల్గొనాలి.

## సంస్థ కార్యాలయంలో తీసుకోవడం నిర్ణయం

పని నైపుణ్యం మరియు ప్రక్రియలలో నిర్ణయాలు తీసుకోవడం అనేది వ్యాపార నిర్వహణ యొక్క మానసిక ప్రక్రియ.

**నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం (Need of Dicision making) :** ప్రతి వ్యాపార సంస్థకు దాని స్వంత లక్ష్యాలు మరియు ఉద్దేశాలు ఉంటాయి. ఈ లక్ష్యాలు మరియు ఉద్దేశాలను ఈడేర్చుకోడానికి ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. చిన్న విషయాలలో కూడా అనేక విధాల ఎంపికలుంటాయి. ఉదాహరణకు, ఒక వ్యాపారి వస్తువులను ఒక చోట నుండి మరొక చోటుకు తరలించాలి. అతనికి వస్తువులను సాగించడానికి లారి, టెంపో, రైలు లేదా విమానం ద్వారా అవకాశం ఉంది. అతను వాటిలో ఏది అనుకూలమైనది మరియు తక్కువ ఖర్చుతో సురక్షితంగా సాగించడానికి వీలుకలదో ఆ విధానాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ ఎంపికను నిర్ణయం అంటారు. ఈ నిర్ణయాలు వ్యాపారంలో అత్యంత ప్రముఖ పాత్ర వహిస్తాయి. మంచి నిర్ణయాలను తీసుకోవడం వ్యాపార దృష్టిలో అత్యంత సమంజసమైన ప్రక్రియ. నిర్ణాయాలను రెండు రకాలుగా వర్గికరించవచ్చును.

(1) వ్యక్తిగత నిర్ణయాలు (2) సమూహ నిర్ణయాలు

ఒకే యాజమాన్యపు చిన్న వ్యాపార సంస్థలో, ఒక వ్యక్తి నిర్ణయాలు తీసుకుంటాడు. వీటిని వ్యక్తిగత నిర్ణయాలు అంటాము. ఈ నిర్ణయాలు వ్యక్తి సామర్థ్యంపై ఆధారపడి ఉంటాయి. ఒక బృందం లేదా సమూహం తీసుకునే నిర్ణయాలను సమూహ నిర్ణయాలు అంటాము. ఇవి భాగస్వామ్య సంస్థలు, వెంచర్ క్యాపిటల్ సంస్థలు, సహకార సంస్థలు తీసుకునే నిర్ణయాలు.

**నిర్ణయాలు తీసుకోవడం యొక్క ప్రాముఖ్యత:** మంచి నిర్ణయాలు వ్యాపార సంస్థలలో తలెత్తే అనేక సమస్యలను పరిష్కరిస్తాయి. ఒక మంచి నిర్ణయం సంస్థ మెరుగైన లాభాలను గడించి సాఫీగా ముందుకు సాగడానికి సహాయపడుతుంది, అలాగే తప్పుడు నిర్ణయాలు సంస్థ యొక్క నష్టాలకు కారణమౌతుంది. నిర్ణయాలు తీసుకునే ముందు ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవి

NOT TO BE REPUBLISHED ©KTBS

ఏవనగా సందర్భం, అనుభవం, వివేచన, దృఢత్వం, ధైర్యం మరియు స్పష్టత.

సంస్థ యాజమాన్యం నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఈ కింది అంశాల జ్ఞానాన్ని కలిగి ఉండాలి.

- సమస్యను విశ్లేషించడం.
- అమలు చేయడానికి ప్రణాళిక రచించుకోవడం.
- ధైర్యం మరియు సహనం అనుసరించడం.
- ముందు చూపు కలిగిఉండటం.
- తెలివైన నిర్ణయం త్వరగా తీసుకోగల సామర్థ్యం కలిగి ఉండటం.

**నిర్వహణ యొక్క క్రియాత్మక ప్రదేశాలు (Functional areas of Management):**

నిర్వహణ అనేది ఇతరుల శ్రమ ద్వారా పని చేయించుకునే ప్రక్రియ. వేరొకరి ద్వారా పని చెయించుకోడానికి, నిర్వహణ కార్యకలాపాలను ఒక క్రమపద్ధతిలో అనుసరించాలి. ఈ క్రమమైన కార్యకలాపాలను నిర్వహించడాన్ని కార్యాలయ (కార్యక్షేత్ర) వ్యాప్తి అంటారు.

నిర్వహణ కార్యకలాపాలను వివిధ రంగాల ద్వారా చేపట్టాల్సి ఉంటుంది. వీటిలో ముఖ్యమైనవి.

1. ప్రణాళిక (Planning)
2. నిర్వహించడం (Organising)
3. సిబ్బంది నియామకం (Staffing)
4. మార్గదర్శనం (Directing)
5. సమన్వయ పరచడం (Co-ordinating)
6. నియంత్రించడం (Controlling)

NOT TO BE REPUBLISHED @KTRS

1. **ప్రణాళిక (Planning) :** ఇది నిర్వహణ రంగంలో ఒక ప్రముఖమైన క్షేత్రం. కొంత నిర్దిష్ట కాలావధికి భవిష్యత్ కార్యకలాపాలను అంచనా వేయడమే ప్రణాళిక. ప్రణాళిక ప్రక్రియలో సంస్థ యొక్క లక్ష్యాల సాధనకు ఉద్దేశాలు, విధానాలు, వ్యూహాలు, కార్యక్రమాలు, కార్యవిధానాలు మరియు షెడ్యూల్‌ల ప్రదర్శనను కలిగియుంటుంది.
2. **నిర్వహించడం (Organising) :** మానవ శక్తి మరియు భౌతిక వనరులను ఒకచోట చేర్చడమే నిర్వహించడం. కొన్ని యంత్రాలు మరియు యంత్రోపకరణాలను మానవ

వనరులతో కలపడం, మరియు సంస్థ యొక్క లక్ష్యాలను సాధించడానికి పని చేయించడం నిర్వహించడం (నిర్వహణ) యొక్క ప్రముఖ ధ్యేయం.

3. **సిబ్బంది నియామకం (Staffing) :** ఈ అంశం సంస్థ సరైన రీతిలో నడుపడానికి అవసరమైన ఉద్యోగుల నియామక ఎంపిక, స్థాన భర్తీ (పోజిషనింగ్), శిక్షణ మరియు వారి పురోగతి ఉంటాయి.

4. **మార్గదర్శనం (Directing) :** ఇది సంస్థ యొక్క లక్ష్యాల సాధనకు సంస్థలో పనిచేసే ఉద్యోగులకు సూచనలివ్వడం, దిశా నిర్దేశనం చేయడం, విచారించడం మరియు నాయకత్వాన్ని అందించడం.

5. **సమన్వయ పరచడం (Co-ordinating)** : ఈ అంశం అపేక్షిత లక్ష్యాల సాధనకై వివిధ శాఖల నిష్ణాతులను కలుపుతుంది.

6. **నియంత్రించడం (Controlling) :** ఈ అంశం సంస్థ యొక్క ప్రధాన విధులకు సంబంధించిన అంశం. దీని ప్రధాల లక్ష్యాలు ఏమనగా.....

(అ) సంస్థలో క్రమశిక్షణ మరియు సమర్థవంతమైన వాతావరణాన్ని కల్పించి, కార్యకలాపాలు ఆశించిన రీతిలొ సాగేటట్లు చూసుకోవడం.

(ఆ) పూర్వబావి (పాథమిక) ప్రణాళికలకు అనుగుణంగా మరియు నిరంతరంగా కార్యకలాపాలు సాగేటట్లు చూసుకోవడం.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**I. క్రింది ప్రతి ప్రశ్నకు ఒకరెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. నిర్వహణ అంటే ఏమిటి?
2. నిర్ణయం తీసుకోవడం అంటే ఏమిటి?
3. వ్యక్తిగత నిర్ణయాలు మరియు సమూహ నిర్ణయాలు అనగా ఏమిటి?.
4. నిర్వహణ సూత్రాలలో అధికారం మరియు బాధ్యత సూత్రం ఏమిటి?

**II. ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు లేదా ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

5. హెన్రి ఫయోలా ప్రకారం నిర్వహణ సూత్రాలు ఏమిటి?
6. నిర్వహణ యొక్క కార్యాలను ఏఏ రంగాల ద్వారా నిర్వహించాల్సి ఉంటుంది?
7. వ్యాపార సంస్థ వ్యాఖ్యానానికి సరిపోయేవిధంగా అధికారం మరియు బాధ్యత, సోపాన దశలు మరియు కేంద్రీకృత సూత్రాలను రాయండి.
8. వ్యాపార నిర్వహణలో నిర్ణయం తీసుకోవడం యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
9. నిర్ణయం తీసుకునే ప్రక్రియలోగల ముఖ్యమైన ప్రాథమిక సూత్రాలు ఏమిటి?
10. నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితులలో గుర్తుంచుకోవాల్సిన అంశాలు ఏమిటి?
11. ప్రణాళిక మరియు సంస్థలు, తమ నిర్వహణ ప్రముఖ కార్యక్షేత్రంలో పోషించే పాత్ర ఏమిటి?
12. ''నిర్వహణా కార్యంలో నియంత్రణ చాలా ముఖ్యమైనది'' ఏలా?
13. నియంత్రణ ముఖ్య లక్ష్యాలు ఏమిటి?
14. మార్గదర్శకత్వం మరియు సమన్వయం, ఇవి వ్యాపార నిర్వహణలో ప్రముఖ పాత్రను ఎలా పోషిస్తాయి?

**III. కార్యాచరణాలు**

1. మీ చుట్టుపక్కలలో ఒకే యాజమాన్యం గల వ్యాపారిని కలిసి వారు ఏవిధంగా రోజువారీ నిర్ణయాలను తీసుకుంటారో తెలుసుకుని, ఒక వ్యాసాన్ని రాయండి.
2. మీ దగ్గర్లోగల సహకార సంఘాన్ని సందర్శించి అక్కడి అధికారులద్వారా ఈ క్రింది వాటిగురించి తెలుసుకుని నివేదిక రాయండి.

(అ) కార్యక్రమ పట్టీ (Ajenda)

(ఆ) అవసరమైన కనీస సభ్యుల సంఖ్య

(ఇ) సమగ్ర పరిశీలన (Minutes)

* * * * *

© KTBS NOT TO BE REPUBLISHED